శ్రీ టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ-ఈస్ట్) :—అధ్యక్ష, విజయవాడ పరిస్థితి అంగట్లో అన్ని వున్నవి, అల్లుని నోట్లో శని వున్నట్లు వున్నది స్వరాజ్యము వచ్చి 22 సంవత్సరాలు అయినది. 1960 నుంచి 1968 వరకు రు 7,68,167.53 పైసలు ఖర్చు చేసి 71 గ్రామాలలో 271 ఎకరాలు అక్వైర్ చేసి 3,684 హరిజన కుటుంబాలకు స్థలాలు యిచ్చారు. సంతోషము. కృష్ణాజిల్లాకు విజయవాడ నడిబొడ్డు, పొలిటికల్ సెంటరు అని చెబుతారు. ఈ 20 సంవత్సరాలలో ఒక్క నయా పైసా ఖర్చుపెట్టి ఒక్క హరిజనునికి స్థలము యివ్వలేదు. 1952 లో నేను పురపాలక సంఘ అధ్యక్షులుగా వున్నప్పుడు రాజగోపాలాచారిగారు మద్రాసు ముఖ్య మంత్రి, వారితో చెబితే లక్ష రూపాయలు యిచ్చారు. ఆ లక్ష పెట్టి 10 ఎకరాలు కొనడానికి 10 సంవత్సరాలు పట్టినది. ఆ 10 ఎకరాలు మేరీస్ లయోలో కాలేజీకి దానం యిచ్చారు, హరిజనులకు వచ్చినది ఏమీ లేదు. లక్ష రూపాయల అప్పు మిగిలినది. ఆరిగ రామస్వామిగారు ఋషి పుంగవులు. దయార్ద్ర హృదయులు కాకాని వెంకటరత్నం గారి అధ్యక్షన 1968 నవంబరులో రామస్వామిగారు బెజవాడలో ఒక సభను ప్రారంభించారు. స్త్రీలతో అందరువచ్చి తమ గోడును చెప్పుకొన్నారు. వారికి కాలి కలిగి సహాయము చేస్తామని అన్నారు. 27 నవంబరు 1968 లో నేను మంత్రి రామస్వామిగారికి యిది జ్ఞాపకము చేస్తూ కాబినెట్ లెవల్‌లోకి తీసుకొనివెళ్లి యిప్పు డున్న విధానాన్ని మార్చకపోతే ప్రమాదమువచ్చే పరిస్థితి వున్నదని, ఖాళీ స్థలాలను హరిజనులు ఆక్రమించే ప్రమాదము రాకుండానే చర్యతీసుకోవాలని వ్రాశాను మద్రాసు గవర్నమెంటులో రాజాజీ చేపినట్లు ఎపోర్డు పేమెంటుపైన భూదానమండలకు యిస్తా మని, యిప్పుడున్న అక్విజిషన్ ప్రొసీజరులో హరిజనులకు స్థలాలు యివ్వడానికి సులభమైన మార్గాలు అన్వేషించి శాసనముచేసి పుణ్యము కట్టుకోండని వ్రాశాను. వారు తప్పకుండా కాబినెట్ లెవెల్‌లోకి తీసుకొని వస్తామని అన్నారు. కాని మా దురదృష్టమనుకొంటాను. వారు ఈ నాడు మంత్రిగాలేరు. యువకులు, సమర్థులు అయిన పెరుమాళ్లుగారు మంత్రిగా వచ్చారు. డబ్బులేదని, మునిసిపాలిటీలే చేసుకో వాలని మామూలు సమాధానము చెప్పకుండా గాంధీజీ శత జయంతి సంవత్సర ములో యివ్వగలిగితే 10 లక్షలు యివ్వండి. లేకపోతే 2 లక్షల చొప్పున 5 సంవ త్సరములు యివ్వండి, ఏటా లక్ష చొప్పున 5 సంవత్సరములు అయినా ఇవ్వమనండి. కనీసము టోకేనుగా అయినా వేలురూపాయలైనా యిచ్చి డజనుమందికి అయినా యిచ్చే విధంగా చూడాలని మనవిచేస్తున్నాను

The Minister for Social Welfare (Sri D. Perumallu) :—Sir, the Municipal Council, Vijayawada acquired an extent of 9 acres 99 cents of land in R.S.No. 128 of Patamata village for providing house sites to the harijans of Vijayawada at a cost of Rs. 98,200. This amount was sanctioned as a loan by the Government of Composite Madras State in January 1953. It is also a fact that this amount was sanctioned for providing house sites for Harijans. At the request of Mary Stella College Authorities, the Municipal Council in its resolution No. 1019 dated 30-11-1961 resolved to gift away the site to Mary Stella College. Government, in December 1961 approved the

proposal of the Municipal Council to gift away this site to the Management of the Mary Stella College to establish a Women's College.

The request to release an amount of Rs. 5 lakhs already requested by the hon. member from the funds ear-marked for Harijan welfare during the Gandhian Centenary Celebrations for providing house sites to harijans in Vijayawada Municipality will be examined by the Government.

శ్రీ టి.వి.ఎస్. చలపతిరావు :—అయిదు లక్షలలో కనీసం ఒక లక్ష అయినా ఇస్తామని ప్రకటించాలని కోరుతున్నాను. లేకపోతే సత్యాగ్రహం తప్ప వేరే మార్గం లేదు.

PAPERS LAID ON THE TABLE

AMENDMENT TO THE A. P. PUBLIC SERVICE COMMISSION REGULATIONS, 1963

Sri J. V. Narasinga Rao, Deputy Chief Minister (On behalf of Sri K. Brahmananda Reddy, (Chief Minister) :—I beg to re-lay on the Table a copy of Notification issued with G. O. Ms. 28, General Administration (Service-A) dated 16-1-69 making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1968 in accordance with clause (5) of Article 320 of the Constitution.

Amendment Notification issued under Sec. 3 of the A. P. District Collectors' Powers (Delegation) Act, 1961

The Minister for Panchayathi Raj (Sri T. Ramaswamy,) (On behalf of Sri P. Thimma Reddy, Minister for Revenue):-I beg to lay on the Table a copy of the amendment to Notification issued under section 3 of the Andhra Pradesh District Collectors' Powers (Delegation) Act, 1961 in Government Memo No. 794-W2/68, Revenue, dated 21-3-69 and published at pages 898 of the Andhra Pradesh Gazette Part-I dated 3rd April, 1969 as required under section 5 of the said Act.

Amendment to Rules issued under Sec. 69 (1) of the A. P. Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

Sri T. Ramaswamy .—I beg to lay on the Table with reference to sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959, a copy of G. O. Ms. No. 984, Education Department, dated 15-5-69 with which Notification an amendment to Rules under sub-section (1) of section 69 of the Act has been published in Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette dated 29th May, 1969.

Notification issued under Sec 16 of the A. P. Motor Vehicles Taxation Act, 1968.

Dr. M. N. Lakshminarasaiah .— I beg to lay on the Table under sub-section (3) of section 16 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1968 (Andhra Pradesh Act 5 of 1968) a copy of the Notification issued in G.O Ms. No. 108, Home, (Transport-II) Department dated 25-1-1969 and published in the Andhra Pradesh Gazette dated 31-7-69, under sub-section (1) of section 16 of the said Act.

HOUSING PROGRAMME FOR 1969-70 THE BUDGET ESTIMATES FOR 1969-70 ETC., OF THE A. P. HOUSING BOARD

The Minister for Housing and Accommodation (Sri C. Raja Narasimha) :—I beg to lay on the Table copies of the Housing Programme for 1969-70, the Budget Estimates for 1969-70 and the Schedule of Staff of the Andhra Pradesh Housing Board, as required under section 26 of the Andhra Pradesh Housing Board Act, 1956.

Mr. Speaker :—Papers laid on the Table.

BUSINESS OF THE HOUSE

ఒక గౌ. సభ్యుడు :—అధ్యక్షా, నేనొక క్వాలిఫికేషన్ ఇచ్చాను. దానికి క్లైమ్ లేదని మీరు డిక్లేర్ చేశారు. కనీసం దానిని కన్సర్న్డ్ మినిస్టరుగారికి పంపి యాక్షన్ తీసుకోమని చెప్పకపోతే అన్యాయం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :—వారికి పంపి తప్పకుండా యాక్షన్ తీసుకోమని చెబుతాను.

(శ్రీ) టి. పురుషోత్తమరావు :—12-9-69 నాడు రూల్ 42 క్రింద మీరు ఎక్స్‌పంజ్ చేసిన దానికి సంబంధించి నేనొక మోషన్ పంపించాను.

Mr Speaker :—About the entire thing. So far as that is concerned, it is not peculiar in this House That is a thing which happens every day in the Lok Sabha and other legislatures also. As a matter of fact we have written to the Lok Sabha Secretariat to send all the rulings of the Lok Sabha Speaker as well as the proceedings of the Lok Sabha. Whenever a discussion takes place or members speak without the permission of the Chair all those things do not find place in the record with the result they won't be liable for publication.

(శ్రీ) టి. పురుషోత్తమరావు :—ఆ రోజు ఎవరైనా అభ్యంతరకరమైన మాటలు మాట్లాడినా.

Mr. Speaker :—I may tell you one thing. On that particular day, many of them spoke without my permission, one after another. A number of them spoke things which were not relevant to the subject under discussion. Your point is that it is only when a member uses unparliamentary or undignified language, such portions should be expunged. Apart from that my contention is that whenever members speak not only using undignified language but whenever they begin to speak without my permission and refer to irrelevant things, all those things will not form part of the record. I have given my ruling. There is an end of it.

(శ్రీ) టి. పురుషోత్తమరావు :—తమ రూలింగ్ గురించి నేను ప్రస్తావించడం లేదు. కాని ఆ రోజు పరిశీలిస్తామని తమరు చెప్పారు. ఆ రోజు దాదాపు జరిగిన ఒకటిన్నర గంటల ప్రొసీడింగ్స్‌లో చాలా మంది తమ అనుమతితో మాట్లాడారు. తమరి అనుమతితో మాట్లాడిన ఘటనలు కూడా వున్నాయి.

Mr. Speaker —I do not think any member spoke with my permission.

Sri T. Purushotham Rao :--I myself have spoken with your permission, Sir.

Mr. Speaker :—It is possible. That is what I remember.

Sri P. Narasinga Rao .—Mr, Speaker. Sir.. . .

Mr. Speaker :—There is a more important subject under dis' cussion. I want to give opportunity to all members. The time of the House is precious. A number of members want to participate in the discussion on the resolution.

(శ్రీ పి నరసింగరావు :—ఈ సెషన్‌లో మెడికల్ కాలేజి ఎడ్మిషన్స్‌కు సంబంధించి వచ్చిన సమస్యకు తమరు మినిష్టరుగారిని ఒక డిక్లైర్డ్ స్టేటుమెంటు ఇవ్వాలని చెప్పారు. అది మంత్రిగారు ఎప్పుడు ఇస్తారని అడుగుతున్నాను

Mr Speaker :—The hon. Minister will place it on the Table of the House either today or tomorrow.

MOTION UNDER RULE 95 OF THE ASSEMBLY RULES
re : Serious situation in Telangana area.

(శ్రీ సి. పెంగయ్య :— అధ్యక్ష, రాష్ట్రంలో అసాధారణ పరిస్థితి వుందని ముఖ్యమంత్రిగారు మొదలు అందరు ఒప్పుకొంటున్నారు. తొమ్మిది మాసాల నుండి అసాధారణ పరిస్థితివుంది. దీని గురించి మార్చి పదవ తేదీన నా అభిప్రాయం చెప్పాను. ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశాను. ప్రతి గ్రామానికి వెళ్ళి, తెలంగాణా అంతా పర్యటించి ప్రజాభిప్రాయం తెలుసుకోండి అని మనవిచేశాను. కాని వారు వెళ్ళలేదు. ఇకపోతే ఇప్పుడు నేను రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. అసలు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోరడం న్యాయమా అనేది మొదటి పాయింటు. ఈ విషయం గురించి గత 7, 8 మాసాలుగా ఆందోళన చేస్తున్నారు. వారు ప్రత్యేక రాష్ట్రం కోరడం అనేది న్యాయము, సబబు సరైన కారణాలు గల కోర్కె అని నేను గట్టిగా అభిప్రాయపడుతున్నాను. నిన్న కొంతమంది మిత్రులు మాట్లాడారు. ఏ విధంగా మనం ఆనాడు మద్రాసు రాష్ట్రం నుండి విడిపోవాలని కోరామో, ఏ కారణాల వల్ల ఆంధ్ర జిల్లాలలో ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆనాడు ఆందోళన చేశామో, ఆ కారణాల కంటే ఎక్కువ కారణాలే ప్రత్యేక తెలంగాణా కోరటానికి వున్నాయి. ఆ నాడు ఆంధ్ర శాసనసభ్యులు చెప్పిన కారణాలు నేనిప్పుడు చెప్పదలచుకోలేదు. కాని ఒక్కటి మాత్రం చెప్పదలచుకున్నాను. వారు ప్రత్యేక రాష్ట్రం కోరడంలో తప్పు లేదు, చాలా న్యాయంగావుంది, తక్షణం వారికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వవలసిన అగత్యం వుందని నేను మొట్టమొదట విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక రెండవ విషయం– ప్రత్యేక రాష్ట్రాన్ని కోరడం–ఇది ప్రజా ఉద్యమమా, లేక పిల్లకాయలు చేసే ఉద్యమమా అనేది. ఈ సందర్భంలో నేనొక విషయం మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించిన రోజుల్లో మీరు కూడా సత్యాగ్రహం చేసి రెండు మూడుసార్లు జైలుకువెళ్ళారు. అప్పుడు మీ ప్రాంతంవుంది, మీ తాలూకావుంది,

మీ జిల్లానుండి అక్కడవున్న ప్రజానీకం అంతా సత్యాగ్రహం చేశారా, ఆందోళన చేశారా అని అడుగుతున్నాను. ఆంధ్రరాష్ట్రం కొరకు ఒక్క పొట్టి శ్రీరాములు గారు మాత్రమే ఆత్మార్పణ చేశారు. నాకు తెలిసినంతవరకు అప్పుడు వారికి సాను భూతిగా పదిరోజులు ఎవరూ నిరసనవ్రతం జరపలేదు. కాని ఆంధ్రలో జరిగిన ఉద్యమంలో ఆంధ్రులందరూ పాల్గొన్నారనే భావించి మనం రాష్ట్రం తెచ్చుకొన్నాము. కాని ఇక్కడ సంబంధించి చాలామంది ఈ నాడు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఆడగటంలేదు. కొద్దిమందే పాల్గొంటున్నారు అనే మాటలను నేను నమ్మలేకుండావున్నాను. నేను దానిని గురించి దీర్ఘంగా ఆలోచించాను. తెలంగాణా ప్రాంతంలో కొద్దిమంది వ్యక్తులు మినహా ఆబాలగోపాలం ప్రత్యేక తెలంగాణ కావాలని వాంఛిస్తున్నారు. ఇదేదో కేవలం ఒకరో ఇద్దరో నాయకులు నడిపే ఉద్యమంకాదు. ఆ నాయకులు ఎప్పుడో 2-3 నెలల తర్వాత రంగంలోకి ప్రవేశించారు. తెలంగాణ ప్రజలు అందరూ దీనిని ముందు ప్రారంభించిన తర్వాత ఆ అవకాశం జారవిడుచుకోరాదని వచ్చి చేరారు. ఆ నాయకులను దృష్టిలో పెట్టుకుని రాజకీయ కారణాలతో ప్రారంభించారని నిర్లక్ష్యం చేయడం బాగులేదు. మొదట ప్రత్యేక రాష్ట్రం కోరడం న్యాయం సబబు. రెండవది తెలంగాణ సామాన్య ప్రజలుకూడ దానిని కోరుతున్నారనేది ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దానికి కారకులు ఎవరయినా కానివ్వండి. ఒక బ్రహ్మానంద రెడ్డిగారే కారకులుకాదు. 56 వ అగ్రిమెంటులో సంతకం చేసిన పెద్ద మనుష్యులు అప్పటినుంచి ముఖ్యమంత్రిగా వ్యవహరించినవారు. అప్పటినుంచి రీజినల్ కమిటి చైర్మనుగా ఉన్నవారు, తెలంగాణ శాసనసభ్యులుగా 13 సంవత్సరములనుంచి ఉన్న వారు అందరూ బాధ్యులు వారిలో బ్రహ్మానందరెడ్డిగారొకరు. కనుక ఇది బ్రహ్మా నందరెడ్డి గారి సృష్టి అని నేను భావించడంలేదు ఈ సందర్భంలో ఒకటి చెబుతాను. చాలమంది అడుగుతున్నారు వెంటనే ముఖ్యమంత్రిగారు దిగిపోవాలని కొంతమంది ప్రశిడెంటు పాలన రావాలని కొంతమంది కోరుతున్నారు. నేను యీ రెంటికి వ్యతిరేకిని. ముఖ్యమంత్రిగారు దిగిపోకూడదు. ప్రశిడెంటు పాలన రావద్దు. పోతే బ్రహ్మానందరెడ్డిగారు అదృష్టవంతులని అనుకుంటున్నాను. వారికి ఒక మహదవకాశం లభించింది. రాష్ట్రాన్ని దేశాన్ని కలవరపరచే సమస్యను పరిష్కరించే స్థానంలో బ్రహ్మానందరెడ్డిగారున్నారు. వారు తప్ప ఎవరూ పరిష్కరించలేరు జరిగినదానికి ఎవరు బాధ్యులనేది విడిచిపెట్టి సమస్య ఎలా పరిష్కరించాలనేది ముఖ్యమంత్రిగారు చూడాలి. నిన్నటి చర్చలు చూస్తుంటే బాధగా ఉంది. స్వేచ్ఛగా మాట్లాడడానికి అవకాశం ఇవ్వకుండా కొన్ని తతంగాలు జరుగుతున్నాయి. ఒక విజ్ఞప్తి చేస్తాను. మీరు సీక్రెట్ బ్యాలట్ పెడితే నూటికి 75 మంది తెలంగాణ సభ్యులు ప్రత్యేక తెలంగాణ కోరతారని నా విశ్వాసం. అటువంటి ప్రక్కకు పెట్టి చర్చపెట్టి చర్చలో 60 మంది పాల్గొన్నారు 30 మంది అనుకూలం 30 మంది వ్యతిరేకం అని రుజువు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందువలన ముఖ్యమంత్రిగారు యీ పంథాను మరిచిపోవాలి. వారికి ఒక అవకాశం లభించింది. గతంలో ఉన్నవారు ఎన్ని తప్పులు చేసినా యీనాడు పరిష్కరించే స్థానంలో ఉన్నారు కాబట్టి కేంద్రానికి నచ్చచెప్పి తక్షణమే ప్రత్యేక రాష్ట్రానికి పునాదులు వేయాలి. మాకు కూడ యీ సమస్య వాయిదా వేస్తే చిక్కులు ఉన్నాయి. అక్కడనుంచి వెళ్ళిపోయినట్లయితే

రాజధాని ఎక్కడ ఏర్పరచాలనే సమస్య ఉంది. దానిలో భేదాభిప్రాయాలు రావచ్చు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారికున్న బలం మెజారిటీ ఉపయోగించివారు యీ సమస్యకూడ ఇప్పుడే పరిష్కరించే అవకాశం ఉంది. ఇది వాయిదా వేస్తే 1972 తర్వాత ఏమి జరుగుతుందో ఎవరి మెజారిటీ వస్తుందో మరి. 12-13 సంవత్సరాలనుంచి పడ్డ కష్టాలు పడ్డాము వెళ్ళిపోయిన తర్వాత ఉద్యమాలు ఆందోళన లేకుండా యీ సమస్య కూడ ముఖ్యమంత్రిగారు పరిష్కరించేస్థానంలో ఉన్నారు గాబట్టి రాజధాని పరిష్కార విషయంకూడ ముఖ్యమంత్రిగారు ధృఢనిశ్చయంతో రాష్ట్ర రాజధానిని కూడ నిర్ణయించి సుఖంగా ఇక్కడినుంచి కదిలిపోయి అక్కడ రాష్ట్ర పాలన జరిపించాలని నేను మనస్ఫూర్తిగా అభిప్రాయపడుతున్నాను.

ఇప్పుడు ఎన్నో అవాంతరాలు జరిగాయి. వారు 200 మంది చనిపోయారంటున్నారు. ఇక్కడున్న ప్రజాసమితి నాయకులకు ఉద్యమంలో పాల్గొన్నవారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరేదో అడుగుతున్నారు. అది ఎంత తొందరగా ఇస్తే అంత మంచిది. కాని వ్యక్తులమీద దౌర్జన్యాలు గోడలమీద అవమానకరమయిన వ్రాతలు మానండి అని మీద్వారా మనవిచేస్తున్నాను నేను మొదటినుంచి ప్రత్యేకరాష్ట్రం ఇవ్వాలని చెబుతున్నప్పటికీ రెండు విషయాలగురించి బాధపడుతున్నాను. ఒకటి గోడలమీద వ్రాతలు చూస్తుంటే కిడ్నాప్ ఆంధ్ర గరల్స్ అని రేప్ ఆంధ్ర ప్రాస్టిట్యూట్స్ అని రెండుమాటలు చూస్తున్నాను. ఆ వ్రాతలు ఎక్కడున్నాయో చెప్పగలను. కనీసం మీరు ఆ వ్రాతలనయినా మానిపించలేరా? తెలంగాణా ప్రజాసమితి నాయకులకు బాధ్యులయినవారికి ఆ వ్రాతలు చెరిపించడానికి మా మీద దయలేదా? ఆంధ్రులు మీ పైనచేసిన పాపమేమిటి? ఎవరో నాయకులు చేసిన కుమ్ములాటలకు సామాన్య ప్రజలు సామాన్య ఆంధ్రులు హింసించబడతారా? ఆడే మీ స్త్రీలమీద వ్రాసినట్లయితే యీ పాటికి మేము ఇక్కడుండేవారమా? కనుక ఇప్పటినుంచయినా గోడలమీద వ్రాతలు చెరిపించండి మీరు మీ రాష్ట్రాన్ని తీసుకొనడానికి మా ఆక్షేపణలేదు ఏదో ఖర్మకాలి జరిగింది. వెళ్ళిపోతున్నాం. కాబట్టి మీరు మాత్రం దయచేసి ఆంధ్రులపయిన గాని ఎవరిపయినగాని దౌర్జన్యం జరిగితే మూడున్నర కోట్ల మంది ఆంధ్ర ప్రజలు చాల బాధపడుతున్నారు. ఇక్కడ హౌస్‌లో మాట్లాడితే తెలంగాణ వారికి వ్యతిరేకం ఏమోనని భయం. ఈ విధంగా ఉన్నప్పుడు వారు అట్లాగ చేయకూడదని చెబుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజబలి :— అధ్యక్ష, నిన్నటినుంచి జరిగే చర్చలు మనకు ఒక విధంగా తెలంగాణాలో ఉద్భవించిన అనేక సమస్యలు పరిష్కరించడానికి ఒక పిక్చరునివ్వడానికి తోడ్పడుతున్నాయి. కాని యీ సందర్భంలో నేను మనవిచేసేది దానివెనుకనున్న పొలిటికల్ బాక్‌గ్రౌండును మనం దృష్టిలో పెట్టుకోకుండా నిన్న మాట్లాడిన మిత్రుల చర్చల సరళి చూచినప్పుడు కాంక్రీట్‌గా పరిష్కార మార్గం కనిపించడంలేదనే విషయం చాలమందికి బోధపడుతుంది. అయితే పొలిటికల్ బాక్‌గ్రౌండ్ అని ఎందుకంటున్నానంటే భారతదేశంలో మూడు పంచవర్ష ప్రణాళికలు అయిపోయి నాలుగవ పంచవర్ష ప్రణాళికలో మనం సమాయత్తం అయే ఈ సందర్భంలో భారతదేశంలో 22 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో దాని పాలసీలు ఆన్నీ వైఫల్యం చేయడానికి అనేక కారణాలు మనముందరున్నాయి. రోజురోజుకూ బాధా భూయిష్ట

గుత్తాధిపతులు పెరిగిపోతున్నారు. కష్టజీవులు మరీ నికృష్టంగా వున్నారు. గ్రామ సీమల్లో నివసించే పేదలు దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. చదువుకున్న విద్యావంతులలో నిరుద్యోగం ప్రబలిపోయింది. ఆ నిరుద్యోగ సమస్యపైన ఆకలి చావులు తప్పడం లేదు ఈ వాతావరణంలో మొన్న జరిగిన 67 వ సారస్వత ఎన్నికలలో కాంగ్రెసు ఘోర పరాజయం చెందింది. ప్రజలు దానిని ఓడించారు. తొమ్మిది రాష్ట్రాలలో కాంగ్రెసేతర మంత్రివర్గాలు ఏర్పడ్డాయి. అందులో కాంగ్రెసు తన ఉనికిని ఎసర్టయిన్ చేసుకొనడానికి చేసిన ప్రయత్నాలు ఏమిటని చూస్తే అసలు యీ కాంగ్రెసు మంత్రివర్గాలను కూలదోయడం ఎట్లాగని తమ గ్రూప్స్‌ను పదిలపరచుకొనడానికి చేస్తున్న ప్రయత్నాలలో కట్టలు తెంచుకుని వస్తున్న ఈ ప్రవాహం 68 లో

(Sri G Venkata Reddy in the Chair)

మిడ్ టరమ్ ఎలక్షన్సు నాలుగు రాష్ట్రాలలో రావడం తటస్థించింది ఆ నాలుగు రాష్ట్రాలలోకూడ కాంగ్రెసు ఘోర పరాజయం చెందింది ఈ పొలిటికల్ బాక్ గ్రౌండ్ అం ఎందుకు మనవిచేస్తున్నానంటే ఇంత మార్పు చెందిన తర్వాత 22 సంవత్సరాలలో నాలుగవ సారస్వత ఎన్నికల అనంతరం కేంద్రంలో ఉన్న కాంగ్రెసుపార్టీ బలాన్ని చూస్తే అతి స్వల్పమైన మెజారిటీతో అది దేశాన్ని పరిపాలన చేస్తోంది. కాని, మన రాష్ట్రములో, అధ్యక్ష, మనము అదే విధంగా మన రాష్ట్రంయొక్క Picture ను చూచినట్లయితే, మన రాష్ట్రములో Congress నాలుగు కాళ్ల సవారీ చేస్తున్నది గుర్రము ఆ కాంగ్రెసు. నాలుగుకాళ్ల సవారీ అంటే చెప్పడానికి వీలు లేనటువంటి race పందెములో గుర్రము పరుగెత్తినట్లుగా ఇప్పుడు ఈ కాంగ్రెసు పరుగెత్తుతున్నది ప్రతిపక్షాలు అన్నీ దెబ్బతిన్నాయి దీనికిమూలం కాంగ్రెసు యొక్క అవినీతి చర్యలే. యిక్కడ Congress majority లోకి రావడానికి ఒక తార్కాణము. కేంద్రంలో ప్రతిష్టంభన, రాష్ట్రములో నాలుగు కాళ్ళ సవారీ, యివి రెండు simultaneous గా జరుగుతున్నాయి. అధ్యక్ష, యిక్కడ బ్రహ్మానందరెడ్డి గారి ఎత్తుగడలు, ఒక రకంగా ప్రతిపక్షాలను చీల్చిచెండాడడానికి ఆయన తీసుకొనినటువంటి ఎన్నికల ఎత్తుగడలే ఈ result ను తీసుకువచ్చినాయి అనే మేము అభిప్రాయపడుతున్నాము. మేము ఎన్నికలయొక్క సమీక్షలో కూడా నొక్కి చెప్పుకొన్నాము అయితే, అధ్యక్ష, మన రాష్ట్రంలో ఈ నాడు ముఖ్యంగా రైతులు, వ్యవసాయ కార్మికులు అనేక సంవత్సరాలనుంచి అనేక పోరాటాలు సాగించినారు. తెలుగు రాష్ట్రంకోసమని లేక తెలుగు ప్రజల సమైక్యం కావాలనే ఉద్దేశంతో అటు నైజాం నవాబుకు వ్యతిరేకంగా ఎంతోమంది ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు నాయకత్వాన ఇక్కడ పోరాటాలు సాగించినటువంటి చరిత్ర సువర్ణ అక్షరాలతో వ్రాయబడి ఉన్నది. అయితే ఇటు తెలంగాణా ప్రాంతములో ఉన్నటువంటి 8 జిల్లాలు, అక్కడ ఆంధ్రలో ఉన్నటువంటి లేదా మద్రాసు రాష్ట్రములోఉన్నటువంటి తెలుగు జిల్లాలు, యివన్నీ కలిసి ఒక రాష్ట్రంగా ఏర్పడడానికి అనేక సంవత్సరాలనుంచి పోరాటాలు యిక్కడ జరిగినాయి. నైజాం రాష్ట్రాన్ని విచ్ఛిత్తిచేయాలని అనేక పోరాటాలు జరిపి, అయిదు వేలమంది యిక్కడ అశ్రువులు ఆర్పించినటువంటి చరిత్ర ఈ సందర్భంలో నేను మనవి చేయక తప్పదు. అయిదువేలమంది రైతులు, వ్యవసాయ కార్మికులు మరణించి ఆత్మబలిదానం చేసినతరువాత, నైజాము విచ్ఛిత్తి జరిగింది. అదేరకంగా

నైజాముయొక్క విచ్ఛిత్తి జరగకపోయినట్లయితే, 1952 ఎన్నికలలో కాంగ్రెసు ఘోరంగా పరాజయం చెందనట్లయితే, తెలంగాణాలో ఒక జిల్లాలోకూడా కాంగ్రెసు నామరూపాలే లేకుండా మట్టుపెట్టడం అనేటటువంటిది ఆ పోరాటం చేసింది. ఇటు అటు తెలుగు మాట్లాడేటటువంటి మద్రాసు రాష్ట్రంలోకూడా దాని ప్రభావము మద్రాసు రాష్ట్రంలో ఉన్నటువంటి తెలుగు జిల్లాలలో కూడా చూపింది. అక్కడ కూడా కాంగ్రెసు ఘోర పరాజయం చెందింది. ఇటు తెలంగాణాలో ఉన్న 8 తెలుగు జిల్లాలతోపాటు, మద్రాసు రాష్ట్రంలో ఉన్న తెలుగు జిల్లాలలో కాంగ్రెసు ఘోర పరాజయం చెందింది అంటె, కాంగ్రెసు అప్పుడే ఓడిపోయినటువంటి దశలో విశాలాంధ్ర ఏర్పడాలి అనేటటువంటి ఆలోచన ఈ రోజున పాలిస్తున్నటువంటి పాలకులకే ఆ ఆలోచన తట్టింది ఈ రోజున, ఒకవేళ నైజాము విచ్ఛిత్తి జరగక పోయినట్లయితే ఈ తెలుగు ప్రజలు ఏకమయ్యేవాళ్ళు కారు. నైజాము రాష్ట్రములో ఉన్నటువంటి 8 జిల్లాలలో కాంగ్రెసును మట్టుపెట్టకపోయినట్లయితే, మద్రాసు రాష్ట్రంలో వున్న జిల్లాలలోకూడ కాంగ్రెసును మట్టుపెట్టకపోయినట్లయితే విశాలాంధ్ర ఏర్పడేదే కాదు. ఈ వేళ మన దగ్గర, ఆవేళ కాంగ్రెసు ఓడిపోయిన తరువాత, అప్పటినుంచి ఈనాటివరకు విశాలాంధ్ర ఏర్పడడానికి లేక ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి చాలామంది ప్రజలు ఆహుతి అయిపోయినారు అయితే ఆనాటినుంచి ఈ సమైక్యం అయినటువంటి ఈ జాతి సాధించుకొన్నటువంటి అనేక సమస్యలు ఉన్నాయి. విశాలాంధ్రతోపాటు దాని వెనుకనే తెలంగాణాను లేక ఆంధ్రప్రదేశ్‌లో వనరులను భద్రపరచడానికి పెద్ద ఎత్తున జరిపినటువంటి నాగార్జునసాగర్ నిర్మాణానికి, మరి అతి ముఖ్యమైనటువంటి పోరాటం, ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా సాగించినటువంటి ఘట్టనలు కూడా మనముందు ఉన్నాయి. అటువంటి త్యాగాలు చేసిన సాంప్రదాయాలు కలిగిన మనము ఈవేళ ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని లేవదీసి మనము ఈనాడు ఈ దేశాన్ని, ఈ ఆంధ్రరాష్ట్రాన్ని చీల్చి, దీనికి నిప్పుపెట్టి మరొక రకంగా దీనిని తీసుకుపోవడానికి ఒక ప్రయత్నం సాగుతూ ఉన్నది మరి ఈ పోరాటాలు సాగినటువంటి రోజులలో ఎవరైతే ఈ తెలంగాణ ప్రాంతాన్ని విడిచిపోయి రజాకార్ల మూకలతో తట్టుకోలేక అవతల సర్కారు జిల్లాలలో తలదాచుకొన్నటువంటి నాయకమణులు ఈ రోజు యీ చిచ్చుకు ఈ విషబీజాలు నాటి అగ్రభాగంలో ఉండి పోరాటాలు నడిపిస్తున్నారు, అధ్యక్ష, ఈనాడు ప్రత్యేక తెలంగాణ పోరాటాన్ని నడుపుతున్నటువంటి ఈ మహా వీరులే ఆనాడు సర్కారు జిల్లాలలో, మద్రాసు రాష్ట్రంలో ఉన్నటువంటి తెలుగు ప్రాంతాలలో, ముఖ్యంగా బెజవాడ, కృష్ణా జిల్లాలలో తలదాచుకొన్నారు. అప్పుడు అక్కడ దాగుకొన్నటువంటివారంతా ఈనాడు ప్రత్యేక తెలంగాణ నినాదాన్ని తీసుకొని ముందుభాగాన ఉండి మేము పోరాడుతాము అని చెప్పుతున్నారు అధ్యక్ష, నేను ఎందుకు చెప్పుతున్నానంటే 10, 15 సంవత్సరాలనుంచి గుత్తాధిపత్యాన్ని తమచేతిలో పెట్టుకొని మీరు అనుసరించేటటువంటి విధానం ఏమిటి? ఈవేళ రైతు కూలీలు సాగిస్తున్నటువంటి తమ వర్గ పోరాటాన్ని అణచడానికి సాగిస్తున్నటువంటి మీయొక్క ఘోరకలి, ఆటు ఖమ్మంలో, నల్గొండలో, తెలంగాణా ప్రాంతము అంతటా హత్యాకాండ మీ అధ్వర్యాన, మీ అసూయాయుల అధ్వర్యాన, మీ agents యొక్క అధ్వర్యాన జరుగుతున్నటువంటి ఘోరకలి, ఇది ఎందుకు జరుగుతూ ఉంది? నేను

ఒక్క ప్రశ్న అడుగుతున్నాను ఈ కొండా వెంకటరంగారెడ్డిగారు మంత్రిగా ఉన్న రోజులలోగాని, చెన్నారెడ్డిగారు మంత్రిగాఉన్న రోజులలోగాని అదేరకంగా కొండా లక్ష్మణ్‌బాపూజీగారు మంత్రిగా ఉన్నటువంటి రోజులలోగాని ఈ అనేక ఉదంతాలు, అనేక హత్యాకాండలు, హింసాకాండలు జరుగుతున్న సందర్భంలో ఎప్పుడైనా నోరుఎత్తి మాట్లాడారా అంటే లేదు. మీ వర్గస్వభావానికి, మా వర్గస్వభావానికి తేడాఉన్నదని మేము అహర్నిశలు పోరాటాన్ని సాగిస్తున్నాము. తెలంగాణలో ఇంతమంది బలి అయి తెచ్చుకొన్నటువంటి Agricultural Tenancy Act, implement చేసి, తెలంగాణలో ముఖ్యంగా భూసంస్కరణలు ప్రవేశపెట్టి, భారతదేశంలోనే దీనిని ఆదర్శప్రాయంగా నడిపిస్తామని కలలు గన్నటువంటి నాయకులు, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ movement, దాని చరిత్రను మరిపించడానికి చేసినటువంటి కుటిల నీతిలో ఒక అడుగు ముందుకు వచ్చి (interruption). అధ్యక్ష, ఈ కౌలుదారీ శాసనంలో, ఇక్కడ రక్షిత కౌలుదార్లకు ఇవ్వబడినటువంటి హక్కు, దాదాపు ఇక్కడ మూడు లక్షలమంది protected tensnts దానిద్వారా లాభము పొందవలసినటువంటి అవకాశం ఉండెను కాని ఆ Act Implementation అయిన తరువాత వెంటనే ఇక్కడ బడాబూర్జువావాళ్లకు కాంగ్రెసు భూస్వాములకు అందగా నిలిచినటువంటి కొండా వెంకటరంగారెడ్డిగారిని ప్రస్తావించక తప్పదు ఆనాడు Home Portfolio లో ఉండి ఇచ్చినటువంటి హక్కులు ఒక చేతితో ఇవ్వడము, ఇంకో చేతితో లాగుకొనేటటువంటి విధానాన్ని అనుసరించినటువంటిది మేము చూశాము గ్రామాలకు గ్రామాలే, పాయగాళ్లకు పాయగాళ్లు, Estates కు Estates, పెద్ద పెద్ద భూస్వాములు యిలాంటి వాళ్ల భూములకు, భూస్వాములకు agents గా వ్యవహరించినటువంటి కొండా వెంకటరంగారెడ్డిగారి విషయం ఈవేళ ప్రస్తావించక మేము మరచిపోలేము. ఎందుకంటె మూడు లక్షల మందికి protected tenancy forms లభించవలసి ఉండగా, ఆ భూస్వాముల agency పుచ్చుకొని తిరిగి వాళ్ళకు ప్రాణం పోసినటువంటివారు కొండా వెంకటరంగారెడ్డిగారు. ఈవేళ ఏ యొక్క ఆర్థిక విధానాన్ని మెరుగుపరచడానికీ అడ్డంగా ఉన్నటువంటిది రంగారెడ్డిగారే అని నేను గట్టిగా మనవిచేయదలచుకొన్నాను కారణం ఏమిటంటే, భూములు పంపకం చేసుకొని స్వయముగా, ఏలాంటి యిబ్బందులులేకుండా స్వేచ్ఛగా సాగుచేస్తున్నటువంటి సాగుదార్లను మంట కలిపించి, పోలీసుయొక్క అంటులను పంపించింది రంగారెడ్డిగారే. ఆ రకంగా మూడు లక్షలమందికి protective హక్కులు కలిగితే, ఒక లక్ష మందికి మాత్రమే హక్కులు కలిగినట్లుగా ప్రభుత్వము records లో మనకు చూపారు. ఖమ్మం జిల్లాలో, వరంగల్ జిల్లాలో ములుగు తాలూకాలో ప్రవేశపెట్టినటువంటి 38 (e) Section వచ్చేటప్పటికల్లా హళ్ళికి హళ్ళి, నున్నకు ఫున్న, భూసంస్కరణలు ఏమీ లేవన్నారు. 1955 లో తోరణాలు కట్టి, సినిమాలో slides వేసి, దున్నేవాడికే భూమి మేము యిస్తున్నాము, కమ్యూనిస్టుది ఏమీలేదు అని నల్గొండలో మారుమ్రోగించినటువంటి ఆ నినాదము ఆనాడు అవతరించినటువంటి కొండా వెంకటరంగారెడ్డి గారియొక్క అవతారము. భూస్వాములకు Agency పుచ్చుకొని, భూములమీంచి బేదఖలుచేస్తుంది ఎవరు? ఈ దరిద్రానికి తెలంగాణలో ఈవేళ రైతాంగం అంతా middle class

వర్గము అంతా తమపిల్లలకు చదువుచెప్పించుకోలేనటువంటి పరిస్థితిఏర్పడింది అంటే ఎలా ఏర్పడింది? ఆర్థిక విధానంలో అసమానత్వాలు చూసి భూముస్వాలు కొమ్ము కాచినందు జరిగింది. మన రాష్ట్రంలో అనేకమంది నిరుద్యోగులు ఉన్నారు. ఈ నిరుద్యోగ సమస్యను వల్లనే ఇది పరిష్కారం చేయటానికి మన కాంగ్రెసు పాలకులు అవలంబించిన పద్ధతి ఏమిటి? 10 లక్షల మంది నిరుద్యోగులున్నట్లు మీ లెక్కలే చెబుతున్నవి. తెలంగాణాలో నిరుద్యోగ సమస్యాపరిష్కారానికి, తెలంగాణాలో వెనుకబడినతనాన్ని పోగొట్టటానికి తెలంగాణాను పారిశ్రామికవంతంచేసి, పరిశ్రమలు ప్రోత్సహించి చేయటానికి మీరు అవలంబించిన పద్ధతులు ఏమిటి? కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి మీరు ప్రయత్నం చేశారు. అయితే మీ గ్రూపుల కుమ్ములాటకాదా దానికి అంతరాయం కలిగింది? ఆ ఫ్యాక్టరీ నిర్మాణంచేస్తే ఆరువేల మందికి నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని మీరు టార్గెట్ చేయలేదా? మీయొక్క విధానాల వైఫల్యం—మన రాష్ట్రంలో ఆర్థిక అసమానత్వాలను పెంచి, ఆంధ్ర తెలంగాణా వ్యత్యాసాన్ని మరింత ఎక్కువ చేస్తున్నది. ఈ దుర్మార్గ వైఖరి అవలంబిస్తున్నటువంటి కాంగ్రెస్‌లోని కొందరు యీ ఉద్యమాన్ని నడుపుతున్నారు. ఈ ఉద్యమం క్షీణించకపోదు. ఇది క్షీణించుతుంది. ఈ ఉద్యమాన్ని నడిపించి మీరు కొంత కాలం దోపిడీ సాగించాలనే ఉద్దేశ్యంతో పాత దేశ్‌ముఖ్‌లు, జమీందార్లు నేస్తంకట్టి యీనాడు యీ ప్లాటుఫారం ఓపెన్ చేశారు. మీరు ప్రజలు లేనందువల్ల—మీరు యీనాడు విద్యార్థుల జీవితాన్ని పాడుచేశారు. విద్యార్థులను నాశనం చేయటానికి, వారికి నష్టం కలిగించటానికి మీరు తూర్పున్నారు. నైజాం ప్రభుత్వ కాలంలో ఖమ్మంలో ఒక హైస్కూలు ఉండేది. ఈనాడు 75 హైస్కూల్సు ఉన్నవి. ఎందుకు ఉన్నవి. ఇవాళ మిడిల్‌క్లాస్ వర్గం నుండి అనేక మంది పిల్లలు చదుకొనేదానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇదివరకు నైజాం కాలంలో ఎవరూ చదువుకోటానికి వీలులేదు. వాళ్లు చదువుకొంటే తిరగబడ తారనే ఉద్దేశ్యంతో ఆనాటి నిజాం ప్రభుత్వం స్కూల్సును అభివృద్ధి చేయలేదు. నిజాం ప్రభుత్వం విద్యావిషయంలో సంకుచితంగా ఆలోచించింది. అపుడు నూటికి 15 మంది ఉన్న వర్గం పరిపాలన చేస్తున్నది. మిగతా నూటికి 85 మంది ఉన్న వర్గంవారు విజ్ఞానంకలవారైతే తమను గద్దె దించుతారని ఆనాటి నిజాం ప్రభుత్వానికి ఉన్నటువంటి భయం. ఇవాళ తమయొక్క పదవికోసం, తమయొక్క అధికారంకోసం, తమ గద్దెలు పదిలపర్చుకోటానికి చెన్నారెడ్డిగారు, లేదా, ప్రజాసమితి అగ్రనాయకులు ఆలోచించే విషయం ఏమిటంటే—వారు పాత దేశముఖ్‌లు గనుక—ఇపుడు విద్యా విధానం బాగా వ్యాప్తిలోకి వచ్చింది కాబట్టి, వీరందరు చదువుకొన్నట్లయితే, వారి దోపిడీ విధానం సాగదు; వారి వ్యవహారం ఇక సాగనివ్వరు అనే ఉద్దేశ్యంతో—వారు బోగసు వినాదాలు తీసుకువచ్చి, విద్యార్థుల చదువులకు అంతరాయం కలుగజేస్తున్నారు. ఆనాటి పాలకులకు ఆడుగులకు మడుగులొత్తినటువంటి యీ దేశ్‌ముఖ్‌ల వర్గ స్వభావంలో యీనాటికీ మార్పు రాలేదు. విద్యార్థుల చదువును ఏదో ఒక రకంగా ఆపు చేయాలని వారి ప్రయత్నం. కాని మన కొండాలక్ష్మన్‌గారి కుమార్తెలు ఫస్ట్‌క్లాస్‌లో పాసయినారు. చెన్నారెడ్డిగారి కుమార్తెలు ఫస్ట్‌క్లాసులో చదువుకున్నారు. నేను కమ్యూనిస్టు పార్టీ వర్కర్‌గా నాకు ఉన్న అభిప్రాయాలు చెబుతున్నాను.

శ్రీ కొండాలక్ష్మన్ బాపూజీ (భోనగిరి) :—అధ్యక్ష, వారు నా పర్సనల్ విషయాలనుగురించి చెబుతున్నారు. దానికి నా సమాధానం చెప్పటానికి వారి స్పీచ్ అయిన తర్వాత నాకు ఛైమ్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి గోవర్ధనరెడ్డి (మునుగోడు) :—అధ్యక్ష, ఈ హౌసును తప్పుదోవన పట్టించేవిధంగా సభ్యులు మాట్లాడటం మంచిదికాదు. చెన్నారెడ్డిగారి కొడుకు ఎక్కడ చదువుతున్నారో చెప్పాలి. చెన్నారెడ్డిగారి కొడుకు కూతురు ఎక్కడా చదవటంలేదు. చెన్నారెడ్డిగారి బిడ్డ మాత్రం ఇక్కడ స్కూలుకు పోతున్నది. ఇపుడు ఆమెకూడ స్కూలుకు పోవటంలేదు. ఆమె స్కూలుకుపోయి 8 నెలలు అయినది. అసలు చెన్నారెడ్డిగారి కొడుకు చదవటంలేదు గౌరవ సభ్యులు హౌసును యీ విధంగా తప్పు త్రోవన పట్టించటం మంచిదికాదని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. నరసింహారెడ్డి :—స్వప్రయోజనాలకొరకు తమ రాజకీయాలకొరకు మొత్తం జనాన్ని బలిపెట్టి వారియొక్క కాష్టంలోనుండి లాభం రాబట్టాలని చూసేవారు మేము మాట్లాడుతుంటే మాకు ఆర్డర్ రావటమా? మాకూ బ్రహ్మాండమైన జనం ఉన్నారు.

మిస్టర్ చైర్మన్ :—ఒక మెంబర్ మాట్లాడుతున్నప్పుడు ఇంకొక మెంబరు మధ్యలో మాట్లాడటం మంచిదికాదని, నిన్న ఒక కన్వెన్షన్ పెట్టుకొన్నాము.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—అబద్ధాలు మాట్లాడినప్పుడు క్లేరిఫికేషన్ చెప్పాలికదా. మాకు నోరు ఉందని చెప్పి, యీ సభ్యులు ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే ఎట్లా?

శ్రీ మహమ్మద్ రజబలి :—వర్గస్వభావంలో మాకు వారికి వైరుధ్యం ఉన్నది. కనుక ఇంటరప్షన్ తప్పదు. ఏ రాష్ట్రంలో అయినా, కాంగ్రెస్ పాలనలో ఆర్థిక అసమానత్వాన్ని పోగొట్టటానికి యీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సమర్థత ఉన్నట్లు యీ 22 సంవత్సరాల అనుభవంలో నేను ఎక్కడా చూడలేదు. కాంగ్రెస్ బాగా బలంగా ఉన్నటువంటి రాష్ట్రం అయిన బొంబాయిలో, అస్సాంలో యీ సంకుచితమైన నినాదాలు లేచాయి. ఇక్కడ తెలంగాణావాదులు లేరా? కాంగ్రెస్ బలంగా ఉన్నటువంటి ప్రాంతాలలో ఇటువంటి సంకుచిత నినాదాలు లేవదీస్తున్నారంటే దానికి ఒకటే మూల కారణం—పదవుల పంపకం, అధికార వ్యామోహం, ఆశ్రిత పక్షపాతం. ఇవాళ బొంబాయిలో కాంగ్రెస్ మెజారిటీగా ఉంది. అస్సాంలో కాంగ్రెస్ మెజారిటీగా ఉంది. ఆంధ్ర దేశంలో కాంగ్రెస్ మెజారిటీగా ఉంది. కాంగ్రెస్‌కు మెజారిటీఉన్న ప్రాంతాలలోనే యీ సంకుచిత స్వభావంగల నినాదాలు లేవదీస్తున్నారు. మనకు విశాలాంధ్ర వచ్చిందిగాని, ఇంకా ప్రజాతాత్పర్యం వీర్పడలేదు. ఈ సందర్భంలో మా ధ్యేయాన్ని మనవి చేయాలి. దానిని సాధించటానికి మనం అనేక త్యాగాలు చేయాలి, ఆ ప్రజా రాజ్యం సాధించుకోటానికి కష్టజీవులు కలిసిరావాలనేదే మేము కోరేది ప్రజలతో సంబంధం కలిగి, ప్రజలను అంటిపెట్టుకొని ఆహర్నిశలు ప్రజలకొరకు కష్టపడుతున్నటువంటి మాకే ఇక్కడ మాట్లాడే అవకాశం లేకుండా, మేము ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నామని వారు అంటే—మీ సిద్ధాంతాలమీద మాకు ఉన్న అభిప్రాయభేదం చెప్పక తప్పదు. ఈ 8 మాసాలలో—కాంగ్రెస్‌లో ఏర్పడిన రెండు [illegible]

బ్రెండ్స్-రెండుగా విడిపోయాయి. క్రిందినుండి పైదాకా విడిపోయాయి. రెండు గ్రూపులుగా తయారై-తగవులాడుకొంటున్నారు ఒకరినొకరు క్రిష్ చేసుకొనటానికి మీరు పడుతున్న తాపత్రయం స్పష్టంగా కనబడుతున్నది మొన్న రాష్ట్రపతి ఎన్నికలలో మీయొక్క నిజమైన అవతారం స్పష్టంగా కనబడింది. మీరు మొన్న సమైక్య విధానాన్ని రూపొందించటానికి ఒక తీర్మానం చేశారు. ఈ కాంగ్రెస్ పాలకులు అన్ని రాష్ట్రాలలో తమ తమ గ్రూపులు కన్సాలిడేట్ చేసుకొనటానికి, తమ గ్రూపులవారిని ఒకరి నొకరు పిలుచుకొంటున్నారు. పిలుచుకొని వారికివారు చెవులు కొరుక్కుని ఈ గ్రూపులు యింకా ట్రైగ్రైన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు కాని ఐక్యతా విధానం అనేటటువంటిది ఎక్కడా కనబడడం లేదు. ఎందుకంటె కాంగ్రెస్‌లో కరడుకట్టిన సిండికేటు వర్గం ఒకటి. కాస్త అభ్యుదయభావాలు కలిగిన వర్గం మరొకటి. మిశ్రమ ప్రభుత్వాలుగా ఏర్పడినటువంటి శక్తులు కొన్ని రాష్ట్రాలలో ఉన్నటువంటివి. వీరంతాకలిసి, అభ్యుదయ కాముకులంతా కలిసి ఇందిరాగాంధి యొక్క పాలసీలను ఎందుకు సమర్థిస్తున్నారంటే, ఏ ఉద్దేశ్యంగా సమర్థిస్తున్నారంటే ఈ కరుడుకట్టిన కాంగ్రెసు నాయకత్వం లేదా సామ్రాజ్యవాదులకు అడుగులకు మడుగులు ఒత్తేవారిని త్వరగా పంపించి దేశంలో ఆర్థిక అసమానత్వములను తొలగించడానికి అభ్యుదయభావాలను చేపట్టింది. కనుకనే ఆమెను ఈ శక్తులన్నీ కూడగట్టుకొన్నాయి. ఈ సెపరేట్ తెలంగాణా నినాదాన్ని లేవదీసిన దేశ్‌ముఖ్‌లకు, జమీందారులకు వ్యతిరేకంగా మాపార్టీ ఫరమ్‌గా నిలబడ దలచుకొన్నది. బ్రహ్మానందరెడ్డిగారికి మాకు కొన్ని బ్రహ్మముళ్లు వేస్తున్నారు. వేయాల్సిన పనిలేదు. బ్రహ్మానందరెడ్డిగారు జాతిసమైక్యతకోసం నిలబడ్డంతవరకు మాయొక్క యాటిట్యూడ్ అంతా ఆయనకు లింక్ అప్ అయినట్లుగానే కానవస్తున్నది. అయితే అభ్యుదయ కార్యక్రమాలు నడిపించేంతవరకు మేము ఉంటాము. కాని ఆయన యింకొక సమస్యకు ఎప్పుడైతే వస్తాడో అప్పుడు మా విప్లవకర దీక్ష, ప్రతిపక్షంయొక్క టీలు మా తలకాయలోనుంచి పోతుందని ఎవరైనా భ్రమిస్తే అది భ్రమే. ఇన్నాళ్ళబట్టి ఏకపక్షంగానే యుద్ధం జరిగిపోయింది. పిల్లలకు విషబీజాలు నాటారు. దీనిని తట్టుకోడానికి మార్క్సిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ రంగంలోకి వచ్చినది. అక్కడ ప్రజలను సమీకరిస్తున్నాము. దీనికి వ్యతిరేకంగా మా 5 వేలమంది బలిదానాన్ని నిలబెట్టుకోడానికి సమైక్య ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టడానికి అప్పుడే అక్కడ మేము నినాదాలు తీసుకొని ప్రజలలోనుంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. అక్కడ దానికి రిటాలియేషన్ రావడంలేదు. ఇక్కడ మెజారిటి ఉంది, నాలుగుకాళ్ళ సవారి చేస్తున్న ఈ కాంగ్రెస్ సభ్యులంతా కలిసి మామీద సవారిచేయడానికి మేము 7, 8 మంది ఉన్నాము కాబట్టి వీళ్ళకు సంఖ్య చాలతక్కువగా ఉన్నదని యిన్నాళ్ళబట్టి చేస్తున్న అలజడిని యివ్వాళ చూపించవలసుకొన్నట్లయితే యిక్కడకూడ మేము యుద్ధానికి తయారే. మా సమైక్యతావాదాన్ని మేము విడనాడుకోము. మీ ఇన్‌టర్‌ఫరెన్సువల్ల, మీ భయాలవల్ల, మీ కమాండింగు టోన్ వల్ల మీయొక్క హంటర్ చూపించి రుదిపించే కార్యక్రమాలవల్ల మేము వెనక్కుపోయే సమస్యలేదు. ఇక్కడ పోట్లాడుతాము, బైట రంగంలో పోట్లాడుతాము అనేది మార్క్సిస్టుపార్టీ తీసుకున్న దృఢమైన నిశ్చయం. అందుకని మీరు అనవసరమైన తాపత్రయాలకు రాకోకండి.

పోలీసు నిర్బంధవిధానం అమలుజరుగుతున్న రోజులలో, 50 వేల సైన్యాన్ని తెలంగాణా ప్రాంతంలో ఉంచిన రోజులలో all of a sudden ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నికలు వచ్చినరోజులలో, రివాల్వర్స్ చేతులలో పెట్టుకొని డయాస్‌మీద ఉపన్యాసాలు యిచ్చేరోజులలో మీది మీరు చెప్పుకోండి, మాదిమేము చెప్పుకుంటాము అని మాకు మెజారిటీ ఉన్నప్పుడు మమ్మలను ప్రాధేయ పడినటువంటి మీకు ఈ నాడు దాపులం కావలసిన అవసరం మాకు లేదు.

(Mr Speaker in the Chair)

Sri Konda Lakshman Bapuji:—Sir the Chairman agreed to give me time to give personal explanation to the personal attacks made by Sri Rajab Ali Will you permit me, Sir?

Sri P. Goverdhan Reddy:—He made personal attacks on Dr Chenna Reddy and Sri Konda Lakshman.

మిస్టర్ స్పీకర్ :— ఏ విషయంలో?

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ :—పర్సనల్ అటాక్ నాపైన చేసిన విషయంలో, వారి స్పీచ్ అయినతరువాత సమయంయిస్తే నేను ఎక్స్‌ప్లేన్ చేస్తాను అంటే వారు ఆగ్రి అయినారు.

శ్రీ మహమ్మద్ రజబలీ :—అధ్యక్ష, మార్క్సిస్టుపార్టి పరిభాషలో ఉన్న పదజాలాన్ని వాడానుగాని వారిని అటాక్ చేసి మాట్లాడవలసిన అవసరంలేదు.

Sri P. Goverdhan Reddy:—Let us decide in the elections.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజి :—నా కుటుంబంసంగతి రజబలిగారికంటె నాకు ఎక్కువ తెలుసు. నాకు యిద్దరు కుమారులు, ఒక కూతురు. కుమారులను బైట ఎడ్యుకేషన్ యిప్పించడానికి పంపించినాను, యిక్కడ కాలేజెస్ క్లోజ్ చేసిన తరువాత అని వారు అన్నారు. బైటకూడ కొంత ప్రచారం చేసినారు. అది నిజంకాదు. ఒకడు మిలిటరీలో ఉన్నాడు. ఇంకొక అబ్బాయి గిండి కాలేజిలో యింజనీరింగ్ చదువుతున్నాడు, మూడు సంవత్సరాల నుంచి బైటనే వాళ్ళు ఉన్నారు. కూతురు యిక్కడ చదువుకొంటున్నది. ఆమె స్కూలుకు పోవడం మానివేసినది. తూర్పు గోదావరిజిల్లాలో చిన్నమ్మ ఉన్నందున చిన్నమ్మ దగ్గరకుపోతే పరీక్షకారకు పోయినారు అన్నారు. పరీక్ష అప్పియర్ కాలేదు. నా కొడుకు ఆంధ్రలో పరీక్షకు పోయినారని ప్రచారం కమ్యూనిస్టు మిత్రులు చేసినట్లు ఉన్నది. రజబలి చేసినారో ఏమో తెలియదు. అసలు నా కొడుకు మెట్రిక్ అప్పియర్ అవడానికి లేనేలేదు. కావున ఇది సరైనదికాదు. ఇంకొకటి కమ్యూనిస్టుల విషయంలో ఛాలెంజ్ చేసి అన్నారు నా అంతట నేను మనవిచేస్తున్నాను ప్రజాక్షేమం అనే విషయంలో ఎప్పుడు కమ్యూనిస్టు నాతో పోటీచేసినా అప్పుడప్పుడు కమ్యూనిస్టులు ఓడిపోయినారు. ఒకసారి గెలిచినారు కరప్షన్ ద్వారా, దుర్మార్గుల ద్వారా గెలిచినారని హైకోర్టు ఆ ఎలక్షన్ రద్దు చేసినది. మళ్ళీ పోటీచేస్తే చిత్తుచిత్తుగా ఓడిపోయినారు. అది ప్రజలలో ఉన్నటువంటి పలుకుబడి కమ్యూనిస్టులకు నాకన్నా ఒక ప్రాంతంలో పోటీ చేసినప్పుడు

శ్రీ బి. నరసింహారెడ్డి :—అధ్యక్ష, పర్సనల్ రిమార్క్స్ అనే పేరుతో మరల పర్సనల్ రిమార్క్స్ చేస్తే మాకుకూడ చాన్స్ యివ్వడం మంచిది కొండా లక్ష్మణ్ మీదనో, ఎవరి మీదనో చేయాలనే ఉద్దేశ్యంతో రజబలి, కమ్యూనిస్టులు చేశారన్నారు. ప్రత్యేకంగా కొండాలక్ష్మణ్ మీదనో, ఎవరి మీదనో కాదు. మేము బ్రహ్మానందరెడ్డి, కొండాలక్ష్మణ్ అందరినీ తుడిచిపెట్టే పైముకోసం ఎదురు చూస్తున్నాము. కాంగ్రెస్‌ను తుడిచిపెట్టాలని. అంతేగాని మాకు పర్సనల్ లేదు వారు ఏదో ఛాలెంజ్ చేశారు. ఫెయిర్ ఎలక్షన్స్ జరిపినట్లయితే నల్లగొండ జిల్లాలో కొండాలక్ష్మణ్‌కు డిపాజిట్ కూడ దక్కదు. This is my challenge

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—కాంగ్రెసులో ఎంత తగాదాఉన్నా కాంగ్రెసే దేశాన్ని రక్షిస్తుంది. జ్ఞాపకం పెట్టుకోండి.

శ్రీ బి. నరసింహారెడ్డి :—ఒకసారి ఓడిపోయి చావుతప్పి కళ్లు లొట్టపడి చాల అవస్థగా బైటపడి వచ్చి బ్రహ్మాండంగా చేశామని చెపుతున్నారు.

Mr. Speaker :—Their grievance is not against any one of you. Their grievance is against the personal attacks made on them.

Sri P. Goverdhana Reddy:—They made personal attacks. అమ్మం ముసిసిపాలిటీలో మార్క్‌సిస్టు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి చైర్మన్. మా కాంగ్రెస్ మినిస్టర్ అయిన వెంగళరావుగారికి అక్కడ సన్మానం చేసినారు. These people speak about democracy. భూస్వామ్యవర్గం యిది అది మాట్లాడుతున్నారు. మా కాంగ్రెస్‌యొక్క రక్షణలేనిది బ్రతకలేరు. These people will be kicked and killed in Nalgonda district if the Government is not going to safeguard them.

శ్రీ బి. నరసింహారెడ్డి :—వారికి స్పెషల్ ప్రివిలేజ్ మాట్లాడడానికి పర్సనల్ రిమార్క్స్ వస్తే చెప్పుకోడానికి యిస్తే మాకు కూడ ఈ క్రమంలో తప్పకుండా యివ్వాలి. వారు ఎంత చెప్పినా అదే కాంగ్రెస్ పాలకవర్గీయులు. వారు ఆరంభం నుంచి ఆసాంతంవరకు సి ఎమ్. మీదనే ఏడుస్తున్నారు. ఆ సి.ఎమ్. బ్రహ్మానందరెడ్డి పోతే బాధపడము, కొండాలక్ష్మణ్ వస్తే కోపపడము. వారి యిద్దరి పతనం కోసమే మేము చూస్తున్నాము. పర్సనల్ గైవల్‌రీ లేదుగాని రిమార్క్స్ పేరుమీద వారికి యిట్లా అవకాశం యిస్తే, మాటమాటకి మమ్ములను. ... ..

మిస్టర్ స్పీకర్ :—వారు ఏ పార్టికి చెందినవారో ఆ పార్టిని కూలద్రోయ వలెనని మీ అభిప్రాయం.

శ్రీ బి. నరసింహారెడ్డి :—తమరు చాల కరెక్టుగా చెప్పారు. దాని పతనం కోసం ఎదురుచూస్తున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇప్పుడు అచ్యుతరెడ్డిగారు, గోవర్ధనరెడ్డిగారు మాటి మాటికి ఓపీనియన్ పోల్ కండక్టు చేయమంటున్నారు. వారు రాజీనామా యిస్తారు గదా ; నల్లగొండజిల్లాలో నిలబడదామని ఆలోచిస్తున్నాము. ఏమీ భయపడకండి.

దానికి సిద్ధంగానే ఉన్నాము. నిలబడి మీ సవాల్‌ను ఎదుర్కొంటాము. నల్లగొండ జిల్లాలో మీతో కంటెస్టు చేస్తాము అప్పుడు గెలవండి, ఆలోచిద్దాము

(శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—మనం యిద్దరము రాజీనామా యిద్దాము. దగ్గరదగ్గర ఉంటాము.

(శ్రీ బి. నరసింహారెడ్డి :—ఫెయిర్ ఎలక్షన్స్‌కు అవకాశం దొరికితే చేస్తాము. కాని మీరు ఫెయిర్ ఎలక్షన్స్‌కు సిద్ధంగా ఉన్నారా ?

(శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజి :—ఫెయిర్ ఎలక్షన్స్ అంటే వారికి కత్తులు కటారులు యివ్వాలి. కత్తులులేకుండా మేము ఉండాలి అది ఫెయిర్ ఎలక్షన్ వాళ్లకు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఎలక్షన్ కండక్టు చేసినా సిద్ధమే. ఒపీనియన్ పోల్ ఏ రూపంలో తీసుకున్నా నల్లగొండ జిల్లాలో ఆ ఛాలెంజిని అందుకోడానికి సిద్ధంగా ఉన్నామని తెలియ జేస్తున్నాను.

(శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—మనం ముగ్గురము రాజీనామాయిద్దాము.

(శ్రీ బి. నరసింహారెడ్డి :—వారి సంగతి తేల్చుకోనిదే ఈ హౌసును బాధ పెట్టడం ఎందుకు ?

Mr. Speaker :—Mr Goverdhana Reddy, why all these challenges ?

(శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—ఎప్పుడు భూస్వాములు భూస్వాములు అంటారు. ఎవరు భూస్వామికాదు. భూస్వాములంతా పీళ్లు. మేమంతా మధ్యతరగతి రైతులము. కాంగ్రెసుగురించి మాట్లాడేటటువంటి అర్హత లేదు.

(శ్రీ బి. నరసింహారెడ్డి :—అందులో ఉండే చెబుతావెందుకు ? ఇవతలకురా. నీకు ఆదమ్ములు లేవు. నిజాయితీ లేదు. అందులో ఉండే మొత్తుకుంటావు ఎందుకు ?

(శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—నిజాయితీ ఉంటే మేము గవర్నమెంటు దగ్గర డబ్బు తీసుకొని మీటింగులు పెట్టము. ప్రజలదగ్గర దమ్ము ఉన్నది కాబట్టే పోలీసు, మిలిటరీ బలగం లేకుండా పబ్లిక్ మీటింగు పెడుతున్నాము.

(శ్రీ బి. నరసింహారెడ్డి :—మీరు ఎన్ని వేషాలు వేసినప్పటికి—

(శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—కాంగ్రెసు లేనిదే దేశం లేదు. దానిని గురించి మాట్లాడకండి—Don't speak about Congress.

(శ్రీ బి. నరసింహారెడ్డి :—ఆంధ్రలో ఆంధ్ర భూస్వాములకు వ్యతిరేకంగా యావత్పీడిత ప్రజానీకం తరపున పోరాడే వాళ్లం మేము. తెలంగాణాలో భూస్వాములు యిప్పుడు యింకొక రూపంలో వస్తున్నారు. వీటికే వ్యతిరేకంగా పోరాడుతాం.

Sri G. Sivaiah :—Certain unparliamentary words are used, Sir.

Mr Speaker .—I am not allowing any further discussion.

Sri G. Sivaiah :—One objection, Sir. He has said that Communists be kicked and killed. Those words should be expunged. Neither he nor his party can kick and kill the communist party. Even if they bring thousands of people they cannot kick and kill the communists. Those words should be expunged from the records, Sir. It is a very serious allegation How dare they kick and kill the communists. Let them first kick and kill the Congress. Instead of doing that, they think of us most unfortunately.

Mr. Speaker :-I may caution one thing else. Today, they might be having the differences But tomorrow, they may jointly fight against all of you. Take care of them. (Laughter)

Sri G. Sivaiah :—We will also join together and fight and put up a fight against them, Sir.

(Laughter)

శ్రీ పి. వెంకటరెడ్డి (కనిగిరి) :—అధ్యక్ష, సుమారు రెండు నెలలుగా ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అలజడి చూస్తుంటే నాకు చాలా విచారంగాను, బాధగాను వుంటున్నది.

స్వాతంత్ర్యం రాకమునుపే యీ భాషా రాష్ట్రాల నిర్మాణం కాంగ్రేసు ఆమోదించిన విషయం అందరికీ తెలిసినదే ఎట్టకేలకు, ఆంధ్ర రాష్ట్రం మన పెద్దలు ఎంతో త్యాగాలుచేసి తెచ్చిన విషయం మనం మరువరాదు. మనం ఎన్నో కష్టాలుపడి మొట్ట మొదట ఆంధ్రరాష్ట్రం ఏర్పరచుకున్నాం. అదేవిధంగా ఆంధ్రరాష్ట్ర అవతరణసందర్భంలోనేమనం ఎన్నో ఆంధ్రప్రాంతాలనుపోగొట్టుకున్న విషయం మనం మరువరాదు.కొన్ని ప్రాంతాలు మైసూరుకు పోయినవి, కొన్ని ప్రాంతాలు ఒరిస్సాకు పోయినవి; కొన్ని ప్రాంతాలు మద్రాసుకుపోయినవి. ఆ ప్రాంతాలనుతరువాతనై నా కష్టనష్టసంపాదించుకుందామనే ఉద్దేశంతోనే మనం ఆనాడు రాష్ట్రాన్ని ఆవిధంగా ఏర్పరచుకొనడానికి ఒప్పుకున్న విషయంకూడా మరువరాదు. ఆ తరువాతకొంతమందినాయకులనాయకత్వంలోనై తేనేమి, తెలంగాణా నాయకుల సహకారంతోనై తేనేమి మనం ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పరచుకున్నాం. 12 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించుకుంటున్నాం. అయితే, యీ భాషారాష్ట్రాలు ఎందుకు ఏర్పడినవనే విషయం మనం తెలుసుకోవాలి మన రాష్ట్రంలోవుంటే మన పరిపాలన చక్కగా వుంటుందని, పరిపాలన సౌలభ్యంగా జరుగుతుందని మనం యీ విధంగా రాష్ట్రాలను ఏర్పాటు చేసుకున్నాం. ఆర్థికంగాను, సాంఘికంగాను, పారిశ్రామికంగాను ఎంతో అభివృద్ధి చెందడానికి వీలవుతుందనే ఉద్దేశంతో మన పెద్దలు ఎన్నోత్యాగాలుచేసి యీ రాష్ట్రాన్ని సంపాదించాననే విషయం మనం మరువరాదు. కొన్ని అన్యాయాలు జరిగివుండవచ్చు, ఆ అన్యాయాలను సరిదిద్దుకోవడానికి మనకు మార్గాంతరం లేదా ? అని నేను అడుగుతున్నాను. అందరం కలిసి ఆ మార్గాలను అన్వేషించడానికి బదులుగా ప్రత్యేకతెలంగాణా ఉద్యమం బయల్దేరడం చాలా బాధాకరంగా వున్నది. ఈ విధంగా రాష్ట్ర విచ్ఛిత్తికి బయల్దేరడం

మంచిదికాదని నా సోదర సభ్యులకు మనవిజేస్తున్నాను ఒక చిన్న సామెత చెబుతాను—ఒక మనిషి, తలకు పేలుపడితే అవిపోయే మార్గాన్ని వెతకకుండా తలకు అగ్గిపుల్ల గీస్తే ఏమవుతుందో యీ విషయంలోనూ అదే అవుతుందని మనవిజేస్తున్నాను.

(Interruption by Smt J. Eswaribai)

నేను ఒకరిని ద్వేషించడం లేదు. మన రాష్ట్ర శ్రేయస్సు కొరకు, అభివృద్ధికొరకు కృషిచేయవలయునని తప్ప, కొన్ని అన్యాయాలు జరిగినవని విడిపోతామనడం భావ్యం కాదని నేను మనవిజేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఏవో కొన్ని అన్యాయాలు జరిగినవా ? 300 ప్రాణాలు పోయినవి; కొన్ని అన్యాయాలు జరిగినవా ?

శ్రీ పి. వెంకటరెడ్డి :—చెబుతాను—ఎందుకు ప్రాణాలుపోయినవి చెబుతాను కొంచెం ఓపికవుండాలి అమాయికమైన విద్యార్థుల ప్రాణాలు పోయినందుకు—వారికి నేను తోహర్లు అర్పిస్తున్నాను. ఇది చాలా విచారకరమైన విషయం. అయితే, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, ఆంధ్రప్రాంతమునుండి వచ్చినవారు యిక్కడి వారికి అన్యాయాలు చేశారని, యిక్కడ అన్ని పదోగాలను ఆక్రమించుకొన్నారని, యిక్కడి డబ్బు అంతా ఆ ప్రాంతంలో ఖర్చు పెట్టేశారని యీ విధంగా ప్రజలలోను, విద్యార్థులలోను తీవ్రంగా ప్రచారం చేయడం తటస్థించినది దీనివలన, ప్రత్యేక రాష్ట్రంలో తప్ప మనకు మోక్షం లేదని కొంతమంది అమాయకులైన ప్రజలు ప్రాణాలు పోగొట్టుకున్న విషయం మనం మరచిపోకూడదు. జరిగినవేవో జరిగినవి—వాటిని సరిదిద్దుకొనడానికి మార్గాంతరం లేదా ! అని నేను అడుగుతున్నాను. మనలో మనకు వివాదాలువుండవచ్చు, విభేదాలువుండవచ్చు, ఏమైనా వుండవచ్చు; విభేదాలు వున్నంత మాత్రంచేత ఆంధ్రప్రదేశ్‌నుండి విడిపోయి చిన్న రాష్ట్రంగా వుంటామనడం ఎంతవరకు సబబు ? అసలు చిన్నరాష్ట్రంగా వుంటే మనం బాగుపడుతామా ? అని నేను ప్రశ్నిస్తున్నాను. పెద్ద రాష్ట్రంగావుంటే మనకు భారతదేశంలో వున్నత స్థానం వుంటుంది. మనం ఐక్యతగావుంటే మన రాష్ట్రాభివృద్ధికి, ఎక్కువ కేటాయింపులు తెచ్చుకోవడానికి వీలవుతుంది రాష్ట్రాభివృద్ధికి నిర్విఘ్నంగా కృషిచేయడానికి వీలవుతుంది. చిన్న రాష్ట్రంగా వుండి ఏమి సాధిస్తామని అడుగుతున్నాను. అందువలన అన్యాయాలు జరిగితే, వాటిని సరిదిద్దుకొనడానికి ప్రయత్నించాలిగాని, విడిపోతామనడం సరికాదని నేను వారికి మనవిజేస్తున్నాను. నాకి అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. భూదాపు (బోధన్) :—అధ్యక్ష, ఈ పరిస్థితులలో ప్రత్యేక తెలంగాణా తప్ప వేరే గత్యంతరం లేదని నేను మనస్ఫూర్తిగా విన్నవించుకుంటున్నాను. ఈ విషయం యీవేళ చెప్పడమేకాదు, మార్చి నెలలో ప్రత్యేక తెలంగాణా పీపుల్స్ కన్వెన్షన్ ప్రప్రథమంగా జరిగినప్పుడే నేనూ, పదుషోత్తమరావుగారూ యీ నిర్ణయం తీసుకున్నాము. అయితే, యీ ప్రత్యేకతెలంగాణా వాంఛను ఎవరో రాజకీయ భేదాభిప్రాయాలవల్ల, పార్టీలోవున్న విచ్ఛిన్నతవల్ల కొందరు నాయకులు కలుగజేశారు అనేది కొందరు తెలుస్తున్నారు. వాస్తవంగా యీ దేశంలో నివసిస్తూ

జరిగే విషయాలన్నీ చూస్తూ, ఎప్పుడెప్పుడు ఏమేమి జరిగాయో, యీ ఉద్యమం ఎప్పుడువచ్చిందో, ఎప్పుడు ప్రజారంగంలోకి వెళ్ళిందో, ఎప్పుడు గ్రామాలలోకి వ్యాపించిందో ఒక నీతి నిజాయితీలతో ఆలోచిస్తే వాస్తవం బోధపడుతుంది. కాని దీనిని కప్పిపుచ్చడానికి, తప్పుడు మార్గాలలో పెట్టి తెలంగాణా ప్రజలను యింకా మోసంచేయడానికి, పక్షపాతంతో, పార్టీలోవున్న భేదంతో, అధికారంకోసం యిది వచ్చింది అనడం ఇంతవరకు సుస్థ అబద్ధం యింకొకటిలేదని చెప్పవలసి వస్తుంది. ప్రత్యేక తెలంగాణా కావాలనేది 59వ సంవత్సరంలో వచ్చిందికాదు ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందు, 56 కంటే ముందే తెలంగాణా వేరుగానే వుండాలని, ఆంధ్ర-తెలంగాణాలను ఏకం చేయవద్దని తెలంగాణా గ్రామాలలో, జిల్లాలో, హైదరాబాదు పెంటరులోకూడా చాలామంది ప్రజలు ఆందోళన లేపారు. అప్పుడు వారికి వున్న అనుమానాలను దృష్టిలో పెట్టుకొని యీ పెద్దమనుషులనేవారు ఒక ఒప్పందం తయారుచేసి పెద్దమనుషుల ఒప్పందంఅని, రక్షణలు యిస్తామని నమ్మించారు సహజంగా తెలంగాణా ప్రజలు అమాయకులు, వారిమాటలునమ్మి ఆ రక్షణలను అమలుపరిచే అవకాశం ఆంధ్ర ప్రభుత్వానికే వదిలిపెట్టి, గ్యారంటీలను అమలుచేస్తారుకదాయని వేచివున్నారు. ప్రజలు అనుకున్నట్లుగా, తెలంగాణావారిని ఆంధ్రప్రాంతం పాలకులు ఎట్లాబాధలు పెడతారని అనుమానపడ్డారో అట్లాగే యీ 13 సంలు తు.చ. తప్పకుండా సంజీవరెడ్డిగారినుంచి ఇప్పుడు బ్రహ్మానందరెడ్డిగారివరకు యీ ప్రజల అనుమానాలను అమలుచేశారు. తెలంగాణా ప్రజలు నానా అగచాట్లకు గురయ్యారు. విద్యారంగంలోగాని, ఏరంగంలోగాని, గ్రామాలలోగాని ఎక్కడవారు అక్కడే వుండేటట్లుచేసి తెలంగాణా ధన్ను ఎక్కడకు పోయాయో, ఎవరిజేబులో పడ్డాయో తెలియదు. ఆంధ్రప్రాంతంవారు యీ డబ్బు మా ప్రాంతంలోకూడా ఖర్చుకాలేదని చెబుతున్నారు. తెలంగాణాకు మోసంజరిగింది. ఆగ్రిమెంటు కాపాడడం జరగలేదు, కుచిత బుద్ధితో, కుటిలబుద్ధితో తెలంగాణా ప్రజలను మోసంచేశారు, తెలంగాణా ప్రాంతానికి యీ ప్రభుత్వం నష్టంచేసిందని చెబుతున్నాముకాని యీ డబ్బు ఆంధ్రప్రాంతంలో ఖర్చుచేశారని ఎవరూ అనలేదు. ఆంధ్ర-తెలంగాణా ప్రజలమధ్య సామరస్యభావం కాపాడాలి, పెంపొందించాలి. కేవలం పాలకుల దురుద్ధితో వచ్చిన నష్టం యిది, కనుక ఆ పాలకవర్గం తొలగాలని, తెలంగాణా ప్రత్యేకంగా ఏర్పాటుచేసుకుంటే ప్రజలకు యిక ఇటువంటి అన్యాయాలు జరగవని యీ వేళ ప్రత్యేక తెలంగాణా కోరుతున్నాముతప్ప మరేమీకాదు. తీవ్రంగా యీ ప్రత్యేక తెలంగాణా ఉద్యమం సాగుతుంటే బ్రహ్మానందరెడ్డిగారు, ఆయన సహచరులు, కొన్ని పత్రికలు, ఆఖరికి రేడియో స్టేషనుకూడా యీ ఉద్యమాన్ని మరీ తెచ్చగొట్టడానికి కారకులయ్యారు. ఇది ప్రజలఉద్యమం కాదనీ, రౌడీలు ఉద్యమం ప్రారంభించారనీ అన్నారు. విద్యార్థులు దీనిని ఆరంభించారనీ, ఇది ప్రజాఉద్యమం కాకపోతే, పల్లెపల్లెనా, గ్రామగ్రామాన యీ ఉద్యమం లేకపోతే 9 మాసాలనుంచి యిక్కడ సెక్షను 144 ఎందుకుపెట్టారు, 800 మందిని బంధవలసిన అవసరం ఎందుకువచ్చిందిు తెలంగాణాలో జరిగిన యీ 9 మాసాల ఉద్యమం ప్రపంచచరిత్రలోనే లేదని చరిత్ర చదివినవారు చెబుతున్నారు. నేనయితే చరిత్ర చదవలేదు, పెద్దమనుషులు చరిత్రలోనేలేదని చెబుతుంటే దానికికూడా ఒప్పుకుంటారో, లేదో తెలియదు. గ్రామాలలో పంచాయతీలు, సమితులు ఎక్కువ మెజారిటితో ప్రత్యేక

తెలంగాణా కావాలంటున్నాయి. ఇవన్నీ కప్పిపెట్టి, కాదుఅంటూ, రిజర్వు పోలీసును, మిలిటరీని మన ప్రక్క-రాష్ట్రాలనుంచీ పోలీసును తెప్పించవలసిన అవసరం ఎందుకు వచ్చింది? మన యీచుట్టూ కాపలా ఎందుకు? ఈ 9 మాసాలనుంచి ప్రజలు తెలంగాణా పౌరులుగా జీవించడానికి అవకాశం లేకుండా ఎందుకుచేశారు? ఇది కుట్రా, తంతా? ఇంకా, యీ పోలీసుతో ప్రజలను బాధపెట్టాలని ప్రభుత్వం ఆలోచించిందా? తెలంగాణా ప్రాంతం పోలీసులపైకూడా యీ ప్రభుత్వానికి విశ్వాసంలేకుండా పోయింది. ఈ దుస్థితి తెచ్చింది ఎవరు? ఇదంతా చేస్తున్నది ప్రభుత్వమే. ఇకనైనా ప్రభుత్వం యీ ప్రజలను హింసించి, చెడుమార్గాలు ఆలోచించక, వాస్తవ పరిస్థితి గమనించాలి. విద్యార్థులు పరీక్షలకు వెళ్ళమని చెబుతుంటే వారిని మోసంచేసి ఏదోరకంగా పరీక్ష పేపరుమీద పేరు వ్రాసేస్తే పాస్ చేస్తామని చెప్పడం జరిగింది. ఆ విధంగా చేసినప్పటికీ వారు పోలేదు. పరీక్షలు పెట్టి అనవసరంగా అమాయకులైన పిల్లల, పెద్దల ప్రాణాలుకూడా తీసి యీ వేళ తెలంగాణాకు యీ ప్రభుత్వం నష్టంకలిగించింది ఇవన్నీ ఉద్యమంలో వచ్చాయా లేక బ్రహ్మానందరెడ్డిగారు వ్యక్తిగత విరోధంతో పోలీసువారిద్వారా వీరిని చంపించారా? అందువల్ల ఉద్యమం వుంది అనేది ఒప్పుకోవాలి అందువల్ల, తప్పుడు ప్రచారాలు చేయవద్దు, నీతి నిజాయతితో ఆలోచించి. వారి అధికారం యీనాడు తెలంగాణా సభ్యుల మెజారిటితో వున్నది. ఆంధ్రకు వెడితే అక్కడ ఒక్షపాతాలు, భేదాభిప్రాయాలు వున్నాయి. తెలంగాణా విడిపోతే తమకు ముఖ్యమంత్రి పదవి వుండదని అనుకుంటే, ఇక్కడకూడా వారి పదవికోసం ఎవరూ సిద్ధంగా లేరు, ఆంధ్రులు అంతా కలిసివుంటేనే బాగుంటుంది. తెలంగాణాకు ఆదాయం లేదు, వనరులు లేవు అంటున్నారు. కాని, ఇంత వరకూ మమ్ము కాపాడింది చాలు, ఇకనైనా మా మీద దయచేసి మమ్ములను పదలండి, యీ పాలక వర్గంతో యింకా బాధలు అనుభవించే అవసరంలేదు మాకు, ప్రజలు, మేము కూడా తెలుసుకున్నాము. ఇంకా మమ్ములను అమాయకులుగా చేసి బాధలు పెట్టడానికి ప్రయత్నం చేయవద్దు, మా మేలును కోరినవారైతే ఇంకా మమ్ము హింసల పాలు చేయకుండా ప్రత్యేక తెలంగాణాకు ఒప్పుకోండని కోరుతున్నాము. అట్లా ఒప్పుకున్న రోజునే తెలంగాణా ప్రజల మేలుకోరి బయటకు వెళ్లారని అనుకుంటాము కాని చెప్పేవి శ్రీరంగనీతులూ దూరేవి దొమ్మర గుడిసెలూ అన్నట్లు ఆంధ్ర, తెలంగాణా కలిసివుంటే విధులు బాగుంటాయి, తెలంగాణాకు ఆదాయం లేదు అని చెప్పడం బాగుండదు. అసలు ఇప్పుడు తెలంగాణా నుంచి వచ్చిన ఆదాయం ఎక్కడ పెట్టారు? ఆ లెక్కలు ఏమైపోయాయి? తప్పుడు ప్రచారం చేయవద్దు. తెలంగాణా ఉద్యమం గురించి స్వార్థపరులు. పక్షపాతంతో బ్రహ్మానందరెడ్డిగారి వైపు వుండేవారు, ఆల్ ఇండియా రేడియో కూడా తప్పుడు ప్రచారాలు చేయడం జరుగుతోంది. తెలంగాణా గురించి ఆల్ ఇండియా రేడియో, ఢిల్లీ కేంద్రంనుంచైనా ఏమైనా వస్తుంది కాని హైదరాబాదు స్టేషను నుంచి రాదు. ఇంత పక్షపాతం పనికిరాదు. ఇటువంటి పద్ధతులతోనే తెలంగాణా ప్రజలను ఇంతవరకు తెచ్చారు. పోలీసు బలంతోనే యీ ఉద్యమం అణుస్తామనుకుంటే ఇది చాలా దుర్మార్గానికి దారితీస్తుంది. ప్రజలు ఇక సహించలేరు, వారు రెచ్చిపోవడానికి యీపాలకవర్గమే కారణమవుతుంది కనుక

ఇప్పటికైనా దయచేసి తెలంగాణాను వేరుచేయడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నిస్తే రెండువైపులవున్న —తెలంగాణా—ఆంధ్ర ప్రజలకూ మేలు చేసినవారవుతారు. రెండు ప్రాంతాలలోని ప్రజలలోనూ మళ్లా మామూలు ప్రేమ భావాలు పుంటాయి. జరిగిన విపత్తులు రెండు పక్షాల నుంచీ జరిగాయి. ఎవరు చేసినా చేసివుండవచ్చు. రెండు ప్రాంతాల ప్రజల మధ్య లేనిపోని భావాలు సృష్టించి నాయకుల మీద అభాండాలు చిత్రిస్తే బాగుండదు. దీనిని మరొక రకంగా వినియోగించుకోకుండా మా కోరికను మాకు వదిలిపెట్టండి. అప్పుడు మేము చూసుకుంటాము. తెలంగాణాలో ఏమి ఉన్నాయి. అంటున్నారు. తెలంగాణా ఇచ్చి చూడండి. తెలంగాణా ముందు బాగు పడుతుందో, ఆంధ్ర ముందు బాగు పడుతుందో చూడండి అని చెబుతున్నాను.

శ్రీ అహమ్మద్ హుస్సేన్ (సీతారాంబాగ్) :—నిన్న నేను ఇచ్చిన ఉపన్యాసం పేపర్లలో క్రిందుమీదుగా వచ్చింది. నేను మినిస్ట్రీలో లేను. నా అంతరాత్మకు తోచినది చెప్పాను. స్త్రీలకు అవమానం చేసారు—అందుకే నేను చెప్పాను. బ్రహ్మానందరెడ్డి గారిపై కోపం ఐతే ఆయన భార్యపై ఎందుకు వ్రాయడం? పత్రికల వారు క్రిందు మీదు చేసి వ్రాశారు. దయచేసి ఆ విషయం చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎస్. నారాయణ (సికింద్రాబాద్—కంటోన్‌మెంటు) :—అధ్యక్ష, గత కొమ్మిది మాసాలుగా తెలంగాణా ప్రజలు వీరోచితమైన పోరాటం సాగిస్తున్నారు. ఎక్కడా కని విని ఎరుగని పోరాటాన్ని తెలంగాణా ప్రజలు నలుపుతున్నారు. మాకు ఎరుక ఉన్నంతవరకు భారతదేశం స్వతంత్రం కోసం కూడా ఇంత పెద్ద ఎత్తున ప్రజల సహకారం లభించలేదు. ఈ రోజున తెలంగాణా ఉద్యమానికి ప్రతి ఇంటి నుంచి ప్రజలు రావడం, సత్యాగ్రహాలు చేయడం, ఈ ఉద్యమంలో పాల్గొనడం అందరికి ఆశ్చర్యం కలిగించిందని నేను మనవిచేస్తున్నాను ఈ ఉద్యమంలో పాల్గొన్న ప్రజలకు, నాయకులకు నేను జోహార్లు అర్పిస్తున్నాను. ఫీలింగ్ ఆఫ్ నపదేషను అనేది చాలా డీప్ రూటెడ్‌గా ఉంది. ఈ రోజున ఒక్క సారిగా ఒక్క రోజుగా వచ్చింది కాదని మనవిచేస్తున్నాను. 1956 లో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడే ముందు ఇదే విధంగా ప్రజలలో ఆందోళన బైలుదేరింది. ఆంధ్ర ప్రాంతంతో కలిసి వుంటే అభివృద్ధి జరుగదు, అన్యాయం జరుగుతుంది అనే భయం, అనుమానం ప్రజలలో చాలా ఉండెను. ఐతే పెద్దలందరు కలిసి—దీనికి ముఖ్యంగా జవహర్లాల్ నెహ్రూ కారకులు—తెలంగాణా నాయకులను ఒప్పించారు విశాలాంధ్ర వల్ల లాభం ఉంటుందని చెప్పారు. ఆయన మరొక మాట కూడా అన్నారు—ఐదు సంవత్సరాల తరువాత కష్టనష్టాలుంటే సంతృప్తికరంగా రాష్ట్రం నడవని పరిస్థితి ఉంటే తప్పకుండా వేరు పడవచ్చునని ఆయన హైదరాబాదు ఉపన్యాసంలో చెప్పారు. ఇటువంటివి జరిగినప్పుడు పెద్దల ఒప్పందం, రీజినియల్ కమిటీ వచ్చినప్పుడు ఈ 13 సంవత్సరాల కాలంలో ఈ అనుమానాలను తీసివేయడానికి మన ప్రభుత్వాలు ఏమైనా చేస్తాయా? ఆంధ్ర నాయకత్వం తెలంగాణా ప్రజలలో అనుమానాలున్నాయి, వాటికొరకు జాగ్రత్త పడవలసిన అవసరం ఉంది, లేకపోతే రేపటి భవిష్యత్తుకే ప్రమాదం అని గమనించకుండా ఇష్టం వచ్చినట్లు చేయడం వల్లనే ఈ ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందని మనవిచేస్తున్నాను. ఈ ఉద్యమం మొదట

و لوگ مارے گئے وہ دو انسان نہے لیکن آج جو گجرات میں پانچ سو آدمی مارے گئے کیا وہ انسان نہیں تھے ۔ کیا وہ لوگ زندگی رکھتے تھے اور یہ لوگ زندگی نہیں رکھتے ۔ جب کسی کے ساتھ ظلم و زیادتیوں کا سوال آتا ہے تو انصاف ہونا چاہئیے ۔ اور یہ دیکھنا چاہئیے کہ ان لوگوں کے ساتھ کیا ہورہا ہے حیدرآباد کے اندر کیا ہوا ۔ یہاں جو مسلسل ناانصافیاں ہورہی ہیں اون کا بھی ہم کو جائزہ لینا چاہئیے کہ آخر کس کس لوگوں کے ساتھ ناانصافیاں ہوئی ہیں ۔ آج کتنے مسلمان بے روزگار ہیں اون کے لئے گزشتہ (۲۳) برس میں کیا کیا گیا ۔ اس ظلم کے تعلق سے دو رائیں نہیں ہوسکتیں ۔ یہ ظلم مسلسل ہورہا ہے ۔ اس لئے میں چاہتا ہوں کہ ہمارے ساتھ بھی انصاف کیا جائے ۔ جب تلگو بولنے والوں کے لئے دو اسٹیٹ ہوسکتے ہیں تو پھر تو ہم غیر جانبدار ہیں آخر ہمارا بھی مطالبہ ہے کہ اردو بولنے والوں کے لئے ایک علحدہ اسٹیٹ ہونا چاہئیے ۔ ہندوستان کے اندر جبکہ (۱۴) زبانوں کے لئے ایک ایک اسٹیٹ ہے تو پھر اردو زبان کے لئے بھی ایک علحدہ اسٹیٹ ہونا چاہئیے ۔ لیکن اردو کے ساتھ آپ نے نا انصافی کی ہے ۔ اردو کو اسٹیٹ کی دوسری سرکاری زبان قرار دینے میں بھی آپ ٹال مٹول کررہے ہیں ۔ اس لئے ہم یہ چاہتے ہیں کہ ہمارے ساتھ بھی انصاف کیا جائے ۔ اور جتنی بھی نا انصافیاں ہوئی ہیں اون کا ازالہ کیا جائے ۔ ہم نے کھلے طور پر اعلان کیا ہے کہ جو بھی ہمارے ساتھ انصاف کریگا اور ہمیں اس کا یقین دے گا ہم اوس کی پھر پور تائید کرینگے ۔ ایک طرف تو انصاف انصاف کی پکار کی جاتی ہے لیکن دوسری طرف جو ظلم ہورہا ہے اوس کے تعلق سے یہاں پر تشدد کے واقعات رونما آرہے ہیں ۔ میں یہ کہونگا کہ جب کوئی تحریک چلائی جاتی ہے تو اس کے چلانے کے سلسلہ میں ایک پالیسی ہونی چاہئیے ۔ یا تو آپ گاندھائی وصول کو قبول کیجئے یا نکسلائیٹ تحریک پر آئیے ۔ گوشری ناگی ناگی ریڈی سے میرا اختلاف رائے ہوسکتا ہے لیکن میں ان کی عزت کرتا ہوں کیونکہ انہوں نے صاف طور پر کہدیا کہ چونکہ اپنے مطالبات کی تکمیل کے لئے وہ ہتھیار اٹھانا چاہتے ہیں اس لئے وہ اسمبلی سے استعفاء دے رہے ہیں ۔ ان کی بات میں صداقت تھی ۔ انہوں نے اپنی صداقت کو ثابت کردیا اور وہ اسمبلی سے نکل گئے اور وہ اب جد و جہد کررہے ہیں ۔ لیکن یہاں نہ یہ نظر آتا ہے نہ وہ نظر آتا ہے ۔ ایک طرف تو عدم تشدد کا پرچار کیا جاتا ہے اور دوسری طرف تشدد کیا جاتا ہے ۔ کتنے لوگوں کی جانیں گئیں اس مسئلہ کے لئے ۔ بچارے غریبوں پر بم پھینکا گیا ۔ کتنے لوگ مارے گئے ۔ ایک پولس والے پر بم پھینکا گیا وہ مر گیا اوسکے آٹھ بچے ہیں ۔ آپ بتائیے اوس میں اوس بچارے کا قصور کیا تھا ۔ اس میں شک نہیں آج وہ آپ کو گرفتار کرنا لیکن کل آپ برسراقتدار آجائیں اور آپ کہیں کہ انڈیرینسٹ کو گرفتار کرو تو وہ اون کو

بھی گرفتار کریگا ۔ وہ تو حکومت کے احکام کی پابندی کرتا ہے ۔ جو حکومت پر رہیگا ان کے احکام کی پابندی کریگا ۔ اب وہ پولس والا مر گیا اس کے بیوی بچے بھوکے مر رہے ہیں کون ان کی مدد کرنے والا ہے ۔ اسی لئے میں یہ کہونگا کہ کانگریسیوں کے لئے ایک ہی اصول ہونا چاہئے ۔ کانگریس پارلیمنٹری بورڈ نے فیصلہ کیا کہ ہم تلنگانہ نہیں بنائیں گے ۔ اور اسٹیٹ کی مزید تقسیم نہیں کریں گے ۔ جب آپ کانگریس میں ہیں تو آپ کو اپنی پارٹی کے ڈسپلن کی پابندی کرنی چاہئے ۔ لیکن آپ یہ سمجھتے ہیں کہ کانگریس کا فیصلہ غلط ہے تو آپ اپنی پارٹی سے نکل جائیے ۔ آپ استعفا دیدیجئے ۔ آپ کانگریس سے استعفا دینا بھی نہیں چاہتے اور تلنگانہ بھی چاہتے ہیں ۔ نہ تو کانگریس کے ڈسپلن کی پابندی کرنا چاہتے ہیں اور نہ ہی کانگریس سے استعفا دینا چاہتے ہیں ۔ میں پوچھتا ہوں کہ یہ کونسا اصول ہے ۔ اب عوام کانگریس کی بات سننے کے لئے تیار نہیں ہیں وہ سمجھتے ہیں کہ ہماری جد و جہد میں وہ لوگ سنجیدہ نہیں تھے ۔ لیکن اسکی ذمہ داری کسی ایک شخص پر نہیں بلکہ پوری کانگریس پارٹی اس کی ذمہ دار ہے ۔ کانگریس کے یہاں کے چیف منسٹرس منسٹرس اور پورے کانگریسی ایم ایل ایز سب کے سب ذمہ دار ہیں ۔ وہ کبھی بھی اپنی ذمہ داری سے سبکدوش نہیں ہوسکتے ۔ آج یہ کہنا کہ ہم جد و جہد کرتے رہینگے غلط ہے عوام اس کو قبول نہیں کرسکتے ۔ وہ چاہتے ہیں کہ آپ سب سے پہلے کانگریس پارٹی سے استعفا دیں ۔ اسمبلی کی رکنیت سے استعفا دیں ۔ یہ عجیب و غریب صورت حال ہے کہ تلنگانہ حاصل کرنے کے لئے دوکاندار اپنی دوکانوں کو بند رکھے ۔ این جی اوز اسٹرائک پر رہیں ۔ طلبا مدارس کو نہ جائیں ۔ لیکن ایم ایل اے ہر مہینہ ساڑھے تین سو روپیہ اپنی جیب میں ڈال لیں ۔ یہ کونسا انصاف ہے ۔ میں کہتا ہوں کہ انہیں بھی استعفا دیدینا چاہئے ۔ آج طلبا ۹ مہینے سے اسٹرائک پر تھے اب آپ کہتے ہیں کہ طلبا مدرسوں کو چلے جائیں ۔ اوں کا وقت جو برباد ہوا آخر اسکی ذمہ داری کس پر ہے ۔ کون اسکی ذمہ داری قبول کرنے کے لئے تیار ہے ۔ یا تو وہ نعرہ تھا کہ جب تک تلنگانہ نہ بنے طلبا مدرسوں کو نہ جائیں ۔ لیکن اب یہ کہہ رہے ہیں کہ طلبا مدرسوں کو چلے جائیں ۔ میں یہ چاہتا ہوں کہ طلبا کو سیاست میں نہیں الجھنا چاہئے ۔ کبھی کبھی دو چار دن کے لئے شامل ہوجائیں تو کوئی بات نہیں ۔ لیکن مسلسل ہڑتال پر رہنا ٹھیک نہیں ہے ۔ آپ نے اپنی پالیسی کے تحت طلبا کو ایک برس تک بیکار رکھا ۔ اوں کا ایک سال ضائع ہوگیا اسکی ذمہ داری کون قبول کریگا ۔ مجھے آپ کی پالیسی سے اختلاف ہوسکتا ہے لیکن میں یہ چاہتا ہوں کہ آپ اپنی پالیسی پر صداقت سے قائم رہئے ۔ ایک طرف آپ نے کہا کہ جب تک تلنگانہ نہ بنے اسٹوڈنٹس کا لچس کو نہ جائیں ۔ لیکن آج آٹھ نو مہینے کے بعد آپ کہتے ہیں کہ طلبا مدرسے چلے جائیں اور

سٹرائک نہ کریں ۔ آپ نے آٹھ نو مہینے تک اون کا جو استحصال کیا آخر اوسکی ذمہ داری کس پر ہے۔ میں یہ بھی چاہوں گا کہ ہمارے ساتھ بھی انصاف کیا جائے (گھنٹی) دیکھئے یہاں بھی میرے ساتھ نا انصافی کی جارہی ہے۔

مسٹر ڈپٹی اسپیکر ۔ آپ کا وقت ہوگیا ہے۔ اب دوسری گھنٹی پر بیٹھجائیے۔

شری سلطان صلاح الدین اویسی ۔ اگر آپ کہیں تو میں بیٹھ جاونگا۔ لیکن میں اپیل کرتا ہوں کہ مجھے اور دو منٹ دئیے جائیں مجھے اس موقع پر یہ شعر یاد آرہا ہے۔

یہ دستور زباں بندی ہے کیسا تیری محفل میں
یہاں تو بات کرنے کو ترسی ہے زباں میری

آپ نے اس شعر کی داد دی ۔ مجھے خوشی ہے کم از کم اردو کا ایک جاننے والا تو مجھے مل گیا ۔ میں یہ کہہ رہا تھا کہ ہمارے ساتھ بھی انصاف کیاجائے ۔ ہم تو اس مسئلہ پر عبر جاندار ہیں ۔ آپ چاہیں تو تلنگانہ بنائیے ۔ چاہے تو آندھرا پردیش کو برقرار رکھئے لیکن میں چاہتا ہوں کہ ہمارے ساتھ جو ناانصافی ہوئی ہے اوس کا ازالہ کیا جائے اور ہمیں بھی تحفظات دئے جائیں ۔ اگر آپ یہ تحفظات نہیں دے سکتے تو پھر میں یہ کہونگا کہ شہر حیدر آباد کو مرکزی زیر انتظام علاقہ قرار دیدیا جائے ۔ آندھرا بغیر حیدرآباد کے ۔ اور تلنگانہ بغیر حیدر آباد کے ۔ آپ گنٹور چلے جائیے آپ ورنگل چلے جائیے ۔ لیکن حیدر آباد میں رہونگا ۔ ہم یہاں پر رہنے والے لوگ ہیں آخر ہماری بیروزگاری کا کیا ہوگا ۔ کسی نے یہ آواز نہیں اٹھائی کہ رکسا والوں پر کیا بیت رہی ہے ۔ ہوٹلوں میں جو لوگ کام کر رہے ہیں اون پر کیا بیت رہی ہے ۔ صرف یہ کہا جا رہا ہے کہ ظلم ہو رہا ہے ۔ میں پوچھنا چاہتا ہوں کہ یہ ظلم کس پر ہو رہا ہے ۔ سب سے زیادہ ظلم کا شکار کون ہیں ۔ میں یہاں پر کھڑا ہوں یہاں پر بھی میں نا انصافی کا شکار ہو رہا ہوں ۔ اس لئے میں یہ چاہتا ہوں ہمارے ساتھ انصاف کیا جائے ۔ مجھے کسی شخص سے بیر نہیں ہے ہم تو سب کے لئے دعاگو ہیں سب لوگ اچھے رہیں ۔ لیکن یہ جو نا انصافی ہمارے ساتھ ہو رہی ہے اوسکو ختم کیا جائے ۔ اردو کو اوسکا جائز مقام دیا جائے ۔ تلنگانہ کے سرپلس میں سے جو سو کروڑ کے قریب بتایا جاتا ہے کم از کم مسلمانوں کی بیروزگاری دور کرنے کے لئے (۱۰) کروڑ دئے جائیں ۔ آپ کہتے ہیں کہ تلنگانہ والوں کو نوکریاں دیئے جائینگے اوسمیں مسلمانوں کے لئے بھی نوکریوں کی گنجائش رکھئے ۔ یہ چیزیں اگر آپ نہیں دینگے اور صرف اپنی تائید چاہینگے تو ہم اسکو قبول کرنے کے لئے تیار نہیں ہیں ۔ ہم چاہتے ہیں کہ ہماری مصیبتیں دور ہوں ۔ ہماری بیروزگاری دور ہو۔ ہماری معاشی پریشانیاں دور ہوں ۔

میں آپ کا مشکور ہوں کہ آپ نے مجھے اتنا وقت دیا ۔

شری شیوراو شنکر (نارائن کھیڑ)۔ مسٹر اسپیکر سر۔ گاندھی ستابدی سال میں پورے تلنگانہ میں جو تحریک شروع ہوئی ہے وہ گاندھی جی کے اصولوں کے عین مطابق ہے۔ کیونکہ انہوں نے کہا تھا گاندھی نے فرمایا تھا کہ ظلم کو برداشت کرنا۔ ظلم کو سہنا ظلم کو بڑھاوا دینا ہے۔ جہاں تک تلنگانہ کے ڈیڑھ کروڑ عوام کا تعلق ہے انہوں نے گاندھی ستابدی کے اس سال میں یہ عظیم تحریک شروع کی کہ ہم مزید ظلم برداشت نہیں کرسکتے اور یہ ظلم برداشت کرنے کے لئے ہم تیار نہیں ہیں۔ گزشتہ (۱۳) سال سے یعنی سنہ ۱۹۵۶ ع سے جب سے کہ آندھرا پردیش بنا اوسوقت سے آج تک ہم نے تلنگانہ کے (۹) اضلاع میں حقارت۔ نفرت اور ناانصافی ہی دیکھی۔ آپ نے بخم ببول کا بویا اور اب یہ کہہ رہے ہیں اس جھاڑ سے آم کھائیے یہ کیسے ممکن ہے۔ آپ نے نفرت کا بیج بویا اور آج اوس کا یہ ثمر حاصل ہو رہا ہے۔ میں اپنے دوستوں سے درخواست کرتا ہوں وہ (۱۳) سال کے اس دور کا اگر ریویو کریں تو معلوم ہوگا کہ اس دور میں نا انصافی ہی نا انصافی اور ظلم ہی ظلم ہوا ہے۔ ہر جگہ ہمارے ساتھ بے وفائی کیگئی۔ اس تعلق سے کسی ایک فرد نے نہیں بلکہ ہر مکتب خیال کے لوگوں نے احتجاج کیا۔ او آج (۹) مہینے سے یہ عظیم تحریک چل رہی ہے۔ بعض لوگ یہ کہہ رہے ہیں کہ یہ بڑے بڑے بیوپاریوں یا انڈسٹریلسٹس کی تحریک ہے لیکن ایسا نہیں ہے۔ بلکہ اس میں نیرڈی۔ سب سیدی واچ آفیسرس عرض سب ہی آج چھ ماہ سے ہڑتال پر ہیں۔ دیہات کا پورا نظم و نسق مفلوج ہوکر رہ گیا ہے۔ وہاں پر کوئی کاروبار نہیں ہو رہے ہیں۔ اور گزشتہ ۹ مہینے سے جو تحریک چل رہی ہے تمام طلبا اوسکی تائید کر رہے ہیں۔ یہ کارنامہ ایسا ہے کہ تاریخ میں اسکی مثال نہیں ملی یہی نہیں بلکہ ہمارے اساتذہ۔ کالج کے پروفیسرس ین۔ جی۔ اوز سب کے سب ہڑتال پر ہیں۔ اون کا روز کا یہ عظیم کارنامہ خود آپ کے سامنے ہے۔ گو وہ آج دفاتر میں ہیں لیکن اون کے دل و دماغ مجروح ہیں۔ اون کا دماغ پریشان ہے۔ وہ اپنے اپنے کاموں کو تندہی کے ساتھ انجام دینے کے قابل نہیں رہے۔ انہوں نے کھلے طور پر یہ اعلان کردیا ہے کہ علحدہ تلنگانہ میں ہی اون کے مسائل حل ہوسکتے ہیں۔ میں آپ کے سامنے چند حقائق پیش کرونگا جس سے معلوم ہوگا کہ ہمارے ساتھ کیسی نا انصافی ہو رہی ہے۔ میں اپنے ہی تعلقہ کی ایک مثال دونگا۔ ظہیر آباد کوآپریٹیو شوگر فیکٹری کو سنہ ۱۹۶۶ ع میں لیسنس دیا گیا۔ اور سنہ ۱۹۶۷ ع میں کیبنٹ میں یہ مسئلہ پیش ہوا کہ سیر کیپٹل (۳۵) لاکھ روپیہ کا گورنمنٹ لے۔ لیکن گورنمنٹ نے انکار کردیا۔ اور اوسکا سیر کیپٹل نہیں لیا چنانچہ ظہیر آباد کوآپریٹیو شوگر فیکٹری اب لیکویڈیشن کے راستے پر ہے۔ اگر حکومت حقیقت میں ایماندار ہوتی تو (۳۵) لاکھ روپیہ اوسکے نزدیک کچھ بھی نہیں تھے۔ اگر حکومت اوسکا شیر کیپٹل لے لیتی تو وہ فیکٹری بہتر طور پر کام

کرسکتی تھی - اسی طرح مائنر اریگیشن کے تعلق سے میں عرض کرونگا کہ میرے ضلع میدک میں ہلدی واگو ایک پراجکٹ ہے - اسکے تحت ہزاروں ایکر زمین زیر کاسٹ لائی جاسکتی ہے لیکن اس پراجکٹ کے سلسلہ میں آبجکشن کرکے کویریر کرکے اسکو دانج جھ سال پنڈنگ میں ڈال دیا گیا - اسی لئے ہم کہتے ہیں کہ اس قسم کے مسئلے صرف علحدہ تلنگانہ میں ہی حل ہوسکتے ہیں - ہمارے پاس ڈی - سی - ایم - ایس کی کوآپریٹیو سوسائٹی ہے - اسمیں (۲۶) لاکھ روپیہ کا تغلب و تصرف ہوا جہاں پر جو ڈی - آر تھا وہ آندھرا رہنے سے تعلق رکھتا تھا - اس لئے اوس معاملہ کی تحقیقات نہیں ہوئی - اور حکومت کے کانوں پر جوں تک نہیں رینگی - چونکہ ایک آندھرا کا آفیسر اس میں انوالو تھا اس لئے اتنی بڑی غلطی کی پردہ پوشی کردیگئی - ایسی صورت میں تلنگانہ کے عوام اس حکومت کا کسطرح ساتھ دے سکتے ہیں - بی - آر - ڈی میں مجھے آپ بتائیے کیا ایک بھی ڈی - پی - او تلنگانہ کا ہے - اگر آپ ایک بھی تلنگانہ ڈی پی - او بتائینگے تو میں مستعفی ہونے کے لئے تیار ہوں - کیا وجہ ہے کہ ایک بھی تلنگانہ کا ڈی - پی - او نہیں ہے - اس سلسلہ میں جو انٹرویو لیا گیا اوسمیں سب سے پہلے آندھرا کے لوگوں کا انٹرویو لیا گیا بعد میں تلنگانہ کے لوگوں کا انٹرویو لیا گیا -

శ్రీ కె. అంజనరెడ్డి : —ఆక్కడ ఆంధ్ర కలెక్టరువున్నారని, ఆంధ్ర డి. ఆర్. వున్నారని చెబుతున్నారు ఎలిగేషన్సు గవర్న మెంటు దృష్టికి వచ్చాయి — ఇది క్వశ్చను అవర్ లో వచ్చింది. షుగరు ఫ్యాక్టరీకి సంబంధించినంతవరకు షేర్సు కలెక్టు కాలేదని చెబుతున్నారు; కాని గవర్న మెంటు షేర్సు యివ్వడానికి సిద్ధంగా వుందని చెప్పారు. ఆనవసరంగా ఆంధ్రవారనీ, వారనీ ఎందుకుచెప్పడం ?

Government is in notice of all those things, شری سیو راو سٹیکر -

but yet they are keeping quiet. You can have that copy. That copy is with me.

میرے پاس اوسکی کاپی ہے آپ پڑھ سکتے ہیں - پہلے جو ڈی بھی اوسکو ڈرالو کیا گیا اوسکو ڈرالو کرنے کے بعد ایک اسسٹنٹ آفیسر مقرر کیا گیا - اور اوسکے زمانہ میں ہی یہ سب کچھ ہوا -

الکٹرسٹی کے تعلق سے میں یہ عرض کرونگا کہ سپریٹ تلنگانہ تحریک سے پہلے ہمارے پاس جید گاؤں کو ریمیونریٹو تصور کرکے سلکٹ کیا گیا تھا لیکن اب سپریٹ تلنگانہ تحریک کے بعد اون ہی گاؤں کو ان ریمیونریٹو ہے کہہ کر کٹ ڈاؤن کردیا گیا - انجنیرس ولیجس میں جاکر کہہ رہے ہیں آپ لوگ تو سپریٹ تلنگانہ چاہتے ہیں پھر آپ کو الکٹرسٹی کیوں دیجائے - کتنے شرم کی بات ہے آج تلنگانہ کے ساتھ ایسا سلوک کیا جارہا ہے - آج آفیسرس کی یہ حراب ہورہی ہے وہ جاکر گاؤں میں ایسا کہہ رہے ہیں - اسطرح تلنگانہ کے لوگوں پر کیچڑا اچھالا جارہا ہے - شری راؤ دلالہ

گوپال نے کہا ہے ایک تخمین کیا تھا کہ پیامن ریلیف کے سلسلہ میں کتنے پیسے خرچ کئے گئے۔ اوس سے معلوم ہوا کہ تلنگانہ کے لئے جو (۱۱۱) لاکھ روپیہ رکھے گئے اوسمیں ایک پیسہ بھی خرچ نہیں کیا گیا اسکے برخلاف آندھرا میں (۱۳) لاکھ روپیہ خرچ کئے گئے۔ تلنگانہ میں (۱۲۱) لاکھ روپیہ سرپلس رکھے گئے اور ایک پیسہ بھی خرچ نہیں کیا گیا۔ آپ کے سامنے کوئسچن ہے آپ دیکھئے کہ تلنگانہ کے ساتھ کیسی ناانصافی کیگئی۔ ریلیف ورک کے سلسلہ میں بھی ناانصافی کیگئی۔ اس لئے میں عرض کرونگا کہ تلنگانہ پر جب اتنا ظلم وستم ہورہا ہے اور اوسکے ساتھ جب اتنی نفرت اور حقارت کا سلوک کیاجارہا ہے تو پھر تلنگانہ کے ڈیڑھ کروڑ عوام اگر علیحدہ تلنگانہ کا مطالبہ کرتے ہیں تو وہ حق بجانب ہیں۔ یہ حق انکو ملناچاہئے سنہ ۱۹۵۶ء میں زبان کی بنیادوں پر جو نقشے بنائے گئے وہ غلط ثابت ہوگئے وہ بیکار ہوگئے ہیں۔ زبان کی بنیاد پر جو ایمائر بناکر بیٹھے ہیں وہ ہندوستان کے لئے ایک دھوکا ہے۔ اور تلنگانہ کے عوام نے اسکو ظاہر کردیا ہے لسنگویج کی بنیاد پر ریٹ کا مسئلہ حل نہیں ہوسکتا۔ ہمارے بہت سے آندھرا کے دوست کہہ رہے ہیں کہ ہم مل جل کر رہینگے۔ لیکن ہمارا دل جل رہا ہے۔ ہمارے نوجوان سرورکار ہیں انکی نوکری کی کوئی ضمانت نہیں ہے۔ پھر ہم کیسے مل جل کر رہ سکتے ہیں۔ برہمانند ریڈی صاحب نے اسمبلی دیکر ایک ناٹک بتایا۔ تلنگانہ کے عوام یہ کہہ رہے ہیں کہ یہ سیاستدان کہتے ہیں کچھ اور، اور کرتے ہیں کچھ اور۔ ۱۳۔ مارچ کو اسمبلی میں کہتے ہیں ایک راونڈ ٹیبل کانفرنس ہوناچاہئے۔ ہم کو سیکریمائسس کرنا چاہئے۔ لیکن باہر کہتے ہیں آندھرا پردیس قائم رہنا چاہئے۔ بعض لوگ کہتے ہیں کہ تلنگانہ وائیبل اسٹیٹ نہیں رہیگا۔ میں کہونگا کہ تلنگانہ کا اسٹیٹ وائیبل رہیگا۔ وہ آبادی میں بڑا ہے۔ انڈسٹریز کی نوکری کے لئے بہت سے ری سورسس تلنگانہ میں ہیں۔ اس لئے تلنگانہ ہر لحاظ سے سرسبز و شاداب رہیگا۔ ہمارے اردو دوستوں کا خیال ہے کہ آندھرا میں ہی رہکر اردو کی ترقی ہوسکتی ہے۔ میں کہونگا کہ یہ غلط ہے۔ میں انکو یقین دلاتا ہوں کہ ہم بھی اردو سے دلچسپی رکھتے ہیں ہم بھی جذبات رکھتے ہیں۔ اردو کا وقف تلنگانہ میں یقیناً بہتر رہیگا۔ میں اردو دوستوں کو یقین دلاتا ہوں انکے شکوک و شبہات غلط ہیں تلنگانہ میں مسلمان بھی بڑی آن بان سے رہ سکتے ہیں۔ جئے تلنگانہ

సమాచార శాఖ మంత్రి (శ్రీ ఎ. వాసుదేవరావు).—అధ్యక్ష, నిన్న నేడు తెలంగాణా ప్రాంతంలో ఉండే పరిస్థితిపై గౌరవసభ్యులు చాలా మంది వారి వారి అభిప్రాయాలని చెప్పారు ఈ శాసనసభ ఈ సమస్యపై చర్చ జరిపి జాగ్రత్తగా చర్చించి మన ముందున్న సమస్యలను పరిష్కరింపచేయడంలో ఈ సభ శక్తి సామర్థ్యాలు ఉపయోగపడాలనేదే మన అందరి కాంక్ష కూడా. ఎవరు ఏ విషయాలు మాట్లాడినా అభిప్రాయాలు చెప్పడంలో అప్పుడప్పుడు ఉద్రేకాలను పెంచేవిధంగా

మొత్తంపై ఒకటి యథార్థమైన విషయం ఎనిమిది మాసాలుగా తెలుగు దేశంలో ప్రజలందరిని కలవరపరచిన సమస్య ఇది చాలా మనస్సులను పాడు చేసింది. బాధ పరచింది. అనేకమంది చాలా హింసలకు గురి అయినారు. అనేకమంది చనిపోవడం జరిగింది. అనేకమందికి గాయాలు తగిలాయి. ఆస్తులకు నష్టం కలిగింది. అవమానాలు కలిగాయి. మొత్తంపై ఈనాడు ఈ సమస్యపై మాట్లాడే ముందు ప్రథమంగా సమాజంలో ఒకనిగా నా హృదయపూర్వకమైన సంతాపాన్ని బాధితులు ఎవరైనా వారందరి పట్ల సవినయంగా మనవి చేసుకుంటున్నాను. ఈనాడు ఆంధ్ర దేశంలోని తెలంగాణా ప్రాంతంలో ఈ అలజడి ఏదైతే ఉండిందో దానివల్ల నేను గ్రహించిన విషయాలు విర్మొగమాటంగా నిష్పక్షపాతంగా చెప్పాలని ప్రయత్నం చేస్తూ ఏ ఒక్కరిని వ్యక్తిగతంగా కించపరచాలని కాని ఒకరిపై నేరం మోపాలని కాని ప్రయత్నం చేయకుండా ఉండాలనే ఉద్దేశంతో నేను మనవి చేసుకుంటున్నాను. మన అందరికి తెలుసు చరిత్రలో ఇంతవరకు తెలుగు జాతి ఎప్పుడు ఏ విధంగా చీలిపోవడం జరిగింది, మరల ఏ విధంగా కలిసిపోవడం జరిగింది, అనేక ఒడుదుడుకులను దాటించుకుని స్వతంత్రం పొందిన తరువాత ఎట్టకేలకు 1956 లో తెలుగు ప్రజలందరు ఒక త్రాటిపై ఒకే వ్యవస్థలో కలిసేందుకు కావలసిన ప్రయత్నం చేసుకోవడం జరిగింది. అందుకు పెద్దలయొక్క శక్తి, వారి త్యాగాలు తెలుగు ప్రజల వెనుక ఉన్నాయని భావించే వారిలో నేనూ ఒకణ్ణి. ఆనాటి నుంచి ఈనాటివరకు, 1956 నుంచి ఈ నిమిషం వరకు, ఇకముందు కూడా, తెలుగు జాతి సమైక్యత కావాలని, తెలుగు జాతి ఒక్కటిగా ఉన్నప్పుడే భారతదేశ చరిత్రలో, పటంలో సముచితమైన స్థానాన్ని గౌరవాన్ని సంపాదించుకోవడమే కాకుండా నాలుగు కోట్ల మంది తెలుగు ప్రజల సర్వతోముఖాభివృద్ధి అన్ని రంగాలలో జరుగుతుందని ప్రగాఢంగా విశ్వసించే వారిలో నేనూ ఒకణ్ణి. ఈనాడున్న ఆందోళన పరిస్థితిని దానికి గల కారణాలను మనం ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోవలసిన అవసరం కనబడుతుంది. 12 సంవత్సరాల కాలం తరువాత దురదృష్టవశాత్తు ఈనాడు తెలుగుప్రజలలో ఎవరికి వారికి విడిపోదామని వస్తున్నదంటే ఏమిటి? ఈవేళ తెలంగాణా ఒక ప్రాంతంగా విడిపోదామని చెబుతున్నారు. దీని అర్థం రాయలసీమ కోస్తా జిల్లాలు కలిపి ఒక ప్రాంతంగా విడిపోవాలనేవారు కొంతమంది ఉండవచ్చును. రాయలసీమ ప్రాంతం వేరుగా ఉంటే మంచిదనేవారు కొంతమంది ఉంటే ఉండవచ్చును. ఏది ఏమైనప్పటికి విడిపోవాలనే ఆలోచన నూటికి నూరుపాళ్లు తెలంగాణావారికే ఉందని చెప్పడంలో సత్యం లేదని మనవిచేస్తున్నాను. చరిత్రలో మనం అప్పుడప్పుడు యిటువంటి విషమ పరిస్థితులు వచ్చినప్పుడు ఎవరికి వారము ఏదోవిధముగా ఎవరిదారి వారు చూసుకుందామని చెప్పేవారు కనపడుతూ వచ్చారు. అందుచేత నేను మనవిచేసేది ఏమిటంటే ఎందుకు విడిపోవలెఁ విడిపోవలసిన అవసరం ఏమిటి? ఏమి ఇబ్బంది వచ్చిందని విడిపోవాలి? అందుకు కారణాలు ఏమిటి? ముఖ్యంగా 1956 నుంచి ఈనాటివరకు కొన్ని నష్టాలు జరిగాయి, కొన్ని కష్టాలు జరిగాయి. తెలుగువారందరిలో ఏదో ఒక అడ్డుగీత గీసి కోస్తా రాయలసీమ ప్రాంతంలో ఉండేవారు, ఆంధ్రులని లేదా యిక్కడ తెలంగాణా అని చెప్పుకునే

వ్యవహారంలో ఉంటూ 9 జిల్లాలలో ఉండేవారు ఒక జాతి అని వారు ఒక జాతి అని వారు పీరిపైన దండయాత్ర చేసినారని ఒక పద్ధతిలో ఏదయితే వ్యవహారం జరుగుతూ వచ్చిందో ఆ అప్రోచ్‌ను నేను చాలా తీవ్రంగా వ్యతిరేకించడమేకాకుండా యిటువంటి అభిప్రాయాలు కలుగుతున్నందుకు, కలుగచేస్తున్నందుకు, చాలా బాధపడుతున్నానుఅని మనవిచేస్తున్నాను. అధ్యక్ష, అసలు అన్యాయాలు జరిగినాయంటే, సజీవమైన సమాజంలో ఎప్పుడూ న్యాయానికి అన్యాయానికి మధ్య ఉండే సంఘర్షణ ప్రయాణం చేస్తూనే ఉంటుంది సంఘర్షణ అంటూ లేకపోతే సమాజం లేనే లేదు. ఎప్పుడూకూడా పరిణతి తరంవారు వారియొక్క అనుభవంలో ఒక మంచిని సాధించుదామనే ప్రయత్నాలు కృషిచేస్తూ ఆశలన్నీ పూర్తికాక మిగిలినవి రెండవతరంలో చేపట్టడం ఈవిధముగా జరుగుతూ ఉంది. సమాజంలో ఈరోజువరకు సమస్యలన్నీ పూర్తి అవుతాయి, పరిష్కారం అవుతాయి రేపటినుంచి సమస్యలు అనేవి ఉండవు అనే అభిప్రాయానికి తావు లేదు. అందుకని నేను మనవి చేసేది సమాజంలో అన్యాయం జరిగినా సమాజంలో మరొక విధమైన అపచారం జరిగినా ఏ అన్యాయాలకుగాని ప్రాంతీయ పరిధులు లేవని స్పష్టంగా మనవిచేస్తున్నాను. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి సంబంధించినటువంటి అన్యాయాలు అని చెప్పుకునేవాటిలో ఒకటి మిగులు నిధులకు సంబంధించినటువంటి సమస్య. రెండవది ఈ ప్రాంతంవారికి చెందవలసిన ఉద్యోగాలు చెందలేదని. సర్వీసెస్ యొక్క వి లీ సీ క రణ లో ఇంటిగ్రేషన్ లిస్టులుగాని ప్రొమోషన్సులో గాని కొన్ని అన్యాయాలు జరిగినాయని చెప్పుకోవడం జరుగుతున్నది. వాటిలో నేను మొదలు మిగులు నిధుల గురించి ప్రస్తావించదలచుకున్నాను. మిగులు నిధుల విషయంలో రెండవ ప్రణాళిక అంతానికి రీజియనల్ కమిటీ పజిన సబ్ కమిటీ లెక్కలు తేల్చారు. ఆ లెక్కలు 22 కోట్లు సుమారు తేల్చుకుని యిది మూడవ ప్రణాళికకాలంలో ఖర్చు పెట్టాలని అనుకున్నారు. అట్లానే మూడవ ప్రణాళికకాలంలో లెక్క తేల్చడం జరిగింది. తేల్చినప్పటికి కూడా అపరిష్కృతంగా ఉంది. 1967 సంవత్సరం ఎన్నికలైన తరువాత మేమంతా రీజియనల్ కమిటీ పజిన ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్ళి మూడవ ప్రణాళిక ఆఖరుకు ఈ మేరకు యివి ఉన్నాయి పెట్టుబడిలో ఈ మేరకు రావాలి, రివిన్యూ ఆదాయము,ఖర్చు ఈవిధముగా ఉంది అని చెబితే వారు సంతోషంగా ఒప్పుకోవడమే కాకుండా మీరు యింకా ఒక పని చేయండి ఏ అనుమానమైనా యిటువంటివి ఉండడం మంచిదికాదు, ఎప్పుడయినా సరే వెనుకబడి ఉన్నటువంటి ప్రాంతం ఎక్కడ ఉన్నాసరే ఏదయినా సరే అభివృద్ధికి తీసుకుని రావాలి అదనంగా ఖర్చు పెట్టుకొనే బాధ్యత ఉంది ఆటువంటివి పరిశీలించి తీసుకురండి అని వ్యయముగా చెప్పినారు. ఇప్పుడు నేను చెప్పదలచుకున్న విషయం బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వం ఈ సమస్యలపట్ల ఏదయినా న్యాయంగా పరిష్కారం చేయాలనే తలంపుతో ప్రయత్నం చేసినదా లేదా అనే విషయాన్ని తెలుసుకోవలసిన అవసరం ఉంది. అంతే కాకుండా తెలంగాణా ప్రాంతంలో ఉండే ఉద్యోగాల విషయంలో ఈ ప్రాంతం వారికే దక్కాలనే పోయిన సంవత్సరం జి. ఓ. మీద హైకోర్టుకి పోవడం పబ్లిక్ ఎంప్లాయిమెంటు గడువు పొడిగించాలని ఒప్పుకున్నది. పార్లమెంటు చేసిన దానిని సుప్రీంకోర్టు కొట్టిపారేసిన విషయం తెలుసును. ప్రభుత్వం చేసిన అన్యాయం ఎక్కడ ఉందో

ఊహించలేకుండా ఉన్నాను. అట్లాగే సర్వీసెస్ విలీనీకరణానికి స్టేటు అడ్వయిజరీ పజిన గాని సెంట్రల్ అడ్వయిజరీ పజిన గాని చాలా సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. పరిష్కరించిన వాటిలో కూడా ఒకే ప్రాతిపదికపైన ఒకే సూత్రాలపైన అన్ని డిపార్టుమెంటులలో పరిశీలన జరగలేదు అనేటటువంటి అభిప్రాయం ఉందినది. ఇటువంటిది ఏదయితే ఉందినదో వారి అభిప్రాయాలను స్పష్టంగా చెప్పడం జరిగింది. దానిపైన ప్రభుత్వం పరిష్కరించకూడదు, ఎవరో ఒకరు, ముగ్గురు ఉద్యోగులకోసం ప్రభుత్వం ఈ నేరాన్ని తానే నిర్ణయించాలనే ఉద్దేశ్యంతో ఉందని ఆనాడూ విశ్వసించ లేదు. ఈనాడూ విశ్వసించడానికి సిద్ధముగా లేనని మనవిచేస్తున్నాను. ఇప్పుడున్నటు వంటి సమస్యలలో ఒక్కొక్క సమస్య ముఖ్యంగా 1967 ఎన్నికలు జరిగిన తరువాత రీజియనల్ కమిటీ సభ్యులందరూ కూడా అతిశ్రద్ధతో తెలంగాణా సమస్యలు పరిష్కరింపబడాలనే ఉద్దేశ్యముతో ఉన్నాము. తెలంగాణా సమస్యలు పరిష్కారం కాకుండా ఉండాలని ఏ సభ్యునికి కూడా ఉండదు. ఆ విధముగా ఆపాదించకూడదు. అయితే యింక వేరే విధమైన అభిప్రాయం కలిగిన పెద్దలు ఉంటే ఈ ప్రాంతానికి వారే దేశ భక్తితో ఉన్నతమైన ఆలోచన చేస్తామనుకుంటే, వారికే పరిమితం చేసుకునేవరకు అయితే ఫరవాలేదు, ఆక్షేపణలేదు, కాని యింకొకరిని అవమానించడంవల్ల వారి గొప్ప తనానికి క్రెడిట్ యాడ్ అవదని విచారపడుతున్నాను అధ్యక్ష, ఈ సందర్భంలో నేను మనవి చేయదలచుకున్నది గత నవంబరు మాసంలో జరిగిన ఈ శాసనసభలో మూడవ ప్రణాళిక అంతానికి శేషిన 30 కోట్లు ఈ సంవత్సరం నుంచి 5 సంవత్సరాలలో ఖర్చు పెట్టాలని. ఈ రెండు సంవత్సరాలలో ఏదయినా ఉంటే వెంబడే తేల్చి అందులో జమ చేసుకోవాలి. ప్రతి సంవత్సరం లెక్కలు సర్దుబాటు చేసుకుని వచ్చే సంవత్సరంలోనే దీనిని పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రిగారి ముందర రీజియనల్ కమిటీ సభ్యులం మేమంతా మాట్లాడిన విషయాలు కూడా మనవిచేస్తున్నాను. అధ్యక్ష, దురదృష్టవశాత్తు జరిగినది ఏమిటంటే 1963 సంవత్సరం నవంబరు తరువాత తెలుగుజాతి జాతకంలో ఏమి వ్రాత వ్రాయబడినదో కాని మొత్తంపైన సమస్యలను ఏ విధముగా పరిష్కరించుకోవాలనే కోణంలో కాకుండా అందులో రాజకీయాలు స్పష్టంగా ప్రవేశించాయని ఆనాడూ విశ్వసించాను, యింతకుముందు అనేక పర్యాయములు చెప్పాను, ఈనాడు సవినయంగా మనవిచేయదలచుకున్నాను. అయితే విద్యార్థులు ఈ తెలంగాణా సమస్యలపట్ల ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించడంలో అన్యాయం చేస్తున్నారు. అన్యాయం జరగకూడదు, రక్షణలు తప్పకుండా అమలు జరపాలి అని ఉద్యమం ప్రారంభించిన సంగతి తెలుసును. దానిపైన వారు ప్రారంభించిన ఉద్యమంపైన విద్యార్థుల ఉద్యమం అందుకని దానికి తక్షణమైన పరిష్కారం కనుగొనాలనే ఉద్దేశ్యంతో శాసన సభలో పెద్దలందరిని, ప్రతిపక్షనాయకులందరిని ముఖ్యమంత్రిగారు వారి యింటికి పిలిచి రెండు రోజులు కూర్చుని అక్కడ కొన్ని స్పష్టమైన నిర్ణయాలు చేసుకోవడం జరిగింది. అయితే అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు 18-19 దరిమిలా పిలవగా కాని, రీజియనల్ కమిటీ సభ్యులందరు చొక్కారావుగారు పిలిచిన మీదట కమిటీ రూమ్‌లో సమావేశం అయినాము. ఆ రోజు అక్కడక్కడ తీవ్రమైన సంఘటనలు చెదురు మొదురుగా జరిగితే దృష్టికి రావడం అందోళన పడుతున్న కాలంలో ఆనాడూ మనవి జేసాను. తెలంగాణా సమస్యలను పరిష్కారం చేసుకునే బాధ్యత మనపైన [illegible]

వలసిన అవసరం ఉంది, పిల్లలతో అప్పీలు చేద్దాము. మనలో కొన్నం జరుగుతుందేమో నని వారు ప్రారంభించారు, దాని తీవ్రతను మన దృష్టికి తీసుకురావడానికి చేసిన ప్రయత్నానికి హర్షంప్రకటిస్తూ ఈ బాధ్యత స్వీకరించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. దురదృష్టవశాత్తు దానికి అనుగుణమైన కార్యక్రమముగాని ఈ బాధ్యత స్వీకరించి అందరము కలసిమెలసి పనిచేసే అవకాశముగాని కలుగలేదు. 19 జనవరి ఒప్పందం జరిగినతరువాత ప్రత్యేక తెలంగాణా నినాదము పిల్లలలో ఏర్పడ్డము జరిగింది ఒక ప్రక్క తీవ్రముగా ఉద్యమము జరుగుతూ పోతూ వుంటే తెలంగాణా సభ్యులు ఈ సమస్యను నెత్తిమీద వేసుకొని పరిష్కరించడానికి కావలసిన ఏ ప్రయత్నము చేయవలసివుండెనో ఆనాడు చేయలేకపోయామని నా అంతరాత్మ చెబుతున్నది. ఒకవైపు ఉద్యమమునడుస్తూవుంటే తెలుగు ప్రజలందరూ ఒకే త్రాటిపైన నిలబడి వ్యవహరించడానికి కావలసిన తీర్మానాన్ని మార్చి సమావేశములో ఈ శాసనసభ ఆమోదించివది. ఆంధ్రప్రదేశ్ సమగ్రతను పరిరక్షించుటకు అని తీర్మానము అయినది. ఆ ఇదే శాసనసభ ఆ తీర్మానమును ఆమోదించినది. గౌరవసభ్యులందరము ఆంధ్రప్రదేశ్ సమగ్రతకు...

శ్రీ బి. రత్నసభాపతి :—ఆలాంటితీర్మానము చేయలేదు అని నేను అనుకొంటున్నాను. మార్చి సమావేశములో ఆంధ్రప్రదేశ్ సమగ్రతపైన తీర్మానము చేశామా?

శ్రీ ఎ. వాసుదేవరావు :—నేను చూపిస్తాను. ఆ ఆ తీర్మానమే కాకుండా పెద్దలు పత్రికాప్రకటనలు చేశారు. ప్రకటనలు చేసిన పెద్దలు రోజురోజుకు ఈ ఉద్యమానికి ప్రోత్సాహము యిచ్చేవిధంగానే వారియొక్క ప్రయత్నాలు జరిగినవి. ఈ ఉద్యమ ప్రభావములో మనముకూడ కలసిపోతే బాగు అనే ఉద్దేశ్యము కావచ్చు ఈ ఉద్యమములో భాగస్వాములుగా వున్నందువల్లనే మనకుకూడ కొంతకీర్తి దక్కుతుంది అని కావచ్చు, హృదయపూర్వకంగా ఆ నినాదముపైన కొంతమందికి కొంతవరకు విశ్వాసము వుండవచ్చు. కాని వారి మనస్సులలోవున్న ఉద్దేశ్యాన్ని నేను ఏమీ వ్యాఖ్యానించదలచుకొనలేదు. ఏ శాసనసభ్యులమైతే ఏకగ్రీవముగా రాష్ట్రసమగ్రతను పరిరక్షించుకోవాలి అని తీర్మానము చేసుకొన్నామో దానికి ద్రోహదముగా కాకుండా ఎప్పుడయినాసరే ఈ ఉద్యమకారులకు నచ్చచెప్పవలసిన ప్రతిసమయములోను ఎవరో ఒకరము మనమే కొంతమంది ప్రోత్సాహముయిచ్చే విధంగా ఈ కార్యక్రమాలలో నిమగ్నపయ్యే పరిస్థితులు ఏర్పడినవి అని మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రత్యేక తెలంగాణా కావాలా, లేకపోతే ఆంధ్రప్రదేశ్ ఇదేవిధంగా వుండాలా అనే సమస్యను చర్చించవలసిన అవసరములేదని గౌరవసభ్యులందరికి మనవిచేయదలచుకొన్నాను. ఎందుకంటె తెలుగుజాతిఅంతా ఒకటిగాఉండాలని నిర్ణయమైపోయినది. తెలుగు జాతి విచ్ఛిత్తి జరగకూడదని హృదయపూర్వకముగా భావించేవాణ్ణి.

(Mr. Speaker in the Chair)

ఏదైనా అన్యాయాలుజరిగినా స్పెసిఫిక్‌గా వాటియందు పరిశీలనజరిపి అటువంటి అన్యాయాలు లేకుండా న్యాయము చేకూర్చడానికి ప్రయత్నముచేయాలి కాని మరొక విధంగా ఆలోచించడము తెలుగు ప్రజల అభివృద్ధిని కుంటుపరచడానికి కావలసిన

కార్యక్రమానికి తోడ్పడుతుందని మనవిచేస్తున్నాను. పెద్దలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు కూడ అన్యాయాలు జరిగినవి అని ఒప్పుకొన్నారు అని అన్నారు. నేను దానిలో దోషము వుందనుకొనడములేదు. వారిదృష్టిలో ఒప్పుకొనడమే దోషము అనుకొంటే వారి అభిప్రాయాన్ని పునఃపరిశీలించుకోవలసిన అవసరము వుందేమో అని ఈనాడు అనుకొనవలసి వస్తున్నది. ఏ మేరకయినా అన్యాయముజరిగినా, గతములో ఎవరు మంత్రులు వున్నా, ఎవరు ముఖ్యమంత్రులు వున్నా వాటన్నింటిని పరిశీలించాలి. ఈ ప్రాంతములో సంతృప్తిని కలుగచేయడం ప్రభుత్వముయొక్క విద్యుక్త ధర్మమనే అభిప్రాయము ముఖ్యమంత్రిగారికి వుండడములో తప్పుఏమిటో నాకు అర్థముకాలేదు లేప్సెస్ ఏవో కొన్ని వున్నవి వాటిని పరిష్కారము చేయాలని చెప్పడమును సదుద్దేశ్యముతో తీసుకొనకుండా ప్రత్యేకముగా ఈ 9 జిల్లాలు కాని అవతల ప్రాంతమంతా ఒక జాతిగావుండి మ్రింగివేస్తున్నారని చెప్పడము, అమాయకులైన ప్రజలకు, ముక్కుపచ్చలారని, పసిపిల్లల లేత హృదయాలకు యింతఅన్యాయం జరిగిందని చెప్పినప్పుడు వారికి యింత అన్యాయము జరిగినదాఅని కోపముారావడము సహజము. కోపమువచ్చినప్పుడు వారియొక్క అగ్రహాన్ని వెలిబుచ్చడము సహజము. అయితే ఈ ఉద్యమాన్ని సక్రమమైన పంథాలో నడిపారా లేదా అనే చర్చలోకి వెళ్ళదలచుకొనలేదు. మొత్తముమీద ఈ ఉద్యమాన్ని తాత్కాలికముగా అనుకోండి, ఏమైనా కాని విరమించుకొనడము జరిగింది. ఉద్యోగస్తులు ఆఫీసులకు వెడుతున్నారు. పిల్లలుకూడ సముచితమైన నిర్ణయము తీసుకొన్నందుకు మసందరము వారిని అభినందించవలసిన అవసరము వున్నది. ఈనాడు మనము అసలు సమస్యను పరిష్కరించడములో ప్రయత్నము చేసేదానికి బదులు ఈ సమస్య వున్నది కాబట్టి దానిని ఎవరి దృక్పథముతో వారు ఆలోచించి దానికి ఒక చిచ్చుపెట్టి అందులో ప్రయోజనము లాగుకొందాము అనే పద్ధతివల్ల తెలుగుజాతి నష్టపడుతుందని మనవి చేస్తున్నాను. గత 8 మాసాలుగా జరిగిన నష్టమును 50 కోట్ల వరకు వుంటుందని మిత్రులు జయపాలరెడ్డిగారు చెప్పారు మంచి ఎకనమిస్టుచేత లెక్కవేయించిన యింతకంటె కూడ ఆ నష్టము ఎక్కువ అవుతుందని నా అభిప్రాయము. ప్రభుత్వ యంత్రాంగములో లోపాలు వుంటే దానికి ప్రజలు యింత పెద్దపెట్టున అవస్థపడే స్థోమతులో లేరు. ఈ ఉద్యమములో మానవుని కనీసము మానవునిగా గుర్తింపు, మానమర్యాదలకు లోపము కళ్ళారా చూడడము జరిగింది ఒకరిని ఒకరు ద్వేషించుకొనే పరిస్థితి జరిగింది, ప్రజాస్వామ్య సూత్రాలకు కనీస విలువ యిచ్చే గౌరవమును మరచిపోవడము జరిగింది. అందుచేత ఉన్నతాధ్యాసము చదివికూడ మరల అక్షరాభ్యాసముదగ్గరకు రావలసినస్థితి ఏర్పడింది. యిది ఏ ఒక ప్రాంతానికి సంబంధించిన సమస్య కాదు, ఏ ఒక కుటుంబానికి సంబంధించిన సమస్య కాదు, ఏ ఒక జిల్లాకు సంబంధించిన సమస్య కాదు, మానవ చరిత్రకు సంబంధించిన సమస్యగా పరిగణిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో వున్న ఖనిజ సంపదను గాని, నదీజలాల సంపదనుగాని, అటవీ సంపదనుగాని మానవ శక్తిని తోడించి తెలుగు దేశము, తెలుగు ప్రజల పురోభివృద్ధికి తోడ్పడవలసిన అవసరము వున్నది తప్ప ఇంకొక విధంగా ఆలోచించకూడదు. అక్కడక్కడ ఏమైనా అన్యాయాలు జరిగినదీ అన్నప్పుడు, జరిగితే జరగవచ్చునుదానిని, నేను కాదనడములేదు. అది తెలంగాణా

మాత్రమే పరిమితమై వున్నదని చెప్పడంలో ఏకీభవించడము లేదు. ఉద్యోగులకు ఒక పద్ధతిలో అన్యాయము ఒకచోట జరిగితే యింకొక పద్ధతిలో యింకొకచోట జరుగుతుంది. రంప్లెంట్ బ్యూరోక్రసీని, నేరము చేసినది బ్యూరోక్రసీని. చివరకు పరిష్కారము చేయవలసినది బ్యూరోక్రసీ. అని దృఢముగా విశ్వసిస్తున్నాను. ఈ విషయములో ఒక ఉన్నతాధికారిని పరిశీలన చేయడానికి ఏర్పాటు చేయాలని రీజనల్ కమిటీ చెప్పినది. దానికి ముఖ్యమంత్రిగారు ఒప్పుకొనడములో వెనుకకు తీయకూడదని నేను అభిప్రాయపడుతున్నాను. అధ్యక్ష, ఈనాడు వాతావరణం అంతా బాగుంది, ఇప్పుడు శాంతి వుంది, అంతా అయిపోయిందని అనుకొంటే పొరబాటు. తక్షణం ఏదో చేయకపోతే విషమ పరిస్థితులు వస్తాయని హెచ్చరిస్తున్నాను. ఉద్యమం చల్లారటంకాని, పెరగటంకాని ఉద్యమ స్వభావాన్నిబట్టి, ఉద్యమకారులు తమముందు పెట్టుకొన్న ఆశయాలమీద ఆధారపడి వుంటుందని విశ్వసించేవాడిని. నేను ఒక విషయం మనవిచేయదలిచాను. తెలంగాణాప్రాంతంలో మంచికో చెడ్డకో ఏదైతే అసంతృప్తి మానసికంగా కలిగివున్నదో దానిని తీర్చటానికి ప్రభుత్వం శీఘ్రంగా కృషి చేయటానికి శాసనసభ్యులందరు ప్రభుత్వంతో సహకరించి పనిచేయవలసి వుందని మనవి చేస్తున్నాను. ఈరోజు మంత్రుల విషయంలో ఒక మాట అప్పుడప్పుడు వినవస్తుంటే గతంలో ఎవరు మంత్రులుగా వచ్చినా ఎవరిని కించపరచలేదు, వారికి ఊరేగింపులు జరిపాము. నివాళులు పాడాము వారిమీద పెద్ద ఆశలు పెట్టుకొన్నాము. వారిపై రంప్లయింట్స్ వున్నా బజార్లలో పెద్దగా కేకలు వేయలేదు. ఓడ ఎక్కేముందు ఒక మాట ఓడ ఎక్కిన తరువాత ఇంకో మాట వుండకూడదని మనవిచేస్తున్నాను. నామట్టుకు నేను 22 సంవత్సరాలనుండి రాజకీయ చరిత్రలో వుండి స్వాతంత్ర్య పోరాటంలో రెండుసార్లు జైలుకు వెళ్లాను, పెద్దలు కొందరు పొలిటికల్ పార్టిసిపేషన్ సరిగా లేదని చెప్పారు. అది ఎట్లా లేదో ఎందుకు లేదో, లేకపోతే ఇంతమంది తెలంగాణా వారికి మంత్రుల హోదా లభించిందో, ఇంతటి కంటే ఉత్తమమైన హోదా ఎందుకు లభించకూడదో ఎవరికి ఏ హోదా లభించినా it must come as a matter of right not by mercy of anybody. రేపు ప్రత్యేక తెలంగాణా ఏర్పడితే అన్ని పార్టీలకు పొలిటికల్ పార్టిసిపేషన్ సరిగా ఇస్తారని గ్యారంటీ యిస్తారా అని అడుగుతున్నాను. ప్రత్యేక తెలంగాణా నినాదం క్యాంపైన్ ఆఫ్ హేట్రెడ్‌గా చెబుతున్నారు. ఈ సమస్యలకు శాశ్వతమైన పరిష్కారం ఇట్లా వుండదని, ఈ విధంగా అన్ని రంగాలలో సర్వతోముఖంగా అభివృద్ధిని సాధించగలమనే మాట వినబడటం లేదు. అందరం కలిసి పని చేయవలసిన ఈ తరుణంలో దురదృష్టవశాత్తు శని పట్టుకొని ఇంత నష్టం జరిగింది. నేను పెద్దలందరికీ మనవిచేస్తున్నాను. మా పార్టీ సభ్యులతో విశేషంగా మనవిచేస్తున్నాను. అందరం కలసిమెలసి పనిచేసినవారం. ఎవరికి ఏ అభిప్రాయాలు వున్నా శ్రుణంగా ఒకరినొకరు అర్థం చేసుకొని గడచినదంతా పీడకలగా మర్చిపోయి తెలుగు జాతి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతూ ఇక్కడి సమస్యలను పరిష్కరించటానికి శాయశక్తులా తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి సుమిత్రాదేవి :—ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ కొందరు తమ లాభంకొరకు చిచ్చుపెట్టారని చెప్పారు. ఎవరు, ఏ లాభంకొరకు చిచ్చుపెట్టారో వివరంగా చెబితే బాగుంటుంది.

(శ్రీ పి. గోవర్ధనరెడ్డి—ఇంటరప్షన్)

శ్రీ ఎ. వాసుదేవరావు :—నేను 24 సంవత్సరాలు కాంగ్రెసు కార్యకర్తగా వున్నాను. గోవర్ధనరెడ్డిగారి మాదిరి సంజీవరెడ్డిగారి దయవల్లనో, బ్రహ్మానందరెడ్డి గారి దయవల్లనో వచ్చినవాడను కాను. వారికే ఎందుకు అంటారు, అనిపించు కొంటారు? మీకు నమస్కారం చేసి చెబుతున్నాను. మర్యాద ఇవ్వండి, మర్యాద పుచ్చుకోండి. కనీసం మనం మనుష్యులమని గుర్తుంచుకోండి.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—నేను సంజీవరెడ్డిగారి దయవల్లవచ్చినా, బ్రహ్మానంద రెడ్డిగారి దయవల్ల వచ్చినా నీతి నిజాయితీని నేను మాత్రం పోగొట్టుకోలేదు. ఈరోజు పైరవీలు చేసి బ్రతకవలసిన అగత్యం నాకులేదు. అది వాసుదేవరావుగారి...

మిస్టర్ స్పీకర్ :—గోవర్ధనరెడ్డిగారూ! వారికే ఎందుకు అనాలా, ఎందుకు అనిపించుకోవాలా? నీతి నిజాయితి అని ఎందుకు అనాలి, లేనిపోనిది ఎందుకు అనిపించుకోవాలి? దయచేసి ఒకరిని అనవద్దు, అనిపించుకోవద్దు. One appeal. యింకా దాదాపు 30 మంది సభ్యులు మాట్లాడదలచుకున్నారు. దీనిని బట్టి చూస్తే దీని ప్రాముఖ్యత ఎంత వున్నదో అర్థమవుతుంది. డిమాండ్స్ ప్రతి సంవత్సరం వస్తూ వుంటాయి, పోతూ వుంటాయి. అవి ఎట్లా అయినా పాస్ అవుతాయి. ఈ ప్రత్యేక సమస్యపై 5, 10 నిమిషాల్లో మాట్లాడి న్యాయం కలుగచేయాలంటే ఎవరూ చేయలేరు, 20, 25 నిమిషాలైనా కావాలి? కనీసం 15 నిమిషాలు అయినా అవకాశం ఇస్తూ వచ్చాను. పిట్టగారు 10 నిమిషాలు అన్నారు, 25 నిమిషాలు మాట్లాడారు. అందరికీ అవకాశం ఇవ్వాలనే నా కోర్కె. డిప్యూటీ స్పీకరుగారి కోరిక, సాయంత్రం 4 గంటలు దానికి కేటాయించి లేబర్ డిమాండ్ లాస్టులో తీసుకొని 10, 15 నిమిషాల్లో ముగిస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ జి. శివయ్య :—మా కష్టాలు చాలా వున్నాయి.

మిస్టర్ స్పీకర్ :—ఎవరు మాట్లాడదలచుకుంటే వారి అందరకూ అవకాశం ఇవ్వదలచుకున్నాను, వారికి కావలసిన టైమ్ కూడా ఇవ్వదలచుకున్నాను.

శ్రీ ప్రభాకరరావు :— లేబర్ డిపార్టుమెంటుకు అన్యాయం చేయకండి. అవసరమైతే యింకో రోజు పొడిగించండి.

మిస్టర్ స్పీకర్ :—Time లేదు.

(The House then adjourned to meet at Four of the Clock)

(The House reassembled at Four of the Clock.)

(Mr. Speaker in the Chair)

MOTION UNDER RULE 93 OF THE ASSEMBLY RULES.

re: SERIOUS SITUATION IN TELANGANA AREA

డా. టి యస్ మూర్తి :—అధ్యక్ష, ఇవాళ ఉదయం లేచి పత్రికలు చూస్తే ఇంఫాల్‌లో ఫైరింగ్ అస్సామ్‌లో అల్లరి అహమ్మదాబాదులో అల్లరి నరే ఇక్కడ నాలుగు నెలలనుంచి చూస్తున్నాం. దేశం మొత్తంమీద యీ అల్లరులు చూస్తుంటే మన డెమక్రసీలో ఎప్పటికిది పోతుందో అనిపిస్తుంది. ఒక మాటు మనం ఆంధ్రులం కర్నాటకులం తమిళులం అన్నమాట మరిచిపోయి భారతీయులమనుకుని గుండెమీద చేయి వేసుకుని చూస్తే యీ దేశం ఎక్కడికి పోతుంది, ఏమైపోతుంది అనేది ప్రతివారికి కలుగకమానదు దీనికి కారణం ఏమిటి? 20 సంవత్సరాల క్రితం స్వరాజ్యం సంపాదించుకుని సుఖిక్షంగా దేశాన్ని ముందుకు తీసుకుని పోవాలని ప్రయత్నంలో మనం ఒక సౌధం నిర్మాణం చేసుకుందామనుకుని ప్రయత్నిస్తుంటే ఎందుకు దేశం చిన్నాభిన్నమయి పోతోందనేది ఆలోచిస్తే ఎంతసేపు ఆలోచించినా ఒకటే కారణం కనిపిస్తోంది ఆది 20 సంవత్సరాలనుంచి కాంగ్రెసువారి దుష్టపాలన అని వారికి కోపం వచ్చినా అనకతప్పదు. అయితే బ్రహ్మాండంగా ఏదో చేస్తామని ప్లాన్సు వేయడం ఆ ప్లాన్సు ఒక్కొక్కటి నాశనమవడం, ప్రతిదీ కాగితం మీద చూపించడం, చెప్పింది చేయకపోవడం, కాంగ్రెసు సిద్ధాంతాలు తప్పు అని అనను. కాని చేతికి అధికారం వచ్చిన తరువాత తొందరతొందరగా ఇన్నాళ్ళు నుంచి పడిన కష్టాలకు ఫలితాలు అనుభవిద్దాం అనే మెంటాలిటీతో ఆదరాబాదరా ఏదో సంపాదించుకుని ఇంట్లో పడేద్దాం అనే పరిస్థితులు కాంగ్రెసులో ఉత్పన్నమయినాయి. అదేదీనికి కారణం, అందువల్లనే అసంతృప్తి ప్రబలింది, అందువలనే దేశం చిన్నాభిన్నమయే పరిస్థితులు ఏర్పడడం అని మనవిచేస్తున్నాను. రివల్యూషన్సు అనేవి ఎవరో ఆర్గనైజ్ చేస్తే వచ్చేవి కావు. రివల్యూషన్సు ఆక్కడి పరిస్థితులను బట్టి బయలుదేరుతుంటాయి. ఆపర్చ్యునిటి తీసుకునేవారు తీసుకుంటారు, ఇదిగో రైట్ కమ్యూనిస్ట్‌వారు చేశారు, లెఫ్ట్ కమ్యూనిస్టువారు చేశారు పికెంగు చేసింది మాస్కో చేసింది అని చెప్పేవి వట్టి బూటకాలు. చారిత్రాత్మకంగా చూస్తే ఏది చేసినా ఎవరు చేసినా ఒక సిట్యుయేషను ఆక్కడున్నప్పుడు దానిలో ఎడ్వాన్‌టేజి తీసుకొనడానికి ప్రయత్నిస్తారుగాని సిట్యుయేషను లేకుండా ఎవరూ క్రియేట్ చేయరు. అదే విధంగా సెపరేట్ తెలంగాణ మూమెంట్ కూడ. పాప్యులేషను పెరిగింది, నిరుద్యోగ సమస్య పెరిగింది—హేవ్స్ అండ్ హేవ్ నాట్స్ అనేవారు ప్రపంచంలో ఎప్పుడూ ఉండనే ఉన్నారు. కొన్ని దేశాలు డెవలప్ అయినాయి కొన్ని దేశాలు ఇంకా ఇన్—డెవలప్‌డ్‌గా ఉన్నాయి. మన దేశంలోనే కొన్ని రీజియన్స్ డెవలప్ అయినాయి కొన్ని రిజియన్స్ ఇన్—డెవలప్‌డ్‌గా ఉన్నాయి. యీ పరిస్థితిలో అసంతృప్తి అనేది ఎప్పుడయితే వచ్చిందో దానిలోనుంచే అన్—ఎంప్లాయిమెంటు పెరిగింది. దానిలోనుంచే సెపరేట్ తెలంగాణ మూమెంటు వచ్చింది. నేను ప్రత్యేక తెలంగాణ కోరేవారిలో ఒకడిని. నా ప్రత్యేక తెలంగాణలో ఒక ప్రత్యేకత ఉందని నేను ఎన్నుక చెప్పినప్పుడు [illegible]

తీసిపారేశారు. ఆ ప్రత్యేకత ఎందుకు? దానికి కారణం చెప్పదలచాను. ఇది కొంచెం హిస్టారికల్‌గా చూడవలసిన అవసరం ఉంది. నైజాం పాలనలో తెలంగాణలో రెండే రెండు క్లాసులున్నాయి. ఒకటి బాగా ధనికులు, రెండు అతి బీదవారు. మధ్యతరగతి వారు శూన్యమయిపోయినారు. సాధారణంగా ఏ ఆసంతృప్తి వచ్చినా మధ్యతరగతి నుంచే వస్తుంది. ఆ మధ్యతరగతి ఇక్కడ లేదు. ఇక్కడున్నది జమీందారులు, జాగీరుదారులు, పెద్ద పెద్ద షావుకారులు, కేపిటలిస్టులు అప్పులమీద అప్పులు అప్పుల మీద వడ్డీ , వడ్డీలమీద చక్రవడ్డీలు పడత వడ్డీలు వేసి వారి దగ్గరనుంచి డబ్బు సంపాదించుకునే సేట్లు లేకపోతే క్రింది తరగతివారు. ఆ క్రింది తరగతి వారికి మిగిలిందేమిటి? చాకిరి చేయడం ఇంత మిచ్చి వేసుకుని తినడం. చదువుకుందుకు స్కూల్సు లేవు. దవాఖానాలు అసలే లేవు. వారికి మాకూ హక్కులున్నాయి, మేము మానవులమే మేము జంతువులం కాదు అనే పరిస్థితి కూడ వారికి తెలియదు. సరే మేము ఏదో ఒక మార్గంలో బ్రతుకుతున్నాం. మేము అంటే బ్రాహ్మలం. మేము ఖర్మ సిద్ధాంతం బోధిస్తూ ఆ జమీందార్లు, జాగిరుదారులు షావుకారుల వెంట ఉండేవారం. ప్రతి ఊరిలోనూ మూడు నాలుగు కొంపలు—ఒకటి ఆ ఊరిలో పటేలు పట్వారీలుండేది. ఒకటి దేశముఖుది ఒకటి షావుకారిది. ఒకటి బ్రాహ్మడిది. మిగిలినవన్నీ వూరి గుడిసెలు. యీ షావుకారేమో పెట్టుబడి పెట్టి డబ్బు సంపాదించుకొనడం, బీదవారిని బాధపెట్టడం. యీ బ్రాహ్మడు ఆ బీదవారు తిరగబడకుండా వారికి ఖర్మ సిద్ధాంతం బోధించడం. యీ పరిస్థితిలో ఎడ్యుకేషను లేక మిడిల్ క్లాసెస్ లేక వారికి రైట్స్ ఉన్నాయన్న సంగతి తెలియక వారు అధఃపాతాళానికి పోయే లోపల ఉద్యోగావకాశాలు లేకపోవడంవలన అక్కడ బ్రిటిషువారు పెట్టిన స్కూల్సులో ఉన్న సర్‌ప్లస్ వారు ఇక్కడ ఉద్యోగాలకు పొట్టపట్టుకుని వచ్చారు. వారందరూ ఇక్కడకు వచ్చి ఉద్యోగాలలో చేరారు. ఇప్పుడు స్వరాజ్యం వచ్చిన తరువాత చాల స్కూల్సు పెట్టారు. చదువు ఎక్కువయింది. చదువుకున్న వారు ఎక్కువయిన కొద్ది ఉద్యోగావకాశాలు తగ్గాయి. ఉద్యోగాలు తక్కువనడంతోటే మామూలుగా అడుగుతుంటారు మిత్రులు ఏమయ్యా తెలంగాణ మూమెంటు ఏమయినప్పటికి కర్నాటకులున్నారు, మహారాష్ట్రీలున్నారు మార్వాడీలున్నారు, గుజరాతీలున్నారు వారందరిని వదిలి ఆంధ్రుల మీద పడి ఎందుకు ఏడుస్తారు అని అడుగుతూంటారు. అంటే నేను చెప్పేది ఒకటే. ఎవరయితే మిడిల్ క్లాసువారు ఉద్యోగావకాశాలకు ప్రయత్నం ప్రారంభించారో వారికి ఎదురుగుండా ఉద్యోగాలు గుంజుకున్నవారు ఆంధ్రులు కనిపిస్తున్నారు. అందుచేత వారిమీద అంటున్నారు. యీ మూమెంటు ప్రారంభించింది యీ పెద్దలు కాదు. యీ ఉద్యోగావకాశాలకు ప్రయత్నం చేసి వారు ముందుకు వచ్చినప్పుడు యీ పెద్దలు మూడు నాలుగు నెలలు చూచి ఇది బాగానే ఉంది యీ ప్రభుత్వంలో మనం పాలుపంచుకోవాలంటే ఇంతకంటె మంచి మొహం కనిపించదు అనే ఉద్దేశంతో ఆ రంగంలోకి అందరూ దూకారు. అందుచేత యీ పరిస్థితులు వచ్చాయి. యీ పరిస్థితులకు విద్యార్థులది కాదు వారిని తప్పు దారిన పెట్టినవారిది తప్పు. దీనికంతటకి కారణం ఏమంటే మహానుభావులు కాంగ్రెసువారు వారి పంచాయితీలు.

శ్రీ జె వెంగళరావు —దాంట్లోకూడా రెండు గ్రూపులు ఉన్నాయండి.

డా. టి. యస్ మూర్తి:—నా గ్రూపుగురించే, నేను చెప్పుతున్నాను, నా అభిప్రాయము పతితవర్గం గ్రూపు నాది; నా constituency party అయితే వీళ్ళందరు కూడ దీంట్లోకి దూకి దీనికి twist ఇచ్చి నెమ్మదిగా మళ్ళీ ప్రత్యేక తెలంగాణా ఏర్పడిన తరువాత మళ్లీ కలలు కంటున్నారు. వారు ఇదేం కర్మరా మేము బాగా బాగీర్దార్లుగా ఉన్నాము, దేశ్‌ముఖ్‌లుగా ఉన్నాము, మా వెనకాల చాకలివాళ్లు పరిగెత్తారు, ఉరికారు, అన్నీ చేశారు అని. ఒక పెద్దమనిషి దగ్గరకు ఒకనాడు వైద్యానికి వెళ్ళుతూఉంటె. ఒక రూపాయి యిచ్చినందుకు చాకలివాడు పరుగెత్తుతున్నాడు నా వెనకాల అరె ఎందుకు పరుగెత్తుతావు అంటే, మా దొర చంపేస్తాడు అన్నాడు. నాకు దయగలిగి నేను వాడి చేతిలోకి ఒక రూపాయి పెడితే, ఆ దొర చూచి అరే ఎందుకు యిచ్చినావయ్యా రూపాయి, పాపము నా వెనకాల ఉరికిండు అంటె, నీవు ఈరోజు ఒక రూపాయి యిస్తే వాడు రేపుప్రొద్దున చెప్పినమాట వినడయ్యా. వాడిని అర్ధ ఆకలిమీద అలా పెడితేనే బానిసగా వాడితో నేను పని చేయించుకోగలను అన్నాడు. ఇది feudal తత్వము ఇది నా కళ్ళఎదుట చూసింది, నా చెవితోటి ఆ దొర చెప్పగా వినింది. ఇటువంటి పరిస్థితులలో ఉన్నవాళ్ళు మళ్ళీ కలలుగన్నారు. వారు మాకు మళ్లీ యిటువంటి పరిస్థితి ఎప్పుడు ఏర్పడుతుంది, ఎప్పుడు వస్తుంది అని. ఇది opportunity గా దొరికింది. ఎందుకంటె 12 ఏళ్లనుంచి వాళ్లు ప్రభుత్వములో ఉన్నారు, ఏదో కొంచెమో గొప్పో సర్దుకొన్నారు, బంగళాలు కట్టుకొన్నారు, కోట గోడలు కట్టుకొన్నారు; ఎంతో మంచిగానే ఉన్నారు. ఇప్పుడు ఈ పరిస్థితులలో పోయారు పోయిన తరువాత ఏమి చేయాలి, opportunity కోసం చూస్తున్నారు. ఈ students వాళ్ల అసంతృప్తికోసం బయలుదేరిన movement లో దూరారు. దూరిన తరువాత, అక్కడనుంచి దానికి లేనిపోని twists ఇచ్చారు. ఆఖరుకు నిన్న మొన్న చేసిన ఉపన్యాసాలు అన్నీ వింటూంటె, నాకే చాలా బాధ అనిపించింది. మిత్రులు ఒకరు చెప్పారు, బ్రహ్మానందరెడ్డిగారు పోతే, మళ్లీ ఐక్యం బాగుపడుతుందేమోనని . బ్రహ్మానందరెడ్డిగారు పోతే మాకేమి, ఇంకొక రెడ్డి వస్తే మాకేమి. మాకు కావలసింది ప్రత్యేక తెలంగాణా, మాకు కావలసింది మా ప్రజలకు కడుపునిండా తిండి. అందుచేత నేను అప్పుడు చెప్పినాను. ఇప్పుడు చెప్పుతున్నాను, ఈ twist ఉంటే, side-tracking, నెమ్మదిగా రైలుపట్టాను main line నుంచి loop line లోకి తోస్తున్నారు. ఈ loop line లో నుంచి తీసుకువెళ్ళి ఎటు తీసుకుపోతారో మాకు అర్థం కావడం లేదు ఈ సందర్భంలో ఒక చిన్న విషయం చెప్పదలచుకొన్నాను. మా ఊరిలో ఒక ప్రజాసమితి ఉన్నది. దానికి మా పురుషోత్తమరావుగారు ప్రెసిడెంటు, అయితే వారు ఉన్నంతకాలం బాగానే జరిగిందనుకోండి. వారిని గురించి నేను చెప్పడంలేదు. వారు జైలులోకి వెళ్లడం తటస్థించింది. ప్రజాసమితి మీటింగు పిలిచారు, నన్ను రమ్మన్నారు. సరేనని వెళ్ళాను. వెళ్ళి అక్కడ కూర్చోంటే అక్కడ programmes సమాచారం మరచిపోయి. నువ్వు ఎవరు, నిన్ను ఎవడు ప్రెసిడెంటు చేసిండు అంటున్నాడు ఒకరినొకరు. పెద్ద ముష్టియుద్ధానికి దిగారు, నీవు ఎవడు అడగడానికి, అంటె ప్రజాసమితి నీ సొత్తా అని ఇంకొకడు అంటున్నాడు

ఈ పరిస్థితులలో ఒక student లేచి, అయ్యా మీరు పెద్దమనిషి, మీరు వాళ్ళ తగాదా తీర్చండి అని అన్నాడు. శాశ్వతంకయ్యా ఈ తగాదా అంటే, పాపము ఒక student వచ్చి అరే, ఆయనను ఎందుకు గుంజుతావు ఈ పంచాయితీలోకి, ఏదో రేపుప్రొద్దున రాబోయే తెలంగాణాలో మంత్రులకొరకు వాళ్లు పంచాయితీలు పెట్టుకొంటె, వీళ్ళు అక్కరలేని ఆయనకు ఎందుకు ఇది, పోనీ ఆయన అని చెయ్యిపట్టుకొని క్రిందికి పంపించాడు నన్ను. ఎందుకంటె ఈ పేరుమీద ఎవరో కొంతమంది నిస్వార్థముగా పనిచేసేవారు ప్రత్యేక తెలంగాణా కావాలంటె, ఎప్పుడో రాబోయేదానికి మంత్రి పదవులను ఇప్పుడు పంచుకొంటె, ఇంకేమిటీ ఈ పరిస్థితులనుంచి తప్పించడంకోసం మా ప్రజాసంతి పుట్టింది ఈ పరిస్థితులనుంచి తప్పించాలి, ఈ పెద్దమనుషుల చేతిలోనుంచి movement ను loop line లోకి తీసుకువెళ్ళకుండా main line లోకి తీసుకువెళ్ళటట్లయితే, మా ప్రత్యేక తెలంగాణా అంటే మా ప్రత్యేక తెలంగాణా పీడిత ప్రజానీకంయొక్క ప్రత్యేక తెలంగాణా, ఇప్పుడే చెప్పినట్లు నా వెనకాల పరుగెత్తిన చాకలి ఎవడైతే ఉన్నాడో వాడికి రేపు ప్రొద్దున పట్టాభిషేకం చేసేటటువంటి ప్రత్యేక తెలంగాణా, ఒకచోట వోట్లువేయడం జరుగుతూ ఉండగా, దొరా, వాడు వోటుఇవ్వలేదని ఒకాయన అన్నాడు బేదఖలు చేయి గాడిదకొడుకుని అన్నాడు, ఆయన నేను అక్కడ ఉండగానే "అక్కడ ఏదో భూమి ఉన్నదట, బేదఖలు చేయాలట" బేదఖలు అంటే నాకు యిదివరకు అర్థం అయ్యేదికాదు ఇట్లా ఈ బేదఖళ్ళు తప్పించి, వాళ్ళకు అధికారాలు ఇప్పించేటటువంటిప్రత్యేక తెలంగాణా Middle Class కి వాళ్ళందరికి తగిన employment చూపించి ఈ దొరల ప్రభుత్వాన్ని మరల పైకి రాకుండా చేసేటటువంటి ప్రత్యేక తెలంగాణా, దానికొరకు మేము కొట్లాడుతున్నాంగాని, ఏదో బ్రహ్మానందరెడ్డిగారిని దింపి ఇంకొక రెడ్డిని పెట్టడానికోసం జైలుకు వెళ్ళలేదు. ప్రజల బాధలను తప్పించేటటువంటి ప్రత్యేకతెలంగాణాకోసం మేము కొట్లాడుతున్నాము, దానికోసం మేము కృషి చేస్తున్నాము మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్ష, గత తొమ్మిది మాసాల చరిత్ర తరువాత ఆంధ్రులు నష్టజాతకులు అని, నిర్ధారణ చేసుకోవచ్చు, ఎందుకంటె, మొదట్లో దేశాన్ని భాషాప్రాతిపదికగా విభజించాలనేటటువంటి ఆందోళన ప్రారంభించినది ఆంధ్రులే కాని వారికి రాష్ట్రము రాలేదు. ముందుగా, ఒరిస్సావారికి రాష్ట్రము వచ్చింది, చాలా సంతోషము కాని ఒరిస్సా రాష్ట్రాన్ని ప్రత్యేకిస్తూ ఆంధ్రలో భాగంగా ఉండవలసిన పర్లాకిమిడిని, బర్హంపురాన్ని వాళ్ళు తీసుకొనివెళ్ళారు. సరే ఆ తరువాత 1947 లో స్వాతంత్ర్యం వచ్చింది. స్వాతంత్ర్యానంతరము కూడా ఏదైనా ఈ భాషను ఆధారము చేసుకొని రాష్ట్రాలు కావాలనేటటువంటి ఆందోళన ఆంధ్రలో సాగుతూనే ఉన్నది. కాని అట్టే రాజకీయపేత్తలుమాత్రం దానిని సాధించలేకపోయినారు. చివరకి, ఏదో ఒక గాంధేయవాది, అమరజీవి పొట్టి శ్రీరాములుగారు ప్రాణాలు అర్పించడంద్వారా ఆంధ్రరాష్ట్రాన్ని అనుమతించింది ఇండియా ప్రభుత్వము. అప్పుడైనా సమగ్రమై నటువంటి రాష్ట్రం వచ్చిందాఅంటే ఆనాడు ఆంధ్రలో బాగా అభివృద్ధి చేసినటువంటి బళ్లారి పోయింది. తరువాత రాయలసీమ సస్యశ్యామలం చేయాలనేటటువంటి ఆలోచనతోటి పందల కోట్లు రూపాయలుపెట్టి కట్టినటువంటి Tungabhadra Head

works కూడా ఆంధ్ర రాష్ట్రంలో లేకుండా పోయింది. ఆ తరువాత ఫజలలీ కమీషన్ వచ్చింది. దేశం మొత్తాన్ని విభజిస్తామని అన్నారు. ఆ పరిస్థితులలో అప్పుడైనా సమగ్రమైన ఆంధ్రరాష్ట్రం వచ్చిందా అంటే, అటు కోలారు పోయింది, ఇటు చాందా పోయింది, బస్తర్ పోయింది, చివరకు మిగిలింది తగవులాట. మనవారు చెప్పారు 1956 లో ఆంధ్రప్రాంతములో ఏఓటంటే, అటు సర్కారు జిల్లాలలోగాని ఇటు రాయలసీమ జిల్లాలలోగాని, చాలా ఉద్రేకపరులు ఆవేశంలో ఏదైనా ఇస్తామని చెప్పుతారు అప్పుడు తెలంగాణావారికి రక్షణలు కావాలంటే ఇస్తామని అన్నారు, మంత్రులు కావాలంటే ఇస్తామని అన్నారు సమస్తములో భాగాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఆ చెప్పింది ఏదైనా అమలు జరపడానికి, రాజకీయంగా అమలు జరపడానికి ప్రయత్నాలు జరిగినాయంటే కొన్ని సందర్భాలలో జరుగలేదు అనేది మనకు స్పష్టంగా తెలుసును. కాని ప్రారంభంలో వచ్చిన వివాదం ఏమిటి? మొట్టమొదట్లో 5 సంవత్సరాలు మాత్రం తెలంగాణాకు రక్షణలు అన్నారు ఆ తరువాత పరిస్థితులనుబట్టి, అవసరమైతే మరొక 5 సంవత్సరాలు పొడిగింపు అన్నారు. ఆయిదు సంవత్సరాలు గడిచిపోయినాయి, మళ్లీ 5 సంవత్సరాలు ఇచ్చినారు. ఈ 5 సంవత్సరాలుకాక మరొక 5 సంవత్సరాలు పొడిగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు నిర్ణయించినారు. దానికి అనుకూలంగా చట్టాన్ని సవరించారు ఇంతలో ఆవేశాలు పెరిగినాయి. తెలంగాణా రక్షణలమేరకు ఉద్యోగాలు రాలేదని, నిజంగా ఈ ఉద్యోగాలు రాకపోవడానికి అచ్చగా ఆంధ్రులు కారణమా? ఎందుకంటే ఈ ఉద్యమం ప్రారంభంలో మాత్రం ఈర్ష్యా అసూయలతో ప్రారంభం అయింది ఎందుకంటే మనము చూస్తూనే ఉన్నాము, 9 మాసాలుగా, గాంధీగారు చెప్పినటువంటి శాంతిమీదనో, అహింసమీదనో, సత్యం మీదనో ఆధారపడినటువంటి ఉద్యమం కాదు. దౌర్జన్యంతోటి, హింసతోటి, అన్ని రకాలగుండా చర్యలతోటి ఈ ఉద్యమం ప్రారంభం అయింది. ఈ ఉద్యమంలో అచ్చగా తెలంగాణావారే నష్టపోయారా, ఆంధ్రులు నష్టపోలేదా? ఉభయులు నష్టపోయారు. తెలంగాణావారే వచ్చారా? ఆంధ్రులు చావలేదా? ఉభయులు వచ్చారు. తెలంగాణా ఆస్తి నష్టమైందా, లేకపోతే ఆంధ్రుల ఆస్తి నష్టమైందా అంటే, ఆంధ్రుల ఆస్తి, తెలంగాణా ఆస్తికూడా నష్టమైంది. అపమానానికి గురైనవారు హెచ్చుగా ఆంధ్ర ప్రాంతమువారు ఉండవచ్చు. తెలంగాణావారుకూడా ఉండవచ్చు. మొత్తంమీద పన ఆంధ్ర జాతకాన్ని చూస్తూ ఉంటే, మనము ఎందుకు చెప్పామా ఈ భాషారాష్ట్రాలు కావాలని, అనిపిస్తుంది. ఎందుకంటే ఈ భాషారాష్ట్రాలయొక్క ప్రాతిపదికమీద నష్టపోయింది ఆంధ్రులే అనే విషయము చాలా స్పష్టంగా మనకు తేటతెల్లమయింది. ఎందుకంటే ఆంధ్ర భూభాగాలన్నీకూడా పోయినాయి. మనకు చెంగల్పట్ జిల్లాలో ప్రధానమైనటువంటి చేనేత కేంద్రాలన్నీ కూడా ఈవేళ మద్రాసులో ఉండిపోయినాయి. నాగరపాకం గాని, ఆరణిగాని ఈనాటికి కూడా పాశ్చాత్య దేశాలకు అవసరమైనటువంటి ఎగుమతి రకాలు తయారు చేస్తున్నటువంటి వేలాది చేనేత పారిశ్రామికులంతా అక్కడ మద్రాసు రాష్ట్రంలో ఉండిపోయినారు. అలాగే చందాలో ఉన్న చేనేత పారిశ్రామికులంతా అక్కడే ఉండిపోయినారు. ఈ విధంగా దేశం మొత్తం మీద జరిగిన ఈ సంఘటనల ఫలితంగా ఆంధ్రులకు మాత్రం అశేషమైన నష్టము జరిగింది. దీనిని పరిష్కరించడానికి ప్రయత్నాలు చేశారు. ఉదయమే

మన Public Relations మంత్రిగారు చెప్పారు, చేయవలసిందంతా చేశామని. చేస్తే ఇది పరిష్కారానికి వచ్చిందా అని అడుగుతున్నాను. చేశారు, ఏమి చేశారు, ఇదిగో ఫిబ్రవరి 29 నాటికి తెలంగాణా ప్రాంతములో ఉన్న ఆంధ్ర ఉద్యోగులందరిని ఒక్కసారిగా తరలిస్తామని చెప్పారు. అది సాధ్యమా, అసాధ్యమా అని ఆలోచించ లేదు, అదంతా ఇక్కడ శాసనసభలో ఉన్నటువంటి రాజకీయ పార్టీల పెత్తనందార్లు అంటే పార్టీ leaders మాత్రం పిలిచి నిర్ణయం చేశారు. ఈ హౌస్‌ను ఏమీ కాన్‌ఫిడెన్స్‌లోకి తీసుకోలేదు నాయకులందరు చేరి చెప్పారు. ఫిబ్రవరి 28 వ తేదీన ఆంధ్రలో ఉద్యమం ప్రారంభమైంది. ''నేను తప్పు చేశాను నేను తప్పు చేశాను'' అని అందరు వరుసగా చెప్పుకొంటూ వచ్చారు, మనం ఒక పరిష్కారాన్ని కనుక్కోవాలని అనుకొన్నప్పుడు యీ పరిష్కారంవల్ల ఇవతలవారికి జరిగిన నష్టాన్ని పూడ్చటమే కాదుండా, ప్రక్కన ఉన్నవారికి, పరాయివారికి నష్టం జరగకుండా చూడ వలసిన బాధ్యత ఉంది వాంచూ కమిటీ చెప్పిన ప్రతిపాదనల ప్రకారం జిల్లా కలెక్టర్లకు, హెడ్ ఆఫ్ ది ఆఫీస్‌కు రిక్రూట్‌మెంట్ అధికారం ఇచ్చినంత మాత్ర మున తెలంగాణా ప్రాంతంలో ముల్కీ రూల్సుకు లోబడి వారు ఆ ఉద్యోగాలు ఇవ్వాలి అనే వరకు పెట్టటానికి ప్రభుత్వంవారికి ఆస్కారం లేదు. సుప్రీమ్ కోర్టువారు స్పష్టంగా చెప్పారు. ఈ ముల్కీ రూల్సు అమలు జరపడం సాధ్యం కాదు రాష్ట్రంలో ఒక భాగానికి మాత్రమే ప్రత్యేకమైన రక్షణలు కల్పించటం సాధ్యంకాదని చెప్పారు. వెనుకబడిన ప్రాంతం అని ప్రత్యేకమైనటువంటి రక్షణలు కోరటానికి పూనుకొన్నటు వంటి వారంతా వెనుకబడినవారు మాత్రం కాదు. వెనుకబడిన పేరుతో రాజకీయాల పేరుతో ధనవంతులుగా ఉన్నవారు, బలవంతులుగా ఉన్నవారు, శక్తి ఉన్నవారు సమస్త అధికారాలు తమ గుప్పెట్లో పెట్టుకోటానికి స్థాపించే ఉద్యమాలే తప్ప, ఇవి వాస్తవానికి దేశంలో ఏ ప్రాంతంలోగాని, యీ రాష్ట్రంలో ఏ జిల్లాలోగాని, వెనుకబడిన ప్రాంతాలలోగాని, ముందుకు పెళ్ళిన ప్రాంతాలలోగాని వెనుకబడిన వర్గాలు ఉన్నవి, ఈ వర్గాలవారియొక్క రక్షణ కోసం మనం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్న దన్నమాట ఇంతవరకు ఏ ఒక రాజకీయవేత్తకూడ చెప్పటం లేదు. తెలంగాణా ప్రాంతం మొత్తంగా వెనుకబడి ఉన్నది అంటున్నారు తెలంగాణా ప్రాంతంలో ముందుఉన్నవారు లేరా ? డాక్టర్స్ లేరా ? లాయర్స్ లేరా ? జమిందార్లు లేరా ? మొఖాసా దార్లు లేరా ? భూస్వాములు లేరా ? అడుగున ఉన్న పేదవారికి సమాన హక్కులు పంపకం చేయటానికి ఏదైనా ప్రాతిపదిక వేశారా ? ఆంధ్ర ప్రాంతంలో, రాయలసీమలో కృష్ణా, గుంటూరు జిల్లాలలో, శ్రీకాకుళం జిల్లాలలో విశాఖపట్నం జిల్లాలలో ఉన్నటు వంటి వెనుకబడి ఉన్న ప్రాంతాలను అభివృద్ధి చేయవలసినదే కాని ఇది ఎక్కడా స్పష్టంగా కాన్‌స్టిట్యూషన్‌లో చెప్పబడలేదు. ఇది ఏదో మనమంతా మధ్యలో అమర్చుకొన్నటువంటి పద్ధతులు ఇవి. కాని కాన్‌స్టిట్యూషన్‌లో ఆర్టికల్ 16-4 లో దేశంలో ఉన్నటువంటి వెనుకబడిన వర్గాలవారికి విద్య ఉద్యోగాలు విషయంలో ప్రత్యే కమైన రక్షణలు కల్పించాలని చెప్పటం జరిగింది. ఇవాళ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులవారి సంఖ్య ఎంత, తెలంగాణా ప్రజల సంఖ్య ఎంత అన్నది ఆలోచించి నప్పుడు తెలంగాణాలో ఉన్న ప్రజల సంఖ్య తక్కువ అని మనవి చేస్తున్నాను. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో 4 కోట్ల జనాభా ఉంటే అందులో వెనుకబడిన వర్గాల

2 కోట్లకు పైగా ఉన్నారు. ఈ రెండు కోట్ల ప్రజల యొక్క హక్కులు సంరక్షించటానికి ఉద్యమం సాగించటానికి ఒక్క రాజకీయవేత్తకూడ ముందుకు రాకుండా—వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పేరుతో మాత్రం ప్రత్యేక తెలంగాణా కావాలనేదానికోసం రాజకీయవేత్తలు వస్తున్నారంటే ఇందులో రాజకీయాలు ఇమిడి ఉన్నవి అన్నది సుస్పష్టంగా మనకు తెలుస్తుంది. ఇందులో రాజకీయాలు ఉన్నవి. వీటికి మనం పరిష్కారమార్గం కనుక్కోవాలి తప్ప, యీ ఉద్యమం సాగించటానికి నాకుగా చెప్పబడుతున్న ఉద్యోగాల విషయం. సర్ప్లసెస్ విషయం మాత్రమే మనం చెప్పుకొని—అసలు విషయం వెనక్కు పెట్టటంవల్ల యీ సమస్యకు పరిష్కార మార్గం లేదని మనవి చేస్తున్నాను ఉద్యోగాల విషయంలో మనం ఎంత వాంఛూ కమిటీ సిఫార్సులను అమలు జరపాలన్నా దానివల్ల పీర్పడబోయే చిక్కులు కూడ ఉన్నవి. ఇది తెలంగాణా ప్రాంతానికి మాత్రమే పరిమితము కాదు. తెలంగాణా ప్రాంతానికి మాత్రమే రీజినల్ కమిటీ, దానికి మాత్రమే ప్రత్యేక హక్కులు ఏర్పాటు చేయటంకాదు. రేపు రాయలసీమవారు-మా ప్రాంతానికి సంబంధించినంతవరకు తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగాల విషయంలో ఏ విధానాలు అవలంబిస్తున్నారో అవిధానం మాకూ అవలంబించాలని అంటారు. అలాగే శ్రీకాకుళం జిల్లావారు, విశాఖ జిల్లావారు సర్కారు ఆంధ్రప్రాంతంవారు అన్నప్పుడు మనం ఎన్ని రీజినల్‌కమిటీలు పెట్టగలం, ఎంతమందికి ఎన్‌లార్జ్డ్ పవర్, స్టాట్యుటరీ పవర్స్ ఇవ్వగలము? ఉద్యోగాల విషయంలో మన రాష్ట్రాన్ని ఎన్ని ప్రాంతాలుగా విభజించి అమలుపర్చటం ఎలా సాధ్యమో ఆర్థంకావటం లేదు. వాంఛూ కమిటీ రిపోర్టు చదివిన తర్వాత లేనిపోని భారాన్ని నెత్తిన పెట్టుకొంటున్నాము. ఇవాళ ఉద్యోగాల విషయంలో న్యాయం జరగలేదని ప్రత్యేక తెలంగాణ కావాలని కొరుతున్నారు. ఉద్యోగాల విషయంలో అన్యాయం జరిగిందా, లేదా, అనేది మనం ఇవాళ కాంపుల్ సర్వేచేస్తే—ప్రమోషన్స్‌లో, ఇంటిగ్రేషన్‌లో ఆంధ్రులకు ఏవిధంగా అన్యాయం జరిగింది నిరూపించటానికి కావలసిన ఆధారాలు ఉన్నవి. వారికీ అన్యాయాలు జరిగినవి; వీరికీ అన్యాయాలు జరిగినవి. అవి 55 డిగ్రీలు ఉండవచ్చును. ఇవి 45 డిగ్రీలు ఉండవచ్చును. అంతేగాని ఉద్యోగాల విషయంలో తెలంగాణావారికే అన్యాయం జరిగింది, ఆంధ్ర ప్రాంతంవారికి జరగలేదు అని చెబితే న్యాయం కాదు. రీజినల్ కమిటీవారు సర్ప్లసెస్ లెక్కలు ఎట్లా తేల్చారో నాకు తెలియదు. రీజినల్ కమిటీ డబ్బు విషయంలో ప్రభుత్వాన్ని ఏమి అడుగుతున్నదో, ప్రభుత్వం ఏ లెక్కల ప్రకారం యీ డబ్బునంతా పంపిణీ చేస్తున్నదో మొన్న కుమార్‌లలిత్ రిపోర్టు మన చేతికి వచ్చేదాకా—ప్రభుత్వం, రీజినల్ కమిటీ చేస్తున్న గూడుపురాణి ఇక్కడ ఉన్నటువంటి కానన సభ్యులకు తెలియదు రీజినల్ కమిటీ ఏమి అడుగుతున్నది? ప్రభుత్వం ప్రభుత్వం ఏమి చేస్తున్నది? దీనివల్ల నష్టపోయింది ఎవరు, లాభించింది ఎవరు అన్నది—మన ప్రభుత్వంవారు గవర్నర్స్ అడ్రస్‌లో తెప్పించారు. 30 కోట్ల రూ.లు మీ డబ్బు మేము ఖర్చుపెట్టామని, అదంతా వెచ్చిస్తామని చెప్పారు. అదికాదు, కుమార్‌లలిత్ కమిటీ నిర్ణయించాలన్నారు. లలిత్ రిపోర్టు వచ్చినతర్వాత, అది 120 కోట్లకు, 170 కోట్లకు వెళ్ళింది. తిరిగి బార్గవా కమిటీ అన్నారు. ఈ సంవత్సరం 10 కోట్లు ఖర్చు పెరుతున్నాము అన్నారు అయినా సమస్య పరిష్కారం

కాలేదు ఉద్యోగుల విషయంలో వాంఛూకమిటీ సిఫార్సుల మేరకు కాకపోయినా— ఆ ప్రాతిపదికమీద ప్రభుత్వంవారు జిల్లా కలెక్టర్సుకు అధికారాలు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చిన తర్వాత, అక్కడి ఆంధ్ర ఉద్యోగులను ఆంధ్ర ప్రాంతానికి తరలించిన తర్వాత సర్ప్లసెస్ విషయం నిర్ధారణ కాకపోయినప్పటికీ, ముందుగానే 10 కోట్ల రూ.లు వెచ్చించటానికి ప్రభుత్వం సిద్ధపడిన తర్వాత ఎందుకు పరిష్కారం కాలేదు? రాజకీయాలు దీనివెనక ఉన్నవి అనేది ప్రధానమైన విషయము. ఈ విషయాన్ని మనం మర్చిపోయి యీ సమస్యకు పరిష్కార మార్గం కనుక్కోవాలంటే అసాధ్యమైన విషయము. ముఖ్యమంత్రిగారు మారితేతప్ప, ఆంధ్ర ప్రదేశ్ నాయకత్వంలో మార్పు వస్తేతప్ప, యీ సమస్య పరిష్కారం కాదని ప్రత్యేక తెలంగాణా కావాలనేవారుగాని, ఇతరులుగాని స్పష్టంగా చెబుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్ యొక్క సమైక్యతను కాపాడటానికి తోడ్పడినట్లయితే నేను నా ముఖ్యమంత్రి పదవిని త్యజించడానికి సంసిద్ధంగా ఉన్నాను అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇవాళ కావలసింది ఆది ఒక్కటే. వారు ఉద్యోగాలవిషయంలో చాలా ఉదారంగా వ్యవహరించారు. ప్రమోషన్స్ విషయంలో చాలా ఉదారంగా వ్యవహరించారు. ఎడిషనల్ చీఫ్ సెక్రటరీని వేశారు. హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్సువారిని క్రమంగా తెలంగాణావారిని చేస్తున్నారు. ఇంటిగ్రేషన్‌లో న్యాయం కలుగజేశారు. ఇవాళ సర్ప్లసెస్ ఉన్నా, లేకపోయినా 10 కోట్లు వెచ్చించటానికి నిర్ణయం చేశారు ఇక వారు చెప్పినమాట వారు అమలు జరుపుకోవటమే ఇక మిగిలింది. దానివల్ల ఏదైనా ఆంధ్ర ప్రదేశ్ యొక్క సమైక్యత నిలబడితే నిలబడాలి. ఆంధ్ర ప్రదేశ్ యొక్క సమైక్యత దానివల్లకూడ సాధ్యం కాకపోయినపుడు విడిపోవడం చాలా మంచిది. మనసులు విరిగిపోయిన తర్వాత ఆతకటం చాలా కష్టం మనం ఇక్కడ కూర్చుని ఎన్ని ప్రసంగాలైనా చేసుకోవచ్చును. కాని వాస్తవంగా ఇక్కడ జరుగుతున్న దాడి, అక్కడి ఆంధ్రులకు జరిగిన అగౌరవము, అన్యాయము, హింసాకాండ—ఇదంతా చూసిన తర్వాత—యీ గాయాన్ని మార్చటంమాత్రం యీ శాసనసభకు సాధ్యం కాకపోవచ్చును అని మనవి చేస్తున్నాను. అన్నదమ్ములు వేరుగా ఉండకూడదా? సిద్ధాంతాలు చెబుతున్నారు. సిద్ధాంతాలు ఎన్ని మారటంలేదు? నేషనల్ గవర్నమెంట్‌లో ప్రొహిబిషన్ ప్రవేశపెట్టాలని గాంధీగారు చెప్పారు. దానిని కాన్‌స్టిట్యూషన్‌లో ప్రొవిజన్‌గా పెడితే, కాంగ్రెసుసభ్యులు 164 మంది ప్రొహిబిషన్ తీసివేయమని ముఖ్యమంత్రిగారికి వ్రాసి ఇచ్చారు. అపుడు ఈ సిద్ధాంతాలు ఎక్కడకు పోయాయి? సిద్ధాంతాలు మనుష్యులు రూపొందించినవే. అప్పటి పరిస్థితులయొక్క ప్రభావాన్నిబట్టి సిద్ధాంతాలు రూపొందించబడ్డాయి అంతేగాని సిద్ధాంతాలు ఎప్పుడూకూడ శాశ్వతంకాదు. దానికి శాశ్వతమైన రూపంలేదు. కాన్‌స్టిట్యూషన్‌లో ప్రొవిజన్ ఉన్న తర్వాతకూడ—164 మంది శాసనసభ్యులు కోరుతున్నారు అన్న కారణంతో అక్టోబరు రెండు తర్వాత—బహుశా గాంధీగారి శతజయంతి దినోత్సవం రోజున—గాంధిగారు పుట్టిన 100 వ సం. రోజున మనం విజయవాడలో కల్లుసారాయి అమ్మకోటాకి పూనుకోవచ్చును. అందులో ఆశ్చర్యంలేదు. అక్కడ లేని సిద్ధాంతాలు ఎప్పుడో ఎవరో భాషా ప్రాతిపదికమీద రాష్ట్రాలు కావాలంటే వచ్చిన తరువాత, ఒక భాషలో ఉన్నవాడు రెండుమూడు రాష్ట్రాలలో ఉండడంతప్పు కాదు. వయబుల్ యూనిట్స్ అవునాకాదా? అసలు ఏ రాష్ట్రం వయబుల్

యూనిట్స్ అని అడుగుతున్నాను ఈ రోజున ఫైనాన్స్ కమిషన్ రిపోర్టు వచ్చినది. ఈ రిపోర్టును జాగ్రత్తగా చూసినట్లయితే ఈ దేశంలో ఉన్నటువంటి ఏరాష్ట్రంఅయినా వయబుల్ యూనిట్ అవుతుందా అని అడుగుతున్నాను. దేశానికి సంబంధించినటువంటి పన్నులుగాని, రీసోర్సెస్‌గాని, పంపకం స్థానంలో ఉన్నటువంటి అనేక లోపాల వల్లగాని, కేంద్రానికి ఉన్న అధికారాలవల్లగాని, రాష్ట్రానికి ఉన్న అధికారాలవల్లగాని, అనుసరిస్తున్నటువంటి స్థానాలవల్లగాని, యివ్వాళ దేశంలో ఏ రాష్ట్రంకూడ వయబుల్ యూనిట్ కాదు అన్నికూడ కేంద్రానికి ఎదురుచూడవలసిన దుస్థితిలో ఉన్నాయి. అందువల్ల వయబుల్ యూనిట్ అవునా కాదా అనేదికాదు. ఇవ్వాళ మనస్సులు విరిగిపోయిన తరువాత అతకడం మరి సాధ్యంకాదు అనే విషయం తెలుసుకొన్న తరువాత సమైక్యత కాపాడడానికి ముఖ్యమంత్రి వై దొలగి ఒక సావకాశాన్ని కల్పించ నైనా కల్పించాలి అది సాధ్యం కాదనుకొన్నప్పుడు ప్రత్యేక తెలంగాణా యివ్వడమే వాంఛనీయం తప్ప మరొకమార్గం లేదని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ జె వెంకటరెడ్డి —అధ్యక్ష, నిన్నటినుంచి మనం ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా తెలంగాణాలో ఉన్న పరిస్థితి గురించి చర్చిస్తున్నాము నాకు ఎక్కువగా బాధ కలిగిస్తున్నది ఏమంటే– ఎవరో ప్రత్యేకవాదులు మాట్లాడంటే అర్థం ఉన్నది. వాళ్లయొక్క– వాళ్ళయొక్క లక్షంతో ప్రిన్సిపుల్స్‌తో ఏదో ఒకరకమైన పద్ధతిలో ప్రత్యేక తెలంగాణా సాధించుకోవాలనే కోరికతో వాళ్లు మాట్లాడుతూ యున్నారు కాని ఆంధ్రప్రాంతం నుంచి వచ్చిన శాసనసభ్యులు, ఎక్కువ కాంగ్రెసువారు, ప్రజాస్వామ్య సిద్ధాంతాలమీద నమ్మకం ఉన్నదని చెపుతూ, దానికి వ్యతిరేకంగా సెంట్రల్ గవర్నమెంటును యింటర్‌ఫియర్ అయి ప్రెసిడెంటు పరిపాలన పెట్టండి, లేకపోతే ముఖ్యమంత్రి దిగిపోతే పోతుంది ముఖ్యమంత్రి దిగిపోతే యీ రాష్ట్రంయొక్క సమగ్రత నిలబడుతుందని కొంతమంది చెప్పిఉన్నారు. వారందరిమాటలు వింటూ ఉన్నాము. నాకు ముఖ్యంగా బాధ కలిగించింది ఏమంటే– చలపతిరావుగారు చాల experienced man, well learned man, ప్రజాస్వామ్య సూత్రాలు అంటే ఏమిటో, కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్ అంటే ఏమిటో రూల్స్ రెగ్యులేషన్స్, రాజ్యాంగ సూత్రాలన్నీ అర్థం చేసుకొని. శక్తి సామర్థ్యాలు ఉన్నటువంటి మనిషి ఏ పరిస్థితులను ఆధారంచేసుకొని వారు ప్రెసిడెంటు పరిపాలన కావాలని అన్నారో నాకు అర్థంకావడంలేదు. ప్రెసిడెంటు పరిపాలన అంటే అర్థం ఏమిటి? కాన్‌స్టిట్యూషన్‌లో క్లియర్‌గా ఆర్టికల్‌లో ఉన్నది. ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడడానికి ప్రభుత్వం విఫలం అయిందా? ఎక్కడో హైదరాబాద్ పట్టణంలో, వరంగల్‌లోనో కొద్ది పాకెట్స్‌లో కాదు. లా అండ్ ఆర్డర్ కావలసిందే. 20 జిల్లాలు ఉన్నాయి. ఈ 20 జిల్లాలలో లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ ఫేయిల్ అయి రాష్ట్రప్రభుత్వం కంట్రోల్ చేయలేని స్థితిలో ఉన్నప్పుడు కేంద్రప్రభుత్వంవారు శోక్యం కలుగజేసుకొని ప్రెసిడెంటు పరిపాలన అంటే సరిపోతుంది. కాని ఒకటే వాదన అయిపోయింది. ప్రెసిడెంటు పరిపాలన వస్తే వచ్చేది ఏమిటి? ఇప్పుడు మంత్రివర్గం పరిపాలన చేస్తున్నది. డిఫరెన్సు ఏమిటి? ఆఫీసరులను మార్చేది ఏమీలేదు. గవర్నర్ పోడు. మరి పరిపాలనలో వచ్చే సౌలభ్యం ఏమిటో, ఆ పరిపాలనద్వారా ప్రజలకు కలిగే మేలు ఏమిటో ప్రజాస్వామ్యం అని చెప్పుకొనే

వారికి కలిగేమేలు ఏమిటో నాకు అర్థంకావడంలేదు. మొదట్లో స్వతంత్రం రాకముందు గాంధీగారి నాయకత్వంక్రింద జవహర్‌లాల్ నెహ్రూగారు వాళ్ళందరు ....

డా. టి వి.యస్. చలపతిరావు :—నన్నుగురించి యిది అది అని ఏదోచెప్పారు చాల ధన్యవాదాలు. ప్రెసిడెంటురూల్ పెట్టడంలో అర్థంఏమిటో నేను చివరకు చెప్పాను. Extraordinary situations require extraordinary treatment

శ్రీ జి. వెంకటరెడ్డి :—కంట్రోవర్షియల్ విషయాలలోకి నేను తరువాత వస్తాను. మనకు తెలుసు. భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడాలి అన్నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూగారు భాషాప్రయుక్త రాష్ట్రాలు మంచివి కావని మొదట్లో అబ్జెక్ట్ చేసినారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడినాయి. అమరజీవి పొట్టి శ్రీరాములుగారి ఆత్మార్పణంవల్ల మనకు ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాతనే దేశం మొత్తంమీద ఒక భాష మాట్లాడే వారంతా ఒక రాష్ట్రంలో ఉండాలి. వారికి సరైన సౌకర్యాలు కలుగజేయాలి అనినా, ఆ జాతికి సరైన మేలు చేయాలన్నా. యితర రాష్ట్రాల క్రింద, యితర భాషలు మాట్లాడేవారి క్రింద ఉండడం మంచిది కాదనే అభిప్రాయంతో ఆనాడు ఫజలాలీ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రొద్దున జైపాల్ రెడ్డిగారు ఒక పర్టినెంట్ మాట మాట్లాడినారు. విశాలాంధ్ర ఫారమ్ కావడానికి వీలు లేదు విశాలాంధ్ర వచ్చేటట్లయితే మంచిది కాదనే అభిప్రాయం ఫజలాలీ కమిషన్ ఎప్పుడు చెప్పలేదు. ఇంబెరిమ్ అడ్జస్టుమెంట్ కోసం ఆనాడు 5 సంవత్సరాలు ప్రత్యేకంగా తెలంగాణ ఉండి, తరువాత 5 సంవత్సరాలు ఉండేటట్లయితే వీరిద్దరి మధ్యన ఉండే పరిపాలన విధానమైన యిబ్బందులను తొలగించుకోడానికి, ఒక రాష్ట్రాన్ని సమైక్య పద్ధతిలో పెట్టడానికి ఆనాడు వేరేగా ఉండమని చెప్పింది గాని, తెలంగాణ వయబుల్ స్టేట్ అవుతుందా, అవకపోతుందా అనే పద్ధతిలో ఆనాడు ఫజలాలీ కమిషన్ చెప్పలేదని నేను ప్రభుత్వానికి గుర్తుకు తెస్తున్నాను. ఏది ఏమైనా మొదటి నుంచి మనం చూస్తున్నాము. దేశంలో అల్లరులు జరుగుతున్నాయి. హిందీ భాష మాట్లాడే వారు 4 రాష్ట్రాలు ఆంటున్నారు. పంజాబ్ హరియానా డివైడ్ అయింది. గుజరాత్, మహారాష్ట్ర డివైడ్ అయింది. ఒక భాష మాట్లాడే వారు ఒకే రాష్ట్రంలో ఉండాలనే కోరిక సామాన్య ప్రజానీకంలో ఎక్కువ ఉన్నది భారతదేశంలో అనే విషయం నిర్వివాదాంశమైన విషయం. దానిని ఆధారం చేసుకొనే గుజరాత్ వారికి గుజరాత్ రాష్ట్రం యిచ్చినారు. పంజాబ్, హరియానా రాష్ట్రం డివైడ్ అయి రెండు రాష్ట్రాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. 100 సంస్థానాలు, 200 సంస్థానాలు ఉన్నటువంటి భారతదేశానికి బ్రిటిష్‌వారు వారియొక్క ద్వంద నీతి పద్ధతిలో ఇండిపెండెన్స్ యిచ్చి పోయారు. దానిని వల్లభాయ్ పటేల్ చాకచక్యంతో ఏదో ఒక రకమైనటువంటి పొలిటికల్ స్టెబిలిటి భారతదేశానికి ఏర్పరచి పోయినారు. దానికి మనం వారికి ధన్యవాదాలు అర్పించవలసిన అవసరం యున్నది. ఆ పరిస్థితులలో భాషారాష్ట్రాలు కావాలి అని వచ్చినాయి. ఫజలాలీ కమిషన్ వేసినారు ఇదంతా తెలిసిన విషయమే. భాషా ప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతం మీద కాకుండా వేరే పద్ధతులలో రాష్ట్రాలను విభజన చేసేటట్లయితే దేశం మొత్తంమీద జరగవలసిన విషయం గాని యిది ఒక రాష్ట్రానికి ప్రత్యేకంగా జరగవలసిన విషయం కాదని మనవి చేస్తున్నాను. భాషాప్రయుక్త రాష్ట్రాల యొక్క సిద్ధాంతం మంచిదా చెడ్డదా, భాషా ప్రయుక్త

రాష్ట్రాలవల్ల ప్రజలకు మేలు జరిగిందా, దేశానికి మేలు జరిగిందా, దేశంలో విచ్ఛిన్న కర శక్తులు పెంచడానికి పని చేసినదా, లేకపోతే యూనిటరీగా, అందరు కలిసి పని చేసుకొని అఖండ భారత్‌లాగా ఒక పద్ధతిలో ఉండడానికి పని చేసినదా అని ఆలోచించినట్లయితే యివన్నీ ఆలోచించుకొని ఎసెస్ చేసి చేయవలసిందే గాని ఏదో ప్రత్యేక తెలంగాణ అని ఈనాడు నినాదం లేపి, తదుపరి లేపు మహారాష్ట్ర విదర్భవారు కావాలని వారు వినాదం లేపి, ఓల్డ్ మైసూర్ స్టేట్ కావాలని వారు వినాదం లేపి, యు. పి. డివైడ్ కావాలని, లేకపోతే జార్ఖండ్ కావాలని బీహార్‌లో నినాదం లేవదీస్తే ఈ విధమైనటువంటి fissiparous tendencies in the country are very dangerous అని మనవి చేస్తున్నాను. మన తృప్తి కోసం, మన స్వలాభం కోసం ఈనాడు మనం ఏదో ఆలోచిస్తున్నాము గాని యిది భారతదేశం మొత్తం మీద, భారత జాతికి సంబంధించిన సమస్య. ఒక జాతికి, ఒక భాష మాట్లాడేవారికి సంబంధించిన సమస్య కాదు. భాషా ప్రయుక్త రాష్ట్రాలవల్ల మంచి చెడ్డ జరిగిందా అని భారతదేశం మొత్తంమీద ఒక కమిటీ వేసి పరిశీలన చేయాలి. చెడ్డకు జరిగింది, భాషా ప్రయుక్త రాష్ట్రాలవల్లనే భారతదేశం విచ్ఛిన్నం అవుతోందనే వాదన కూడ యున్నది. ఇవన్నీ అవగాహన చేసుకొని సక్రమమైన పద్ధతిలో ఉండడానికిగాను ఏదైనా కమిషన్ వేసి గవర్నమెంటు చేయవలసిందే గాని పీస్‌మీల్‌గా, బిట్ బిట్‌గా ఏదో ఒక రాష్ట్రం ఉంచడం, ఒక రాష్ట్రం తీసివేసుకోవడం మంచిది కాదని నేను మనవి చేస్తున్నాను. తెలంగాణ మూవ్‌మెంట్ వచ్చినది. With conviction I am telling so many people may think it otherwise. ఈ తెలంగాణ మూవ్‌మెంట్ రావడానికి కారణం buracratic set up of administration లో ఉన్నటువంటి, లోయర్ లెవల్ నుంచి హైయ్యర్ లెవల్ వరకు ఉన్న ఆఫీసర్స్ కారణం అని మనవి చేస్తున్నాను. ప్రత్యేకమైన ఫాల్స్ ప్రొపగాండా చేసినారు. ఇంత డబ్బు మీ తెలంగాణ డబ్బు యున్నది. వీళ్ళంతా ఖర్చు పెట్టినారు అని. ప్రజాసమితి పక్షాన పాంప్లెట్ వేసినారు 10 వేలు, 30 వేలు ఉద్యోగాలు పోయినాయని. గవర్నమెంటు వారి స్టాటిస్టిక్స్ ఉన్నాయి. సర్‌ప్లస్స్ గురించి స్టాటిస్టిక్స్ ఉన్నాయి. ఇవన్నీ లెక్కలు చూసుకొని సక్రమమైన పద్ధతిలో ప్రజలకు చెప్పక, ఫాల్స్ ప్రొపేగేట్‌తో ప్రజలలో ఒక రకమైన చెడ్డ అభిప్రాయాలు క్రియేట్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతం యొక్క డబ్బు యితర ప్రాంతాలకు ఖర్చు పెట్టారని, వాళ్ల ఉద్యోగాలు ఎవరికో యిచ్చారని ఒక ఫాల్స్ ప్రొపగాండా చేశారు. నేను మనవి చేసేదేమంటే, ప్రభుత్వం కూడా—it has not come in true colour at that time— అదే గనుక సక్రమమైన పద్ధతిలో మనం గనుక ముందుకు వచ్చి విషయాలన్ని ప్రజల ముందు పెట్టి, సరిగా deal చేసినట్లయితే యీ వుద్యమం యీ పరిస్థితిలో వచ్చి వుండేది కాదేమోననే అభిప్రాయం నాకు వున్నది. ఇప్పుడే ప్రభుత్వం సక్రమమైన పద్ధతిలో—facts on Telangana అని అన్ని విషయాలనూ pamphlet రూపంలో తెలియజేసినది. డెవలప్‌మెంటు ఏ విధంగా జరిగిందీ—ఆ వివరాలలోనికి కూడా నేను కొంచెం పోదలచుకున్నాను. తెలంగాణా వెనుకబడివున్న ప్రాంతమనేది నిర్వివాదాంశము అందులో మర్రొక అభిప్రాయం లేదు. కాని, రిసోర్సెస్ వున్నాయి. రిసోర్సెస్ లేకుండా, వెనుకపడి వున్న ప్రాంతాలు

ఆంధ్రదేశంలో చాలా వున్నాయని మనవిచేస్తున్నాను. అయితే, ఈనాడు ఒక విధమైన భేదాభిప్రాయం కలిగిన తరువాత, ఆంధ్ర దేశంలో కూడా వెనుకబడిన ప్రాంతాలువున్నాయని చెబితే దానిని వేరుగా అర్థంచేసుకోవచ్చు కాని, నేను మొదటి నుండి మనవిచేస్తున్నాను ఈ తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకం మొత్తమ్మీద వున్నది. దానికి సంబంధించినంత వరకూ ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చిన శాసన సభ్యులుగాని, ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చిన ముఖ్య మంత్రులుగాని,—యిప్పుడు వున్న ముఖ్య మంత్రిగాని యీ ప్రాంతాన్ని సక్రమంగా దెవలప్ చేయాలనే ప్రయత్నం చేశారుగాని—ఏదో ఒక కుట్రతో, లేదా డబ్బు కాజెయ్యాలి, వీరిని అథఃపాతాళానికి తొక్కాలి, వారిని అభివృద్ధి పరచడానికి వీలులేదు అని అనుకున్నారనే motives attribute చేయడం మంచిది కాదని నేను మనవిచేస్తున్నాను. ఇంక జెంటిల్‌మెన్ ఎగ్రిమెంట్ వున్నది రెండు రకలైన జెంటిల్మెన్ ఎగ్రిమెంటు యిది. political expediency కోసం ఆంధ్ర, తెలంగాణా నాయకులు ఒక ఒప్పందం చేసుకున్నారు. దానిని ఆధారంజేసుకుని ప్రెసిడెన్షియల్ ఆర్డర్ యిస్యూ చేయడంజరిగింది. అదంతా యిప్పుడు నేను ఎందుకు చెప్పవలసివస్తున్నదంటే- యీ సమస్య వచ్చింది కాబట్టి- దీనిని చిలవలు పలవలుగా తప్పుడు ప్రచారం ప్రజానీకంలో, educated classలో కూడా చేస్తున్నారు కాబట్టి నేను యిప్పుడు లేవదీయవలసి వచ్చింది; లేకపోతే లేవదీసేవాడినికాదు. జెంటిల్మెన్ ఎగ్రిమెంటునే తీసుకోండి- ఇదీ ప్రెసిడెన్షియల్ ఆర్డర్-''

''For the more convenient transaction of business of Government, with regard to some specified matters, Telangana will be treated as a region.'' What are those specified matters, we have to take into consideration? They are as listed in the Schedule. So, as regards all developmental activities in Telangana region which are specified in the Schedule to President's Order, the Regional Committee has got every power to recommend to the Government. ఈనాడు జరుగుతున్న విషయాలను తలోచిస్తే- నేను యింకొకటికూడా మీ దృష్టికి తీసుకువస్తాను- a temporary provision will be made to ensure that for a period of five years. ఈ నాడు ప్రతి నోటా వినబడుతున్నది—ఆంధ్ర, తెలంగాణా పెద్ద మనుషుల యొక్క ఒక్క ఒప్పందం వుల్లంఘించబడినదని—ఎక్కడ వుల్లంఘించబడినదో నాకు అర్థం కావడంలేదు. 1956 లో రాష్ట్రం వచ్చింది. 1959 లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చింది - అయిదు సంవత్సరాలూ అయిపోయింది; పది సంవత్సరాలు అయిపోయింది. తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన రక్షణల విషయంలో—ఆంధ్ర ప్రాంతానికి చెందిన శాసన సభ్యులు గాని, ఆంధ్ర ప్రజానీకంగాని ఎవరైనా సరే, ఏవడైనా సరే సభలు, సమావేశాలు పెట్టి extention యివ్వడానికి వీలులేదు, అని మాట్లాడి వున్నారా? నిన్ననో, మొన్ననో కొండాలక్ష్మణ్ బాపూజగారు అన్నారు—ఆంధ్ర ప్రాంతంలో మూవ్‌మెంట్ వస్తే యిక్కడ లూటీలు, గృహదహనాలు, హింసాకాండ జరిగింది అన్నారు—అప్పుడు ఆంధ్ర ప్రాంతంలో

మూవ్‌మెంట్ ఎందుకు వచ్చిందో మనవిజేస్తాను. ఈ అఖిల పక్ష ఒప్పందాన్ని అనుసరించి 19 వ తారీఖు ఒప్పందాన్ని అనుసరించి—4 వేల మందిని ఒక్కసారి రిక్రెంచ్ చేస్తారు—అంటే to resent—చేశారు తప్ప—వారిని transfer చేస్తారు అని అంటే సంతోష పడివుండే వారు. అందుచేత—ఆంధ్ర ప్రాంతకజానీంగాని ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన శాసన సభ్యులుగాని—తెలంగాణా ప్రాంతపు అభివృద్ధి విషయంలో గాని, తెలంగాణాకు సంబంధించిన రక్షణలు పొడిగించడం విషయంలోగాని ఎప్పుడూ కూడా వారు వేరే విధంగా చెప్పలేదని నేను మనవిజేస్తున్నాను.

ఇంక సర్‌ప్లసెస్ విషయం వచ్చింది. సెకెండ్ ప్లాన్‌లో తెలంగాణా ప్రాంతానికి 22 కోట్ల రూపాయిలు స్పెషల్ డెవలప్‌మెంట్ సీమ్ క్రింద ఖర్చు పెట్టారు ఎప్పుడైనా సరే—ఆంధ్ర ప్రాంతం నుంచి శాసన సభ్యులు తెలంగాణా ప్రాంతానికి ఖర్చు పెడుతున్నారు; యిది తప్పు అని question చేశారా? లేక 3rd plan లో 30 కోట్ల 54 లక్షల రూపాయిలు ప్రభుత్వం ఒప్పుకున్నది. ఏనాడైనా ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన శాసన సభ్యులు గాని. ప్రజానీకంగాని యిది తప్పు అని మాట్లాడారా? మాట్లాడితే sacrifice చేయాలి; sacrifice చేయాలి అంటారు; ఆంధ్ర ప్రాంత ప్రజలు అర్థం జేసుకోవాలి అంటారు. మేము ఏమి అర్థం జేసుకోవాలి? ఖర్చు పెడతామంటే మేము ఎప్పుడైనా అడ్డు చెప్పామా? ఎక్కువ మంది మంత్రులను చేస్తామంటే అడ్డు చెప్పామా? లేక రక్షణలు పొడిగిస్తామంటే అడ్డు చెప్పామా? ఎప్పుడైనా ఆంధ్ర ప్రాంతం నుండి resentment వచ్చిందా? లేదే మరి దీనికి కారణం ఏమిటి? నేను యిందాక చెప్పినట్లుగా యిదంతా కూడా false propaganda వల్ల వచ్చిందని మనవిజేస్తున్నాను. ఇంక, భార్గవ కమిటీని వేశారు. ఈ భార్గవ కమిటీ కూడా యిన్నాళ్లు late చెయ్యడానికి కారణం ప్రభుత్వం కాదని మనవిజేస్తున్నాను. బయట 100 కోట్లు, 150 కోట్లు, 200 కోట్లు అని రోజూ పెంచేస్తున్నారు. ఏ విధంగానైనాసరే ఆ ఫిగర్‌కు రావడానికి చేసే ప్రయత్నం తప్ప—భార్గవ కమిటీ వచ్చినప్పుడు terms of reference మార్చాలని ఎప్పుడూ, ఎవరూ అడగలేదు. 'గవర్నమెంటు యిచ్చిన లెక్కలు తప్పుడు లెక్కలు' అన్నారు. గవర్నమెంటు లెక్కలు తప్పుడు లెక్కలైతే, మీరు యిచ్చే లెక్కలు ఎక్కడ నుంచి వచ్చాయి? అందువలన— internsional గా భార్గవ కమిటీ రిపోర్టు రానివ్వకుండా దీని నొక ever burning situation గా పెట్టాలని ప్రయత్నిస్తున్నారని మనవిజేస్తున్నాను. మంచి హృదయంతో యిప్పుడు భార్గవ కమిటీ ఎంక్వయిరీ జరుపుతున్నది—కృష్ణస్వామి, సెక్రెటరీగారి దగ్గర. ఏ డిస్టార్టమెంటులో తప్పు వున్నదని అడిగితే ఎవరూ చెప్పేవారు లేరే! బయట మాత్రం తప్పు, తప్పు అని ప్రచారం చేస్తూ పోతూ భార్గవ కమిటీ రిపోర్టు రానివ్వకుండా ప్రభుత్వం చేస్తున్నది, తెలంగాణా సమస్య పరిష్కారం కాకుండా చేస్తున్నదని చాలమంది మాట్లాడుతున్నారు. నేను ఒక సూటి ప్రశ్న వేస్తాను—రాజేశ్వరరావుగారు మాట్లాడారు—82 కోట్లు రావాలన్నారు—అది వారి పర్సనల్ అభిప్రాయమా; లేక వారి పార్టీయొక్క అభిప్రాయమా; అని నేను ప్రశ్నిస్తున్నాను. ఆ వివరాలలోనికి నేనిప్పుడు పోదలచుకోలేదు. భార్గవ కమిటీ వచ్చి, సర్‌ప్లసెస్

వున్నాయా, లేదా అనే నిర్ణయంనేస్తూ వున్నప్పటికి, ప్రభుత్వం తెలంగాణా ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని 10 కోట్ల రూపాయిలు యిూనాడు స్పెషల్ డెవలప్ మెంటల్ స్కీమ్ను క్రింద ఖర్చు పెట్టింది ఆంధ్ర ప్రాంతంవారేమైనా అడ్డు చెప్పారా దీని గురించి? ఇంకా మా మిత్రులు sacrifice, sacrifice అంటున్నారు Chief Minister replacement—ఏ ప్రజాస్వామిక సిద్ధాంతాన్ని అనుసరించి యీ విధంగా మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదు ఇది democratic set up ఈ set up లో యీ ప్రాంతానికి ముఖ్యమంత్రి కావాలి; ఆ ప్రాంతానికి ముఖ్యమంత్రి కావాలి; లేక గుంటూరు జిల్లాకు ముఖ్యమంత్రి కావాలి అనిగాని, లేక కర్నూలుకు పది మంది మంత్రులు కావాలి అనిగాని as a matter of right మాట్లాడే పద్ధతికి వీలులేదు. మన పార్టీకి సంబంధించిన సమస్య అది. పార్టీలో వున్న పరిస్థితులను ఆధారం చేసుకుని, మెజారిటీయొక్క అభిప్రాయాన్ని ఆధారం చేసుకుని ఎవరైనాసరే ముఖ్యమంత్రి కావడంలో తప్పు లేదు. మేమే support చేస్తాం. అటువంటి పరిస్థితిలో తెలంగాణా వారికి ముఖ్యమంత్రి పదవి యిస్తే మేము కాదంటామా? నేను యీ సందర్భంలో యింకో ప్రశ్న వేయదలచుకున్నాను—ముఖ్య మంత్రిగారు యిక్కడ వున్నారు కాబట్టి bold గా ఒక విషయం చెప్పదలచుకున్నాను—నిన్న మా మిత్రులు ఎందరో మాట్లాడారు—యీ ముఖ్యమంత్రిగారు పై దొరికితే ఆంధ్రప్రదేశ్ యొక్క సమగ్రత వుంటుంది, మేము Separate Telangana నినాదం వేవదిత్యం, అన్ని సమస్యలనూ సామరస్య పూర్వకంగా పరిష్కారం వేసుకుంటాము; వారు మాకు అడ్డంగా వున్నారు, అందువలన యీ సమస్యలు పరిష్కారం చేయడానికి దాతకావడం లేదు' అన్నట్లుగా చెప్పారు వారు గనుక Separate Telangana వాదాన్ని కాదంటే మేము కూడా అందుకు సిద్ధమేనని మనవిచేస్తున్నాను—ఎవరేమి అనుకోన్నప్పటికీ కూడా. అట్లా గాకుండా—ఒక ప్రక్కన ప్రెసిడెంటు రూల్, మరొక ప్రక్కన replacement of Chief Minister మరో ప్రక్కన Separate Telangana—ఏమి వాదనలో, ఏమి కథో అర్థం కావడం లేదు ప్రజాభిప్రాయం, ప్రజాభిప్రాయం అంటున్నారు; ప్రత్యేక తెలంగాణా కావాలని కోరే ప్రజానీకం 99 మంది మా వెనకలవున్నారు అంటున్నారు. నేను ఒకటి వారికి మనవిచేస్తాను—ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమగ్రంగా వుండాలని 67 ఎలక్షన్లులో మేము కాంగ్రెసు వాదులం, నుంచున్నాం, గెలిచివచ్చాము. 'విశాలాంధ్ర రాష్ట్రం అక్కర లేదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అక్కరలేదు, ప్రత్యేక తెలంగాణా కావాలని ప్రజానీకం అంతా కోరుతున్నారు' అన్నప్పుడు—ప్రత్యేక తెలంగాణా వాదులు రాజీనామా ఇవ్వండి రాజీనామా యిచ్చి గెలవండి; మెజారిటీ సభ్యులు గనుక కోరినట్లయితే, ప్రజాభిప్రాయం గనుక అట్లాగే వున్నట్లయితే మేమే అడుగుతాం ప్రజానీకం అంతా Separate Talangana కావాలని కోరుతున్నారు; మనం ఎందుకు వారికి అడ్డంగా వుండాలి?' అనే పద్ధతిలో మేమే అడుగుతాం. అది పరిష్కార మార్గం. హైదరాబాద్‌మట్టూ ఫ్యాక్టరీస్ ఏర్పడుతుంటే—ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతున్నదని మేమంతా సంతోష పడ్డామేగాని, యివి గుంటూరుకు వచ్చాయా, విశాఖపట్నానికి వచ్చాయా, కర్నూలుకు వచ్చాయా అనే ఆలోచనతో మేము బాధపడలేదే. ఇప్పటికే మేము మనవిచేస్తున్నాం. తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి, రెక్కలు, రెక్కలు అంటున్నారు—

లెక్క-లెందుకు — వంద కోట్లు ఖర్చుపెట్టింది — ఎందుకు ఖర్చుపెడుతున్నారు? — అని అడిగేవారెవరూ లేరు; అంత సంకుచిత దృష్టితో మాట్లాడేవారెవరూ లేరు. ఈ విషయంలో మేము వెనక్కి పోదలచుకోలేదని మనవిచేస్తున్నాను ఇంక, ఒకమాట అనడం అలవాటైపోయినది — మా వి. వి. రాజుగారు, చొక్కారావుగారు అంటున్నారు sacrifice, sacrifice అని అంటే ఏమిటి? చీఫ్ మినిస్టర్ sacrifice — అదేమిటో నాకు అర్థంకావడంలేదు. ఆయన రాజీనామా ఇచ్చిపోతే, మనం గద్దె ఎక్కవచ్చుననా? ఇంకొక ప్రశ్న వేస్తున్నారు — 'రాజీనామా ఇస్తానన్నారు, ఎందుకు వెనక్కిపోయారు?' అని. ఏ కారణాలవలన రాజీనామా ఇస్తాను అనవలసివచ్చింది? కాబినెట్ డెసిషన్ తీసుకోనివ్వకుండా, సక్రమమైన పద్ధతిలో వారికి అవకాశం యివ్వకుండా — క్రిటికల్ పొజిషన్‌లో పెట్టి, కోర్టుకు లాగి, వారిని రాజీనామా యిస్తాను అనేటట్లు చేశారా, లేదా? ఆ విషయాలలోకి నేనిప్పుడు పోదలచుకోలేదు పార్టీ వున్నది; పార్టీలో — నార్మల్‌సీ వచ్చినదని అనుకున్నప్పుడు, పార్టీలో ముఖ్యమంత్రిగారు పోవాలని అను కున్నప్పుడు — all right we will let down, అట్లాగాక, ఒక వాదించడం — యీ పద్ధతులు ప్రక్కన ప్రెసిడెంటు మరొక ప్రక్క ప్రత్యేక రాష్ట్రం, అని రకరకాలుగా ఎక్కడికి దారితీస్తాయో నాకు అర్థంకావడం లేదు సెపరేట్ తెలంగాణావాదం మానుకోండి ఆంధ్రప్రదేశ సమగ్రతకోసం కృషిచేయండి, తప్పులువుంటే అందరం కూర్చుని మాట్లాడుకుందాము. 50 కోట్లుగాని, 100 కోట్లుగాని ఖర్చు చేసుకుందాము. యీ రాష్ట్రి అభివృద్ధికోసం కంకణం కట్టుకోండి అని మనవిచేస్తున్నాను. ఎంత నష్టం వచ్చిందో అందరికీ తెలుసును. ఇదేనా ఉద్యమం? గోడలమీద ఆంధ్ర స్త్రీలగురించి, అసలు ఒక జాతిని గురించి ఎంత అసహ్యంగా వ్రాశారో మీ అందరికీ తెలుసును ఇదేనా ఉద్యమం? 300 మంది వచ్చిపోయారని చెబుతున్నారు. దానికి కారకులు ఎవరు? ఇంతమంది చావడానికి కారణమై, అమాయక విద్యార్థులను, అమాయక ప్రజానీకాన్ని బలిపెట్టుకున్నారు ప్రత్యేక తెలంగాణా వాదనతో ఫ్యూడల్ రాజ్యవ్యవస్థను పెట్టాలనో లేకపోతే అధికార దాసత్రయం కోసమో 300 మందిని పొట్టన పెట్టుకున్నారు కాని పోలీసు మీద రాళ్ల కొట్టితే ఎవరు చూస్తూ ఊరుకుంటారు? పోలీసుమీద ఎస్. పి. మీద రాళ్లకొట్టితే, కంటికి దెబ్బ తగిలితే, ఐ. జి మీద రాళ్లువేస్తే చూస్తూ ఊరుకుంటే బాగుంటుందా? ఇది సామూహిక సత్యాగ్రహమా? ఇదేనా గాంధీగారి సిద్ధాంతాలననుసరించి చేసే సత్యాగ్రహం? ఇదంతా చూస్తూ ఊరుకుంటే అప్పుడు ప్రభుత్వం మంచిదవుతుందా? కాబట్టి, ఇవన్నీ వున్నాయి. నేనెవరినీ రెచ్చగొట్టే దృష్టితో మాట్లాడడంకాదు, ఇది ప్రజలంతా అర్థం చేసుకోవాలి కేవలం వీరికోసం, మేము తెలంగాణా ప్రజానీకాన్ని వేరు చేయదలచుకోలేదు తెలంగాణా ప్రజానీకానికి ఆంధ్రప్రదేశలో కలిసివుండాలనే కోరిక ఎక్కువ వున్నదని నేను మనవిచేస్తున్నాను. ఇక్కడ పొలిటికల్ ఎక్స్‌పీడియన్సీ కోసం వర్తు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా సుహృద్భావంతో ముఖ్యమంత్రిగారితోగాని, ప్రధాన మంత్రిగారితోగాని కూర్చుని సెటిల్ చేసుకోవచ్చు. కాని యీ కండిషన్సు పెట్టి, ఆ కండిషన్సుపెట్టి మమ్ములను ఏదో చేయమంటే అది మంచి పద్ధతి కాదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వి. గంగాధర్ (నిజామాబాద్) :— అధ్యక్ష, గత 8–9 మాసాల నుంచి ఆంధ్ర ప్రదేశ్‌లో తెలంగాణాకు అన్యాయం జరిగిందనే పేరుతో తెలంగాణాకు సంబంధించి గత 12–13 సంవత్సరాలనుంచీ అధికారంలో వున్నవారు ఒక ఉద్యమం నడుపుతున్నారు వీరికి తెలంగాణాకు ఏమి చేయాలి, పరిస్థితులు ఎట్లావున్నాయి, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎట్లావుంది అనే పరిస్థితులు తెలిసివుంది కూడా ఆశ్రద్ధవహించి, ఆ రోజులలో ప్రజలకుగాని, అసెంబ్లీలో గాని ఏమీ చెప్పకుండా ఇప్పుడు తెలంగాణాకు అన్యాయం జరిగిందంటున్నారు. దీనిని బట్టి తెలంగాణా నాయకులుగా వీరు సర్వీస్ సెక్ గురించిగాని, సేఫ్‌గార్డ్స్ గురించిగాని, సర్వీసెస్ గురించిగాని ఆలోచించరని నాకు విదితం అవుతోంది. 1947–48 వ సం.రంలో హైదరాబాదు స్టేటు—నిజాం ప్రభుత్వాన్ని—ఇండియను యూనియనులో వేర్చే నిమిత్తం ఆందోళన జరిపినప్పుడు నేనుకూడా వున్నాను. ఆ ఆందోళనవల్ల నేను కూడా దాదాపు రెండు సంవత్సరాలు కారాగారంలో వున్నాను. మా తెలంగాణాకు సంబంధించిన నాయకుల ఆర్థిక స్థోమత, పలుకుబడి, వారి చరిత్ర నాకు ఇంతో, అంతో తెలుసు. ప్రజలకు కూడా తెలుసు. నేను వ్యక్తిగతంగా ఇప్పుడు వారిపేర్లు చెప్పాలనే అభిప్రాయంలేదు. 1956లో భాషావాదిగా రాష్ట్రముల విభజన జరగాలని ఆల్ ఇండియా కాంగ్రెసు తీర్మానించినట్లు కేవలం ఆంధ్రలోనే కాకుండా భారత వర్షంలో భాషావాది ప్రాంతాలతో విభజన అయిన తర్వాత—మనం ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసుకున్నాము. నైజాము ప్యూడలు ప్రభుత్వంలో వుండడంవల్ల తెలంగాణాలో విద్యలోనూ, డెవలప్‌మెంటులోనూ వెనుకబడి వున్నాము. తెలంగాణాకు సంబంధించి ఆ రోజులలో నాయకత్వం వహించినవారు 1956 తర్వాత నేటివరకూ 12–13 సం.లలో వారి ఆర్థిక స్థోమత, పొలిటికల్ కేరీర్, వారి ఐశ్వర్యం అభివృద్ధి చేసుకున్నవారు మరి తెలంగాణా బాక్‌వర్డునెస్ సంగతి ఎందుకు చూడలేదు? దీనివల్ల స్పష్టంగా ఏమి అర్థమవుతుందంటే—రాజకీయంగా వారి పెద్దతనము, గౌరవము, హోదా పోయే పరిస్థితి వచ్చినప్పుడు వారు ఉద్యమం లేవదీశారని దేశంలో భాషావాదిగా, ఐక్యతను సంపాదించిన తరువాత, ఇదే పద్ధతిలో వుంటే, నేటివరకు జరిగిన లోపాలు సరిదిద్దుకొని డెవలప్‌మెంటు చేసుకోలేమనే అవిశ్వాసం, అనుమానం ఎందుకు కలగాలి వారికి? శాంతియుతంగా, ప్రశాంతంగా తెలంగాణాకు అన్యాయం జరిగిందని ఆందోళనచేస్తే ఒక అర్థంవుంటుంది. ప్రప్రథమంగా విద్యార్థులు, సర్వీసెస్‌కోసం మూవ్‌మెంటు ప్రారంభిస్తే అది వదిలిపెట్టి బస్సులు తగులబెట్టడం, ట్రెయిన్లు పడగొట్టడం వంటివి మొదలు పెట్టించారు. తెలంగాణా ప్రాంతములో బస్సులలో పురుషులు, స్త్రీలు 99 పర్సంటు నాగరీకులే సవారీ చేస్తారు, ట్రెయిన్లులోకూడా నాగరీకులే సవారి చేస్తారు ఈ ఉద్యమం పేరిట చేసిన దుష్కార్యాలు చూస్తే ఇది తెలంగాణా అభివృద్ధి కోసం చేస్తున్నామా లేక పొలిటికల్‌గా వున్న కోరికలు తీర్చుకోడానికి ప్రభుత్వంలో వున్నవారికి కొంత బాధకలిగించి, అశాంతివాతావరణం కలిగించి వశం చేసుకునే కార్యక్రమమా యిది? ఈ లాంటి కార్యక్రమాలవల్ల పొలిటికల్‌గా ఏదో సాధించవచ్చుకావి లక్షలాది ప్రజానీకానికి—తెలంగాణాకు చెందిన విద్యార్థులకు, వ్యాపారస్థులకు, మధ్యతరగతివారికి, నాగరీకులకు కూలిచేసుకొని కుటుంబాలు గడుపుకొనేవారికి యీ 7–8 మాసాలనుంచి ఎంత నష్టం, కష్టం కలుగజేశారు? ఇది ప్రజాభిప్రాయమా? ప్రజలలో మనం వేరై శీ బాగుంటుంది.

తెలంగాణా అభివృద్ధిని సాధించుకుందాము అని గర్వంగా చెబుతున్నారు. నిన్నటివరకూ పొలిటికల్‌గా అధికారంలో భాగస్థులుగా వున్ననారు అప్పుడు యీ ంటి విషయాలు ప్రజలముందరగాని, అసెంబ్లీలోగాని, కనీసము రీజనలు కమిటిలోగాని ఎందుకు చెప్పలేదు ? ఈవేళ యీ విషయాలు చెబితే నాపంటివారు నమ్మలేరు ఈ నాయకులు లెజిస్లేటర్సునేకాకుండా, కౌన్సిలర్సుమీద. పంచాయతి సమితి ప్రెసిడెంట్సుమీద ఒత్తిడి చేసూ గుండాలను పంపించి బెదిరించి, మీరు గద్దారి చేస్తున్నారు. యీ మూవ్‌మెంటుకు సహకరించాలి, దీనివల్ల తెలంగాణా వశం అవుతుంది అని పెద్దపెద్ద బోకలు మాట్లాడారు. నైజాం ప్రభుత్వ పరిపాలనలో ఏన్ని కష్టాలు పడ్డామో నాకు కూడా కొంచెం తెలుసును ఎవరైతే రాజకీయ జీవితంలో ఇంతవరకు ఉంటున్నారో వారిని గురించి నాకుకూడా కొంత అనుభవం ఉంది. మనకు కొంత అన్యాయం జరిగింది ఐతే ఈ అన్యాయాన్ని మనం సంయుక్తంగా ఉండి ఎందుకు సాధించుకోలేము ? ఇంత నిరుత్సాహం ఎందుకు ? ఇంత అశాంతి వాతావరణం ఎందుకు కలిగించవలసివచ్చింది ? తెలంగాణా అభివృద్ధికి డబ్బు ఇవ్వలేదని మనం ఒక ప్రక్క అంటూ గత కొమ్మిది మాసాలలో తెలంగాణాలో మనకు మనమే కోట్లాది రూపాయిలు విలువచేసే ఆస్థులను నాశనం చేసుకున్నాము. ఈ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణాకావాలనే వారు గత 10–12 సంవత్సరాలుగా అధికారంలో ఉంది ఏమేమి చేసారు ? రేపు వారి మాటలను ప్రజలు ఎట్లా నమ్ముతారో నాకు అర్థం కావడం లేదు. వారికి నిజంగా శ్రద్ధ, భక్తి, సాహసం ఉంటే గత 10–12 సంవత్సరాలుగా ఎందుకు నెరవేర్చలేదు ? ఇకముందు నెరవేరుస్తారని ఏమిటి నమ్మకం ? కేవలం అధికారం కొరకు పోరాటం ఇది, వట్టి బూటకం అని నాకు అనిపిస్తున్నది. కేవలం మన రాజకీయంగా స్వార్థం కోసం ఈ మాదిరిగా ప్రవర్తిస్తే రేపు భారత దేశంలో తెలంగాణాకు మంచిపేరు వస్తుందా అని అడుగుతున్నాను. ఆంధ్రకు సంబంధించిన వారందరు, ముఖ్యమంత్రిగారు కాని ఇతరులుకాని మీకు అన్యాయం జరిగితే, డెవలప్‌మెంటు విషయంలోకాని ఇతర విషయాలలోకాని, సరియైన పద్ధతులలో సక్రమంగా సహకరించి నెరవేరుస్తాం అని హామీ ఇస్తుంటే వారేకాకుండా కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రికూడా అష్ట సూత్రాల పేరుతో ఎన్నో విషయాలు పార్లమెంటులో చెప్పారు. ఇంకా నచ్చచెబుతున్నారు. ఇలాంటి సందర్భంలో నమ్మవద్దా అని అడుగుతున్నాను. రాజకీయంగా శక్తి, విశ్వాసం లేనప్పుడే ఈ మాదిరిగా అనుకునేది నా నమ్మకం ఏమిటంటే ఈ ఆందోళన వెనుక ఒక ఫ్యూడల్ శక్తి ఉందని, జాగీర్‌దారీ కులతత్వాలు ఉన్నాయని, గత 10–12 సంవత్సరాలుగా చేసిన కృత్యాలు బైటపడతాయనే ఉద్దేశంతో ఈ ఉద్యమం పేరుతో తెలంగాణా ప్రజలలో పాపులారిటి సంపాదించి నాయకత్వం, పొలిటికల్‌గా గౌరవం సంపాదించి మరికొంత కాలం అధికారంలో ఉండాలనే ఉద్దేశంగా కనిపిస్తున్నది. తెలంగాణా అభివృద్ధికొరకు సర్‌ప్లస్‌కొరకు మంచి పరిష్కారంచేసి గతంలో జరిగినవి మరచిపోయి నాలుగవ ప్రణాళికలో ప్రత్యేకంగా తెలంగాణాకు సంబంధించిన ఫండ్సు సక్రమంగా ప్రణాళిక పెట్టుకుని నెరవేరిస్తే బాగుంటుందని నమ్మకం నాకు ఉంది. సంయుక్తంగా ఉంటేనే మనకు మేలు జరుగుతుంది. మనదేశానికి మంచిపేరు వస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ నరసింహ రామయ్య :—అధ్యక్ష, గడచిన తొమ్మిది నెలలుగా తెలంగాణా ప్రాంతంలో ఎన్నో అఘాయిత్యాలు ఎన్నో హింసాకాండలు జరిగాయి. ఎంతోమంది ప్రజలు, విద్యార్థులు చనిపోయారు ఏ ఉద్యమం చరిత్రచూచినా ఇంత పెద్ద ఉద్యమం కనపడదు. ఇంతమంది విద్యార్థులు చనిపోయినప్పటికి ప్రభుత్వం ఏ మాత్రం కదలిక లేక ఉందంటే ఏమనాలో తెలియడం లేదు. ఇంతమందిని చంపించిన ప్రభుత్వం అట్లాగే కొనసాగుతోంది. ఇంతకుముందు మంత్రి సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ తెలంగాణా విద్యార్థుల హత్యలు గురించి ప్రభుత్వం బాధ్యులు కారని మంత్రులు బాధ్యులు కారని దీనికి అంతా శాసనసభ్యులే బాధ్యులని చెప్పారు. ఇది నేను ఒప్పుకోడంలేదు. మంత్రులు బాధ్యులు మాత్రమేకాదు ఇంత అన్యాయం, ఇంత ఘోరం జరిగినప్పటికి తెలంగాణా క్రొత్త మంత్రులపై ఎక్కువ బాధ్యతఉంది, మంత్రి పదవులకు ఆశపడి పైరవీలకు ఆశపడి పర్మిట్లకు ఆశపడి తెలంగాణా విద్యార్థులను పొట్టపెట్టుకున్నారని మరొకసారి చెబుతున్నాను మరొక విషయం. లెఫ్టు కమ్యూనిస్టులు మాట్లాడుతూ ఆదనుచూసుకుని ఇది అంతా కాంగ్రెసువారే చేశారని, వారిలో వారి కొట్లాట అని చెప్పడం హాస్యాస్పదం ఖమ్మం మునిసిపాలిటీ చైర్మెను ఒక లెఫ్టు కమ్యూనిస్టు. పోలీసు మంత్రి వెంగళరావుగారు ఆక్కడకు పోయినప్పుడు పెద్ద బ్రహ్మాండంగా వారికి స్వాగతం చెప్పడంబట్టి వారి సిద్ధాంతం ఏమైనదో అర్థం కావడంలేదు. ఇవన్నీ ప్రజలను మోసం చేయడానికి చెప్పే కబుర్లు తప్ప ఇందులో ఏ మాత్రం వాస్తవంలేదని వారికి ఒకసారి హెచ్చరిక చేస్తున్నాను సర్వీసు విషయంలో కాని ఉద్యోగాల విషయంలోకాని ఇప్పటికి పది మాసాలుగా చూస్తున్నాము చేస్తున్నామనే కాని ఇంతవరకు తీర్పు చేయకపోవడం విచారకరం. గౌరవసభ్యులు గంగాధర్ తెలంగాణావాదుల వెనుక ప్రజలులేరని తన వెనుకనే ప్రజలున్నారని చెప్పడం కాదు. ఇక్కడ హైదరాబాదులో శాసనసభలో చెప్పవచ్చును. ఇప్పుడైనా ధైర్యంఉంటే తెలంగాణా తొమ్మిది జిల్లాలలోను పర్యటిస్తారా అని సూటిగా అడుగుతున్నాను. ధైర్యం ఉంటే తెలంగాణా తొమ్మిది జిల్లాలలోను తెలంగాణా మంత్రులు కాని సమైక్యత కోరేవారు కాని టూర్ చేస్తే ప్రజలు వారికి ఎటువంటి స్వాగతం చెబుతారో ఎట్లా వీడ్కోలు ఇస్తారో తెలుస్తుంది. ఇక్కడ ముఖ్యమంత్రిగారి ముందు ఏదో చేస్తున్నామని చెప్పడం వట్టి కబుర్లు. ఈ రోజున వాసుదేవరావుగారు మాట్లాడుతూ ఇంతకుముందు ఉంటూ వచ్చిన మంత్రులకు చాలా గౌరవం ఇచ్చేవారమని ఒక్కరినికూడా నిందించలేదని చెప్పారు. వీరికికూడా ఎవరైనా పూలమాలలు వేసి గౌరవంచేసే ప్రజలుంటే మేము పద్దని చెబుతున్నామా ? ఈ ఆధైర్యం ఎందువల్ల వచ్చిందో నాకు అర్థంకావడం లేదు. వాసుదేవరావుగారు తెలంగాణా జిల్లాలలో పర్యటన చేస్తే ఎన్ని పూలమాలలు వేస్తారో, ఎంతమంది స్వాగతం ఇస్తారో తెలుస్తుంది. వారు ఈ విధంగా ఎందుకు మాట్లాడారో నాకు అర్థంకావడం లేదు. ఇన్ని జరిగినప్పటికి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు తన పదవికే ప్రాముఖ్యత ఉంది అనుకుంటే ఏమనుకోవాలి. ఇప్పుడైనా పదవినుండి తప్పుకుని పరిష్కారం ఎందుకు చేయడంలేదో ఆశ్చర్యకరమైన విషయం, బాధాకరమైన విషయం. ఈ ఉద్యమం చల్లారాలంటే మంత్రుల సంఖ్య పెంచినంతమాత్రాన చల్లారదని మరొకసారి చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు):—అధ్యక్ష, ప్రత్యేక తెలంగాణా కావాలని చెప్పినా మిత్రులు కొందరు గత 8 మాసాలుగా చేస్తున్నటువంటి ఆందోళన ఈ రోజువరకుకూడా ఆందోళనగానే మిగిలిపోయింది. అటు ఆంధ్రలోనూ యిటు తెలంగాణాలోనూ మహామహుల యొక్క మహానాయకుల యొక్క త్యాగధనంతో విశాలాంధ్రను ఏర్పాటు చేసుకున్నాం. 1956 నుంచి విశాలాంధ్రను రాజకీయంగా ఆర్థికంగా సాంఘికంగా అనేకవిధాలుగా అభివృద్ధిచేసుకుంటూ ఉన్నాము. ఆ అభివృద్ధి ఎంతవరకు వెళ్ళినది అంటే అఖిల భారత నాయకత్వం ఆంధ్రదేశ నాయకత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ప్రశంసించేవరకు మనం అభివృద్ధిని సాధించుకున్నాము ఇతర రాష్ట్రాల అన్నింటికంటె బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించుకుంటూ ఉన్న తరుణంలో 1969వ సంవత్సరం మనకు దురదృష్టవశాత్తు వచ్చింది అన్నట్లుగా రావడం 1969 ప్రవేశించిన వారము రోజులనాటికి జనవరి 8 తారీకు నాకు బాగా జ్ఞాపకం, ఖమ్మంజిల్లాలో ఒకవిద్యార్థి నిరాహారదీక్ష పూనడం, బస్సును దగ్ధంచేయడం మొదలుపెట్టి తరువాత చిలికి చిలికి గాలివాన అయినట్లుగా ఈ రోజువరకు కూడా బ్రహ్మాండంగా మొత్తం నాలుగు కోట్ల ప్రజానీకానికి అల్లకల్లోలంను, ఆందోళనను కలిగించింది. అయితే దీని తరువాత ముఖ్యమంత్రిగారు చూస్తూ ఏట్టో పట్టనట్లుగా ఊరుకున్నారని మిత్రులు అన్నారు. అది ఎంతవరకు యదార్థము అనే విషయాన్ని, వాస్తవాన్ని పరిశీలిస్తే జనవరి 19వ తేదీన ముఖ్యమంత్రిగారు తమయొక్క నివాస భవనం ఆనంద నిలయంలో అన్ని పార్టీలకు సంబంధించి ఆంధ్ర, తెలంగాణా మిత్రులను నాయకులను పార్టి అధ్వర్యం వహించిన నాయకులందరిని సమావేశపరిచారు. అది చాలా చరిత్రాత్మకమైనది జనవరి 19వ తారీకు. ఈ నాయకులందరు కలిసి చేసినటువంటి నిర్ణయాలు ఈనాటికి ఏ నాటికీ సువర్ణాక్షరాలతో లిఖించడానికి తగినటువంటిది. అందులో ఏ మాత్రం సందేహం లేదు. జనవరి 19వ తారీకున అన్ని పక్షాలకు సంబంధించిన నాయకులందరూ అక్కడ సర్కారు, రాయలసీమ జిల్లాలకు చెందినవారు, తెలంగాణా జిల్లాలకు చెందినవారు కాంగ్రెసు, ఉభయ కమ్యూనిస్టు పార్టిలు, జనసంఘ, స్వతంత్రపార్టి అన్ని పార్టిల మెంబర్లు, తెలంగాణా కావాలని ఆకాశం చిల్లులు పడేటట్లు నినాదాలు చేసేవారుకూడా దీనిలో ఉన్నారు. 19వ తారీకున జరిగిన అఖిలపక్ష ఒడంబడిక చూసినట్లయితే దానిని ఒకసారి మనం సింహావలోకనం చేసుకోవలసిన అవసరం ఉంది. దానిలోని ముఖ్యమయిన విషయాలను, భాగాలను ప్రత్యేక తెలంగాణా కావాలని కేకలు పెట్టే మిత్రులు, పెద్దలందరు సింహావలోకనం చేసుకోవాలని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. ఉద్యోగాలకు సంబంధించి నటువంటి దాని గురించి చెబుతూ ఆంధ్ర దేశంలోగాని తెలంగాణాలో అట్టివారు అభ్యం అయే దాకా ఎవరైనా టెక్నికల్ పర్సన్స్ నర్సులు, డాక్టర్సుగాని తెలంగాణాలో లేకపోతే ఆంధ్రనుంచి దిగుమతి చేసుకోకుండా ఆ ఉద్యోగాలు భర్తిగా ఉంచడానికి అగ్రిమెంటులో ప్రధానమైన భాగం. అదే విధముగా సీనియారిటీ జానికాలు, తెలంగాణా మిగులు నిధులు గురించి క్షుణ్ణంగా వ్రాయబడ్డాయి. దానిలో అన్నీ చదివితే కాలం వ్యర్థం అవుతుంది ఆఖరు విషయాన్ని చదివి వినిపిస్తాను. 45 మంది పెద్ద మనుష్యులు అన్ని పార్టీలకు సంబంధించినటువంటి వారు సంతకాలు పెట్టినటువంటి

చరిత్రాత్మకంగా జనవరి 19వ తారీఖున నాయకులందరు చేసినటువంటి ఒడంబడిక యొక్క సారాంశము నేను చెప్పాలంటే ఒక ముక్కలో చెబుతాను.

''అందుచేత మన సమాజంలో విచ్ఛిన్నకర ధోరణులకు దారితీసే పనులేవీ చేయరాదు. రాష్ట్ర సంపూర్ణ ఐక్యతకు, సత్వర ఆర్థికాభివృద్ధి సాధనకు యావచ్ఛక్తితో కృషి చేస్తామని విభిన్న రాజకీయ దృక్పథాలుగల మేము దృఢంగా సంకల్పిస్తున్నాము. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. జాతీయ సమైక్యతా సాధనకు మనవంతు మేరకు తోడ్పడేందుకై, మన రాష్ట్రంలో మనం సంపూర్ణ సమైక్యతను సాధించడం అత్యంత ప్రధానమైన విషయం.

''అందుచేత ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కొరకు కొన్నిచోట్ల లేవదీసిన నినాదాన్ని మేము అసందిగ్ధంగా, తీవ్రంగా ఖండిస్తున్నాము.''

దానిక్రింద 45 మంది సంతకాలు పెట్టారు. ఈ 45 మందిలో నాకు తెలిసి సంతవరకు 9 మంది దీనికి భిన్నంగా ప్రకటన చేసినారు. శ్రీ కె. అచ్యుతరెడ్డిగారు, శ్రీ వి. బి. రాజుగారు, శ్రీ పి. నరసింగరావుగారు, శ్రీ బద్రీవిశాల్‌గారు, శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డిగారు, శ్రీ టి. పురుషోత్తమరావుగారు, శ్రీ కె రాజమల్లుగారు, శ్రీ జి. లచ్చన్నగారు, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీగారు ఈ 9 మంది మాత్రం ఆ 45 మందిలో, సంతకాలు పెట్టిన 45 మందిలో ఈ 9 మంది మాత్రం ప్రత్యేక తెలంగాణా కావాలని .....

శ్రీ టి. పురుషోత్తమరావు :—దాని ఫలితం ఏమయినదో అది కూడా చెప్పండి.

శ్రీ కె. అంజనరెడ్డి :—ఫలితంతో బ్రహ్మానందరెడ్డిగారికి సంబంధం లేదుకదా.

శ్రీ టి. పురుషోత్తమరావు :—విజయవాడలో జరిగినది కూడా చెప్పండి

శ్రీ ఎం. వెంకటనారాయణ :—యదార్థం చెబితే గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకోవడం మానండి. లేనిపోని ఉద్రేకాలు తీసుకురావద్దు. జనవరి 19వ తేదీన జరిగినటువంటి చరిత్రాత్మకమైన ఒడంబడికలో ఏమున్నదో చదవండి. ఎప్పటికైనాసరే తెలంగాణా సమస్యకు పరిష్కారం ఏదయినా ఉంటే అది జనవరి 19వ తేదీన జరిగిన పెద్ద మనుష్యుల ఒప్పందం తప్ప వేరే గత్యంతరం లేదు. తెలంగాణా మిగులు నిధులకు సంబంధించి భార్గవా కమిటీ వేశారు. వారు ఎంత అంటారో తెలియదు కాని మిగులు నిధులకు సంబంధించి 80 కోట్లు అనీ 150 కోట్లు అనీ ప్రజల మధ్యకు పోయి గోబెల్సు ప్రచారాన్ని అక్షరాలా ఆచరణలో చూపించారు. అందుచేత అతి ప్రమాదకరమైన పరిస్థితి వచ్చింది మనవారు ఎన్ని కోరికలు కోరారు మొట్టమొదటిది సేఫ్‌గార్డ్స్, రెండవది ప్రెసిడెంటు రూలు, మూడవది సి. ఎం టు స్టెప్ డౌన్ నాలుగవది సెపరేషన్. ఒకరికి కావలసినవి సేఫ్‌గార్డ్స్. ఇంకొక వరానికి కావలసినది ప్రత్యేక తెలంగాణా నినాదం.

శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు :—మిత్రులు మాలే వెంకటనారాయణగారు స్పష్టంగా చెప్పాలి, సేఫ్‌గార్డ్స్ ఉన్నాయంటారా ? ఎంతవరకు అంగీకరించారో చెబితే చర్చకు ఉపయోగపడుతుంది.

శ్రీ ఎం వెంకటనారాయణ :—ఒకరు యివ్వడం ఒకరు పుచ్చుకోవడం అనే ప్రశ్నలేదు. 5 సంవత్సరాలు గ్యారంటీ పుచ్చుకున్నాము. తెలంగాణా అభివృద్ధి కొఱకు సేఫ్‌గార్డ్స్ యిచ్చాము వాటిని అమలు జరపడానికి మా ప్రాణాలు కూడా యివ్వడానికి సిద్ధముగా ఉన్నాము.

శ్రీ కె రాజమల్లు (చిన్నూరు) :—ప్రాణాలు అక్కర లేదు. డబ్బు కావాలి.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాము. అధ్యక్ష. దాదాపు పది నిముషాలు యింటరప్షన్స్‌వల్ల నా టైములో అయిపోయింది. సి. ఎం. పదవి దిగాలన్నారు. ప్రెసిడెంటు రూలు కావాలన్నారు. ప్రజలకు ఆశలు చూపారు. ఒక ఆశకూడా నెరవేరలేదో ప్రజల దగ్గరకు వెళ్ళలేక పాపం, ఆ విధముగా మాట్లాడుతున్నారు. కార్మికమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు తమ ప్రసంగంలో యిచ్చిన సవాలు ప్రకారం సెపరేషను కావాలనుకునే ఎం.ఎల్.ఏ లు ఆ ప్రాతిపదికపై రాజీనామాలు ఇవ్వండి మేముకూడా సిద్ధముగాఉన్నాము అన్నారు. ఆ విధముగా చేయవచ్చును కదా. దానికి ఏమైనా సిద్ధముగా వుంటే వారు ఏనాడో ఛాలెంజి చేశారు కేంద్ర మంత్రులకు లగాయతు, ఇక్కడ శాసనసభ్యులు రిజైను చేయాలని వారు చెప్పినదానిని స్వీకరించింది. ఆంధ్రులు అరవదేశమునుంచి ఏ కారణముతో విడిపోయినారో అదే కారణముతో యివాళ సెపరేషనును కోరుతున్నామని కొండా లక్ష్మణబాపూజిగారు, ఒకరిద్దరు మిత్రులు చెప్పడము నాకు విచారము కలుగచేసినది. దానికి ఏడ్వాలో, నవ్వాలో అర్థము కాలేదు అరవదేశమునుంచి ఆంధ్రులు విడిపోవడము, ఒకే భాష, సంస్కృతి. కట్టు, బొట్టు వున్న ఆంధ్రజాతి విడిపోవడము ఒకటే అంటే నవ్వాలా, ఏడ్వాలా లేక వారి దగ్గర నుంచి మేము ఏమైనా నేర్చుకోవాలా అని ఆడుగుతున్నాను. పరస్పర విరుద్ధమైన ప్రచారము చేసేదానికంటే వాస్తవ సమస్యలను తీసుకొని ప్రజా శ్రేయస్సుకొరకు కృషి చేయడము మంచిది. తెలంగాణాలోని వారు, ఆంధ్రనాయకులు ఎన్నో త్యాగాలు చేసి సంపాదించిన విశాలాంధ్రను, తెలుగు జాతిని రెండు చెక్కలు, మూడు ముక్కలుగా చేయడము న్యాయము కాదు ఏదైనా విరిగితే అతకవచ్చును కాని, మనస్సు విరిగితే అతకడానికి వీలులేదు అని బుచ్చి అప్పారావుగారు అన్నారు. మనిషికి ముక్కు వుంటుంది. ఆ ముక్కు పడిసముతో వుంటుంది. పడిసము పట్టినప్పుడు ముక్కును కోసివేస్తామా అధ్యక్ష, అట్లాగే మనిషి అన్న తరువాత మనస్సు వుంటుంది, మనస్సు విరిగిపోవడము అప్పుడప్పుడు అవసరము కూడా. ఏక గర్భాన పుట్టిన యిద్దరు అన్న దమ్ముల మధ్య భిన్నాభిప్రాయాలు ఏర్పడితే వెంటనే తెగతెంపులు చేసుకొని వీడి నీకు, నాది నాకు అని పోవడము ఎంతవరకు న్యాయము, సమంజసము అని ఆడుగుచున్నాను. తెలంగాణా కూడదని జనవరి 18, 19 ఒప్పందముపైన స్వతంత్ర పార్టీవారు సంతకాలు పెట్టి 20వ తేదీన విజయవాడలో ప్రత్యేక తెలంగాణా కావాలని నినాదము చేయడము

ఏమాత్రము న్యాయముకాదు. ఒకవేళ ప్రత్యేక తెలంగాణా ఏర్పడినా పరిస్థితి ఈ విధంగా వుంటుంది. అందరికీ తెలిసిన విషయమే అనుకోండి అయినా మనవిచేస్తాను. ఒకడు 1,000 రూపాయలకు ప్రామిసరీ నోటు వ్రాసి దానిని ఎట్లా ఎగకొట్టాలా అని సలహాకొరకు ఒక ప్లీడరు దగ్గరకు వెళ్ళాడుట వాడిని ఎక్కడకు వెళ్ళినా బే అన మన్నారుట వాడు కోర్టులో అయినా కాని, మళ్ళీ ప్లీడరు దగ్గర అయినా కాని అన్న చోట్ల బే అన్నాడుట. వీడు మూగవాడు, వీడు 1,000 రూపాయలు తీసుకొనడము ఏమిటి అని కోర్టులో ఈ కోర్టులో ఈ కేసును జడ్జీగారు కొట్టివేశారుట. అట్లాగే ఒక వేళ ప్రత్యేక తెలంగాణా యే వచ్చినదనుకోండి. ఆరోజున ఆదిలాబాదు జిల్లావారు, నల్గొండ జిల్లావారు వారుకూడ చెనుకపడిన వారమని ప్రత్యేక రాష్ట్రము కావాలని అడిగితే మనము ఆశ్చర్యపడవలసిన అవసరము లేదు అందువల్ల యిలాంటి చౌక బారు విషయాలు కాకుండా విశాలాంధ్ర అభ్యుదయము కోసము, తెలుగు జాతి శ్రేయస్సు కోసము కృషి చేద్దాము. ముఖ్యమంత్రి పోవాలి అంటే ప్రజాస్వామ్యములో 300 మంది వున్న ఈ సభలో 250 మంది శాసనసభ్యులు ముఖ్యమంత్రి వుండాలన్నప్పుడు మంత్రాలకు చింతకాయలు రాలుతాయా అని అడుగుచున్నాను. రాగలవు. తెలంగాణా ప్రజల హక్కుల రక్షణకు కావాలంటే మీతో మేము భుజాలు కలిపి పనిచేస్తాము, 13 సంవత్సరాల క్రితము ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపోతే మేము ఎవరమో, తెలంగాణావారు ఎవరో, కాని యిప్పుడు ఒకరు అంటే ఒకరికి ఆప్యాయత ఏర్పడింది. ప్రత్యేకంగా కులాలు, గోత్రాలే కాకుండా వారి పిల్లలను ఆంధ్రలో యివ్వడము, ఆంధ్రలోని పిల్లలను వీరు తెచ్చుకొనడము చేస్తున్నాము. మా గోత్రము, అచ్యుతరెడ్డి గారి గోత్రము ఒకటే. ఎస్టిమేట్సు కమిటీ టూర్‌కి వెళ్ళినప్పుడు ఒక దేవాలయములో పూజ చేయించే సందర్భములో వారి గోత్రము, మా గోత్రము పైడిసాల గోత్రము అని బయట పడినది. అందువల్ల అక్కడవారు, యిక్కడవారు కలసిపోయి, సంబంధ బాంధవ్యాలను ఏర్పరచుకొన్నాము అందువల్ల ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని పదలిపెట్టి వారికి వున్న యిబ్బందులను చెప్పి వాటిని సరిచేసుకొనడానికి కృషి చేయాలని దూరదృష్టితో ఆలోచించాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను. జై విశాలాంధ్ర.

శ్రీ సి. వి. కే రావు :— అధ్యక్ష, మనము చర్చించే తీర్మానము యిది. "This House takes into consideration the serious situation in the Telangana area". చాల సింపుల్‌గా వున్నప్పటికీ దానిలో చాల ఆర్థిక, రాజకీయ సంక్షోభము యిమిడివుంది. దానికి నేను యిచ్చిన అమెండుమెంటు యిది ఇది నా భావాన్ని సుస్పష్టము చేస్తుంది. Add the following at the end :—

"Resulting from the sectarian chauvinistic and power mongering demand for separate Telangana raised by efudal and exploting capitalist classes of the Ruling men which demand is disrupting the unity of the working people of the entire Andhra Pradesh, disrupting the democratic progress of the entire people of the State and as such all democratic forces should struggle for the unity of the Andhra Pradesh"

ఇప్పుడు యిది సిద్ధాంతాలను అధిగమించి, మన ఆంధ్ర ప్రదేశ్ సాధించిన, సాధించ వలసిన సూత్రాలను అధిగమించి పార్టీలను అధిగమించి ఒక పోరాటము 4 కోట్ల ఆంధ్ర ప్రజలలో జరుగుతోందని యిప్పుడు చెప్పాలి. ఈ పోరాటములో

ఈ నాయకత్వాల స్వభావాలు ఏమిటి అనేది గమనించవలసివున్నది. ఈ నాయకత్వాల స్వభావాలు దేనినుంచి ఉద్భవించినవి ? ఎక్కడో తెలంగాణాలో కొంతమంది నాయకులు పుట్టారు కనుక వారికి ఒక ప్రత్యేకమైన సిద్ధాంతము సహజముగా ఉద్భవించినదా అనేది పరిశీలించాలి. ఆంధ్రలో కొద్దిమంది నాయకులు పుట్టారు కాబట్టి వారికి ఒక ప్రత్యేకమైన సిద్ధాంతము ఉద్భవించినదా అనది పరిశీలించాలి. లేకపోతే తెలంగాణాలో పుట్టిన ప్రజలు ఏ తరగతి, ఏ మతము, ఏ కులము, వర్గానికి చెందినప్పటికీ నాయకుడు నేను అనుకొనే నాయకునికి వారె చానిసలయిపోయారా అనేది తేల్చవలసిన అవసరము వున్నది. అదే రీతిగా ఆంధ్రకు వర్తిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 4 కోట్ల తెలుగు ప్రజల మధ్య జరుగుతున్న సాంఘిక, ఆర్థిక సంఘర్షణలో ఈ పోరాటము జరిపే నాయకత్వాలు ఎక్కడ పుట్టారు అనే సమస్య కాదు. వారు ఏ వర్గములో పుట్టారు, వారియొక్క సిద్ధాంతము ఏమిటి, వారి గమ్యస్థానము ఏమి అనే దానిని బట్టి ఈ సమస్యలను పరిశీలించవలసి వుంటుంది. ఈ సూత్రాన్ని ఒక కొలతబద్దగా పెట్టినప్పుడు ఏ నాయకులు అయితే సెపరేషనును కోరుతున్నారో వారు దిస్‌యూనిటీ కోరుతున్నారన్నమాట ఒక భాష మాట్లాడే 4 కోట్ల తెలుగు ప్రజల పరిపాలనా కేంద్రముగా వున్న ఆంధ్ర ప్రదేశ్‌ విచ్ఛిన్నము చేద్దామని అనుకొనేవారు తెలంగాణా ప్రజల శ్రేయస్సును కోరే మనుష్యులు కారు అధ్యక్ష. ఆ వర్గం, ఆ తరగతి, ఆ మనుష్యులు ప్రత్యేకంగా దీనిని సాకుగా పెట్టుకొని ఈనాడు విచ్ఛిన్నంచేసి దద్వారా తమ వర్గం స్వప్రయోజనాలను కాపాడుకొనే తత్వం కలిగి వున్నారు అని చెప్పవలసివస్తుంది. ఇదీ అందరూనా కొద్దిమంది అని చెప్పవలసి వుంటుది. సమాజంలో వివిధ శక్తులయొక్క పోరాటం చూసినప్పుడు నిజంగా దీనికి వున్న మూలకారకులు రాష్ట్రాన్ని విభజించడంద్వారా తమ స్వప్రయోజనాన్ని కాపాడుకోవచ్చుననే అభిప్రాయాన్ని కలిగివున్నారని చెప్పవలసివుంటుంది. ఈ రాష్ట్రాన్ని తప్పుడుమార్గంలో తెలిసో, లేక ప్రెజుడిస్‌వల్లనో పెట్టాలని అనుకొన్నప్పుడు దానిని రక్షించే బాధ్యత ఈ శాసనసభపై వుంది. అందుచేత అధ్యక్ష, మిమ్మల్ని నేను అభినందిస్తున్నాను. ఈ విషయంపై చర్చకు అవకాశం కలుగచేసి ప్రజాసామ్య మూలసూత్రాలగు సత్యం, ధర్మంలకు పునాది వేసినవారు అయినారు. నేను మిత్రులకు చెప్పేది ఒకటే. పురుషోత్తమరావుగారికి ఇప్పుడు వెగటుగా వుండవచ్చు. కాని కొద్దికాలం అయ్యేటప్పటికి ఈ విషయాన్ని గ్రహిస్తారు. ఆంధ్రదేశంలో పరిపాలన సాగించిన ప్రకాశం పంతులుగారి దగ్గరనుండి ఇప్పుడు పరిపాలన సాగిస్తున్న బ్రహ్మానందరెడ్డిగారి వరకు ఎన్నో అగచాట్లు పడుతున్నారని మనం గ్రహించాలి. ఎందుచేత ఈ అగచాట్లకు గురి అవుతున్నారంటే వారు సర్వ్ చేసే వర్గం పెట్టుబడిదారీ వర్గం. వారు సర్వీస్‌చేసే వర్గం సామాన్య ప్రజలు కారు. సామాన్య ప్రజలు అమాయకులు, ఈ అమాయక ప్రజలను దోపిడి చేసే వర్గంయొక్క దాసులక్రింద ఈనాడు కాంగ్రెసు పరిపాలనా విధానం జరుగుతున్నది. కనుకనే దీనినుండి ఈ ముసలం ఉద్భవించింది.

శ్రీ టి. పురుషోత్తమరావు :–సి వి. కె. రావుగారు ప్రత్యేక తెలంగాణాను సమర్థిస్తున్నందుకు వారిని మరోసారి అభినందిస్తున్నాను

శ్రీ సి. వి కె. రావు.—మిమ్మల్ని మీరే మీపుమీద దెబ్బ కొట్టుకుంటారని నేను అనుకోలేదు. పౌరుషమైన ప్రత్యేక తెలంగాణావాదులుగా అనుకొంటున్నాను కాని ఇంత పిరికివారని అనుకోలేదు దురదృష్టవశాత్తూ ఈ దుష్టప్రవాహంలో పడి కొట్టుకుపోతున్నవారిని రక్షించవలసింది ఈ శాసనసభయే తప్ప ఇంకోటి కాదు. ఈ శాసనసభకు ఆధిపత్యం వహించే వర్గం బ్రహ్మానందరెడ్డిగారి వర్గం కావచ్చు. బ్రహ్మానందరెడ్డి వర్గం ఎందుకు ఆధిపత్యం వహిస్తున్నదిా శ్రామికప్రజల తరపున నిలబడే వర్గం బలంగా లేదుకనుక శ్రామికవర్గం తరపున వర్గం ఇంకా చరిత్రలో ముందుకు పోవలసిన పరిస్థితి వుందికనుక. అయితే యిక్కడ తెలంగాణా ఉద్యమం బయలుదేరింది. ఒకందుకు నేను అభినందిస్తున్నాను. దీనికి ఫాసిస్టు బీజాలు వున్నప్పటికీ, స్పెక్టేరియన్ దృక్పథం వున్నప్పటికీ, దోపిడివర్గాల కొగిట్లో యిది యిమిడి వున్నప్పటికీ కూడా దానిని నేను ఎందుకు అభినందిస్తున్నానంటే అది కళ్ళు తెరిచింది. శాసనసభ కళ్లు తెరిపించింది. ఆంధ్రప్రజల కళ్లు తెరిపించింది, తెరిచినతరువాతసమస్య ఎవరి చేతుల్లో అధికారం వుండాలనేది. దీనికి సిగ్గుపడవలసిన అవసరం లేదు. ఈ రాజ్యం ఎవరి చేతుల్లో వుండాలి, ఎందుకు వుండాలి, ఎవరి చేతుల్లోనుండి అధికారం పడిపోవాలి అనేవి సమస్యలు తప్ప ఇంకోటి కాదు. అయితే ఈనాడు ఆధిపత్యంలోవున్న బ్రహ్మానందరెడ్డిగారి వర్గం చేతుల్లోవున్న అధికారంవల్లనే దేశంలో ప్రజాస్వామ్యము అలమటించిపోతున్నారు. మాడిపోతున్నారు అని వారిని మాయచేసి, గారడి చేసి, వారి రక్తమూసి, వారి మీపుమీద చరచి ఇలా రకరకాల చేస్తున్నారు. కనుక ఈనాడు తమ చేతుల్లో పెట్టుకొన్న వ్యవస్థ విచ్ఛిన్నం కాక తప్పదు. విచ్ఛిన్న దశలో వున్నప్పుడు ఆంతరంగిక పోరాటం తప్పదు. మనముందు వున్న సమస్యల్లా సామాన్య ప్రజలు కార్మికుల సమస్య. వారు ఎక్కడ పుట్టారన్నదికాదు. వారు ఏ నీరు త్రాగుతున్నారని కాదు. ఏ మనిషి ఏ వర్గంలో పుట్టాడన్నది సమస్య. అసలు ఈ సేఫ్‌గార్డ్సు అనేవి ఏమిటి, ఎవరికి సేఫ్‌గార్డ్సు వుండాలి, కష్టజీవులకు సేఫ్‌గార్డ్సా, ఏ పరంగల్లులోనో, ఏ హైదరాబాదులోనో పుట్టాడు కాబట్టి సేఫ్‌గార్డ్సా, అసలు సేఫ్‌గార్డ్సు కష్టజీవుల సేఫ్‌గార్డ్సు, తెలంగాణా ఉద్యమమం ఎక్కడా చూడలేదు. కనలేదు అని కొంతమంది మిత్రులు అంటుంటే నేను ఆశ్చర్యపడుతున్నాను. ఇంత బేబీస్‌క్రింద వున్నారే అనిపిస్తున్నది. సినిమాలో బొమ్మలుచూసి తనకు తానే తన్మయత్వంతో మర్చిపోయినట్లుంది. ఈ ఫాసిస్టు ఉద్యమం ఫాసిస్టు వర్గానికి సంబంధించినది. హిట్లరిజమో, టోటోరిజంకో సంబంధించింది. ఈ ఉద్యమంనుండి మీరు బైటపడాలి. బైటపడవేస్తాము మిత్రమా త్వరగానే బైటపడవేస్తాము. ఈ ఉద్యమంలో మీరు ఆంధ్రులను హింసించిరే. వాటిని గురించి నేను చెప్పను. ఈదేశంలో హింసలకు, అవమానాలకు, అగౌరవానికి దారిద్ర్యానికి పుట్టారు. నేను శ్రామికుల ప్రతినిధిగా ఇక్కడకు వచ్చాను. ఈ పార్టీ ఆ పార్టీ అన్న సమస్య కానేకాదు. ఈ తెలంగాణా సమస్యకు పరిష్కారానికే సంఘీభావం తెలిపాను. సంఘీభావంలో గిలగిల కొట్టుకుంటుంటే ఇది విప్లవమా, అది తిరుగుబాటా, తిరుగుబాటూ కాదు, విప్లవమూ కాదు. అసలు విప్లవం తెచ్చే శ్రామికులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు వున్నారు. వారు ఎలాంటి విప్లవం సుకుమారంగా కాపాడుకోవలసిన పరిస్థితిని గమనించాలి. మనకు సత్పరిపాలన కావాలంటే దానికి తగిన మనుష్యులు లేరా అని అడుగుతున్నాను. అటువంటి

మనుష్యులు ఈ క్రొమిక ప్రజలలో పుట్టలేదా అని అడుగుతున్నాను పుట్టారు కాని దురదృష్టవశాత్తూ బానిసలయి, దాసులయి అణగద్రొక్కబడ్డారు తెలంగాణా విషయంలో కొన్ని కోట్ల రూపాయలు నష్టపరిచారు వైషమ్యాలను లేవదీశారు స్త్రీలను, ప్రజలను అగౌరవపరిచారు అయితే మనం వీటిని అధిగమించి మంచిరోజుల్లోకి పోతాము. వెనుకబడినవారు తెలంగాణా ప్రజలు కారు. చెన్నా రెడ్డులు వెనుకబడినవారు. లక్ష్మణ్ బాపూజీలు వెనుకబడినవారు. వారి అనుచరులు వెనుకబడింది, వారిని దారిలో పెట్టాలి. పెడతామా లేదా అన్నది సమస్య, నా నమ్మకం పెట్టవచ్చు అని. అధికారం బ్రహ్మానందరెడ్డిగారి వర్గం చేతుల్లో వుండాలా, వారి వర్గం చేతుల్లో వుండాలా అనేది తేల్చుకోవచ్చు కాని అధికారం మీ యిద్దరి చేతుల్లో వుండకూడదని విశ్వసించేవాడిని నేను. అధికారం సామాన్యప్రజల చేతుల్లోకి పోవాలి. ఆ రోజు వస్తుంది. కాని అప్పటివరకూ బ్రతుకుతామా లేదా అనేది చెప్పలేను. కాని పరిస్థితిని వెనుకపెట్టడానికి ఏ మనిషికికూడ సాహసముండదు, ఇటువంటి పరిస్థితులలో సెపరేట్ తెలంగాణ అనేది పిచ్చివాడుతప్ప మరొకడు అనడు. గవర్నరు పరిపాలన పెడితే ఈ సమస్య పరిష్కారమవుతుందంటే ఆశ్చర్యపడుతున్నాను. ఎందుకంటె నా కమ్యూనిస్టు మిత్రులు లేవదీస్తున్నారంటే మూకు తెలివితేటలు ఎత్తుగడలు ఎక్కువ అయిపోయాయి. సిద్ధాంతాలు మరచిపోతున్నారు గవర్నరు పరిపాలన అయితే ఈపాట్లు ఎందుకు? ఏ వర్గాల మధ్యనో ఉండి సిద్ధాంతాలు భోదించి ఎమరుచూచేవారం గవర్నరు పరిపాలన ఇప్పుడు ఉన్నదికాదా—మనం పాలిస్తున్నామా—ఇప్పుడున్నది మనిషుని మారేడుకాయ అన్నమాట. ఇప్పుడున్నది అధికారవర్గం పరిపాలన చేస్తున్నది దుష్ట పరిపాలనా విధానాన్ని ముద్రవేసి సాధించేది కాదు. అయితే బ్రహ్మానందరెడ్డిగారు పోవాలంటున్నారు మంచిది. ఆయనకు జ్ఞానోదయం ఎప్పుడు కలుగుతుందో తెలియదుకాని తప్పుకుంటే మంచిది. స్థానం మీ ప్రక్కన రడీగాఉంది. నేను మొదటినుంచి చెబుతున్నాను. ఇప్పుడున్న పరిస్థితులలో నాయకత్వంలోని లక్షణం బాధ్యతనుంచి తప్పుకొనడంవలన చాల బాగుంటుంది అయితే యిప్పుడు 29 మంది మంత్రులను సృష్టించామే నా వెనకాల వారందరూ ఉండరా అనవచ్చు. ఉండరు ఎందుకంటె చేతులు కాలేటప్పుడు విడిచిపారేస్తారు ఇప్పుడు వచ్చిన 29 మంత్రివర్గం యీ పరీక్షకు గురికావాలి. ఈ సందర్భంలో కీలకంగా నాయకత్వం వహించిన బ్రహ్మానందరెడ్డిగారు తప్పుకొనడం చాలా మంచిది అంటున్నాను లేని పరిస్థితులలో చరిత్ర తీర్పు చాల తీవ్రంగా ఇస్తుందని మనవిచేస్తూ తమకు ధన్యవాదాలు అర్పిస్తూ కూర్చుంటున్నాను

శ్రీ కె. ప్రభాకరరావు :— అధ్యక్ష, నేను విశాలాంధ్ర ఉండాలనే వ్యక్తులలో ఒకడిని. కాని విశాలాంధ్ర నేను సెంటిమెంటల్ రీజన్స్‌తో కోరడంలేదు నాకు తెలిసి దాదాపు భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సెంటిమెంటల్‌గా చూడడంవలన యీ పరిస్థితి వచ్చిందని అభిప్రాయముంది. ఒక దేశాన్ని కొన్ని రాష్ట్రాలుగా విభజించాలన్నా, ఒక రాష్ట్రాన్ని కొన్ని జిల్లాలుగా విభజించాలన్నా, ఒక జిల్లాను కొన్ని తాలూకాలుగా విభజించాలన్నా ఇవి పరిపాలనా సౌలభ్యంకోసం చేయవలసిందేకాని వేరుకాదు. అందులోనూ రాష్ట్రాలకు సంబంధించి పరిపాలనా సౌలభ్యమే

కాకుండా భారతదేశంయొక్క పరిస్థితికూడ దృష్టిలో పెట్టుకుని అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు ఒక త్రాటిమీద నడవడానికి చిన్న రాష్ట్రాలు అయితే మంచిదా, పెద్ద రాష్ట్రాలు అయితే మంచిదా అని ఆలోచించవలసిన విషయంకాని కోపోద్రేకంతో కూడిన విషయం కాదు. అందుచేత యీ సమస్యలను ఆబ్జక్టివ్‌గా చూడమని మనవి చేస్తున్నాను. ప్రత్యేక తెలంగాణ వాదం జనవరి 1969 లో ప్రధమంగా వచ్చింది. దానికిముందు గడచిన చరిత్ర చూస్తే దానిమిదవచ్చిన చర్చలను ఆలోచిస్తే 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత వెనుకబడిన తెలంగాణ ప్రాంతాలకు ప్రత్యేకమైన పరిస్థితులు కల్పించడానికి పెద్ద మనుష్యుల ఒప్పందం చేసుకున్న తర్వాత యీ 13 సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ అభివృద్ధిచెందలేదనే వారితో నేను ఏకీభవించడం లేదు. ఈ సమస్య యీ తగాదా అభివృద్ధి చెందలేదని కాదని నా అభిప్రాయం. 56 ఎగ్రిమెంటులోని కొన్ని విషయాలు మనం త్రోసిరాజన్నాము. సక్రమంగా దానిని అమలుచేయలేదు అనేది గమనిస్తే అందులో యదార్ధముంది. ఉద్యోగాల విషయంలో అయితేనేమి తెలంగాణలో వచ్చిన ఆదాయం తెలంగాణలో ఖర్చుచేయాలనే సూత్రాలలో అయితేనేమి కొన్ని కొన్ని సందర్భాలలో మనం అధిగమించి వేశాము. ప్రభుత్వం ఒప్పుకున్నది, అందువలన అభివృద్ధి చెందింది చెందలేదు అనేది కాదు మాకు రావలసినది 50. –0, 100 కోట్లు ఎంతయినా కానివ్వండి అవి సక్రమంగా ఆ రోజునే ఖర్చుచేస్తే ఇంతకంటె ఎక్కువ అభివృద్ధి సాధించేవారం అనే వాదం వారిది నేను దాదాపు 68 మార్చినుంచి యీ పరిస్థితిని చాల దగ్గరగా చూస్తూ వచ్చాను. 69 జనవరిలా ప్రత్యేక తెలంగాణ కావాలనే నినాదం కేవలం ఏక్సిడెంటల్‌గా వచ్చిందని నా అభిప్రాయం. జనవరి మొదటి వారంలో 10–14 తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్సు ఒక వర్గంవారు రక్షణల ఉద్యమం స్టార్టు చేసినప్పుడు రెండవ వర్గంవారుకూడ ఉద్యమం స్టార్టు చేయడానికి ఉద్యుక్తులై వారికి వేరే స్లోగన్సు దొరకక ప్రత్యేక తెలంగాణ కావాలనే నినాదాన్ని ఏక్సిడెంటల్‌గా వారిమీద ఫోర్సు చేసి స్టార్టయింది, ప్రత్యేక తెలంగాణ నినాదం ప్రజలలో తీవ్రంగా పాకింది, మళ్ళీ మనం ఒకసారి వెనుకకు పోవాలి. 1956 ముందు నవాబు పరిపాలనలో చాల కొద్ది మంది ధనికులు మాత్రమే వారి వారి బిడ్డలను చదివించుకొనడానికి అవకాశముండేది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత పల్లె పల్లెకు, పట్టణ పట్టణానికి హైస్కూల్సు కాలేజెస్ ఏర్పాటు చేయబడ్డాయి. వేలకొలది లక్షలకొలది కుర్రవాళ్లు చదువుకుని ఉద్యోగాలకు తహతహలాడే పరిస్థితి 1966–67 లో వచ్చింది. 1966–67 లో యీ పరిస్థితి వచ్చేసరికి యావత్ భారతదేశంలోనూ మన రాష్ట్రంలోనే కాకుండా రిసిషన్ పీరియడ్ ఉంది. అందువలన ఉద్యోగాల కొరత ఏర్పడింది ఉద్యోగాల ఏర్పడినప్పుడు ఉద్యోగాలకు తహతహలాడే కుర్రవాళ్ళకు ఆ రోజు కొంతమంది మాకు న్యాయంగా రావలసిన ఉద్యోగాలు ఆంధ్రులు తీసుకున్నారు అనే అభిప్రాయం కల్పించారు. అందులో కొంత సత్యం ఉన్నా కొన్ని తెలంగాణవారు ఉండవలసిన ఉద్యోగాలలో ఆంధ్రులున్నారు. ఇది వారికి నగ్నసత్యంగా కనిపించింది. ఈ ఆంధ్రులే యీ ఉద్యోగాలలో లేకపోతే మాకు యీ నిరుద్యోగ సమస్య ఉండేది కాదుకదా అనే అభిప్రాయం వారిలో ఏర్పడింది. అపుడు వారు అన్ని తాలూకాలు గ్రామాలు తిరిగి వివరాలు సేకరించడం మొదలుపెట్టారు. ఇది అన్–ఎంప్లాయ్‌డ్ ఎడ్యుకేటెడ్

పీపుల్‌లో ప్రత్యేకంగా స్టార్టు అయింది. ఎంతమంది అయితే యీ ఎడ్యుకేటెడ్ పీపుల్ ఎఫెక్టు అయినారో వారి తల్లిదండ్రులుకూడ అలాగే ఎఫెక్టు అయినారు. అందు వలన మారుమూలనున్న గ్రామాలలో యీ సమస్య ప్రాకింది. ఎపుడైతే ప్రత్యేక తెలంగాణా కావాలనే నినాదం జనవరిలో వచ్చిందో అది చాలమందికి ఆకర్షణగా ఉండడానికి తగిన ఆకర్షణ వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. ఆ రోజు. దానికి ఇప్పుడు మన మాలె వెంకటనారాయణగారు చెప్పిన చరిత్రాత్మకమైన ఎగ్రిమెంటు పొలిటికల్ మెంబర్స్ అందరూ కూడ కలిసి చేశామంటున్నారే అది కూడ కొంత దోహదం చేసిందేమోనని భయం వెల్లడిస్తున్నాను. దీనికి, ఇప్పుడు మన మాలె వెంకటనారాయణగారు చెప్పినటువంటి చారిత్రాత్మకమైనటువంటి agreement, political parties అందరు కలిసి చేశామంటున్నారే, అది కూడా కొంత దోహదం చేసిందేమో అనేటటువంటి భయము వెల్లడి చేస్తున్నది. ఎందుకంటె ఆ agreement క్రింద నాలుగు వేలమంది ఉద్యోగస్తులందరిని ఒకటే కలంపోటుతో transfer చేయాలనేటటువంటిది అందులో ఒప్పుకొన్నారు. ఒక్కసారిగా ఈ నాలుగు వేలమంది ఉద్యోగస్తులు బయటికి వెళ్ళిపోతూ ఉంటె, ఏమవుతుందో అనేటటువంటి భీతావహం ఆంధ్రలో రావడం, అక్కడ counter agitation రావడము, తరువాత మేమందరం కూడా సచ్ఛజెప్పడంతో అది తగ్గడం జరిగిపోయింది. కాని అగ్నిలో ఆజ్యం పోసినట్లు కొంతమంది ఆంధ్రలో High Court లో writ వేయడం, తరువాత Supreme Court లో writ వేసి, ఇది constitution కు వ్యతిరేకము, ప్రత్యేకంగా అటువంటి హక్కులను కలిగించడానికి వీలులేదు. అనేటటువంటిది ఎపుడైతే తీసుకు వచ్చినారో, దానిలో ప్రత్యేక తెలంగాణా వాదం బలపడింది ఇంకొక మార్గంలేదు, ప్రత్యేకంగా మనం ఉంటే తప్ప ఇంకొక మార్గంలేదు అనే భావము వారిలో ఏర్పడింది. ఇది చరిత్రలో చూచినట్లయితే రెండు సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి పరిస్థితులు మనము సమీక్షించినట్లయితే మనకు బోధపడేటటువంటి నగ్నసత్యము. ఇదేదో disgruntled politicians లేవదీశారు అని చెప్పేటటువంటి argument ఇది కేవలం deliberate గా మాలో fishing in troubled waters, అటువంటిదైనా కావాలి, లేకపోతే భ్రాంతిలోనైనా చెప్పి ఉండాలి. ఉద్యమం ప్రజా ఉద్యమంగానే వచ్చింది. ప్రప్రథమంలో నాయకులులేని ఉద్యమంగా వచ్చింది. తరువాత నాయకులు చేరారు. అంతేగాని, నాయకులు లేవదీసినటువంటి ఉద్యమం కాదు. నాకు బాగా జ్ఞాపకం ఉన్నది దీనికి కాంగ్రెసు సభ్యులు, మన శాసన సభ్యులు, కాంగ్రెసు ప్రభుత్వములో ఉన్నటువంటి మంత్రివర్గం సభ్యులు కూడా కొంత దోహదం చేశారేమో అనేటటువంటి భయము కూడా నాకు ఉన్నది. ఎందువల్లనంటె ఒక ప్రక్కన 9 జిల్లాలోను ప్రచారము సాగిపోతూ ఉంటె, వూరూరా conventions పెడుతూ ఉంటె ఇది న్యాయం, ఇది నిజము, ఇది అబద్ధం అని చెప్పేటటువంటి ప్రయత్నం పక్షాన ఒకరుకూడా చేయలేదు. ఆరునెలలు నిరాఘాటంగా ఒకటే వైపునుంచి వ్యతిరేకత జరిగింది. ప్రతివారి మనస్సులోను ఇది హత్తుకుపోయింది. ఈ పరిస్థితులలో ఇది దిగజారిపోతున్నప్పుడు మార్చిలో నాకు బాగా జ్ఞాపకము, తెలంగాణాకు సంబంధించినటువంటి Congress సభ్యులు చాలా తహతహలాడినారు మేము ప్రజలలోకి పోవాలి, ప్రజలకు ఏదో చెప్పాలిగాని మాకు ప్రభుత్వము ఏదైనా దారి చూపించాలి, మేము ఇది చేశాము ఆ

చూపించి రుజువు చేసేటటువంటి ప్రయత్నం ఏమీ చేయలేదని బాధపడ్డారు. Budget session అయిపోయిన తరువాత కూడా, అప్పటికి కూడా మనం ఏదో అది చేశాము, ఇది చేశాము అని చెప్పడం జరిగింది గాని practical గా ఇది చేశామని చెప్పడానికి మనము నోచుకోలేకపోయాము. High Court stay orders వచ్చినప్పుడు అప్పుడు ఉన్న పరిస్థితులలో ఆంధ్ర ఉద్యోగులు ఎవరు కూడా, తెలంగాణాలో పని చేయడానికి సుముఖంగా లేరు. ఆ రోజున ప్రతివారుకూడా తమ తమ స్వస్థానాలకు పోవడానికి సిద్ధంగా ఉన్నారని, వారందరి request ప్రకారము transfer చేయడానికి ఏ High Court, ఏ Supreme Court ఆడ్డము రాదని నెత్తిన నోరు పెట్టుకుని ప్రభుత్వానికి చెప్పాము. ఆ పనిమట్టుకు చేయలేకపోయినాము. అందువల్ల ఏమైంది, ప్రత్యేకంగా ప్రభుత్వము తరపునగాని, చట్టపరంగాగాని మనకు రక్షణలు కలగవు అనే భ్రాంతి ఏర్పడింది. అధ్యక్ష, ఇప్పుడు వాంచూ కమిటీ రిపోర్టు వచ్చింది. దాంట్లో కూడా అన్ని విషయాలు సమగ్రంగా పరిశీలించి, యిది చట్ట రూపేణ, ఎవరికీ ఉద్యోగులకు సంబంధించిన విషయాలలో రక్షణలు కల్పించడానికి వీలులేదని చెప్పారు. మరి ఈ తెలంగాణాలో, వెనుకబడిన ప్రాంతాలలో వారికి రావలసిన ఉద్యోగాలు వారికి ఇస్తాము అని మనము ఒప్పుకొనినటువంటి దాంట్లో వాళ్ళకు ఉద్యోగాలు వస్తాయి అనే నమ్మకము వాళ్ళకు కలిగించేటటువంటి పద్ధతి ఎట్లా అని మనము ప్రశ్నించుకొనేటట్లయితే, దానికి ఒకటే సమాధానము, అది యీ ప్రభుత్వము మీద ప్రజా బాహుళ్యానికి నమ్మకం కుదరాలి. ఈ నమ్మకము కుదిరిన రోజున ఏ చట్టాలు, ఏమీ అవసరంలేదు. ఆ confidence రావాలి, ఆ crisis of confidence వచ్చిందని చెప్పారు. దానిని తీర్చేటటువంటి ప్రయత్నంచేయాలి. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు పదవి దిగితే, మార్పు వస్తుందనేటటువంటి భావము ఉన్నది. ఈ సందర్భంలో ప్రజాసమితివారికి నేను అభినందనలు తెలియపరుస్తున్నాను. ఒకప్పుడు, political changes రావాలి, C M. దిగిపోవాలి, President Rule కావాలి, simultaneous గా separate Telangana declare చేయాలి అని పట్టు పట్టినటువంటివారు ఇప్పుడు 1, 2 అడుగులు ముందుకు వచ్చి agitation ప్రస్తుతము suspend చేసి students ను colleges కు, schools కు పోవలసిందని వారు చెప్పి ముందుకు వచ్చారు. అంతేకాకుండా, ప్రత్యేక తెలంగాణా మీరు declare చేయాలని చెప్పినటువంటి మాటలు కూడా ప్రస్తుతము ఆపుకొన్నారు గనుక ఈ విషయం గురించి Round Table Conference ఒకటి పిలిచి, దాంట్లో మా వాదన గట్టి అయినట్లయితే, మా వాదన వినండి, మీ వాదన అయితే, మమ్ములను convince చేయండి అని Round Table Conference కు కూడా వారు తయారుగా ఉన్నారంటే, ఇంతకంటే చక్కని సమయము, మంచి సమయము మరొకసారి రాదు. ఇప్పుడు ప్రశాంతమైన వాతావరణము ఉన్నది. ఇందాక మన స్నేహితులు జయపాల్ రెడ్డిగారు చెప్పారు, యిది fatigue అని. కావచ్చు, లేక ఇది రాజనీతితో ఒక అడుగు ముందుకు వస్తే, మనము ఒక అడుగు ముందుకు వస్తాము అనే ఉద్దేశంతో ఇది వాళ్ళు చేసిఉండవచ్చు. ఏమైనా ఈ ఉద్యమం ఇంతటితో సమసిపోతుందని అనుకొంటే కేవలం అది భ్రాంతి. కనుక ఈ పరిస్థితులలో మనము దీనిని opportunity గా తీసుకొని, ఈ సమస్య

పరిష్కారం చేసినట్లయితే, మనకు, మన రాష్ట్రానికి చాలా శ్రేయోదాయకము అని మనవిచేస్తున్నాను. ఇప్పుడు మన స్నేహితులు కొంతమంది చెప్పారు, 250 మంది సభ్యుల బలము కలిగినటువంటి ముఖ్యమంత్రిగారు ఎందుకు దిగిపోవాలని, వారిని దించే శక్తి ఉన్నట్లయితే, వారిని ఈ ప్రశ్న ఆడగవలసిన అవసరం వచ్చేదే కాదు. 250 మంది వారిక్రింద ఉన్నారు గనుకనే వారిని మేము కోరేది. వారు దిగితే, వారు త్యాగమే చేస్తే ఈ సమస్య త్వరగా పరిష్కారం అవుతుందనే ఆశాభావములో ఈ విధంగా కోరుతున్నాము కాని వారిని దించే బలమే ఉంటె వారిని ఆడగవలసిన పని లేదు.

ఒక గౌ. సభ్యుడు :—బలవంతాన వత్తిడి పెట్టి దిగమని చెబితే అట్లా దిగితే త్యాగం అవుతుందా ? దానికి ఇది సరైనటువంటి వాతావరణమని గౌ సభ్యులు భావిస్తున్నారా ?

శ్రీ కె ప్రభాకరరావు :—ఈ ఉద్యమం ప్రారంభమయి డిశంబరు నుండి ఇప్పటికి 10 నెలలు అయినది 250 మంది ఎం ఏల్. ఏలయొక్క సహకారం ఉంది. వారు ఏది చెబితే దానికి చెయ్యి ఎత్తటానికి సిద్ధంగా ఉన్నాము బ్లాంక్ చక్ ఇచ్చాము సెంట్రల్ గవర్నమెంట్ పూర్తి సహకారం ఇచ్చింది. అయినా, ఆ సమస్యా పరిష్కారం యీ రోజువరకు చేయలేక పోయాము ఇంకా చేస్తామనే నమ్మకం ఉన్నదంటారా ? యూనిలేటరల్‌గా 9 కోట్లు మనం ఇచ్చాము 8 వేల ఉద్యోగాలు ఇచ్చాము. ఎడిషనల్ సెక్రటరీని వేశాము వివాదాంశంలో ఉన్నప్పటికీ చీఫ్ ఇంజనీర్ ఇన్‌చార్జిని ఎపాయింట్ చేశాము. అయినప్పటికీ ప్రజలమీద యీ ప్రభావము పడలేదు. ఎందువల్ల ? ఇపుడు మీరు ఏమి చేసినాసరే—మళ్లీ మీకు ఫ్రెష్ లీజ్ ఆఫ్ లైఫ్ వచ్చినట్లయితే ఇంతకు ఇంత మా నుండి గుంజుతారు అనే భయం ఉంది క్రయిసెస్ ఆఫ్ కాన్‌ఫిడెన్స్ ఉంది. ముఖ్యమంత్రిగారే వారంతట వారు రాజీనామా చేస్తామని చెప్పారు. వారు ఆ విధంగా చేస్తే యీ సమస్య సత్వరం పరిష్కారం అవుతుంది. ఒక మిత్రుడు ప్రెసిడెంట్ రూలు గురించి యాక్టులో ఏదో ఉన్నదని చెప్పారు. వారు పూర్తిగా చదవలేదు. చట్టబద్ధంగా ప్రభుత్వాన్ని పరిపాలన చేయటానికి సావకాశం లేనప్పుడు ప్రెసిడెంట్ రూలు పెట్టవచ్చును. కాన్‌స్టిట్యూషన్‌ను సక్రమంగా మనం అమలుపరిచే పరిస్థితి లేనప్పుడు ప్రెసిడెంటు రూలు పెట్టవచ్చును. అది దానిలో ఉన్న సారాంశము. మనం చుట్టు పోలీసు బందోబస్తు పెట్టుకొని నెల నుండి మీట్ అవుతున్నాము. మనకు ఏ స్వాతంత్రం ఉన్నదంటారు ? మనం మాట్లాడుకొంటుంటే—మధ్య మధ్య—అదంతా పేపర్సులో పోతే గందరగోళం అవుతుందని మీరు అదంతా ఎక్స్‌పంజ్ చేస్తున్నారు. దానినిబట్టి—మనకు ఏ స్వాతంత్రం ఉన్నదంటారు ? 9 నెలలు నిరాఘాటంగా 144 వ సెక్షన్ క్రింద మనం బ్రతుకుతున్నామంటే ఏ స్వాతంత్రం ఉన్నదంటారు ? ప్రెసిడెంట్ రూలుకు నేను కూడ వ్యతిరేకిని. ప్రెసిడెంటు రూలు అవసరం లేదని చెప్పేవారిలో నేను ఒకడినే. నేను ప్రెసిడెంటు రూలు కావాలని అనటం లేదు ప్రెసిడెంటు రూలు బ్రహ్మాస్త్రంగా, వాతపాస్త్రంగా ఎపుడో ఉపయోగించవలసిన విషయము. నా అభిప్రాయం ప్రెసిడెంట్ రూలు పెట్టాలని కాదు. ఈ చక్కని వాతావరణాన్ని చెడగొట్టవద్దు, ఈ

వాతావరణం చెడగొట్టకుండా సక్రమంగా దీనిని వినియోగించుకోవాలని నేను మనవి చేస్తున్నాను. ఈ రెండు రోజుల నుండి జరుగుతున్న చర్చలలో మంచి వాతావరణాన్ని మధ్య మధ్య మన స్నేహితులు చెడగొట్టటానికి ప్రయత్నం చేస్తున్నారు, అట్లా చేయకుండా దీనిని సక్రమంగా వినియోగించాలని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :—కలుషితమైన వాతావరణాన్ని క్రియేట్ చేయటానికి కారకులు అవుతున్నారని మాట్లాడుతున్నారు కలుషితమైన, కుటిలమైన రాజనీతితో పార్టీని విచ్ఛిన్నం చేసి ఏదో దొడ్డిదారిన ప్రయత్నం చేయవలసినటువంటి రాజకీయ కుటిలనీతి మాకు లేదని మనవి చేస్తున్నాను. మేము సమగ్ర ఆంధ్రప్రదేశ్ కావాలని కోరుకుంటున్నాము గాని ఆంధ్రప్రదేశ్ విడిపోవాలని కోరేవారము కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—అధ్యక్ష, కురుక్షేత్రం నాటకంలో కృష్ణుడు దుర్యోధనుడే సభకు వచ్చి— క్రమక్రమంగా నీ కోలవుకూటము రణకూటము అవుతున్నది— అని చెప్పినట్లుగా ఈ సభ అయ్యేటట్లు ఉన్నది. గత 9 నెలలుగా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని కొంతమంది మిత్రులు కోరుతూ వారియొక్క కార్యక్రమం ప్రజల ముందు పెట్టటానికి అనేక రకాల ఉద్యమం తీసుకువచ్చారు ప్రత్యేక తెలంగాణా కావాలనేవారు—మాకు కొన్ని అన్యాయాలు జరిగినవి, మాది వెనుకబడిన ప్రాంతం, ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు చేసుకొన్న ఎగ్రిమెంట్‌కు భిన్నంగా మా ప్రాంతానికి అన్యాయం జరిగింది కాబట్టి, మేము విడిపోతాము అనే నినాదాన్ని మన ముందర మన రాష్ట్రం ముందర ఉంచారు. ఏ రాష్ట్రంలో అయినా కొన్ని వెనుకబడిన ప్రాంతాలు ఉండవచ్చును. ఆ ప్రాంతాలకు అన్యాయం జరిగిందనే మిషతో, ఆ ప్రాంతాల వారు విడిపోతాము అంటే, ఇక ప్రపంచంలో ఏ దేశంలోను ప్రజలందరు ఐక్యతగా ఉండటానికి, పురోభివృద్ధి చెందటానికి ఆస్కారం లేదని మనవి చేస్తున్నాను. పుట్టిన ప్రతి మానవుడు కొన్ని తప్పులు చేస్తాడు. అది స్వభావము మానవుడు తప్పులు చేయక, పశువులు, చెట్లు తప్పులు చేస్తాయా? ఆ చేసిన తప్పులు దిద్దుకోవటంలోనే మానవత్వం ఉంది. మనకు నేషనల్ థింకింగ్ రేషనల్ థింకింగ్ ఉన్నది కాబట్టి మనం మానవులై పుట్టాము కాబట్టి ఏవైనా అన్యాయాలు జరిగినపుడు వాటిని సరిదిద్దుకోవటంలోనే మనయొక్క గొప్పతనం ఉంది. అన్యాయం జరిగింది కాబట్టి విడిపోవడం ఒక్కటే మార్గమంటే—ఇక దానికి ఒక పరిమితి లేదని మనవి చేస్తున్నాను. ఎక్కడైనా అన్యాయం జరిగితే ఏవిధంగా జరిగింది, దానికి బాధ్యులు ఎవరు, జరిగిపోయిందేదో జరిగిపోయింది, ముందు జరగకుండా ఉండటానికి ఏమి చేయాలి. జరిగిన అన్యాయాన్ని ఏ విధంగా పూడ్చుకోవాలి అనే ధృక్పథంతో మనం ముందుకు వెడితే ప్రజలకు న్యాయం కలుగజేయగలుగుతాము. మన రాష్ట్రానికి న్యాయం కలుగజేయ గలుగుతాము. మన దేశంయొక్క సమగ్రతకు న్యాయం కలుగజేయ గలుగుతాము. అన్యాయం జరిగింది కాబట్టి నీకు నాకు సంబంధం లేదంటే అది చాలా అన్యాయము. హిందూ సాంప్రదాయంలో ఆడవారు మగవారు పెళ్ళి చేసుకొంటున్నారు భార్యాభర్తలలో ఏ ఒక్కరైనా తప్పు చేస్తే—ప్రతి నిమిషం ఆ భార్యాభర్తలు విడిపోతామంటే, ఇక మన హిందూ సంస్కృతి సభ్యత, సాంప్రదాయం ఏమవుతుంది? భర్తవల్ల తప్పు

జరిగినా, భార్యవల్ల చప్పు జరిగినా వారు సరిదిద్దుకొని తమ సంసారాన్ని చక్కదిద్దుకోవటంలో అందం ఉన్నదిగాని, తప్పు చేశారని చెప్పి ప్రతిరోజు వారు విడిపోయి ఒక భర్త మరొక భార్యను, ఒక భార్య మరొకరిని చేసుకొంటే మన సంఘం యొక్క సభ్యత ఏమవుతుంది ? ఎక్కడైనా అన్యాయాలు జరిగితే, వాటిని సరిదిద్దటానికి మేము సిద్ధంగా ఉన్నామని ప్రత్యేక తెలంగాణా కోరే మిత్రులకు చెబుతున్నాను. కాబట్టి ఏవైతే అన్యాయాలు జరిగినాయని అంటున్నారో ఆ అన్యాయాలు తప్పకుండా మనం కూర్చుని సరిచేయాలని మనవిచేస్తున్నాను. మద్రాసు రాష్ట్రంలో డి ఎమ్. కె. పార్టి మొట్టమొదటిసారి పెట్టినప్పుడు నార్త్ యిండియన్ డామినేషన్ దేశంలో యున్నది ఉత్తర ప్రాంతంవారు భారత దేశాన్ని పరిపాలిస్తున్నారు. మా దక్షిణ రాష్ట్రాలకు ఎక్కడా అధికారం లేదు. ఎప్పుడూ ఉత్తరాదివారే ప్రధాన మంత్రి అవుతున్నారు. ఎప్పుడూ ఉత్తరాదివారినే కాబినెట్‌లో తీసుకుంటున్నారు. మాకు ఎటువంటి డెవలప్‌మెంట్ జరగడం లేదు; ద్రవిడస్థాన్ కావాలని పార్టి పెట్టారు ఆ సంగతి మన అందరికి తెలుసు. ఈ రోజున వారు అధికారంలోకి వచ్చిన తరువాత వారియొక్క మనస్తత్వం మార్చుకొన్నారు. ప్రత్యేక ద్రవిడస్థాన్ కావాలని వారు అనడంలేదు ఈ రోజున నార్త్ యిండియన్ డామినేషన్ మన దేశంలో ఉన్నదని అందరికి తెలుసు. సెంట్రల్ కాబినెట్‌లో నూటికి 50, 60 పంతులు నార్త్ ఇండియన్సే ఉన్నారు ప్రధాన మంత్రి ఎప్పుడు నార్త్ ఇండియావారే చేస్తున్నారుగాని మనవారు ఎవరూ ప్రధాన మంత్రి చేయలేదు. అంతమాత్రంచేత ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేక దేశం కావాలని అడగగడమా ? అదే విధంగా దక్షిణ రాష్ట్రాలన్నీ కలిసి మాకు ప్రత్యేక దేశం కావాలి, సెపరేట్ సావరెన్టి కావాలని అడగవచ్చునా ? అడిగితే స్వాతంత్ర్యం యొక్క అర్థం ఏమిటి అని అడుగుతున్నాను మనం ఎందుకు స్వతంత్రం ఇంగ్లీషు వారినుంచి కోరుకున్నాము. ఒకటే భారతీయులం అనే కోరిక ఎందుకు వచ్చింది ? చాల మంది తెలుగువారు రెండు రాష్ట్రాలుగా ఉండకూడదా ? చిన్న రాష్ట్రాలుగా ఉంటే అభివృద్ధి చెందుతాయని చాలమంది అంటున్నారు. ఆంధ్ర రాష్ట్రానికంటె చాల చిన్న దేశాలు ఇంటిపెండెంట్ సావరిన్ స్టేట్ క్రింద ప్రపంచంలో ఉన్నాయి. మన ప్రక్కనే ఉన్న నేపాల్ దేశం ఉన్నది అది మన రాష్ట్రంలో ఒక జిల్లా అంత పాప్యులేషన్ ఉండదేమోనని నా ఉద్దేశ్యం. అంత చిన్న దేశాలు ఉన్నాయి. మన భారత దేశంలో 40, 50, కోట్ల జనాభా యున్నది. రోజురోకు పెరిగిపోతున్నది. ఫ్యామిలి ప్లానింగ్‌తో తంటాలు పడుతున్నాము అయినా చేయలేకపోతున్నాము. ఆహారం యివ్వలేకపోతున్నాము, బట్టలు యివ్వలేక పోతున్నాము, విద్యుత్ యివ్వలేకపోతున్నాము కాబట్టి ఎవరిమట్టుకు వారు సెపరేట్ రాజ్యం కావాలని కోరడంలో తప్పు ఉన్నదా అని అడుగుతున్నాను. ఎందుకు అడుగకూడదు ? దానికి మీరందరు ఒప్పుకుంటారా ? ఒప్పుకొన్నప్పుడు దానికి మీరు సిద్ధం అయితే ఈ నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం యివ్వడానికి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను. అన్యాయం జరిగిందనే సమస్య కాదు. మనం అందరం భారతీయులము. మనది భారత దేశం. అనేక కష్టాలుచేసి, అనేక మంది పెద్దలు త్యాగాలుచేసి బ్రిటిష్‌వారినుంచి మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారు. అటువంటి స్వతంత్రమును మనం నిలబెట్టుకోవాలి. అంటే, మన దేశ సమగ్రత నిలబడాలంటే ప్రత్యేక తెలంగాణ వస్తే నిలబడుతుంది

అంటే మాత్రం చాలా హాస్యాస్పదము. అది చాల సత్యదూరం, చాల అన్యాయమని మనవిచేస్తున్నాను. మన దేశం సమగ్రతగా ఉండాలంటే మన దేశంలో ప్రతివాడికి తిండి కావాలి ప్రతివాడు కట్టుకోడానికి బట్ట కావాలి. ప్రతివాడు ఉండడానికి యిల్లు, త్రాగడానికి నీరు ఉండాలి. అప్పుడు మన దేశ సమగ్రత ఉంటుంది గాని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చినంతమాత్రాన, తెలంగాణ రాష్ట్రంలో రెండు కోట్ల తెలంగాణ ప్రజలకు ఉద్యోగాలు యిస్తారనే గ్యారంటీ ఈ రోజున చెన్నారెడ్డిగారుగాని ఒప్పుకొనుంటే వారికి జోహుకంగా సలాంచేసి మా ఎమ్ ఎల్ ఏ. లము అంతా రాజీనామా యిచ్చి ఆ నాయకత్వం క్రింద ఉండడానికి సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను. If cannot be, it never be మన ఎకానమీ మారాలి అని మనవి చేస్తున్నాను మన దేశం ఆర్థికంగా డెవలప్ అయినప్పుడే దేశ సమగ్రత వస్తుంది. గాని దేశంలో చిన్నచిన్న రాష్ట్రాలు వచ్చినంతమాత్రాన దేశ సమగ్రత వస్తుందని అంటే — మన ప్రజలకు విద్యలేదు, ప్రజలకు ఆలోచనా శక్తి యింకా ముందుకు రాలేదు కాబట్టి వాళ్ళను మోసం చేయడానికి పని చేస్తుంది, వాళ్ళను అన్యాయం చేయడానికి పని చేస్తుంది గాని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చినంత మాత్రాన మేము స్వర్గం చేస్తాము, అమెరికా కంటె మంచి చేస్తాము అంటే అసాధ్యమైన పని తెలంగాణ సోదరులకు కూడ చెప్పదలచుకున్నాను. ఈనాడు కోస్తా జిల్లాలలో ఫారంతా చాల ధనవంతులు అని వారు చెపుతున్నారు. మాది చాల వెనుకబడిన ప్రాంతం. సర్కారు జిల్లాలు అంటే అమెరికా అనుకొన్నారేమో అది చాల పొరపాటు అని చెపుతున్నాను. సర్కారు జిల్లాలలోకూడ తిండి లేనివారు కోటానకోట్లు ఉన్నారు. త్రాగడానికి నీళ్లులేని ప్రాంతాలు ఎక్కువ ఉన్నాయి. సర్కారు జిల్లాలలో ఉద్యోగాలులేక ఆఫీసుల చుట్టూ ఉద్యోగాల కోసం లక్షలాది ప్రజలు తిరిగేవారు విద్యాధికులు ఉన్నారని మనవి చేస్తున్నాను. అది చూడకుండా భారత దేశంలో తెలంగాణ ప్రాంతంలోనే నిరుద్యోగులు ఉన్నారు, యిక్కడే వెనుకబడినవారు ఉన్నారంటే చాల అన్యాయం. On the whole our country is backward country డెవలప్ అయినప్పుడే దేశ సమగ్రత వస్తుందిగాని ప్రత్యేక తెలంగాణవస్తే అమెరికా మాదిరి చేస్తారని ఎవరైనా అంటే అది పచ్చిమోసం, పచ్చి దగా అని మనవి చేస్తున్నాను. I am very thankful to you, Sir.

శ్రీ ఆర్. మహానంద —అధ్యక్ష, గడచిన యిన్నిమాసాలనుంచి జరుగుతున్నటువంటి పరిస్థితులను చూస్తే చాల హృదయవిదారకంగా యున్నది. విడిపోయి చెక్కచెక్కలుగా అయినటువంటి ఆంధ్రులు అందరిని ఏకంచేయడానికి యిదంతా ఎందుకుచేశాము అనే అనుమానం కలుగుతున్నది. వెనుకబడిన ప్రాంతాలు చాల ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణాప్రాంతం చాల వెనుకబడిన ప్రాంతమే. ఆ వెనుకబడినటువంటి ప్రాంతానికి అన్ని రంగాలలో అభివృద్ధిపరచడానికి తగినటువంటి ప్లానులు పథకాలు వేసుకొని బడ్జెటులలో ఎక్కువ కేటాయింపులు యిచ్చి జరిగి ఉంటే మంచిది. కాని ప్రభుత్వంవారు ప్రకటించిన పుస్తకాలను బట్టిచూస్తే 56లో ఉండేటటువంటి తెలంగాణాప్రాంతానికి ఈనాడు ఉన్నటువంటి తెలంగాణా ప్రాంతానికి తేడా చూసినట్లయితే చెప్పుకోదగినంత, గణనీయమైన కృషి, అభివృద్ధి జరిగిందనేది నిర్వివాదాంశం. అయితే యిది ఎక్కడనో జీర్ణించి యున్నది. ఈనాడు ఒక్కరోజు

వచ్చినటువంటి వెనుకబడినతనం కాదు. తరతరాలనుంచి, ఫ్యూడలిస్టిక్ వ్యవస్థలో, నైజాం పాలనలో, జమీందారీపాలనలో ఉండి వెనుకబడినవాళ్లు ఒక్కసారిగా 10 ఏళ్లు 12 ఏళ్ళలోనే బాగుపడాలంటే బాగుపడే విషయం కాదు 27 లంకణాలు చేసినటువంటి పైఫాయిడ్ పేషంట్ ఒక్కరోజులో ఆరోగ్యవంతుడు కావాలంటే వీలులేదు. దానికి కొంత టైమ్ పడుతుంది. దానిని బాగుపరచే విషయంలో ఏదైనా పొరపాట్లు జరిగినాయి, తప్పటడుగులు జరిగినాయిఅంటే ఈ 12 సంవత్సరాలలో ఉండే పాలనను మనం ఒక్కసారి చరిత్రను వెనక్కుత్రిప్పి చూస్తే దానిలో ఉన్నటువంటి వారందరు కొంత బాధ్యత తప్పక వహించి తీరవలసిందే. మనమిత్రులు చెప్పినట్లుగా యిది మొట్టమొదట సెపరేట్ తెలంగాణ అనే ఉద్యమంకాకుండా, విద్యార్థులద్వారా వచ్చి చిన్నవాగుగా ఉండేది ప్రవాహమైనదిగా తయారైంది. నేను లోగడనే మనవి చేశాను రాజకీయనాయకులు రైలు తప్పిన ప్రయాణీకులు అని, ఈ రైలు తప్పిన ప్రయాణీకులు యితరత్ర ఏదయినా ఆశించిఉంటే తమయొక్క ఆశలు త్వరలో నెరవేరవు అనే ఉద్దేశ్యం ఉన్నటువంటివారు కొంత దోహదం యిచ్చినందువల్ల, చేయూత యిచ్చినందువల్ల, వారు మధ్యలో చేరినందువల్ల ఈ వికృతమైన రూపం ధరించింది. ఈ వికృతరూపం ధరించినతరువాత మనం చూశాము. ఈనాడు రాష్ట్రంలో ఆంధ్రులకు సంబంధించినవారు ఉద్యోగస్థులుగాని తక్కినవారుగాని ఎంత కుమిలిపోయారో, ఎంత బాధపడ్డారో, ఎంతమంది తల్లులు సోదరీమణుల కంట తడిపెట్టారో మనం ఒక్కసారి ఆలోచన చేసినట్లయితే అది నిజంగా చరిత్రలో తుడిసి వేసుకోవలసినటువంటి విషయంకాదు. వెనకబడినతనం అంటే ఈనాడు యిక్కడేకాదు. మనమిత్రులు చాలమంది చెప్పారు ఆంధ్రప్రాంతంలో ఎన్నో వెనుకబడిన ప్రాంతాలకు వారు ఏమిచేశారు? తెలంగాణ ప్రాంతంలో ఎంతో అభివృద్ధి జరిగించని పుస్తకాలు యిచ్చారు. ఈ పుస్తకాలనుబట్టి చూసినా, ఈనాడు హైదరాబాద్‌లోగాని, వరంగల్‌లోగాని, తదితర ఏ కొద్ది ప్రాంతాలలో ఉండేటటువంటి అభివృద్ధి మిగతా జిల్లాలకు పోయి చూస్తే కనబడడం లేదని మనవిచేస్తున్నాను. వెనుకబడినతనం అనేటటువంటిది కాస్త తరతమ భేదాలు. ఒకరిని బాగా చూడాలి, ఒకరిని సరిగా చూడకూడదనే ఉద్దేశ్యం అన్ని ప్రాంతాలలో కనబడుతున్నది అందువల్ల అది ఒక్కటే ప్రధానంగా తీసుకొని ఈనాడు మనం విడిపోవాలనే తత్వంతో, ధోరణిలో కోరుతూ ఉన్నట్లయితే యిది ఎక్కడికి దారితీస్తుందనేది ఆలోచించాలని మనవిచేస్తున్నాను ఇదేదో గూడు పురాణీలు పన్ని కొద్దిమందిని మంత్రంగా వేసుకోడానికి చేసినటువంటి ఏర్పాటు అని కొంతమంది చెపుతూయున్నా, అలాంటిది ఏమిలేదు మేము సక్రమంగా ప్రభుత్వాన్ని నడిపి ప్రజలకు న్యాయం చేకూర్చవలెననే ఉద్దేశ్యంతో, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిపరచి ఎక్కడయితే అన్యాయం జరుగుతోందో ఆ అన్యాయాన్ని సమూలంగా చేయడానికి కంకణం కట్టుకొని పనిచేయడంకోసం మేము కృషిచేస్తున్నామనే వాదన మీరు చెపుతూ ఉండవచ్చు. ఏవిధంగా వీరిమనస్సులు కలపాలనే విషయాన్ని ఆలోచన చేస్తే కలపగలమా అని అనుమానం కలుగుతుంది ఈనాడు ఆఫీసులో పనిచేసే అధికారులు, ఆ సెక్షన్ సూపరింటెండెంట్ క్రింద పనిచేసే మిగతా గుమాస్తాలు వీరియొక్క మనస్తత్వం- మేము చూస్తున్నాము. ఆఫీసులలో రోజుకు కనీసం ఒక ఫైలుకూడ ఒకరినుంచి సాగిపోయే పరిస్థితులు కనబడలేదు. ఒక ఫైలుకోసం 10,

15 సార్లు తిరిగితే అసిస్టెంటు సెక్రటరీ సూపరింటెండెంటుమీద చెపుతాడు. సెక్షన్ సూపరింటెండెంట్ గుమాస్తామీద చెపుతాడు. వీరికి వారికి పొత్తులేకుండా, ఈయన ఆయనను, ఆయన ఈయనను అడిగే పద్ధతిలేకుండా యున్నది. ప్రభుత్వం యంత్రాంగం యిట్లా కలుషితమైన వాతావరణంలో యింత బాధలతో ఒకరికి ఒకరికి ఉండే అనుమానాలతో, ఒకరికి ఒకరికి మధ్య గోడలు పెరిగినట్లుగా పెరిగిపోతూఉంటే యిది ఏవిధంగా సమన్వయపరచగలము? అందువల్ల ఈ కలుషితమైనటువంటి వాతావరణం పోవాలంటే అందరి హృదయాలలో ఉండేటటువంటివన్నీ ఒక్కసారిగా బైటకు వెళ్ళగక్కుకొని హృదయాలను బాగా ఖాళీచేసుకొని నిర్మలమైన మనస్సులతో అందరం కలిసి,—వారికి మెజారిటి ఉన్నది, డెమొక్రసిలో వారికే పరిపాలన చేసే హక్కు ఉన్నది కాబట్టి ఇనీసం వారుఅయినా కూర్చుని ఎలాచేద్దాము, ఈ రాష్ట్రాన్ని బాగుపరచడానికి అనే విషయాన్ని ఆలోచనచేస్తే బాగాఉండేది అలాంటి ఆలోచన లేకుండా, యిప్పుడు మనం చూశాము. ఆత్తలు కోడళ్ళ మధ్య పోట్లాట మాదిరిగా ఒక జిల్లాకు సంబంధించినవారు ప్రక్కప్రక్కన కూర్చొన్నటువంటివారు ఏ విధంగా జరుగుతున్నాయో వీరు ఏవిధంగా మమ్ములను బాగుపరుస్తారు, వారిని నమ్మి మేము ఎన్నాళ్ల కనిపెట్టుకొని ఉండాలి? న్యాయమైన ధర్మమైన పరిపాలన అన్ని ప్రాంతాలకు మీరు అందించగలరనే నమ్మకాన్ని పెట్టుకొని మేము ఎలా చెప్పగలము.

(Mr. Speaker in the Chair)

అందువల్ల యిప్పుడున్న యీ కలుషితమైన వాతావరణం పోయి మనమంతా ఒకటిగా ఉండాలంటే—మాకు పూర్వంవున్న గౌరవం, ప్రతిష్ఠ తిరిగిరావాలంటే, అది యినుమ డింపుకావాలంటే—శేషంలో ఆంధ్రులు అంటే ప్రత్యేక పాశ్చాత్యతరావాలంటే—దాని కొక సొల్యూషన్ వుంది. ఇప్పుడున్నవారిలో ఎవరికి పెత్తనం యిచ్చినా యింకొకరు ఒప్పుకోరు. ఇప్పుడు అధికారంలోవున్నవారు నా సూచనను బాగా ఆలోచించవలయు ననికోరుతున్నాను. ఇప్పుడు మంత్రిమండలిలోవున్న వారంతా రాజీనామాయిచ్చి. 20 జిల్లాలకూచెందిన 20 మంది మహిళలతో మంత్రి మండలిని ఏర్పాటు చేయించి వారికి పరిపాలనా భారం అప్పగించితే యీ పరిస్థితి అంతా చక్కబడుతుంది. స్త్రీది చల్లని మనస్సు; మాతృహృదయం; బిడ్డలను ఏ విధంగా చూసుకోవాలో ఆమెకు బాగా తెలుసు అందులోనూ, ముఖ్యంగా యీ ఉద్యమంలో స్త్రీలయొక్క హృదయాలు చాలాగాయపడ్డాయి దానిని Compensate చేయాలంటే—మాతృమూర్తులైన స్త్రీలకే యీ పరిపాలన అప్పగించినట్లయితే అన్ని వైమనస్యాలూ దూరం కావడానికి వీలవు తుంది. అందువలన, యీ రాష్ట్రం బాగుపడాలంటే—20 జిల్లాలకూచెందిన 20 మంది సోదరీమణులద్వారా పరిపాలన చేయిస్తే బాగుంటుందని మనవిజేస్తున్నాను. ఈ విషయాన్నిగూర్చి ఆలోచిస్తారని ఆశిస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—20 మంది లేరు గదా ?

శ్రీ ఆర్. మహానంద :—వారు మంత్రి పదవి యిస్తానంటే నేను రాజీనామా చేస్తాను. నా నియోజకవర్గంనుండికూడా రాజచ్చును.

శ్రీ కె. సిహెచ్. శ్రీరంగయ్య :—అధ్యక్షా, ఈ తెలంగాణా సమస్యపైన చాలామంది మిత్రులు—పెద్దలు, రాజకీయ వాదులు—మాట్లాడారు. అయితే యీ సమస్య ఎప్పటినుంచి బయలుదేరినది ? అనేవిషయం మనం కొంచెం ఆలోచించవలసి వున్నది తెలుగువారం అంతాకలిసివుండాలని, ఒక రాష్ట్రంలోవుండాలనే భావనతో మనం పదరానునుండి విడిపోయి ప్రత్యేకంగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం తెలుగువారంతా ఒకేత్రాటిపై నడవాలని యీ విధంగా ఏర్పాటు చేసుకున్నాం అప్పటి పరిస్థితులలో . సర్దార్ వల్లభాయ్‌పటేల్‌గారివలన—యీ తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రలో చేర్చుకున్నాం. అప్పట్లో తెలంగాణా చాలా వెనకబడివుంది. వారికి మనం కొంతవరకు సహాయంచేయాలనే దృక్పథంతో పెద్దలు అంతా ఒక ఒడంబడిక చేసుకున్నారు. శ్రీబాగ్‌పాక్ట్ ప్రకారంగా రాయలసీమనుకూడా అభివృద్ధిచేయవలయుననే నిర్ణయం వున్నది. ఆ విధంగా 12 సంవత్సరాల పరిపాలవసాగింది అప్పట్లో తెలంగాణా రిజినల్ కమిటీ అని ఒకటి ఏర్పాటుచేశారు ఆ రిజినల్ కమిటీ యీ 12 సంవత్సరాలలోనూ-యీ ప్రాంతానికి సంబంధించిన సర్‌ప్లసెస్, యితర విషయాలను ఎందుకని బాధ్యతతో ఆలోచించలేదు? అప్పుడు ప్రభుత్వాన్ని ఎందుకని అడగలేదూ, అని నేను ప్రశ్నిస్తున్నాను. అప్పుడు చెన్నారెడ్డిగారుకూడా మంత్రిగా పరిపాలన చేశారు; కొండా లక్ష్మణ్ బాపూజీగారుకూడా మంత్రిగా పరిపాలన చేశారు; అధికారంలో వుండికూడా వారు ఎందుకని ఆ విషయాలు ఆలోచించలేదు. ఇప్పుడెందుకని అరాచకాన్ని, హింసాకాండను సృష్టించవలసి వచ్చింది. ఇప్పుడెందుకని యీ అల్లకల్లోలం. స్కూల్సు, కాలేజెస్ మూసివేశారు. ఈ ప్రాంతంలో పని చేసేవారు ప్రాణాలతోసహా బయటపడితే చాలుననే పరిస్థితి దీర్ఘడించి. ఎందువలన యిటువంటి పరిస్థితులను కల్పించవలసివచ్చింది? మనమంతా కలిసి కూర్చుని పరిష్కరించుకుందామనే ఆలోచనకూడా లేకపోయిందే! కాబట్టి—నేను వారికి మనవిజేసేది ఏమంటే—'ప్రత్యేక తెలంగాణా' అనేదానిని మానుకుని, ఐక్యతగా మనమంతా కలిసికట్టుగా వుండడానికే పని చేయాలని చేబుతూ నేను యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ వి. ఎన్. గౌడు (నాగర్ కర్నూలు):—అధ్యక్షా, తెలంగాణా ఉద్యమం పలు విధాలుగా సాగుతున్న రోజుల్లో సమైక్యత అనే పేరుతో ఒక సమావేశం ఏర్పాటయింది—నాగర్‌కర్నూలులోని—నియోజకవర్గం. అక్కడ సమావేశం జరుగుతుందని మేము అనుకున్నాం—కాని, ఈ తెలంగాణావాదులు కొందరు ఆ సమావేశం జరుగకుండా వుండడానికి చేసిన ప్రయత్నం గురించి క్లుప్తంగా వివరిస్తాను. ఎవరి అభిప్రాయాలను వారు స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం ప్రజాస్వామ్యంలో వుంది. కాని, జరుగుతున్నది ఏమిటంటే—తెలంగాణాకు వ్యతిరేకంగా మాట్లాడేవారు తెలంగాణాలో వుండకూడదని, మాట్లాడకూడదని, బ్రతకకూడదని, బ్రతకడానికి హక్కులేదని, అందుకుగాను దౌర్జన్యాలకు తోనుచేసిన పరిస్థితులు చాలా వున్నాయి. తెలంగాణావారు ఆంధ్రప్రాంతంవారియొక్క డబ్బునుగాని, ఆస్తులనుగాని ఆశించనిది లేదు. మాకంటే వారు చాలా ముందు వున్నారు; అనుభవం వున్నవారు; మాలో యింకా సోమరితనం పోలేదు; మాలో యింకా ఔదరికం పోలేదు; ఎట్లా బ్రతకాలో మేము యింకా నేర్చుకోలేదు. యదార్థ పరిస్థితిని చెప్పుకోవడం తప్పు అని నేను

అనుకోవడంలేదు ముఖ్యమంత్రిగారిని — ప్రభుత్వంయొక్క అభిప్రాయం — యీ జరుగుతున్న పరిస్థితి వివరించమని మేము వెళ్ళి కోరడము, దానికి వారు అంగీకరించడము, ఆ సమావేశాన్ని ఏర్పాటు చేయటము జరిగింది. 24 గంటలకు ముందు, మాకు, యిక్కడ మీటింగు జరపడానికి వీలులేదు అనే అభిప్రాయంతో 3 వేలమంది విద్యార్థులను, తరువాత ఒక వెయ్యిమంది కార్యకర్తలను గ్రామంలోకి పంపించడం జరిగింది. ఏ పరిస్థితులలోకూడా గ్రామంలో ప్రజలు బయటకు వచ్చి, మీటింగుకు attend కాకుండా చేస్తామని, ఎన్ని విధాలుగా దౌర్జన్యం చేయడానికి వీలు వున్నదో అన్ని విధాలుగా ప్రయత్నం చేయడం జరిగింది లా అండ్ ఆర్డరు ఫెయిలు అయింది. పోలీసులు పట్టణాలలో చూచేవారేగాని, గ్రామాలలో జరుగుతున్నదానిని అరికట్టలేకపోయారు. ఒకవేళ తెలంగాణా వచ్చి యిటువంటివారి చేతిలోకి ప్రభుత్వం వస్తే ఇక సామాన్యవ్యక్తికి స్వేచ్ఛ వుంటుందా, బ్రతికే హక్కు వుంటుందా, వీరు బ్రతకనిస్తారా అనే విషయం ఆలోచించాలని ఆంధ్ర సోదరులకు మనవిచేస్తున్నాను. స్వతంత్రపార్టీవారు ఒకటి ఆశిస్తున్నట్లుగా కనుపిస్తోంది. అందుకే తెలంగాణావారు మా పార్టీలోకి — అపోజిషనులోనికి వచ్చేయండి, ప్రభుత్వాన్ని ఓడగొట్టి సెపరేటు స్టేటు యిస్తాము అంటున్నారు.

శ్రీ వి. రత్నసభాపతి :— ఆ మాట ఎవరు అన్నారు?

శ్రీ వి. ఎన్. గౌడు :— నిన్న బుచ్చి అప్పారావుగారు యీ సమావేశంలోనే వారి అభిప్రాయం చెప్పారు. నేను విన్నాను తెలంగాణావాదులు అపోజిషనులో కలిస్తే మేము ప్రభుత్వాన్ని ఓడగొట్టి తెలంగాణా స్టేటు యిస్తాము అని అన్నారు. నేను సరిగానే విన్నాను. నేను తెలంగాణావాదిగా కాకుండా, సమైక్యతావాదిగా మనవి చేది ఏమంటే — మేము ఎవరి ఆస్థినిగాని, ప్రభుత్వాన్నిగాని, ఆధిపత్యాన్నిగాని ఆశించడంలేదు. మేము వెనుకబడినతనం గలవారము. ఆంధ్రప్రాంతంవారిని చూచి నేనేర్చుకొనవలసినది చాల వున్నది వారివలన మేము లాభపడవలసినది వున్నది. తెలంగాణాలో వీదలకు సహాయపడే మార్గాలు వారివల్ల మాకు లభించవలసినవి వున్నాయి. అవి మాకు వస్తాయని ఆశించాము, అంతే. అక్కడ మేము పెట్టిన మీటింగు జరగడానికి వీలులేకుండా చెప్పరాని దారుణంగా ప్రజలను హింసించారు. వీదప్రజానీకం గ్రామాలనుంచి వస్తుంటే వారి గుడ్డలు విప్పి, కొట్టి బాధించడం జరిగింది. రాళ్ళతో కొట్టినా అన్నిటికి ఓర్చి 15 వేలమంది ఆ సమావేశానికి వచ్చారు. ఇంకొక 15 వేలమంది గ్రామాలలోనే వుండిపోయారు, మేము లారీలు పంపించడానికికూడా వీలులేకపోయింది. అప్పుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతుంటే చెప్పాను. 25 మైళ్ళనుంచి తండోపతండాలుగా ప్రజలు నడిచివస్తున్నారు. ఇప్పుడు కొంతమంది ఆంధ్రసోదరులు నూటికి నూరుపాళ్ళు తెలంగాణావాదులే వున్నారు. అందరూ అదే అభిప్రాయపడుతున్నారు అని చెప్పడం తప్పు. ఆ విధంగా కొందరి అభిప్రాయం మాత్రమే వున్నది. నారాయణగారు మాట్లాడారు. గ్రామాలలో జరుగుతున్న విషయాలు మా సోదరులకు తెలియవు, పట్టణాలలో వుండడంవల్ల యిక్కడ ఏమి జరుగుతుందో తెలుసుగాని గ్రామాలలో మర్యాదగా తలెత్తుకుని తిరిగే పరిస్థితి మాకు లేదు. మమ్ములను ఏవిధంగా అణగద్రొక్కుతున్నారో, ఏ విధంగా బ్రతకనివ్వడంలేదో

తెలంగాణా గ్రామాలలో చూస్తే తెలుస్తుంది, తెలంగాణా వస్తే, నైజాము ప్రభుత్వంలో ఆయన ఆశ్రయం పొంది లాభపడిన వ్యక్తులచేతికి అధికారం వస్తే మాకు చాలాఅన్యాయం అవుతుందని మనవిచేస్తున్నాను. ఆంధ్రసోదర సభ్యులుగాని, ఆంధ్ర ప్రజలుగాని ఓర్పుతో, సహనంతో జరిగినదానినంతా భరించినందుకు సమైక్యతావాదుల తరపున, తెలంగాణా సభ్యుల తరపున మా మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌నుంచి తెలంగాణా విడిపోతే మిగతా భాగాన్నే ఆంధ్ర రాష్ట్రంగా అభివృద్ధి చేసుకోవచ్చునని కొంతమంది ఆంధ్ర శాసన సభ్యులు అభిప్రాయపడుతున్నారు. కాని, అది పొరపాటు అభిప్రాయమను కుంటాను. ఆంధ్రుల గురించి ఒక అభిప్రాయం వున్నది. ఎప్పుడూ పైన వుండే వారిని క్రిందకు దింపేవారు ఆంధ్రులే. ప్రకాశంగారిని ముఖ్యమంత్రి పదవినుంచీ, భోగరాజు పట్టాభి సీతారామయ్యగారినీ—ఇటువంటివారిని కూలద్రోసినది ఆంధ్ర ప్రజలేనని తెలియటంలేదు ఇప్పుడు తెలంగాణా విడిపోతే, రాయలసీమవారుగాని, వైజాగ్‌వారుగాని వేరే కావాలని అడగవచ్చు. ఇది ఎంతవరకు వస్తుందంటే జిల్లాల వారీగా రాష్ట్రాలు కావాలనే పరిస్థితివరకూ వస్తుంది. ఈ ఉదయం కొందరు సభ్యులు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు యీ సభ్యులను ఏదో చేశారు అనకుండా రహస్య బాలెట్ పెట్టాలని చెప్పారు. వారికి నేను మనవిచేస్తున్నాను బ్రహ్మానందరెడ్డిగారి దయాదాక్షిణ్యాలమీద మేము గెలిచి రాలేదు. బ్రహ్మానందరెడ్డిగారికి అభిమానులైన వారిని ఓడించి మేము రావడం జరిగింది. బ్రహ్మానందరెడ్డిగారుగాని, సంజీవరెడ్డి గారుగాని, సంజీవయ్యగారుగాని గోదావరిప్రవాహంలో కొట్టుకుపోతే మాకు అభ్యంతరం లేదు, కాని మేము కోరేది రాష్ట్ర సమైక్యత. లీడరు షిప్పులు, మంత్రిపదవులు కాదు మేము కోరేది. సామాన్య ప్రజాభీకం ఇదే అభిప్రాయంతో వున్నదని మనవి చేస్తున్నాను. నేను చెప్పవలసిన విషయాలు చాలా వుండె. కాని నాకు చివరిలో ఇప్పుడు అవకాశమిచ్చినందువల్ల మరచిపోయాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—వారి సొంత అభిప్రాయాలైతే వుంటాయికాని, వారూ వీరూ చెప్పిన అభిప్రాయాలైతే వుంటాయా?

మిస్టర్ స్పీకర్ :—గోవర్ధనరెడ్డిగారికి వున్న ధైర్యసాహసాలు వారికి లేవు పాపం.

శ్రీ వి. ఎన్. గౌడు :—లేవు నాకు. ఇటువంటి మహానుభావుల చేతులలోకి ప్రభుత్వం వస్తే సామాన్య వ్యక్తికి బ్రతికే హక్కే వుండదని మనవిచేస్తున్నాను. మా మహబూబ్‌నగర్ జిల్లాలో దొరల సామ్రాజ్యం, దేశముఖుల సామ్రాజ్యం. వారి పెత్తనాలు ఏ విధంగా నడుస్తున్నాయో నేను మచ్చుకు ఒక విషయం చెబుతాను. 15 సం.ల నుంచి ఆ జిల్లా నాయకత్వం—ఏలుతున్నవారు ముగ్గురు బ్రదర్స్. ప్రజా సమితి ఉపాధ్యక్షుడు ఒకరు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు జనరలు సెక్రటరీ ఒకాయన, తెలంగాణా కాంగ్రెసు జనరల్ సెక్రటరీ ఇంకొకాయన. వీరు ముగ్గురూ బ్రదర్స్. ఇటువంటి పద్ధతులలో మాకు బ్రతికేహక్కు వున్నదా? ఇటువంటివారికే బ్రహ్మానంద రెడ్డిగారివంటి పెద్దల సహాయం, సంజీవయ్యగారి సహాయం, సంజీవరెడ్డిగారి సహాయం లభిస్తుంది కాని మాకు ఎక్కడిది?

మిస్టర్ స్పీకర్ :—ముగ్గురు బ్రదర్స్ ముగ్గురినీ సపోర్టు చేస్తున్నారన్నమాట కాబట్టి ఎవరు అధికారంలో వున్నా వారే పలుకుబడి కలిగి వుంటారు.

శ్రీ వి. ఎన్. గౌడు :—వారే వుంటారు మిగతావారు బ్రతికే హక్కులేదు. తెలంగాణాకు అన్యాయం జరిగిందనిగాని, జరగవలసిన న్యాయం వుందనిగాని నేనూ ఒప్పుకుంటాను. ఈ విషయంలో తెలంగాణా సోదరులు చెప్పినది నేను కాదు అనడం లేదు. వీటిని సర్దుబాటు చేయడంలో కొన్ని అడ్డంకులురావడం దరదృష్టం కొండా లక్ష్మన్‌గారూ, రాజమల్లుగారూ చెప్పిన అభిప్రాయాలు మీరంతా యోచించదగినవి, విధిలేక. ఇటువంటివి అపులుజరగడంలేదనే ఉద్దేశంతో, సెపరేషను అడుగుతున్నామే కాని మేము ఆ అభిప్రాయంలో లేపుని చెప్పినందుకు నా కృతజ్ఞత. గోవర్ధనరెడ్డిగారు కూడా మార్చివరకూ నేనుకూడా ఇంటిగ్రేషనును బలపరచినవాడనే అన్నారు. తెలంగాణా ప్రాంతానికిగాని, రాయలసీమకుగాని, సర్కార్సుకుగాని—మన రాష్ట్రంలో ఏ ప్రాంతానికీకూడా అన్యాయం జరగకూడదనేదే మా అందరి అభిప్రాయం. జరిగిన దానికి నేను చింతిస్తున్నాను. కొందరు పెద్దమనుషులు, లీడర్లు గోడలపైన వ్రాసిన వ్రాతలు వారి అభిప్రాయాలు తెలుపుతాయని అనడం, సంజీవయ్యవంటి పెద్ద మనిషి ఆంధ్ర రాష్ట్రం ఆంధ్రులకు తెలియకుండానే వచ్చేసింది, అందరూ అరాచకం చేస్తున్నారు అని భాష్యం చెప్పడం, చెన్నారెడ్డిగారు ఫారిన్‌లో రోడ్డపైన అడ్డాలు పెట్టలేదా, లేదరును ఆ విధంగా చేయలేవా అని, ఇక్కడ రోడ్లమీద ఆటంకాలు కలిగించడంవంటివి చేయించి యీ ఉద్యమాన్ని తప్పుత్రోవలో పెట్టించడం విచారకరమైన విషయం ఇటువంటప్పుడు లీడర్సుపైన విశ్వాసం పోతుంది, వీరంతా గోదావరీ ప్రవాహంలో వెళ్ళిపోతే మనం సురక్షితంగా బ్రతకవచ్చుననిపిస్తోంది ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులకు నా మనవి ఏమంటే—ఇక్కడ జరుగుతున్న దురాచారాలు, దుర్భాషలు, చెడువ్రాతలు మానవత్వంలేనివాడు చేసినవి. అందరూ ఇట్లాగే వుంటారనే అభిప్రాయపడకుండా, యీ జరిగినదానిని మనసులో పెట్టుకోకుండా ఛ ఇది మాకు ఎందుకు అని దూరం వెళ్ళిపోకుండా కలిసివుండాలని మనవిచేస్తున్నాను. కొంతమంది, ఆంధ్రులు విసిగి, వేసారిపోవాలని చేస్తున్న కార్యక్రమాలుకూడా ఇంకా కొన్ని వున్నాయి. ఇంకా కొన్నింటిని మీరు వినవలసి వుంటుంది. ఆంధ్రచరిత్రను సమైక్యతను కాపాడదలచుకుంటే ఇటువంటి నిష్ఠురాలను మనం తొందర పడకుండా విసిగి వేసారకుండా గమనించి మన సోదరులు ఎవరైతే దూరం అవుతున్నారో వారిని దగ్గరకు తీసుకురావడానికి సక్రమమైన వాతావరణం కల్పించి దీనిని కాపాడడానికి శాయశక్తులా ప్రయత్నంచేస్తారని ఆశిస్తూ మీ అందరికి నమస్కారాలు చెబుతున్నాను.

శ్రీ సి. సుబ్బారాయుడు :—అధ్యక్ష, ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా భారత దేశం మొత్తంపై కలవరపరచే తెలంగాణా సమస్య గురించి చాలా మంది పెద్దలు, మిత్రులు మాట్లాడారు

శ్రీ పి గోవర్ధనరెడ్డి :—కొంచెం మా దిక్కు మాట్లాడండి.

శ్రీ సి. సుబ్బారాయుడు :—నై తెలంగాణా అంటానులే.

మిస్టర్ స్పీకర్ :—దానికి కూడా కాన్వాసింగా?

శ్రీ సి వి. కె. రావు :—మోస్టు డామేజింగ్, సర్.

శ్రీ సి. సుబ్బారాయుడు :—విషయాలన్నీ చాలామందికి తెలుసు. ఆంధ్ర ప్రదేశ్ ఏ ప్రాతిపదిక్‌పై ఏర్పడింది. పెద్దమనుష్యుల ఒప్పందం అనుకోండి, రాజ్యాంగం క్రింద కొన్ని హక్కులు అనుకోండి, వారికి ఇచ్చే ప్రాతిపదిక్‌పై మనం ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుచేసుకున్నాము. తమకు తెలుసును. ఆంధ్ర ఉద్యమం ప్రారంభమైనప్పుడు రాయలసీమలో చాలామంది పెద్ద నాయకులకూడా మన ప్రాంతాల నుంచి ఏ రకంగా సర్కారు జిల్లాలవారిని గురించి సందేహాలు, అనుమానాలు ఉన్న సంగతి, వాటిని తీర్చడానికి శ్రీ బాగ్ ఫాక్టు అనేది ఒకటి ఏర్పరచి నమ్మకం కలుగ చేసి విశ్వాసం పొంది తదుపరి పొట్టి శ్రీరాములు త్యాగంవల్ల ఆంధ్ర రాష్ట్రాన్ని సంపాదించుకున్నాము.

శ్రీ సిహెచ్. నాగయ్య :—పొట్టి శ్రీరాములు త్యాగంవల్ల అంటే మాకు బాధగా ఉంది. తరుచు వస్తూ పోతూండడంవల్ల చూస్తూంటాము. సూర్యాపేటలో పొట్టి శ్రీరాములుగారి విగ్రహం మెడవరకు తలకాయ లేపివేసారు సూర్యాపేటలో దానిని నీసరీగా చూస్తున్నారు అది అట్లాగే ఉంది. అది చూసినప్పుడు ప్రతి వారు బాధ పడుతున్నారు. మంత్రులుకూడా అక్కడకు వెడుతూంటారు. వారయినా శ్రద్ధ తీసుకుని మునిసిపాలిటీ వారికి చెప్పికాని మరొక విధంగా కాని ఇనస్ట్రక్షన్సు యిస్తే బాగుంటుందని అనుకుంటున్నాను.

శ్రీ సి. సుబ్బారాయుడు :—ఆంధ్ర రాష్ట్రం వచ్చినప్పుడు అదృష్టవశాత్తు నేను కూడా మద్రాసు శాసనసభలో సభ్యునిగా వున్నాను. ఏ ప్రాతిపదికపై ఆంధ్ర రాష్ట్రం వచ్చిందో ఆ ప్రాతిపదిక అయిన శ్రీబాగ్ ఫాక్టులో కొన్ని షరతులు నెరవేరడం, కొన్ని నెరవేరకుండా పోవడం తటస్థించింది. మీకు తెలుసు. రాజధాని గురించి హైకోర్టు గురించి జరిగిన విషయాలు. ఇటువంటివేవో జరిగిపోయాయి కాని రాయల సీమ ఆర్థికాభివృద్ధికి సంబంధించినంతవరకు సీటివసరులకు సంబంధించినంతవరకు ఆ ఒప్పందంలో ఉన్న క్లాజులు నెరవేరలేదని రాయలసీమ జిల్లాలలో చాలామందికి బాధ కలిగించింది. ఈ ఒప్పందం ఉల్లంఘించారుకదా, ఏమి చేయాలి, మా కోరికలు హక్కులు రక్షించుకోడానికి అందోళన చేయాలా అనే ఆలోచన శాసన సభ్యులకే కాకుండా ప్రజలలోకూడా కలిగింది. ఆదే మోస్తరుగా తెలంగాణాకు సంబంధించి చట్టబద్ధమైన హామీలు యిచ్చారు. ఇందులో రెండే విషయాలున్నాయి—ఒకటి, యితర జిల్లాలనుంచి డబ్బు తెచ్చి తెలంగాణాలో ఖర్చుచేసి అభివృద్ధి చేయాలని వారు అనలేదు. తెలంగాణాలో వచ్చిన ఆదాయం తెలంగాణాలోనే ఖర్చు చేయాలని అన్నారు. రెండవది, సర్వీసెస్ గురించి. ఈ రెంటిపై వచ్చిన తగాదా. 10–12 సంవత్సరాలుగా ఎవరు ఏమి తప్పులు చేసినా అందరూ పంచుకోవలసిందే. అందులో ప్రభుత్వానికి సంబంధించిన పెద్దలు ఈ బాధ్యతను తీసుకోవలసిన అవసరం ఉంది సామాన్య శాసన సభ్యులకు ఈ లోతుపాతులు తెలియవని చెప్పక తప్పదు. సంజీవయ్యగారి క్యాబినెట్‌లో కూడా వైట్ పేపరు పెట్టడం జరిగింది. ఈ విషయాలు

నెరవేర్చకుండా ఉల్లంఘన జరిగిందంటే దానికి బాధ్యులు ఎవరు? ఇన్నాళ్ళు అధికారంలో వున్న కాంగ్రెసు పార్టీ, మంత్రివర్గాలు కాక వేరెవ్వరు అవుతారు? కాని సామాన్య సభ్యునికి ఇందులోని లోతుపాతులు తెలియవు. పార్టీలో యివి చర్చకు రావడం తటస్థించలేదు ఏమైనా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవలసి వుంది. సంజీవరెడ్డిగారి పైన కావచ్చు, బ్రహ్మానందరెడ్డిగారి పైన కావచ్చు—ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. ఉద్యమం ఎవరు ప్రారంభించారనేది కాదు. మొట్టమొదట పాకిస్తాను గురించి ఉద్యమం ఎట్లా ప్రారంభమైనది? ముస్లిములు మెజారిటీగా వున్న రాష్ట్రాలలో ప్రారంభం కాలేదు. మైనారిటీగా ఉన్న రాష్ట్రాలనుంచే ప్రారంభమైనది. ఆంధ్రప్రజల రాజకీయచరిత్ర తీసుకోండి. గవర్నరుగా ఉన్న త్రివేదీగారు అదిగే వారు బాగా డెవలప్ అయి సస్యశ్యామలమయిన ప్రాంతంలో కమ్యూనిజం ఏ విధంగా పెరుగుతున్నదని అడిగేవారు చాలామంది శాసన సభ్యులను. కాంగ్రెసులో ఆనాటినుంచి ఉండే మురా రాజకీయాలవల్ల సుందరయ్యగారు మిగతా కమ్యూనిస్టులు సోదరులుగా ఉండే మిత్రులందరు కాంగ్రెసు సిద్ధాంతాలపై విశ్వాసం ఉండి కాంగ్రెసులో త్యాగాలు చేసినవారు బయటకు పోయారు. పట్టాభి సీతారామయ్యగారు కావచ్చు, కళా వెంకటరావు గారు కావచ్చు.

శ్రీ జి. శివయ్య :—కాంగ్రెసులో గ్రూపు తగాదాలున్నాయి కాబట్టి కమ్యూనిస్టులు కాంగ్రెసు నుంచి బైటకు పోయారని వారంటున్నారు. మేము నమ్మిన సిద్ధాంతాల కారణంగా బైటకు వచ్చాము కాని గ్రూపు తగాదాలవల్ల కాదు హి ఈజ్ రిప్రజెంటింగ్ ఇన్ ఎ రాంగ్ వే.

శ్రీ సి. సుబ్బారాయుడు :—శివయ్యగారికి తెలియకపోవచ్చును. అనాటి రాజకీయ పరిస్థితులను బట్టి చెబుతున్నాను. ఇది సత్యం.

శ్రీ జి. శివయ్య :—సిద్ధాంత రీత్యా బైటకు పోయాం అనేది దృష్టిలో పెట్టుకోవాలి.

శ్రీ సి. సుబ్బారాయుడు :—అనాడు కాంగ్రెసుకు రెడ్డిసేవరులో మెజారిటీ ఉంది. కాని ప్రకాశంగారు ఎందుకు ముఖ్యమంత్రి అనారు? 1952 లో జరిగిన అనుభవం దృష్టిలో పెట్టుకుని పరిస్థితులకు అనుగుణంగా ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడవలసిన అగత్యం ఏర్పడింది. అందుకే జవహర్లాల్ నెహ్రూగారు కూడా ప్రకాశం ఆధ్వర్యం క్రిందనే రాష్ట్రం ఏర్పడాలని ప్రకాశంగారు ముఖ్యమంత్రిగా ఉండాలని చెప్పారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు జీవన మరణ సమస్యగా ఉన్న దానిని గురించి చాలమంది మిత్రులు మాట్లాడుతూ ఉంటే రాజకీయ ఉపన్యాసములు చేస్తూ ఉంటే అసలు ఈ సమస్య ఎక్కడ. దీనికి మార్గం ఏమిటి అనే దృష్టితో కాకుండా దీనికి బాధ్యులు అంతా కాంగ్రెసు వారు, కాకపోతే స్వతంత్ర పార్టీవారు, లేకపోతే చెన్నారెడ్డిగారు, లేకపోతే యింకొక స్వార్థపరులు, మంత్రి పదవులు లేనటువంటివారు అని ఈ రకంగా ఉపన్యసించుకుంటూ ఉంటే దీని పరిష్కారానికి దోహదం కలుగచేస్తున్నామా లేకపోతే క్లిష్టంగా చేసేవారం అవుతామా అనేది ఆలోచన చేయాలి. ఎందుకంటే ఈ పరిస్థితిలో ఎవరు బాధ్యులైనా కావచ్చు ఒకటి చెప్పక తప్పదు 9 మాసాలుగా ఉద్యమం సాగుతూ ఉంటే అది చెన్నారెడ్డిగారు కావచ్చు, శ్రీ కొండా లక్ష్మణ బాపూజీగారు

కావచ్చు, స్వార్థబుద్ధితో కావచ్చు. ఒకటి అడుగుతున్నాను. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు గాని మంత్రివర్గం అంతాగాని ఏమి చేశారు? ఆంధ్రులు అనేటటువంటివారు రాజధానిలో ఆంధ్రులమని చెప్పుకుని తల ఎత్తుకుని తిరిగే అదృష్టం కలగకుండా తలవంచుకుని తిరిగే గతి ఎట్లా పట్టింది? దానికి బాధ్యత ఎవరిది? ప్రభుత్వానిది కాదా? మనందరిది కాదా? మనం ఏమి చేయగలిగాము ఉద్యమాన్ని అణచగలిగామా? లేకపోతే ప్రజానీకాన్ని ఒప్పించగలిగామా? నచ్చచెప్పగలిగామా? లేదే. ఈనాడు చేయలేక పోతున్నాము. ఎందుకోసం ఈ నగ్నసత్యం గుర్తించకూడదు? ఇప్పటికీ ఆంధ్ర ప్రదేశ్ ఐక్యంగా ఉండాలని కోరేవారిలో నేను కూడా ఒకడను. ఈ ఐక్యంగా ఉద్యమం సాగినట్లయితే ఈ విధముగా సంవత్సరం, రెండు సంవత్సరాలు జరిగినట్లయితే రాష్ట్ర విభజన కాకుండా తప్పదు, తప్పదు అనాడు శ్రీ రాజాజీ పాకిస్తాన్ యిస్తాం ఒప్పుకోండని చెబితే ఒప్పుకోకుండా ఆయన దేశాభిమానాన్ని శంకించినటువంటి పెద్దలు రక్తపాతం అయిన తరువాత విభజనకు ఒప్పుకోక తప్పలేదు అదే గతి ఆంధ్రప్రదేశ్‌కు పట్టకుండా ఉండాలని కోరుతున్నాను. ఈ ఉద్యమాన్ని ఏదో సర్దుబాటు చేస్తామంటే రేపు బ్రోద్దున్న మరొక సంవత్సరానికో రెండు సంవత్సరాలకో మరొక ఉద్యమం రాకుండా ఉంటుందనే హామీ యివ్వగలరా అని లచ్చన్నగారు మాత్రమే కాకుండా ఆంధ్ర ప్రాంతంలో చాలమంది అడిగారు కాలహరణం చేస్తే సమస్యను పరిష్కారం చేయకపోతే ఆంధ్రప్రదేశ్ మొత్తం దెబ్బ తింటుంది తెలంగాణా దెబ్బ తింటుంది పరిశ్రమలు పెట్టేవారు వెనక్కు పోయారు. గృహాలు అమ్ముకొని పోతున్నారు. రేపు బ్రొద్దున్న అభివృద్ధి చేస్తే ఉంటామనే విశ్వాసం నమ్మిక లేకుండా పోయింది. ఈ పరిస్థితిలో ఎన్నాళ్లు బ్రహ్మానందరెడ్డిగారు దీనిని నడుపుతారని ప్రశ్నిస్తున్నాను. ఉమించాలి వారిపైన నాకు కూడా అభిమానం ఉంది. ఏమి చేశారు? పిల్లలు చేస్తున్నారు అని అనుకున్నందు వల్ల ఫలితం కలుగలేదు. 1956 అగ్రిమెంటును మించిపోయారు; 19 జనవరి ఒప్పందంలో దానికి కూడా తృప్తి కలుగలేదే. దీనిని ఏ విధముగా పరిష్కారం చేస్తారు? అక్కడే ఉంది స్టేట్స్‌మన్ షిప్. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి మీద విశ్వాసం ఉందా లేదా అని ప్రశ్న కాదు వారు నాయకుడుగా ఉండాలా లేదా అనేది ప్రశ్న కాదు. ఆంధ్రప్రదేశ్‌ను రక్షించుకోవడం అవసరమా కాదా అనేదే ప్రశ్న. ఆ దృష్టితో ఆలోచించాలి. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తప్పుకుంటే దీనికి పరిష్కార మార్గం కలుగచేసినటువంటివారు అవుతారనే సదభిప్రాయం ప్రజానీకానికి, శాసన సభ్యులకు ఉంది. ఎందుకంటే 9 మాసాలనుంచి దీనికి పరిష్కారం కాకుండా పోవడంచేత. అదే నా అభిప్రాయం. ఆ విధముగా అన్నంత మాత్రంచేత ఉద్దేశ్యాలు అంటగట్టడం భావ్యం కాదు. సూచనగా స్వీకరించవలసినదే. ఆ విధముగా యిది పరిష్కారం అవుతుంది. ఇది ప్రజా ఉద్యమం కాదని చాలమంది చెబుతున్నారు. కాని ప్రజానీకం దగ్గరకు తెలంగాణా శాసనసభ్యులుగాని మంత్రులుగాని పోయి నచ్చ చెప్పడానికి మరల్చడానికి విద్యార్థులను మార్చడానికి ఏమి ప్రయత్నం చేశారు? ఏమి చేయగలిగారు. వారి ఉద్దేశ్యాలను శంకించడం లేదు. పరిస్థితుల ప్రభావం వారి మీద అట్లా వచ్చింది. పరిష్కారం ఆలస్యం చేస్తే యింక విడిపోవడం తప్పదేమో సందేహం కలిగింది. కనుక మైండ్ యిట్ ఆర్ ఎండ్ యిట్. దీనిని కొంత

పరిష్కారం చేయాలి. విడదీయడం అనేటటువంటిది మన చేతిలో లేదు. శ్రీ కొండా లక్ష్మణ బాపూజీగారు లేవదీసిన ఉద్యమమా, శ్రీ వి. బి. రాజుగారు లేవదీసిన ఉద్యమమా, ఉద్యోగాల కోసం పదవులు కోసం లేవదీసినదా అని అనుకోవడంలో ప్రయోజనం లేదు. ఉద్దేశ్యం ఉండవచ్చు నేను ఒకటి అడుగుతున్నాను. ఏ రాజకీయ పార్టీ అవకాశం వచ్చినప్పుడు జారవిడుస్తుంది? పార్టీని బలపరుచుకొనడానికి ఉద్దేశ్యం నెరవేర్చుకొనడానికి ప్రయత్నం చేయలేదా? వ్యక్తపు చేయడం లేదా? ఇది నగ్నసత్యం. రాజకీయవాదులలో ఉన్న దుర్గుణం యిదే. ఇది మనం అందరం ఒప్పుకోక తప్పదు. పవిత్రమైన హృదయం ఉంటే లక్ష్యమే ప్రధానమనే నిష్కామం ఉంటే దేశానికి ఈ గతి పట్టేది కాదు. రాష్ట్రానికి ఈ గతి పట్టేది కాదు. ఉన్నటువంటి రియాలిటీస్‌ను గుర్తించాలి. ప్రత్యేక తెలంగాణా కావాలన్నంత మాత్రంచేత దేశభక్తి లేదని అనుకోవడం ద్రోహి అనుకోవడం సరియైనది కాదు ప్రత్యేక తెలంగాణా కావాలని కాని ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా ఉండాలని అనుకోవడంగాని నమ్మకం ఉండవచ్చు. కాని విశ్వాసం కలుగచేసుకోవడం ఎట్లా? రేపు ప్రొద్దున్న యిటువంటి పరిణామాలు రాకుండా ఉండడం ఎట్లా? ఏదో పోలీసు బలంతో సంఖ్యా బలంతో ప్రజాస్వామ్యం నిలబెడదామంటే ఏమిటి? ప్రజాస్వామ్యం కేవలం సాధనం మాత్రమే. ప్రజల క్షేమం ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యమును చేరుకొనడానికి సాధనము. ప్రకాశంపంతులుగారిని ఆనాడు చీఫ్ మినిస్టరుగా పెట్టగలిగాము. పాకిస్తాన్ విభజన నాడు ప్రజాస్వామ్యం లేకపోయిందా? ప్రజల క్షేమానికి ప్రజాస్వామ్యం ఒక సాధన మాత్రమే. అది గుర్తించినప్పుడు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్‌ను కాపాడ కలిగిన అవకాశం ఉన్నప్పుడు వారు తప్పుకోవడం ద్వారా రాష్ట్రాన్ని కాపాడగలుగుతారని వారికి ఆ గౌరవ ప్రతిష్టలు దక్కుతాయని వారు ఆలోచించాలి. శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు రాజీనామా యివ్వపని లేదు. ఇదివరకే యిచ్చారు. తరువాత జరిగిన దాని ప్రభావం తెలంగాణా ప్రజల మీద ఏ విధముగా ఉంటుంది? దానిని సాధనంగా ఉపయోగించుకుని చిత్తశుద్ధిని శంకించడానికి అవకాశం కలుగచేస్తున్నదా లేదా అనే దృష్టితో ఆలోచించాలి. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండడమా, లేక శ్రీ చల్లా సుబ్బారాయుడుగారు శాసనసభ్యుడుగా ఉండడమా అనేది ప్రధానం కాదు. ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాడుకోవడం ప్రధానమైనది దానికి అవసరమైన త్యాగాలు తప్పక చేయాలి, త్యాగాలు చేసి తెలంగాణా ప్రజానీకానికి విశ్వాసం కలుగ చేసినప్పుడు ఐక్యత నిలుస్తుంది కాని ఎంతమంది చేయగలుగుతారనే సందేహం ఉన్నది. పరిస్థితుల ప్రభావం ఆ విధముగా ఉన్నది. వారిని తప్పు పట్టడంగాని ఉద్దేశ్యాలు శంకించడం లేదు. ప్రాంతీయ తత్వం ప్రజానీకంలో ఆ విధముగా ఉంది. ప్రత్యేక తెలంగాణా కావాలనేవారు రాజీనామా చేయాలనడం సరికాదు. ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడితే అది ఎక్కడకు పోతుందో తెలియదు. కాశ్మీరు అదే రకంగా అడుగుతున్నారు. ఎక్కడకు పోతుందో తెలుసును. అటువంటిది మనం కోరడం సవ్యం కాదు. ఇప్పటికైనా పెద్దలైనటువంటివారు చీఫ్ మినిస్టరుగారు, ఢిల్లీ పెద్దలు ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే ప్రమాదం వస్తుంది, అందుకు మనం దారి తీసినవారం అవుతాము.

(శ్రీ ఎ. పున్నారెడ్డి —గ్రామాలకు వెళ్ళలేదు ప్రజలకు చెప్పలేదని వారు అంటున్నారు. నైజాము నవాబుకు వ్యతిరేకంగా ప్రజలతోబాటు పోరాటం సలిపిన వారము. తుపాకులు తీసుకుని తగులపెట్టినప్పటికి వ్యతిరేకంగా పోరాడిన మేము ఈనాడు ప్రజలవద్దకు పోలేదంటే అది తప్పు. ఈనాడు ప్రజలు మా వెనుక ఉన్నారు.

(శ్రీ సి. సుబ్బరాయుడు :—విద్యార్థులకు ఎందుకు నచ్చచెప్పలేకపోయారు? 9 మాసాలైనది? ఇంత అవమాన పరిస్థితులు జరుగుతూ వుంటే వారు ఏమి చేయగలిగారు అని సూటిగా ప్రశ్నిస్తున్నాను.

(శ్రీ కె అంజనరెడ్డి :—అధ్యక్ష, సుమారు 9 మాసాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా ప్రాంతీయతత్వముతో జరిగిన అల్లర్లు చూసిన తరువాత దేశంలో సమైక్యతకు ప్రమాద పరిస్థితి ఎంతవున్నదో, దానికి ఎంతమంది బాధ్యులో వెంటనే కనుక్కొని పరిష్కారము చేసుకొనడానికి ప్రయత్నము చేయవలసిన పరిస్థితి దాపురించిందని అన్పిస్తున్నది. దేశములో ప్రణాళికాబద్ధముగా జరుగుతున్న కార్యక్రమాలలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు సాగించినదానిలో జరిగిన కొన్ని లోపాలవల్ల అయితేనేమి, మనము అనుకున్న అంచనాలను సాధించలేని సందర్భములో నిరుద్యోగ సమస్య అనేది దేశములో పెరగడమువల్ల ఈ ఒక్క రాష్ట్రములోనేకాదు, దేశములోని అన్ని ప్రాంతాలలోనుకూడ ఈ అసంతృప్తి కలుగుతున్నది. అట్లాగే యిక్కడకూడ యింజనీర్లు, డాక్టర్లకు ఉద్యోగాలు దొరకకపోతే అసెంబ్లి సమావేశాల సైములో ప్రదర్శనలు చేయడము, వారిని నచ్చచెప్పడములో కొన్ని లోపాలుజరిగినవి నవంబరులో ప్రాంతీయముగా కొన్ని అన్యాయాలు జరిగినవి అని బయటకు వచ్చినతరువాత దానిని ఆసరాగా తీసుకుని విద్యార్థులు ఒక నినాదమును తీసారు. ప్రాంతీయముగా జరిగిన అన్యాయాల పరిష్కారానికి, హక్కులను సాధించడానికి ఉద్యమము తీస్తామని బయలుదేరారు. ఆంతవరకు దీనికి ఎవరైతే కారకులుగా వున్నారో, ఎవరైతే భాగస్వాములు రాజకీయాలలో వున్నారని అనుకున్నామో వీటిని సరిచిద్దవలసిన బాధ్యత వున్నదానిని విస్మరించి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడము జరిగింది. విద్యార్థులను నిరుద్యోగులను రెచ్చగొట్టడానికి ప్రయత్నము చేయకుండా వుండివుంటే యిటువంటి పరిస్థితులు దాపురించివుండేవి కావు. త్యాగము అనేది విద్యార్థులలో మూర్తీభవించే శక్తి. వారు స్వార్థముతో పనిచేసేది లేదు ధ్యేయము సాధించడానికి ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడతారు ఒకప్పుడు సమైక్య ఆంధ్రప్రదేశ్ కావాలని చెప్పినవారే దానిని ఆసరాగా తీసుకొని ప్రత్యేక తెలంగాణా కావాలని చెబుతున్నారు. ఇక్కడ అసెంబ్లీలో సమైక్యత కావాలని చెప్పడము, యిక్కడనుంచి బయటకు వెళ్ళినతరువాత అల్లర్లు చేయండి, బ్రహ్మానందరెడ్డిగారు దిగడానికి గట్టి ప్రయత్నము చేయాలని ప్రోత్సాహము చేయడము, అన్ని విధాలా సాయము చేస్తామని చెప్పడము ఆ విధంగా వారిని రెచ్చగొట్టడము జరిగింది యింత ఉద్యమము పెరిగిన తరువాత దీనికి మేము కారకులము అని వారు చేసిన తప్పులను క్షమించాలని కోరడము పోయి, మేము నాయకత్వము వహిస్తాము, ఈ తప్పులు, అన్యాయాలు జరిగినవి, దానికి బాధ్యులు ఆంధ్రులు, వారిని శిక్షించాలి, ప్రత్యేక తెలంగాణా వస్తేనే సాధ్యము అనే పద్ధతిలో చెప్పడము జరిగింది. నేను యిక్కడకు వచ్చినప్పుడు వారు పెడుతున్న పోస్టింగులకు

అచెండు అయి వింటూ వుంటే చాలా బాధాకరముగా వుండేది. ప్రజలను విపరీతంగా రెచ్చగొట్టారు. అసలే కోతి, ఆ కోతికి పుండు అయినది, దానికి కల్లు త్రాగించారు, ఆ పుండుమీద కారము చల్లితే ఏ పద్ధతిలో ప్రవర్తిస్తుందో ఆ పద్ధతిలో వీరు అన్ని రకాలైన ఆశలుచూపి, తెలంగాణా ఏర్పడితే ఈ కొలనీలు అన్నీ మీకే దొరుకుతాయి, ఈ స్థలాలు మీకు ఉచితముగా దొరుకుతాయి అని చెప్పడము జరిగింది. సంబంధ బాంధవ్యాలు కలిగి అన్నదమ్ములవలె వున్న తెలుగు జాతిని విడదీయడానికి ప్రయత్నము చేయడము అంటే అది క్షమించరాని విషయమని మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా పరివర్తన కావాలి. సమైక్యతను కోరాలి అందరము ఒకే త్రాటిపైన నడిచే మార్గము చూడాలి. తప్పులు చేయడము సహజము. చేసిన తప్పులను పరిష్కరించుకొనడములోనే గొప్పతనము వుందని గాంధీజీ చెప్పారు. చేసిన తప్పును ప్రజలముందు ఒప్పుకొని దానిని సరిదిద్దుకొంటే అంతకంటె గొప్పదనము మరి ఏమీ లేదని చెప్పారు. యిన్ని అరాచకాలు జరిగితే వారికి ఏమీ సంబంధము లేదని, ఎవరో చేశారని అంటున్నారు. తాను చెప్పిన అహింసా పద్ధతులలో ఉద్యమము నడవకపోతే ఉద్యమమును నిలిపివేయాలని ఉత్తర్వులు యిచ్చేవారు గాంధీజి. అలా యిచ్చి దాని కొరకు వారు నిరసన వ్రతము చేసేవారు. గాంధీజీ చెప్పినపద్ధతులలోనే మా అసంతృప్తిని తెలియపరచడానికి ఉద్యమము సాగిస్తున్నామని చెప్పి- బస్సులను కాల్చివేయడము, యిళ్ల తగలబెట్టడము, దోపిడీ చేయడము జరిగినవి యిదేనా శాంతియుత పద్ధతులు. అన్యాయాలు జరిగినవి అన్నారు. అవి ఏమిటో మాకు అర్థము కాలేదు. నవంబరు సమావేశములో ఈ ప్రశ్న ఉత్పన్నమయ్యేవరకు తెలంగాణా ప్రాంతానికి వున్న రక్షణలు అమలు జరుపుతున్నారు, బాగానే జరుగుతున్నది. మన సోదరులు బాగుపడుతున్నారు అని అనుకున్నాము కాని జరిగిన విషయాలు ఎప్పుడూ మా దృష్టికి తీసుకొనిరాలేదు. తెలంగాణారక్షణలు మొదట 5సంవత్సరాలు పొడిగించారు మరల 5 సంవత్సరాలు పొడిగించారు. ఈ ఒక్క రాష్ట్రములోనే ఈ విభేదము బాగా లేదు, మనలను దగ్గరకుతీసుకురాదు, అందువల్ల ఈ 5 సంవత్సరాలలో వారి సమస్యలను పరిష్కరించాలని నవంబరు సమావేశములో చెప్పడము జరిగింది. దానిని అందరూ సమైక్యంగాఒప్పుకొన్నారు కాని స్వార్థప్రయోజనాలకు ఈ అనకాళాన్ని ఉపయోగించుకోవడం ఎంతో బాధగా వున్నది. ఇప్పటికైనా పరివర్తన చెంది, చేసిన పొరపాటును సరిదిద్దుకొని, రాష్ట్ర భవిష్యత్తుదృష్ట్యా సమైక్యతకు కృషి చేయాలని మనవిచేస్తున్నాను. సర్ప్లస్‌కి సంబంధించి రెండవ ప్రణాళికలో వచ్చిన మొత్తము 22 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టారు. తరువాత వచ్చినది ఖర్చుపెట్టడానికి సిద్ధముగా వున్నామని అన్నారు. హైదరాబాదు నగరము పారిశ్రామికముగా ఎంతో అభివృద్ధి చెందుతున్నది హైదరాబాదు గర్వించదగిన కేంద్రముగా తయారవుతుందని అనుకొన్నాము. అటువంటి పరిస్థితులలో పబ్లిక్ సెక్టారులో తెలంగాణా ప్రాంతములో 75.5 కోట్లు, ఖర్చుపెడితే ఆంధ్రప్రాంతములో 18.5 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. ప్రైవేటు సెక్టారులో 150 కోట్లు ఖర్చుపెట్టి 30 వేల మందికి ఉద్యోగాలు కల్పించటానికి ప్రయత్నించినా కూడా అన్యాయం జరుగుతున్నదంటే ఎవరు బాగుపడుతున్నారో చెప్పలేం. ఎవరు బాగుపడినా సమిష్టి కుటుంబములోని వారమే. అసలు మొట్టమొదట ఈ తప్పు చేసింది ఎవరు?

ఈ ప్రాంతం విద్యా విషయంలో వెనుకబడింది కాబట్టి దాగుచేయటానికి యిక్కడ జిల్లా పరిషత్తులు ఏర్పడిన తరువాత వేలకువేలు టీచర్స్‌ను అక్కడ్నుంచి తీసుకురావటం జరిగింది. ముల్కీ-సర్టిఫికెట్లను సృష్టించారు. 67 వరకు రాయలసీమలో గుంటూరు ప్రాంతంనుండి వచ్చిన ఉపాధ్యాయులు చాలామంది వున్నారు ఇప్పుడక్కడ నిరుద్యోగులు ఎక్కువగా వున్నారు కనుక వారు వెళ్ళిపోవాలనటం ఎంతవరకు న్యాయమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

In order to increase the installed capacity and meet the deficit to some extent, the following generation schemes are proposed :—

(1)	Nagarjunasagar Pumped Storage Scheme	. 100 MW
(2)	Ramagundam 'C' Station	.. 440 MW
(3)	Kothagudem IV Stage	.. 220 MW
(4)	Andhra Power House at Balimela Dam	30 MW

But the benefits from the above schemes will not accrue in the Fourth Plan due to limitations of finance. Srisailam Project is also not likely to materialise before the middle of the Fifth Plan as there is going to be considerable slow down in the pace of progress of this scheme due to shortage of funds during the whole of the Fourth-Fivs Year Plan period.

8. Measures taken to meet the deficit :

The Andhra Pradesh State Electricity Board has reached an agreement with the Mysore State Electricity Board for supply of Sharavathi power at Hampi to the extent of 50 MW of power from December 1969 onwards. The Madras State Electricity Board has also agreed to supply 50 to 100 MW of power to this State. In order to meet the power needs of this State, the Government are also considering the following measures .—

(1) Establishment of a Nuclear power Station at Somasila near Srisailam in this State , and

(2) Sharing of power from Kalpakkam Nuclear power Station (Central Project) in Tamil Nadu.

In the year 1962 the Government of India constituted a Committee for selecting suitable sites for locating Nuclear Power Stations. This Committee recommended the following sites as suitable for the establishment of a nuclear power station .

(i) Kalpakkam in Tamil Nadu.

(ii) Billigundlu in Tamil Nadu.

(iii) Somasila near Srisailam in Andhra Pradesh.

(iv) Sangam in Mysore State.

The Government of India thus gave only the third place in the order of preference to the site at Somasila. This Government, therefore wrote to the Government of India in June, 1963 requesting them to give preference to the site at Somasila in this State and pursued the matter thereafter. It was also made clear to the Government of India in October, 1967 that the site selected at Somasila in 1962 would be near Madras, Mysore and Andhra Pradesh load centres and would be on the direct 220 K V line from Kothagudem station to Madras *vai* Srisailam. Thus the thermal station at Neyveli the Atomic Power Stations at Kalpakkam and Somasila and the thermal station at Kothagudem, could function in a co-ordinated manner as base-load stations. The Hydro Power Station at Srisailam could function as a peak-load station. Also for maintenence purposes, the atomic power station could be shut down for one month or so every year during the monsoon when the Srisailam Hydro Power Station could take on the base load. The Government of India replied in February, 1968 that the matter was under consideration in consultation with the Department of Atomic Energy and that the decision when arrived at, would be communicated to this Government The matter is being pursued with the Government of India.

In the meanwhile it is indicated that the nuclear power station under construction in Kalpakkam in Tamil Nadu would be generating power to the extent of 200 MW during the period between 1970-71 and 1973-74 and 200 MW during the period between 1973-74 and 1975 76. As it is a Central Project, The power generated there should be available for being shared by the States of Andhra Pradesh, Tamil Nadu and Mysore on an equitable basis. This view is strenthened by the fact that the Committee on public under-takings appointed by the Government of India, held the view that the power available from the Neyveli Lignite Corporation should also be available to States other then Tamil Nadu on a rational basis, if required by them. The Chairman, Atomic Enery Commission was addsessed by this Government in September, 1968 to consider the establishment of unclear power station at Somasila and in the meanwhile, to communicate formally to all the sharing States, the share of the expected power product of the Kalpakkam nuclear power station so that any doubts in regard to the proposed sharing of power between the concerned States might be avoided.

In December, 1968, the Government of India, Department of Atomic Energy, intimated to this Government about an agreement reached by the Government of Tamil Nadu with the Department of Atomic Energy that all the 400 MW of power proposed to be generated at the Kalpakkam Nuclear Power Station less what might be required to meet the needs of the Atomic Energy establishment in the area would be sold to the Government of Tamil Nadu or their nominee. They suggested that if the Government of Andhra Pradesh had any agreement with the Government of Tamil Nadu for sharing of power from Kalpakkam, they would have no objection The matter has been taken up once again with the Government of India in February, 1969. The matter now rests with the Government of India from whom a reply is awaited.

(3) Sharing of power from the Power Station at Neyveli in Tamil Nadu

Neyveli is a Central Sector Project financed out of Central Government funds The first generating unit of electricity at Neyveli was commissioned on 2 rd May 1962. The second and third units were commissioned on 23 rd Jaunary, 1963 and 13t i July, 1963 respectively. The fourth unit of 50 MW was commissioned on 27th October, 1963. With this, the instaled capacity of the generating station reached 250 MW in Stage 1 of the project. The Installed capacity has been further increased to 400 MW by adding one more 50 MW set and one 100 MW set in the second stage. This installed capacity of the Neyveli generating station is being further expanded from 400 MW to 600 MW in the Third Stage. This Government hold the view that this Project like other public sector projects of the Central Government should serve the needs of not only the State where it happens to be located but of other States as well. In January, 1968 this Government wrote to Government of India that this State should obtain 100 MW to 150 MW of power from Nevvily from 1969 onwards. The final reply of Government of India has not been received so far. In the meanwhile it is understood that the Government of Tamil Nadu have been pressing that, besides the 400 MW of power now being generated at Neyveli, the additional quantum of 1200 MW which is likely to be generated at Nayveli should also be earmarked for the requirements of Tamil Nadu This Government have once again stressed the need for giving a share of the power benefits of the Neyveli project to other States and urged the Government of India to give due consideration to the requirements of this State in the coming years before they enter into any commitment with the Government of Tamil Nadu in regard to the supply of the additional power that will be generated in Neyveli.

9. Though the Governments are awere that power development is essential for the economic growth of the State, the limiting factor is finance. The total capital outlay on power sector till the end of 1967-68 was Rs 215.00 crores. As compared to that the State Government proposed an outlay of Rs. 225 crores in the draft Fourth Five-Year Plan. The Planning Commission has however proposed a reduced outlay of Rs. 105.55 crores only, on account of limitation of resources. The final outlay for power during Fourth Five-Year Plan is yet to be decided. In 1968-69 the capital expenditure on power was Rs. 31.29 crores while in 1969-70, a provision of Rs. 38.93 crores has been made including a sum of Rs. 4.36 crores additionally provided for rural electrification schemes in Telangana under Special Telangana Development Scheme. Out of the total amount of Rs. 38.98 crores Rs. 4.70 crores will be spent on Government schemes and the balance on the Board's schems.

10 The progress achieved on the power projects and the provisions made for 1969-70 are as follows.

GOVERNMENT SCHEMES

CONTINUING SCHEMES

(1) Upper Sileru Hydro Electric Scheme :—The two units of 0 MW each have been commissioned one in October, 1967 and the

other in March, 1968 respectively. Against the revised estimate of Rs ,1850 lakhs, the expenditure to the end of 1968-69 was of the order of Rs. 1,819 lakhs A provision of Rs 10 lakhs has been made for 1969-70 to complete the balance works.

(2) Balimela Dam :—According to the terms of agreement reached between Andhra Pradesh and Orissa Governments, the cost of Balimela Dam is to be shared equally by the two State Governments subject to the condition that the share of this Government shall not exceed Rs. 12.00 crores. This State will get a continuous discharge of 2,100 cusecs from the Baltmela Dam. The cost of the Andhra Pradesh Power House at Balimela Dam and appurtenant works which are intended for this State is to be borne by this Government in addition to Rs. 12.00 crores mentioned above. A provision of Rs. 100 lakhs has been made for 1969 70 for the Andhra Pradesh share of works on this project.

(3) Srisailam Hydro Electric Scheme —This scheme envisages the installation of 4 X 110 MW Units at Srisailam in the first stage. Coffer dams have been constructed. Excavation of foundations for Dam in the deep channel portion of the river in Blocks 7 to 10 has been completed and construction of Dam in masonry and concrete has been taken up. Work of filling up of the foundations of the Dam in the deep river portion is being concentrated upon with the object of raising the Dam to a safe level at the earliest So far 10-11 lakhs Cft. of masonry / concrete has been laid. The Dam has been constructed to a height of 480 ft. at the heel and 505 ft at the toe, while the average bed level is 480 ft at the heel and 475 ft. at the toe. During the working season of 1969-70 commencing from December, 1969, the construction of the Dam will be resumed and it is proposed to do 25 lakhs cft. of work in that working season (December 1969 to May 1970). The bridge work is expected to be completed during the latter part of 1970. The total expenditure incurred on the project civil works from the commencement of the project is Rs 2311.75 lakhs. The Budgst provision made for the Srisailam Project civil works for 1969-70 is Rs.350 lakhs, and out of this, an amount of Rs. 102 75 lakhs has been spent to the end of July, 1969.

11. Investigation of new projects : -

(1) The following are the Hydro Electric Schemes under investigation by Government :

(a) Krishna Basin:

(i) Tungabhadra High Level Canal Hydro Electric Scheme.

(ii) Upper Krishna Hydro Electric Scheme.

(iii) Nagarjunasagar Left Bank Canal Hydro Electric Scheme.

(iv) Nagarjunasagar Right Bank Canal Hydro Electric Scheme.

(v) Pulichintala Hydro Electric Scheme.

(b) Godavari Basin —

(i) Kuntala Hydro Electric Scheme.

(ii) Pranahita Hydro Electric Scheme.

(iii) Inchampally Hydro Electric Scheme.

(iv) Sangareddy Hydro Electric Scheme with alternative sites at Dummugudem and Parnasala.

(v) Pochampad Hydro Electric Scheme.

(c) Miscellaneous :

Lower Machkund Hydro Electric Scheme

(2) The new hydro electric schemes proposed to be taken up for investigation in 1969-70 are :—

(i) K. C. Canal Hydro Electric Scheme.

(ii) Singur Hydro Electric Scheme.

A provision of Rs. 10·00 lakhs has been made in the Budget Estimate, 1969-70

STATE ELECTRICITY BOARD

12 (a) Continuing Scheme :

(1) Kothagudem Thermal Scheme. I Stage : —This Scheme, taken up under the I. D A· credit of 20 million dollars, is almost completed and two units of 60 MW each are undrr operation. Against the revised estimate of Rs. 2,896 lakhs the expenditure to the end of 1968 69 was Rs. 2,614 lakhs. For completion of works at the Kinnerasani Dam for meeting the balance payments on the thermal station works and for completing the transmission lines under the scheme, a provision of Rs. 100 lakhs has been made in the Board's Budget Estimate for 1969-70 including the provision for Kinnerasani Dam.

(2) Ramagundam Thermal Scheme 'B' Station (Aid Unit):

This scheme envisages the installation of a 62.5 M. W. Thermal Unit at Ramagundam financed from U. S. Aid loan of 8·4 million dollars. Unfortunately the commissioning of this scheme is getting delayed. The main bottleneck encountered during this year related to instrumentation and controls, Ash handling plant, etc., It is anticipated that, provided favourable short delivery periods are accepted by tenderers the works relating to instrumentation and control and Ash Handling Plant will be completed in time for the unit to be commissioned in September 1970 as programmed. The latest Revised Estimate for this scheme is Rs. 1,248 lakhs. The expenditure to the end of 1968 69 was Rs. 940 lakhs. A provision of Rs. 180 lakhs has been made in the Budget Estimate for 1969–70 of the Board.

(3) Kothagudem Thermal Scheme, II Stage :— This scheme, taken up under the I B. R. D. loan of 14 million dollars is also almost completed and the two units of 60 M. W. each are under operation. Against the Revised Estimate of Rs. 1,333.83 lakhs, the expenditure to the end of 1968–69 was Rs· 1,103 lakhs. A provision of Rs. 100 lakhs has been made in the Budget Estimate for 1969–70 of the Board to meet the balance payments.

(4) Kothagudem Thermal Scheme III Stage :— This scheme envisages the intsallation of 2 thermal sets of 110 M. W each at Kothagudem in continuation of the first and second stages. The foundation of T. G. set blocks will be completed. The construction of cooling tower and the erection of boiler and T. G. set will make considerable progress. The first unit is proposed to be commissioned in 1972-73 and the second unit in 1973-74 But due to inadequate Plan provision only a sum of Rs 115 lakhs has been provided in the Revised Estimate for 1968-69 for this scheme In the Budget Estimate for 1969-70 of the Board a provision of Rs. 1,000 lakhs has been made for this scheme. The bulk of this will be towards payments to Bharat Heavy Electricals Ltd.

(5) Lower Sileru Hydro-Electric Scheme — This scheme envisages the installation of 4 sets of 100 M. W. each in the first stage. This is one of the two generating schemes under construction, which will have to be completed as early as possible to overcome the power shortage in the State to some extent. But due to shortage of financial resource much progress could not be achieved. The first and second units will be supplied by U S S R. and the supplies are expected tocommence in the first quarter of 1971 In 1969-70 the various civil works relating to this project would be executed with greater tempo The Revised Estimate for this scheme is expected to be Rs. 4,90 lakhs as against the original estimated cost of Rs. 2,498 lakhs. The expenditure to the end of 1968-69 was Rs. 633 00 lakhs. A provision of Rs. 250 lakhs has been made for this scheme in the Budget Estimate of the Board for 1969-70.

(6) (a) Transmission Lines Scheme .— In order to transmit the power that will become available from generating stations it will be necessary not only to strengthen the 220 K. V. and 132 K. V. lines by tying up with new power stations but also to extend lines to major load centres.

(1) The following E H T. lines have already been commissioned during this year so far :—

(i) Hyderabad-Mahaboobnagar 132 K. V. line—15-4-1969.

(ii) Srisailam-Cuddupah 220 K. V. line—28—4—69.

(iii) Srisailam-Kurnool 132 K. V. line—21—7—69. (charged at 66 K. V. initially).

(2) The following lines are expected to be completed during this year :—

(i) Cuddapah-Chittoor-Tamil Nadu State border 220 K. V. line.

(ii) Kothagudem-Gunadala 220 K. V. line.

(iii) Kurnool-Gooty 132 K. V. line.

(iv) Gooty-Dharmavaram 132 K. V. line.

(v) Kalikiri-Chittoor 132 K. V. line.

(vi) 132 K. V. Ring Main line around twin cities.

(vii) Ramagundam Pochampad 132 K. V line.

(a) The following lines will be taken up and completed soon in order to relieve voltage problems in the respective area:—

(i) Chittoor-Renugunta 132 KV line.

(ii) Srisailam-Cumbum 132 KV line.

(iii) Nagarjunasagar-Nalgonda 132 KV line.

(b) Distribution Schemes:— The provision under this scheme is mainly intended for service connections other than agricultural services A provision of Rs. 200 00 lakhs has been made in the Budget Estimate for 1969–70 of the Board, for the Third Plan Transmission and Distribution Schemes (including Srisailam Transmission Scheme). A sum of Rs 600 00 lakhs has been provided in the Budget Estimate for 1969-70 of the Board for Fourth Plan Transmission and Distribution Schemes.

( ) Rural Electrification :— The main purpose of undertaking rural electrification programme is to energise more pumpsets and increase agricultural production This programme has been given importance during the last five years. The Board made a good progress in this direction by energising 23,920 agricultral pumpset in one year *viz.*,1967 68. During the year 1968-69 the Board set its higher target much higher and programmed to takeup works in 1,321 villages and to energise 39,000 pumpsets. However, the works in some of these villages spilled into 1969-70 because of various reasons Even though the targset of 39,000 new agricultural services in 1968.69 could not be achieved, 32,509 agricultural services have been released by the end of March, 1969 which is a substantial advance over the physical achievement in 1967-68. The shortfall of nearly 6,500 agricultural services is expected to be made up during 1969-70.

During the year 1969-70 the Electricity Board has programmed to take up 1,107 new villages besides completing the spillover works of 1968–69. In drawing up the programme, the proposals made by the Superintending Engineers (Operation), in consultation with the Collectors of the respective districts in their capacity as Chairmen, Zilla Development Boards, the representations received from the Chairmen, Zilla Parishads, Presidents of Panchayat Samithis, Members of Parlia-ment, Members of Legislative Assembly and other people's representatives have been kept in view while selecting new villages for reclusion in the programme:

(a) Dry taluks where irrigation fecilities (other than wells) are few;

(b) Villages where agricultural loads are considerable and production potential is large ;

(c) Lift irrigation schemes ,

(d) Villages adjacent to exis ing 11 KV lines which could be electrified at lesser cost;

(e) Taluks having a lesser percentage of villages electrified ,

(f) Border villages ; and

(g) Areas where drinking water supply is an accute problem and water has to be lifted from deep wells.

The Board has programmed to energise 40,000 agricultural pumpsets during the year 1969–70.

The total number of services targetted for the year 1969–70 is 1 87 lakhs.

A sum of Rs. 557.00 lakhs is provided for rural electrification in the Budget Estimate 1969–70 of the Electricity Board In addition to this, a provision of Rs. 436.00 lakhs has been made for rural electrification in Telangana region under Special Telangana Development Scheme.

13. Loans to the Electricity Board:— During 1969-70 the State Government propose to advance to the State Electricity Board loans up to Rs. 14.09 crores and also to permit the Board to raise open market borrowings.

14. Working of the Andhra Pradesh State Electricity Board:— The following statement gives a comparison of the achievements of the Board:

	Achievements			Target for
	1966–67	1967-68	1968–69	1969 70
Units generated (Millions)	1,389	1,862	2,3 6	2,890
Units sold (Millions)	1,021	1,334	1,638	2,200
Revenue realised (Rs in lakhs)	1,809	2,438	2,958	3,617
Working expenses (Rs. in lakhs) (Including DRF and excluding interest)	1,506	1,866	2,068	2,329
Capital expenditure (Rs. in lakhs)	3,445	2,947	3,129	3,893
Installed capacity (M.W.)	411.80	645 5	645.5	645 5
Villages electrified (Nos.)	494	127	769	1,107
Services connected (Nos)	55,165	1,05,012	1,43,854	1,87,300
Agricultural services connected (Nos.)	9,519	23 920	32,509	40,000
Rate of return (%) on average capital base	4.1	6.2	7.5	8.2

In spite of many difficulties, it is hoped that the targets for 1969–70 will be achieved.

The Electricity Board has also made considerable progress in effecting economies also. All uneconomic generation has been stopped. The water level in Hydel Reservoirs is continuously watched and the most economic generation resorted to. The system losses are reviewed every month and all feeders have been metered to detect the extent of loss on each feeder and to identify specific areas and consumers where losses are above normal.

15. Conclusion :—Electricity i a "must" with our farmers now-a-days To him electricity is no longer a luxury but a vital necessity The Board has therefore consentiated its attention on improving the transmission and distribution facilities to utilise the available generating capacity to the maximum in order to develop the load and provide better service to the consumers as quickly as possible. The Government also lay continued emphasis on rural electrification and to this end, it is proposed to take up electrification of 5,000 villages and energisation of 2 50 lakhs pumpsets during the IV Plan period.

అనుబంధము

ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి – 1969-70 బడ్జెటు అంచానా

సభాపతి మహోదయా,

"XXXI విద్యుచ్ఛక్తి" అనే డిమాండు క్రింద రూ. 6,17,45,100 లకు మించని మొత్తాన్ని మంజూరు చేయవలసిందిగా సభవారిని కోరుతున్నాను. ఈ డిమాండు ప్రభుత్వ నియంత్రణలోగల విద్యుచ్ఛక్తి ఉత్పాదక పథకాల నిర్వహణ వ్యయానికి సంబంధించినట్టిది.

2. విద్యుచ్ఛక్తి పథకాలను సంబంధించిన ముఖ్యాంశాలను గురించి, 1968–69 లో సాధించిన అభివృద్ధిని గురించి, 1969–70 లో చేపట్టదలచిన కార్యక్రమాన్ని గురించి సభవారికి మనవిచేస్తాను.

3. 60 శాతం భారఅనుపాతం (లోడు ఫ్యాక్టర్) చొప్పున సుమారు 2,500 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల జలాధారాలు మన రాష్ట్రానికి ఉన్నాయి. బొగ్గు, జలాధారాలు పుష్కలంగా ఉన్నప్పటికి విద్యుచ్ఛక్తి అభివృద్ధి విషయంలో గత ప్రణాళిక కాలాలందు రాష్ట్రం ఎక్కువ ప్రగతి సాధించలేదు

4. మొదటి ప్రణాళిక ఆరంభంలో మొత్తం స్థాపిత ఉత్పత్తిశక్తి సుమారు 43.1 మెగావాట్లు. మూడవ ప్రణాళిక అంతంనాటికి అది 292 మెగావాట్లకు పెరిగింది. ప్రస్తుత స్థాపిత ఉత్పత్తిశక్తి 645.5 మెగావాట్లు. లాభదాయకం కానటువంటి పాత థర్మల్ సెట్లు అవసరార్థం ఉంచబడిన డీసెలు సెట్లను మినహాయించగా దాదాపు 580.4 మెగావాట్ల శక్తి లభ్యమవుతున్నది.

5. నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆశించిన స్థాపిత శక్తి, ఉత్పత్తి శక్తి, గరిష్ఠభారం (పీక్‌లోడ్) తరుగుయొక్క సంవత్సరంవారీ వివరాలు ఈ క్రింది పట్టికలో చూపబడ్డాయి:

(1)	1969–70 (2)	1970–71 (3)	1971–72 (4)	1972–73 (5)	1973–74 (6)
స్థాపిత శక్తి (మె. వా.)	580.4	612 9	642.9	752.9	1062.9
ఉత్పత్తి శక్తి (మె వా.)	435.5	482.0	482.0	537.0	778.0
అధిక గరిష్ఠభారం (మె. వా.)	540.0	650.0	780.0	930.0	1107.0

(1)	(2)	(3)	(4)	(5)	(6)
తరుగు (మె. వా.)	104.5	168.0	298.0	393.0	329.0
లభ్యమవుతున్న విద్యుచ్ఛక్తి (మిలియన్ కి. వా.)	2630	2603	2970	3510	4600
అవసరంకాగల విద్యుచ్ఛక్తి					
తరుగు (మిలియన్ కి వా.)	2728	3140	3634	4502	5155
(మిలియన్ కి. వా.)	98	510	664	992	555

6 ప్రస్తుతం రాష్ట్రంలోని 580.4 మెగావాట్ల స్థాపిత శక్తి 435 మెగావాట్ల గరిష్ఠ శక్తిని మాత్రమే ఇస్తున్నది. కాగా రాష్ట్రమండలి అధికతపు లోడు ఇదివరకే 430.5 మెగావాట్లకు చేరుకున్నది. కాబట్టి సమీప భవిష్యత్తులో అంటే 1970 ఆరంభంనుంచి విద్యుచ్ఛక్తి విషయంగా తరుగు ఏర్పడగలదు. 1973-74 ఆఖరునాటికి రాష్ట్రంలో 1,107 మెగావాట్ల గరిష్ఠ పరిమితి మేరకు విద్యుచ్ఛక్తి అవసరం కాగలదని ఆశించబడుతున్నది. ఈ అవసరాన్ని తీర్చడానికిగాను కనీసం 1,439 మెగావాట్ల స్థాపితశక్తి కావలసి ఉంటుంది. తగినన్ని నిధులు సకాలంలో లభ్యమైనట్లయితే ఇప్పుడు అమలుపరచబడుతున్న ఈ క్రింది పథకాలు నాలుగవ ప్రణాళిక కాలంలో దిగువ కనపర్చిన విధంగా ప్రయోజనాలు చేకూర్చగలవని ఆశించబడుతున్నది.

1970-71 రామగుండం, బి. కేంద్రం	..	62.5 మెగావాట్లు.
1972-73 కొత్తగూడెం మొదటిసెట్టు, మూడవదశ	...	110.0 ,,
1973-74 కొత్తగూడెం రెండవసెట్టు, మూడవదశ	...	110.0 ,,
1973-74 దిగువసీలేరు, మొదటిసెట్టు, రెండవసెట్టు	...	200.0 ,,
మొత్తం	....	482.5 ,,

7, 482.5 మెగావాట్ల శక్తిని లెక్కలోనికి తీసుకున్నట్లయితే నాలుగవ ప్రణాళిక ఆఖరునాటికి స్థాపితశక్తి 1,062.9 మెగావాటకు పెరగలదని భావించబడుతున్నది. ఆ ఏటికాఏడు పెరుగుతున్న విద్యుచ్ఛక్తి అవసరాలను తీర్చడానికిగాను ఈ అదనపు ఉత్పత్తి సరిపోదని, నాలుగవ పంచవర్ష ప్రణాళిక ఆఖరునాటికి స్థాపిత శక్తి అవసరం కాగలదానికంటె 376 మెగావాట్లు తక్కువ కాగలదని విదిత మవుతుంది.

స్థాపిత శక్తిని పెంచి తక్కువకాగల విద్యుచ్ఛక్తిని కొంతవరకు సమకూర్చే నిమిత్తం ఈ క్రింది పథకాలు తలపెట్టబడినాయి :

(1)	నాగార్జునసాగరు పంపు స్టోరేజి పథకం	....	100 మెగావాట్లు
(2)	రామగుండం 'సి' కేంద్రం	....	440 ,,

(3) కొత్తగూడెం 4 వ దళ ... 220 ,,

(4) బలిమెల డామువద్ద ఆంధ్ర పవర్ హౌసు .... 30 ,,

అయితే ఆర్థిక వనర్లు పరిమితం కావడంమూలంగా నాల్గవ ప్రణాళికలో పై పథకాల ప్రయోజనాలు చేకూరవు. నాల్గవ పంచవర్ష ప్రణాళిక కాలమంతటా నిధుల కొరత మూలంగా శ్రీశైలం ప్రాజెక్టు పని చాలా మందకొడిగా సాగగలదని భావించ బడుతున్నది. అందుచేత అయిదవ ప్రణాళిక మధ్యకాలానికి ముందు ఈ పథకం కూడా పూర్తికాకపోవచ్చు.

విద్యుచ్ఛక్తి తరుగును తీర్చడానికి తీసుకున్న చర్యలు

8. 1969 డిసెంబరునుండి 50 మెగావాట్ల మేరకు హంపిపవర్ షరావతి కేంద్రంనుండి విద్యుచ్ఛక్తి సరఫరా చేసుకోడానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి మైసూరు రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలితో ఒక ఒప్పందం కుదుర్చుకొన్నది. మన రాష్ట్రానికి 50 నుండి 100 మెగావాట్లవరకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి మద్రాసు రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికూడా సమ్మతించింది. మన రాష్ట్రం విద్యుచ్ఛక్తి అవసరాలను తీర్చే నిమిత్తం ప్రభుత్వం ఈ క్రింది పథకాలను కూడా పరిశీలిస్తున్నది.

(1) రాష్ట్రమందు శ్రీశైలం సమీపంలో సోమశిలవద్ద అణువిద్యుత్ కేంద్రం ఒకటి నెలకొల్పటం :

(2) తమిళనాడులోని కల్పక్కం అణువిద్యుత్ కేంద్రం (కేంద్ర ప్రాజెక్టు) నుండి విద్యుచ్ఛక్తిని పొందడం

అణు విద్యుత్ కేంద్రాల స్థాపన నిమిత్తం అనువైన స్థలాలను ఎంపిక చేసేందుకు భారత ప్రభుత్వం 1962 లో ఒక సంఘాన్ని యేర్పాటుచేసింది. అణు విద్యుత్ కేంద్రాలు నెలకొల్పడానికి ఈ క్రింది స్థలాలు అనువైనవిగా ఈ సంఘం సిఫారసు చేసింది :

(i) తమిళనాడులోని కల్పక్కం.

(ii) తమిళనాడులోని విల్లిగుండ్లు.

(iii) ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం సమీపంలోగల సోమశిల.

(iv) మైసూరు రాష్ట్రంలోని సంగం.

అవిధంగా భారత ప్రభుత్వం సోమశిలకు ప్రాధాన్యతక్రమంలో మూడవస్థానాన్ని మాత్రమే ఇచ్చింది. అందుచేత మనరాష్ట్రంలోని సోమశిల స్థలానికి ప్రాధాన్య మీయవలసిందిగా కోరుతూ ప్రభుత్వం 1963 లో భారత ప్రభుత్వానికి వ్రాసింది. అటు తరువాతకూడా ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపింది. 1962 లో సోమశిలవద్ద ఎంపికచేసిన స్థలం మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్ లోడ్ కేంద్రాలకు చెరువలో వుండగలదని కొత్తగూడెం కేంద్రంనుండి శ్రీశైలంమీదుగా మద్రాసుకు వెళ్ళే 220 కిలోవాట్ల డైరెక్టులైనుపై అది వుండగలదని కూడా 1967 అక్టోబరులో భారత

ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేయబడింది. ఆ విధంగా నై వేలీలోని థర్మల్ కేంద్రం, కల్పక్కం, సోమశిలయందలి అణు విద్యుత్ కేంద్రాలు కొత్తగూడెంలోని థర్మల్ కేంద్రం ఒక సమన్వయరీతిలో కనిష్టభారం (బేస్‌లోడ్) కేంద్రాలుగా పనిచేయగలవు. శ్రీశైలంలోని జలవిద్యుత్ కేంద్రం అధికతను లోడు కేంద్రంగా పనిచేయగలదు. నిర్వహణ కార్యాలవిషయంలోకూడా ప్రతియేడు వర్షాకాలంలో శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రాల కనిష్ట భారానికి పూనుకున్నప్పుడు దాదాపు ఒక నెలపాటు అణువిద్యుత్ కేంద్రాన్ని మూసివేయవచ్చును. ఈ విషయంగురించి అణుశక్తి శాఖతో సంప్రదించి పరిశీలించడం జరుగుతున్నదని నిర్ణయం గైకొన్నమీదట రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ జేయబడగలదని భారత ప్రభుత్వం 1968 లో సమాధానమిచ్చింది. దీనిని గురించి భారతప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడుతున్నాయి.

ఈలోగా తమిళనాడులోని కల్పక్కంవద్ద నిర్మించబడుతున్న అణు విద్యుత్ కేంద్రం 1970-71 నుండి 1973-74 వరకుగల మధ్యకాలంలో 200 మెగావాట్ల మేరకు 1973-74 నుండి 1975-76 వరకుగల మధ్యకాలంలో 200 మెగావాట్లమేరకు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయగలదని సూచించబడింది. అది కేంద్ర ప్రాజెక్టుకావడంవల్ల అక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మైసూరు రాష్ట్రాలు సమాన ప్రాతిపదికపై పంచుకోవడానికి లభ్యంకాగలదు. నై వేలీ లిగ్నయిటు కార్పొరేషనునుండి లభ్యమయ్యే విద్యుచ్ఛక్తి తమిళనాడు రాష్ట్రానికే కాకుండా ఇతరరాష్ట్రాలు కోరినట్లయితే వాటికికూడా సహేతుక ప్రాతిపదికపై లభ్యంచేయాలని భారత ప్రభుత్వం నియమించిన ప్రభుత్వ సంస్థల వ్యవహారాల సంఘం వెలిబుచ్చింది. ఈ అంతర్దృష్ట్యా పై అభిప్రాయానికి బలం చేకూరుతున్నది. సోమశిలవద్ద అణుశక్తి కేంద్రం నెలకొల్పే విషయాన్ని పరిశీలించవలసిందిగాను, ఈలోగా ఆయా రాష్ట్రాలకోసం నిర్ణయించబడిన వాటాల విషయంలో సందేహాలు ఏవైనా ఏర్పడకుండా చూడడానికి వీలుగా కల్పక్కం అణు విద్యుచ్ఛక్తి కేంద్రంనుండి ఆయా రాష్ట్రాలకు సరఫరా చేయ బడగల విద్యుచ్ఛక్తి వాటాను గురించి లాంఛనప్రాయంగా తెలియజేయవలసిందిగాను రాష్ట్ర ప్రభుత్వం 1968 సెప్టెంబరులో అణుశక్తి సంఘం అధ్యక్షునకు వ్రాసింది.

ఆ ప్రాంతంలోని అణుశక్తి కేంద్రం అవసరాలను తీర్చడానికి కావలసిన విద్యుచ్ఛక్తి మినహా కల్పక్కం అణుశక్తి కేంద్రంలో ఉత్పత్తి కాగలదనుకొన్న మొత్తం 400 మెగావాట్ల విద్యుచ్ఛక్తి తమిళనాడు ప్రభుత్వంవారికి లేదా నామినీకి విక్రయించ బడగలదని తమిళనాడు ప్రభుత్వం అణుశక్తి శాఖతో చేసుకొన్న ఒడంబడికను గురించి భారత ప్రభుత్వ అణుశక్తి శాఖ 1968 డిశంబరులో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది. కల్పక్కంనుండి విద్యుచ్ఛక్తిని పంచుకొనేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వంతో ఏదైనా ఒప్పందం చేసుకొన్నట్లయితే తనకెట్టి ఆభ్యంతరం ఉండబోదని వారు సూచించారు. ఈ విషయాన్ని గురించి భారత ప్రభుత్వానికి 1969 ఫిబ్రవరిలో తిరిగి వ్రాయడం జరిగింది. వారి వద్దనుంచి సమాధానం రావలసి వున్నది.

(3) తమిళనాడులోని నైవేలి విద్యుచ్ఛక్తి కేంద్రం నుండి విద్యుచ్ఛక్తిని తీసుకోవడం :

నైవేలి కేంద్ర రంగానికి చెందిన ప్రాజెక్టు. దీనికి కేంద్ర ప్రభుత్వ నిధులనుండి ఆర్థిక సహాయం లభిస్తుంది. నైవేలిలోని మొదటి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యూనిటు 1962 మే 23 వ తేదీనుండి పని చేయడం ప్రారంభించింది. 2 వ యూనిటు 23-1-63 వ తేదీన, 3వ యూనిటు 13-7-63 వ తేదీన పనిచేయడం ప్రారంభించాయి. 50 మెగావాట్ల శక్తిగల 4వ యూనిటు 27-10-63వ తేదీ నుండి పనిచేయడం ప్రారంభించింది. దీనితో ఈ ప్రాజెక్టు మొదటి దశలో ఉత్పత్తి స్థాపితశక్తి 250 మెగావాట్లకు చేరుకొన్నది. 50 మెగావాట్ల శక్తిగల మరొక సెట్టును, 100 మెగావాట్ల సెట్టును రెండవదశలో చేర్చడంద్వారా ఈ స్థాపితశక్తి 400 మెగావాట్లకు పెంచబడింది. నైవేలి ఉత్పత్తి కేంద్రం స్థాపితశక్తిని మూడవ దశలో 400 మెగావాట్లనుండి 600 మెగావాట్లకు విస్తరింపజేయడం జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన యితర ప్రభుత్వ రంగం ప్రాజెక్టుల మాదిరిగా ఈ ప్రాజెక్టు ఆది ఎక్కడ నెలకొల్పబడినదో ఆరాష్ట్రి అవసరాలకు మాత్రమేకాకుండా యితర రాష్ట్రాల అవసరాలనుకూడా తీర్చాలని మనప్రభుత్వం అభిప్రాయపడింది. 1969 నుండి నైవేలిద్వారా 100 మెగావాట్లనుండి 150 మెగావాట్ల వరకు మన రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి యివ్వాలని ప్రభుత్వం 1968 జనవరిలో కేంద్రప్రభుత్వానికి వ్రాసింది. కేంద్రప్రభుత్వంనుండి తుది సమాధానం యిప్పటివరకు అందలేదు. ఈ లోగా నైవేలి వద్ద యిప్పుడు ఉత్పత్తి అవుతున్న 400 మెగావాట్ల విద్యుచ్ఛక్తికి తోడు అక్కడ ఉత్పత్తికాగల 200 మెగావాట్ల అదనపు శక్తినికూడా తమిళనాడు అవసరాలకే కేటాయించాలని తమిళనాడు ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నదని తెలిసింది. ఇతర రాష్ట్రాలకు నైవేలి ప్రాజెక్టు విద్యుచ్ఛక్తి ప్రయోజనాలను పంచే ఆవశ్యకతను గురించి మన ప్రభుత్వం మళ్ళీ నొక్కిచెప్పింది. నైవేలిలో ఉత్పత్తికాగల అదనపు విద్యుచ్ఛక్తి పరఫరాను గురించి తమిళనాడు ప్రభుత్వంతో ఏదయినా అంగీకారం కుదుర్చుకోవడానికి ముందు మనరాష్ట్రానికి రాబోయే సంవత్సరాలలో అవసరం కాగల విద్యుచ్ఛక్తిని గురించి తగురీతిగా పరిశీలించాలని మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరింది

9. రాష్ట్రి ఆర్థికాభివృద్ధికి విద్యుచ్ఛక్తి అభివృద్ధి అతి ముఖ్యమని ప్రభుత్వం గుర్తించినప్పటికి పరిమితమయిన ఆర్థికపరిస్థితి అందుకు ప్రతిబంధకంగా ఉన్నది. 1967-68 ఆఖరువరకు విద్యుచ్ఛక్తి రంగంపై మొత్తం పెట్టుబడి వినియోగం రూ. 215.00 కోట్లు రాష్ట్రిప్రభుత్వం నాల్గవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో రూ. 225 కోట్లు వినియోగించాలని ప్రతిపాదించింది అయినప్పటికీ, పరిమితమైన ఒనరులవల్ల రూ. 105 55 కోట్లను మాత్రమే వినియోగించాలని ప్రణాళికా సంఘం ప్రతిపాదించింది. నాల్గవ పంచవర్ష ప్రణాళికాకాలంలో విద్యుచ్ఛక్తికోసం అంతిమ వినియోగాన్ని ఇంకా నిర్ణయించవలసి ఉన్నది. 1968-69 లో విద్యుచ్ఛక్తిపై పెట్టుబడికి రూ. 31.29 కోట్లు ఖర్చు పెట్టబడింది. 1969-70 లో రూ. 38 93 కోట్లను కేటాయించడం జరిగింది. తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి పథకంక్రింద తెలంగాణాలో గ్రామీణ విద్యుదీకరణ పథకాలకోసం అదనంగా కేటాయించిన రూ. 4.36 కోట్లు మొత్తం ఇందులో చేరి ఉన్నది. రూ. 38.93 కోట్ల పూర్తి

మొత్తంలో రూ. 4.70 కోట్లు ప్రభుత్వ పథకాలపైనా, మిగిలిన మొత్తం కేంద్ర పథకాలపైనా ఖర్చుపెట్టడం జరుగుతుంది.

10. విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలో సాధించిన ప్రగతి, 1969-70 లో వాటికోసం చేసిన కేటాయింపులు ఈ క్రింద తెలియజేయబడ్డాయి:

ప్రభుత్వ పథకాలు

(ఎ) కొనసాగుతున్న పథకాలు.

(1) ఎగువ నీలేరు జలవిద్యుత్ పథకం —ఒక్కొక్కటి 60 మెగావాట్ల శక్తిగల రెండు యూనిట్లలో మొదటి యూనిటు 1967 అక్టోబరులోను, రెండవ యూనిటు 1968 మార్చిలోను పని ప్రారంభించాయి. రూ 1850 లక్షలు సవరించిన అంచనా కాగా 1968-69 ఆఖరుకు రూ. 1819 లక్షలు ఖర్చయింది. మిగిలిన పనులను పూర్తిచేయడానికి 1969-70 లో రూ 10 లక్షలు కేటాయించబడ్డాయి.

(2) బలిమెల డాము —ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందపు షరతుల ప్రకారం మన ప్రభుత్వంవాటా రూ 12.00 కోట్లకు మించరాదనే షరతుకు లోబడి, బలిమెల డాముకయ్యే ఖర్చు ఈ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సమాన వాటాలలో భరిస్తాయి మన రాష్ట్రానికి బలిమెల డామునుండి ఎడతెగకుండా 2,100 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుంది. పైన పేర్కొన్న రూ. 12.00 కోట్లు కాకుండా, బలిమెల డామువద్ద ఆంధ్రప్రదేశ్ పవరు హౌసుకూ, అందుకు సంబంధించిన పనులకూ అయ్యే ఖర్చును మన ప్రభుత్వమే భరించవలసి ఉంటుంది. ఈ ప్రాజెక్టుపై పనులకు ఆంధ్రప్రదేశ్ వాటా నిమిత్తం 1969-70 లో రూ. 100 లక్షల కేటాయింపు చేయబడింది.

(3) శ్రీశైలం జలవిద్యుత్ పథకం :—శ్రీశైలంలో మొదటిదశలో ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తిగల నాలుగు యూనిట్లను స్థాపించడానికి ఈ పథకం ఉద్దేశించినది. కాఫర్ డాములు నిర్మించబడ్డాయి 7 నుండి 10 వరకు గల బ్లాకులలో పడిలోని లోతు కాలవ భాగంలో డాము పునాదుల త్రవ్వకం పని పూర్తయింది. డాంకు రాతి, కాంక్రీట్ కట్టడపుపని చేపట్టబడింది సాధ్యమయినంతత్వరలో డాంను సురక్షిత మైన మట్టానికి పెంచాలనే ఉద్దేశంతో లోతు నదీ భాగంలో డాము పునాదుల దట్టింపు పనిపై ఎక్కువశ్రద్ధ వహించడం జరుగుతున్నది. ఇంతవరకు 10-11 లక్షల ఘనపుటడుగులమేర రాతి కాంక్రీటు చేయబడింది. సగటు నదీ గర్భపు మట్టము 'హిల్' వద్ద 430 అడుగులు, 'టో' వద్ద 475 అడుగులు వుండగా 'హిల్' వద్ద 480 అడుగులు, 'టో' వద్ద 505 అడుగుల ఎత్తువరకు డాము నిర్మించబడింది. 1969, డిశంబరుముంది ప్రారంభమయ్యే 1969-70 పని కాలములో డాం నిర్మాణపు పని తిరిగి చేపట్టబడుతుంది. ఆ పని కాలములో (1969 డిసెంబరు నుండి 1970 మే వరకు) 25 లక్షల ఘనపుటడుగుల పనిచేయాలని నిర్ణయించబడింది. నిర్ణయించిన పని 1970 చివరిభాగంలో పూర్తికాగలదని ఆశించబడుతున్నది. ప్రాజెక్టు ప్రారంభమయినప్పటినుండి ప్రాజెక్టు సివిలు పనులపై మొత్తం రూ. 2,311 75 లక్షల

ఖర్చయింది. 1969-70 సంవత్సరంలో, శ్రీశైలం ప్రాజెక్టు సివిల్ పనులకుగాను బడ్జెటులో రూ 850 లక్షల కేటాయింపు చేయబడింది. ఈ మొత్తంలోనుండి రూ. 102.75 లక్షల మొత్తం 1969 జులై ఆఖరునాటికి ఖర్చు పెట్టబడింది.

క్రొత్త ప్రాజెక్టుల పరిశీలన

11. (1) ఈ క్రింది జలవిద్యుత్ పథకాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి:

(ఎ) కృష్ణా బేసిన్:

(i) తుంగభద్ర ఎగువకాలువ జలవిద్యుత్ పథకం.
(ii) ఎగువ కృష్ణా జలవిద్యుత్ పథకం.
(iii) నాగార్జునసాగర్ ఎడమకాలువ జలవిద్యుత్ పథకం.
(iv) నాగార్జునసాగరు కుడికాలువ జలవిద్యుత్ పథకం.
(v) పులిచింతల జలవిద్యుత్ పథకం.

(బి) గోదావరి బేసిన్:

(i) కుంతల జలవిద్యుత్ పథకం.
(ii) ప్రాణహిత జలవిద్యుత్ పథకం.
(iii) ఇంచెంపల్లి జలవిద్యుత్ పథకం.
(iv) దుమ్ముగూడెం, పర్ణశాలలవద్ద ప్రత్యామ్నాయ స్థలాలతో సింగారెడ్డి జలవిద్యుత్ పథకం.
(v) పోచంపాడు జలవిద్యుత్ పథకం.

(సి) వివిధ పథకాలు:

దిగువ మాచ్‌ఖండు జలవిద్యుత్ పథకం.

(2) 1969-70 లో పరిశీలన నిమిత్తం చేపట్టదలచిన క్రొత్త జలవిద్యుత్ పథకాలు.

(i) కె సి కాలువ జలవిద్యుత్ పథకం.
(ii) సింగూరు జలవిద్యుత్ పథకం.

1969-70 బడ్జెటు అంచనాలలో రూ. 10 00 లక్షల మొత్తం ఇందుకు కేటాయించబడింది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు

(ఎ) కొనసాగుతున్న పథకాలు:

12. (1) కొత్తగూడెం థర్మల్ పథకం మొదటి దశ:— అంతర్జాతీయ అభివృద్ధి మండలినుండి 20 మిలియను డాలర్ల ఋణంద్వారా చేపట్టబడిన ఈ పథకం చాలవరకూ పూర్తయింది. ఒక్కొక్కటి 60 మెగావాట్ల శక్తిగల రెండు యూనిట్లు

పనిచేస్తున్నాయి. సవరించిన అంచనా రూ. 28.96 లక్షలు కాగా 1968-69 ఆఖరునాటికి రూ 26 14 లక్షలు ఖర్చయింది. కిన్నెరసాని డామువద్ద పనులను పూర్తిచేయడానికీ, థర్మల్ స్టేషను పనులపై మిగతా చెల్లింపులను భరించడానికీ, ఈ పథకం క్రింద ట్రాన్సమిషను లైన్లను పూర్తిచేయడానికి 1969-70 బోర్డు బడ్జెటు అంచనాలో రూ. 100 లక్షల కేటాయింపు చేయబడింది. కిన్నెరసాని డాముకు సంబంధించిన కేటాయింపుకూడ ఇందులో చేరి ఉంది.

2 రామగుండం థర్మల్ పథకం 'బి' స్టేజిను (ఎఫ్‌డి యూనిటు):— రామగుండం వద్ద 62 5 మెగావాట్ల శక్తిగల థర్మల్ యూనిటును స్థాపించడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది. 8.4 మిలియను డాలర్ల యు ఎస్. ఎ ఐ. డి. ఋణం నుండి ఈ పథకానికి ద్రవ్యం సమకూర్చబడుతున్నది దురదృష్టవశాత్తు ఈ పథకం క్రింద పని ప్రారంభించడం ఆలస్యమవుతున్నది. ఈ సంవత్సరంలో ఎదురైన ముఖ్య ఆటంకాలు ఇన్స్టుమెంటేషను, కంట్రోల్లు, యాష్ హాండ్లింగు ప్లాంటు మొదలైన వాటికి సంబంధించినవి. పెండరుదారులు అనుకూలమైన స్వల్పకాల బట్వాడాకు అంగీకరించినట్లయితే ఇన్స్ట్రుమెంటేషను, కంట్రోలు, యాష్ హాండ్లింగు ప్లాంటు పనులు సకాలంలో పూర్తికాగలవని ఆశించబడుతున్నది. దీనివల్ల అనుకున్న రీతిగా 1970 సెప్టెంబరులో యూనిటు పనిచేయడం ప్రారంభించడానికి వీలవుతుంది. ఈ పథకానికి తుదిసారిగా సవరించిన అంచనా రూ. 1,243 లక్షలు. 1968-69 ఆఖరు నాటికి రూ. 940 లక్షలు ఖర్చయింది. 1969-70 సంవత్సరానికి బోర్డు బడ్జెటు అంచనాలో రూ 180 లక్షల కేటాయింపు చేయబడింది.

3 కొత్తగూడెం థర్మల్ పథకం రెండవ దశ —14 మిలియను డాలర్ల ఐ. బి ఆర్. డి. ఋణంద్వారా చేపట్టబడిన ఈ పథకం కూడ చాలవరకు పూర్తయింది. ఒక్కొక్కటి 60 మెగావాట్ల శక్తిగల రెండు యూనిట్లు పని చేస్తున్నాయి. సవరించిన అంచనా రూ. 1,333 33 లక్షలుకాగా 1968-69 ఆఖరు నాటికి రూ. 1 103 లక్షలు ఖర్చయింది, మిగతా చెల్లింపులను భరించే నిమిత్తం 1969-70 బోర్డు బడ్జెటు అంచనాలో రూ. 100 లక్షలు కేటాయింపు చేయబడింది.

4. కొత్తగూడెం థర్మల్ పథకం మూడవ దశ :— మొదటి, రెండవ దశ పథకాలకు తరువాయిగా కొత్తగూడెంలో ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తిగల రెండు థెర్మల్ సెట్లను నెలకొల్పడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది. టి. జి సెట్టు బ్లాకుల పునాది పూర్తి చేయబడుతుంది కూలింగు టవరు నిర్మాణం, బాయిలరు, టి. జి. సెట్లను నెలకొల్పడం పని చెప్పుకోతగినంత ప్రగతిని సాధించగలదు. మొదటి యూనిటు 1972-73 లోను, రెండవ యూనిటు 1973-74 లోను పనిచేయడం ప్రారంభింపచేయాలని ఉద్దేశించబడింది. కాని ప్రణాళికా కేటాయింపు సరిపడినంతగా లేకపోవడంవల్ల, ఈ పథకానికి 1968-69 సవరించిన అంచనాలో రూ. 115 లక్షల మొత్తం మాత్రమే కేటాయించబడినది 1969-70 బోర్డు బడ్జెటు అంచనాలో ఈ పథకానికి రూ. 1,000 లక్షల కేటాయింపు చేయబడింది, ఇందులో అధిక మొత్తం భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడుకు చెల్లింపుల నిమిత్తం వినియోగించబడుతుంది.

5 దిగువ సీలేరు జలవిద్యుత్ పథకం :—మొదటి దశలో ఒక్కొక్కటి 100 మెగావాట్ల శక్తిగల నాలుగు సెట్లను నెలకొల్పడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది. నిర్మాణంలో ఉన్న రెండు విద్యుదుత్పాదక పథకాలలో ఇది ఒకటి రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరతను కొంతవరకు తీర్చడానికి వీటిని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయవలసి వుంది. కాని ఆర్థిక వనరుల కొరతవల్ల ఎక్కువ ప్రగతిని సాధించడానికి వీలు లేక పోయింది. మొదటి, రెండవ యూనిట్లను రష్యా సరఫరా చేస్తుంది. 1971 మొదటి మూడునెలలలో సరఫరాలు ఆరంభమవుతాయని ఆశించబడుతున్నది. 1969-70 లో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ సివిలు పనులు ఎక్కువ వేగంతో అమలు జరుప బడతాయి. ఈ పథకానికి మొదటి అంచనా వ్యయం రూ 2,498 లక్షలు కాగా సవరించిన అంచనా రూ. 4,900 లక్షలు ఉంటుందని ఆశించబడుతున్నది 1968-69 ఆఖరునాటికి రూ. 633 00 లక్షలు ఖర్చయింది. ఈ పథకంకోసం 1969-70 బోర్డు బడ్జెటు అంచనాలో రూ. 250 లక్షల కేటాయింపు చేయబడింది.

(6) (ఎ) ట్రాన్స్‌మిషను లైన్ల పథకం —విద్యుదుత్పాదక కేంద్రాలనుండ లభ్యమయ్యే విద్యుచ్ఛక్తిని పంపడంకోసం 220 కె. వి., 132 కె. వి. లైన్లను క్రొత్త విద్యుత్ కేంద్రాలతో కలిపి వాటిని పటిష్ఠం చేయడమే కాకుండా పెద్ద లోడు వున్న కేంద్రాలకు లైన్లను విస్తరింపజేయడం కూడా అవసరం.

(1) ఈ సంవత్సరంలో ఇంతవరకు ఈ క్రింది ఇ. హెచ్. టి. లైన్లు ఇదివరకే ప్రారంభింపబడినాయి :

(i) హైదరాబాదు – మహబూబ్‌నగరు–132 కె. వి. లైను 15–4–69.
(ii) శ్రీశైలం–కడప 220 కె. వి. లైను — 28–4–69.
(iii) శ్రీశైలం–కర్నూలు 132 కె. వి. లైను — 21–7–69.

(ప్రారంభంలో 66 కె వి. తో చార్జి చేయబడినది)

(2) ఈ క్రింది లైన్లు ఈ సంవత్సరం పూర్తి కాగలవని ఆశించబడుతున్నది:

(i) కడప–చిత్తూరు–తమిళనాడు రాష్ట్ర సరిహద్దు 220 కె. వి. లైను.
(ii) కొత్తగూడెం–గుణదల 220 కె వి. లైను.
(iii) కర్నూలు–గుత్తి 132 కె. వి. లైను.
(iv) గుత్తి–ధర్మవరం 132 కె. వి. లైను.
(v) కలికిరి–చిత్తూరు 132 కె. వి. లైను
(vi) జంటనగరాల చుట్టూ 132 కె. వి. రింగుమెయిను లైను.
(vii) రామగుండం–పోచంపాడు 132 కె. వి. లైను.

(3) ఆయా ప్రాంతాలలో వోల్టేజి సమస్యను తీర్చడానికిగాను ఈ క్రింది లైన్లను త్వరలో చేపట్టి పూర్తి చేయడం జరుగుతుంది :

(i) చిత్తూరు–రేణిగుంట 132 కె. వి. లైను.
(ii) శ్రీశైలం–కంబం 132 కె. వి. లైను.
(iii) నాగార్జునసాగరు–నల్గొండ 132 కె. వి. లైను.

(ఖ) పంపిణీ పథకాలు :—ఈ పథకం క్రింద కేటాయింపు ముఖ్యంగా వ్యవసాయేతర సర్వీసు కనెక్షన్ల నిమిత్తం ఉద్దేశింపబడింది. 3 వ ప్రణాళిక ట్రాన్స్‌మిషను, పంపిణీ పథకాల (శ్రీశైలం ట్రాన్స్‌మిషను పథకంతోసహా) కోసం, 1969-70 బోర్డు బడ్జెటు అంచనాలో రూ. 200.00 లక్షల కేటాయింపు చేయబడింది 4 వ ప్రణాళిక ట్రాన్స్‌మిషను, పంపిణీ పథకాలకోసం 1969-70 బోర్డు బడ్జెట అంచనాలో రూ. 600.00 లక్షల కేటాయింపు చేయబడింది.

(7) గ్రామీణ విద్యుదీకరణ :—ఎక్కువ పంపు సెట్లకు విద్యుచ్ఛక్తిని అందచేసి వ్యవసాయ ఉత్పత్తిని పెంపుదల చేయడం గ్రామీణ విద్యుద్దీకరణ కార్యక్రమాన్ని చేపట్టడంలోగల ముఖ్య ఉద్దేశం. గడచిన కొద్ది సంవత్సరాలుగా ఈ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వబడింది ఒకే సంవత్సరంలో అంటే 1967-68 లో 23,920 వ్యవసాయ పంపు సెట్లకు విద్యుచ్ఛక్తిని అందజేయడంలో బోర్డు చెప్పుకోదగిన ప్రగతిని సాధించింది. 1968-69 లో బోర్డు ఇంకా ఎక్కువ లక్ష్యాన్ని పెట్టుకొని 1,321 గ్రామాలనూ, 39,000 పంపుసెట్లను విద్యుద్దీకరించే కార్యక్రమాన్ని చేపట్టింది. అయినప్పటికీ వివిధ కారణాలవల్ల కొన్ని గ్రామాలలోని పనులు 1969-70 కి మిగిలిపోయాయి. 1968-69 లోని 39,000 క్రొత్త వ్యవసాయ సర్వీసుల లక్ష్యాన్ని సాధించకపోయినప్పటికీ 1969 మార్చి చివరికి 32,50 వ్యవసాయ సర్వీసులు విడుదల చేయబడ్డాయి. 1967-68 లో సాధించిన ప్రగతి కంటె ఇది చాలా ఎక్కువ దాదాపు 6,500 వ్యవసాయ సర్వీసుల తగ్గుదల 1969-70 చివరికి పూర్తవుతుందని ఆశించబడుతున్నది.

1968-69 సంవత్సరంలో మిగిలిపోయిన పనులను పూర్తిచేయడం మాత్రమే కాక క్రొత్తగా 1,107 గ్రామాలను విద్యుద్దీకరించే కార్యక్రమాన్ని 1969-70 లో విద్యుచ్ఛక్తి బోర్డు రూపొందించింది. జిల్లా అభివృద్ధి మండలుల అధ్యక్షుల హోదాలో వివిధ జిల్లాల కలెక్టర్లను సంప్రదించిన మీదటను, జిల్లా పరిషత్తుల పంచాయతీ సమితుల అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన అభ్యర్థనలను పరిశీలించిన మీదటను సూపరింటెండింగు ఇంజనీర్లు (ఆపరేషన్) చేసిన ప్రతిపాదనలను ఈ కార్యక్రమంలో క్రొత్త గ్రామాలను ఎంపిక చేసేటప్పుడు దృష్టిలో వుంచుకోవడం జరుగుతుంది

(ఎ) (బావులు కాకుండా) నీటిపారుదల సౌకర్యాలు తక్కువగా వున్న మెట్ట తాలూకాలు
(బి) వ్యవసాయ లోడులు గణనీయంగా వుండి వుత్పత్తి శక్తి ఎక్కువగా వున్న గ్రామాలు.
(సి) తోడిపోత సాగు పథకాలు.
(డి) ప్రస్తుతమున్న 11 కిలోవాట్ల లైనులకు ప్రక్కగా వున్న గ్రామాలు—ఇక్కడ విద్యుద్దీకరణకు చాలా తక్కువ ఖర్చవుతుంది.
(ఇ) విద్యుద్దీకరించబడిన గ్రామాలు తక్కువ కాతంలో వున్న తాలూకాలు.
(ఎఫ్) సరిహద్దు గ్రామాలు.
(జి) క్రాగే నీటి సరఫరా ఇబ్బందిగా వుండి లోతైన బావులనుండి నీరు తోడిపోత చేయవలసిన ప్రాంతాలు.

1969-70 వ సంవత్సరంలో 40,000 వ్యవసాయ పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి నందజేయడానికి బోర్డు నిర్ణయించింది.

1969-70 కి లక్ష్యంగా పెట్టుకొన్న సర్వీసుల మొత్తం సంఖ్య 1.87 లక్షలు.

విద్యుచ్ఛక్తి బోర్డుయొక్క 1969-70 బడ్జెటు అంచనాలలో గ్రామీణ విద్యుద్దీకరణకు రూ. 557.00 లక్షల మొత్తం కేటాయించబడింది దీనికి అదనంగా ప్రత్యేక తెలంగాణా అభివృద్ధి పథకంక్రింద తెలంగాణా ప్రాంతంలోని గ్రామాల విద్యుద్దీకరణకు రూ. 436.00 లక్షలు కేటాయించబడింది.

విద్యుచ్ఛక్తి బోర్డుకు ఋణాలు

18. 1969-70 లో 14.09 కోట్లవరకు విద్యుచ్ఛక్తి బోర్డుకు ఋణాన్ని ఇవ్వడానికి బహిరంగ మార్కెటులో ఋణాలను తీసుకొనేందుకు బోర్డుకు అనుమతి నివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు నిర్వహణ

14. ఈ క్రింద తెలియజేసిన వివరణ బోర్డు సాధించిన ప్రగతిని తెలియ జేస్తున్నది:

	సాధించిన ప్రగతి			లక్ష్యం
	1966-67	1967-68	1968-69	1969-70
1	2	3	4	5
ఉత్పత్తి చేసిన యూనిట్లు (బిలియన్లు)	1,389	1,862	2,306	2,890
విక్రయించిన యూనిట్లు (బిలియన్లు)	1,021	1,334	1,638	2,200
వచ్చిన ఆదాయం (రూ. లక్షలలో)	1,809	2,438	2,958	3,617
నిర్వహణ ఖర్చులు (రూ. లక్షలలో) [తరుగుదల రిజర్వు నిధిలోచేరి, వడ్డీ మినహా]	1,506	1,866	2,068	2,829
పెట్టుబడి ఖర్చు (రూ. లక్షలలో)	3,445	2,947	3,129	3,893
స్థాపిత శక్తి (ఎమ్. డబ్ల్యు)	411.80	645.5	645.5	645.5
విద్యుదీకరించిన గ్రామాలు (సంఖ్య)	494	127	769	1,10[illegible]

(1)	(2)	(3)	(4)	(5)
ఇచ్చిన సర్వీసులు (సంఖ్య)	55,165	1,05,012	1,43,854	1,87,800
ఇచ్చిన వ్యవసాయ సర్వీసులు (సంఖ్య)	9,519	28,920	32,509	40,000
నగటు పెట్టుబడిపై ప్రతి ఫలం (శాతం) రేటు	4.1	6.2	7.5	8.2

ఎన్నో ఇబ్బందులున్నప్పటికీ 1969-70 లక్ష్యం సాధించబడగలదని ఆశించ బడుతున్నది.

పొదుపు చేయడంలోకూడ విద్యుచ్ఛక్తి బోర్డు చెప్పుకోదగినంత అభివృద్ధిని సాధించింది. గిట్టుబాటుకాని ఉత్పత్తి ఆపివేయబడింది. జలవిద్యుత్ రిజర్వాయర్లలోని నీటిమట్టం ఎప్పటికప్పుడు గమనించబడుతున్నది. తద్వారా పొదుపుగా ఉత్పత్తి చేయబడుతున్నది. పంపిణీలో నష్టాలు ప్రతిమాసం సమీక్షించబడుతున్నాయి. నష్టాలు ఎక్కువగావున్న చోట్ల ప్రతి ఫీడరులోని నష్టాన్ని కనుగొనేందుకు, నష్టం ఏ ఏ ప్రాంతాలలో, ఏ ఏ వాడకందార్ల వద్ద అవుతున్నదో తెలుసుకొనేందుకు అన్ని ఫీడర్లకు మీటర్లు వేయడం జరిగింది.

ముగింపు

15. మన వ్యవసాయదారులకు ఈ రోజుల్లో విద్యుచ్ఛక్తి తప్పనిసరైనది. వ్యవసాయదారునకు విద్యుచ్ఛక్తి ఒక విలాసం కాదు, అది అతిముఖ్యమైనట్టిది. సాధ్యమైనంత త్వరగా లోడును అభివృద్ధిపరచి వాడకందార్లకు మరింతగా సర్వీసును సమకూర్చేందుకు వీలుగా లభించే ఉత్పత్తి శక్తిని గరిష్ఠంగా వినియోగించుకునే నిమిత్తం ట్రాన్స్‌మిషన్ పంపిణీ సదుపాయాలను అభివృద్ధిపరచే విషయంలో బోర్డు తన దృష్టిని కేంద్రీకరించింది. గ్రామీణ విద్యుద్దీకరణపై ప్రభుత్వం ఆసక్తి చూపుతున్నది. నాల్గవ పంచవర్ష ప్రణాళికలో 5,000 గ్రామాలను విద్యుద్దీకరించడానికి, 2.50 లక్షల పంపు సెట్లకు విద్యుచ్ఛక్తిని అందజేయడానికి సంకల్పించబడింది.